RNI No. APTEL/2003/12253

# భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

# BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

Vol : 22 Issue No. 01 Monthly January 2025 ISSN No. 2456-4702 Rs. : 15/-






ఆచార్యులకు, అధ్యాపకులకు,
పరిశోధక విద్యార్థినీ, విద్యార్థులకు,
పాఠకులకు నూతన సంవత్సర
మరియు సంక్రాంతి శుభాకాంక్షలు...



## మాడపాటి హనుమంతరావు

మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు

# భావవీణ

(కళలు - సాహిత్య - సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక)



# 135-14-716, Dwaraka Nagar, 12th Lane, Nagaralu, Guntur - 522 034.
Mail : bhavaveena2024@gmail.com
Cell : 99499 29674, 79890 88274.

# BHAVAVEENA

(MONTHLY MAGAZINE)

Journal - Arts, Literature, Culture and Language Study

ISSN No. : 2456-4702

RNI No. : APTEL/2003/12253

| | | |
|---|---|---|
| ముద్రణ | : | జనవరి - 2025 |
| ప్రతులు | : | 500 |
| వెల | : | రూ. 15/- |
| కాపీలకు | : | డి. నెం. 135-14-716, 12వ లైన్, ద్వారకా నగర్, నగరాలు, గుంటూరు - 034. |
| గమనిక | : | ఈ సంచికలోని వ్యాసకర్తల అభిప్రాయములతో సంపాదక వర్గమునకు సంబంధం లేదు - సంపాదకవర్గం. |
| ఎడిటోరియల్ చిరునామా | : | డి. నెం. 135-14-716, 12వ లైన్, ద్వారకా నగర్, నగరాలు, గుంటూరు - 034. |
| డి.టి.పి & ప్రింటింగ్ | : | తెనాలి ప్రకాష్, జి.యల్.ఎస్. గ్రాఫిక్స్ గుంటూరు జిల్లా, సెల్ : 94 94 660 509. |




మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు

# BHAVA VEENA (భావ వీణ)

Journal of Arts, Literary, Culture & Language Study

(కళలు - సాహిత్య-సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక)

***Founder :***
Kolla Sri Krishnarao (Late)

***E-mail :***
bhavaveena2024@gmail.com

7989781963
9949929674
7989088274

# 135-14-716, Dwaraka Nagar,
12th Lane, Nagaralu, Guntur - 522034.

**Vol. 22 - Issue. 01 - January 2025 - ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 - Rs. : 15/-**



**EDITORIAL BOARD**

*Honourable Editor*
**Dr. PITTA SANTHI**
*M.A.(Tel), M.Sc(Psy).,M.Ed.,M.Phil(Edu),Ph.D.*

*Chief Editor*
**Dr. PAYARDA NAGAIAH**
*M.A.(Tel), M.A(Pol-Sci).,M.Ed.,Ph.D.*
# 135-14-716, Dwaraka Nagar, 12th Lane, Nagaralu, Guntur - 522034.

**ADVISORY COMMITTEE**

1. **Prof. K. Madhu Jyothi,** M.A., PhD.
Vice Chancellor,
Dravidian University, Kuppam, A.P.
2. **Prof. G. Yohan Babu,** M.A., PhD.
Dept. of Telugu,
Andhra University, Visakhapatnam.
3. **Prof. C. Srirama Chandra Murthy,** M.A., PhD.
Dept. of Telugu, Faculty of Arts,
Benaras Hindu University, Varanasi, Utter Pradesh.
4. **Prof. Darla Venkateswara Rao,** M.A., M.Phil., PhD.
Dept. of Telugu, Faculty of Arts,
Hyderabad Central University, Hydetabad, Telangana.
5. **Dr. Thottempudi Sree Ganesh,** M.A., M.Phil (Computational Linguistics) (Ph.D)
Research Scientist, Centre for Applied Linguistics and Transalation Studies, Universityof Heidelberg, Germany.
6. **Dr. Busi Venkataswamy,** M.A. (Tel)., M.A (San)., M.A (Ling)., PhD.
Associate Professor, Dept. of Telugu &
Chairman, BOS Philothrophy & Religion Studies,
Andhra University, Visakhapatnam, A.P.
7. **Prof. T. Rama Prasad Reddy**
Dean, Faculty of Arts & Education,
Yogi Vemana University, Kadapa, Andhra Pradesh.
8. **Dr. T. Swarupa Rani,** M.Sc., M.Ed., M. Phil., Ph.D.
Principal,
St.Joseph's College of Education for Women,
Sambasivapet, Guntur, Andhra Pradesh.

**ASSOCIATE EDITORS**

1. **Dr. N. R. SADASIVA REDDY**, M.A.,M.Phil,PhD.
Asst. Professor,
Dept. of Telugu & Comparative Literature,
Sri Krishna Deva Raya University,
Ananthapuram, Andhra Pradesh.
2. **Prof. V.SANKARA RAO**, M.A.,M.A.,M.Phil,PhD.
HOD, Dept. of Telugu,
Madras University,
CHENNAI,
Tamilnadu.

3. **Dr. D. SESHUBABU**, M.A.,M.Phil,PhD.
Asst. Professor, Dept.of Hindi,
Moulana Azad National Urdu University,
HYDERABAD, Telangana.

4. **Dr. K. Lavanya,** M.A., M.Phil., PhD.
Board of Studies Chairman,
Telangana University, Dichpally,
Nizamabad, Telangana.

5. Prof. **N.V. KRISHNA RAO,** M.A.,M.Phil,PhD.
Dept. of Telugu & O.L.,
Acharya Nagarjuna University,
Nagarjuna Nagar, Guntur District.

6. **Dr. A. JYOTHI,** M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept. of Telugu,
Kakatiya University, Warangal District.
Telangana.

7. **Dr. J. VENKATA RAMANA,** M.A.,M.Phil,PhD.
Asst.Professor, Dept.of Modern Indian Languages,
Madhurai Kamaraj University, Madhurai,
Tamilnadu.

8. **Dr. N. Eswar Reddy,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
Yogi Vemana University, Kadapa.

9. **Prof. P.R. Harinadh,** M.A., M.Ed., M.Phil,PhD.
Dept. of Telugu,
Regional Institute of Education (NCRT)
Manasa Gangothri, Mysore, Karnataka.

10. **Dr. B. Tirupathi,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
University of Hyderabad, Gachibowli - 46,
Hyderabad, Telangana.

11. **Dr. P. VIJAYA KUMAR**, M.A.,M.Phil,PhD.
Vice Principal,
Govt. Degree College, Yemmiganuru.

12. **Dr. Mark Poloneyes,** M.A., M.Phil., PhD.
Principal & HOD,
P.G. Centre, Gadwal,
Palamuru University,
Mahabobnagar, Telangana.

**LEGAL ADVISER**

**Pitta Sundara Babu**, ***M.A., B.L.,***
Advocate, Narasapur.

**DTP & PRINTING**

**TENALI PRAKASH**, G.L.S. GRAPHICS, Guntur - 2. Cell : 94 94 660 509.

గమనిక : రచయితల అభిప్రాయములతో సంపాదక వర్గమునకు సంబంధం లేదు - **ఎడిటర్.**

Edited, Printed and Published by Dr. P. Nagaiah, #135-14-716, Dwaraka Nagar, 12th Lane,
Nagaralu, GUNTUR - 522 034. Andhra Pradesh. Cell : 9949929674, 7989088274.
E-mail : bhavaveena2024@gmail.com. Printed at : GLS Enterprises, Guntur - 2. Ph. 94 94 660 509.

ISSN No. : 2456-4702
RNI No. APTEL/2003/12253

# మాడపాటి హనుమంతరావు

(జననం : 22 జనవరి 1885 మరణం : 11 నవంబర్ 1970)

మాడపాటి హనుమంతరావు ప్రముఖ సాహితీ వేత్త, ఆంధ్రోద్యమ నాయకుడు, గ్రంథాల ఉద్యమకర్త, ప్రముఖ న్యాయవాది మరియు రాజకీయ నాయకుడు. ఆంధ్ర, తెలంగాణ రాజకీయాలలో కీలకపాత్ర వహించాడు. ఆయన చేసిన కృషికి గాను 'ఆంధ్ర పితామహుడు' అనే బిరుదును పొందాడు. మాడపాటి హనుమంతరావు దూరదృష్ట, క్రమశిక్షణ అందరితో కలిసిపోయే తత్వం గలవారు.

మాడపాటి హనుమంతరావు 1885 జనవరి 22 వ తేదీన కృష్ణాజిల్లా నందిగామ తాలూకా పోక్కునూరు గ్రామంలో వెంకటప్పయ్య, వెంకట సుబ్బమ్మ దంపతులకు జన్మించారు. ఆయన తండ్రి గ్రామాధికారి. వీరిది సాంప్రదాయ బ్రాహ్మణ కుటుంబం. మాడపాటి వారికి తన చిన్న మేనమామ గారికి అన్నపూర్ణతో 1904లో వివాహం జరిగింది. వీరి అన్యోన్య దాంపత్యం గుర్తుగా లక్ష్మీబాయి అనే కుమార్తె జన్మించింది. కానీ విధివక్రించి అన్నపూర్ణమ్మ అకాల మరణం చెందింది. కావున తప్పనిసరి పరిస్థితుల్లో గొల్లపూడి హనుమంతరావు గారి కుమార్తె మాణిక్యమ్మతో 1918లో వివాహం జరిగింది. సుకుమార్ అనే కుమారుడు జన్మించాడు.

మాడపాటి హనుమంతరావు హైదరాబాద్ నగర మేయర్‌గా 1951లోఎన్నికయ్యారు. 1958లో శాసనమండలి అధ్యక్షుడుగా బాధ్యతలు నిర్వహించారు. మాడపాటి హనుమంతరావు గొప్ప సాహితీ కవి, రచయిత. వీరు దాదాపు 13 కథలు రాశారు. వీటిలో హృదయశల్యం, రాణి సారందా, ముసలిదాని ఉసురు, నేనే, అగ్నిగుండం, నాడు నీ పంతం, నేడు నా పంతం, ఆత్మార్పణం, తప్పు, ఎవరికి, ప్రేరణం అనే కథలు, 'మల్లికా గుచ్ఛం' అను పేరుతో కదా సంపుటిని 1911లో ప్రచురించారు. అయితే 'తెలంగాణ ఆంధ్రోద్యమం' గ్రంథం మాడపాటికి శాశ్వతమైన కీర్తిని తెచ్చిపెట్టింది. హనుమంతరావు రైతాంగ జీవితంపై రచించిన తొలి కథానిక 'ఎవరికి' గుర్తింపును తెచ్చి పెట్టింది. తెలంగాణలోని నిజాం పాలనకు వ్యతిరేకంగా ఆంధ్ర మహాసభ నెలకొల్పి తెలంగాణ ప్రజలను రాజకీయంగా చైతన్యవంతం చేశారు. మాడపాటి హనుమంతరావు రాజకీయాల్లో మితవాద ధోరణి అవలంబించాడు. విన్నపాలు, వినతి పత్రాలను సమర్పించడం, నచ్చచెప్పటం వంటివి వీరి రాజకీయ సాధనాలు. ఆందోళనలు, ప్రత్యక్ష కార్యాచరణ క్రియాశీల రాజకీయం వదులుకు వాటిని వారు చేపట్టలేదు. ఇందుకు కారణం అప్పటి హైదరాబాద్ రాజ్యంలో రాజకీయ ఆందోళనకు అవకాశం ఉండేది కాదు. ఈ నేపథ్యంతో మాడపాటి హనుమంతరావు అప్పటి స్థితి కథలు అనుకూలంగా తన రాజకీయ కార్యక్రమాలను మలుచుకున్నాడు. రాజకీయ వ్యూహాలు ఇలా ఉండే ఆంధ్రోద్యమాన్ని బలోపేతం చేయాలంటే గ్రంథాలయాల స్థాపన జరగాలని నమ్మి మాతృభాష పట్ల అభిమానం పెరగాలని నమ్మారు. ఈ ఉద్యమ స్ఫూర్తి పల్లెసీమలకు తద్వారా గ్రామీణ జనాలకి ప్రభుత్వ దౌర్జన్యాల అరికట్టాలనేది యొక్క ముఖ్య ఉద్దేశం. మాడపాటి హనుమంతరావు ఒకే ఒకసారి క్రియాశీల రాజకీయాల పాల్గొని శాసనసభకు 1952 పోటీ చేసి ఓటమి పాలయ్యాడు. మాడపాటి హనుమంతరావు గ్రంథాలయాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారు.

హైదరాబాదులోని శ్రీ కృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయం, హనుమకొండలోని రాజరాజ నరేంద్ర ఆంధ్ర గ్రంథాలయంను మాడపాటి అభివృద్ధి చేసినవే. చేసినటువంటి ప్రయత్నం సత్ఫలితాలు ఇచ్చినవి. అదేవిధంగా బాలికలకు ప్రత్యేకమైన పాఠశాల అవసరాన్ని గుర్తించి మాడపాటి హనుమంతరావు బాలికోన్నత పాఠశాలను హైదరాబాద్లో నారాయణగూడలో స్థాపించాడు.

మాడపాటి హనుమంతరావు ఆయన తెలంగాణ రాజకీయంలో చేసిన కృషికి ప్రతిఫలంగా ఆంధ్ర పితామహుడు అని బిరుదును పొందాడు. ఉస్మానియా సేద్యం ఆయన గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసింది. భారత ప్రభుత్వం పద్మభూషణ్ ఆయనను సత్కరించింది. మాడపాటి వారు 1970 నవంబర్ 11వ తేదీన 85 సంవత్సరాలకు కన్నుమూశారు.

- చీఫ్ ఎడిటర్

# Contents (విషయ సూచిక)


| | | | |
|---|---|---|---|
| 1. | అనువాదాలతో అనుసంధాతం - టోటోచాన్ "కిటికీలో చిన్నారి" | - డా॥. ఎస్. హేమలత | 8 |
| 2. | తెలుగు సాహిత్యం - పాల్కురికి సోమనాథుడు | - డా॥. మఠపతి మాంతయ్య | 12 |
| 3. | ఆంగ్లేయుడైన ఆంధ్రుడు గిరీశం | - డా॥. పొదిలి నాగరాజు | 15 |
| 4. | కొలకలూరి ఇనాక్ ఆకలి కథ - ఒక పరిశీలన | - డా॥. కర్రి శ్యామలా దేవి | 23 |
| 5. | ప్రజా గాయకుడు గద్దర్ - ఉద్యమ పాటలు | - డా॥. సంగాల కోమల | 26 |
| 6. | ఆధునిక కవిత్వం - బాలల సమస్యల చిత్రణ | - జి. మాధవీలత | 31 |
| 7. | తిక్కన భారతం - ఉద్యోగపర్వ ఉపమాలంకార వివేచన | - డా॥. టి. ఎస్. వెంకటేశ్ | 36 |
| 8. | జానపదంలో పొడుపు కథలు - పరిశీలన | - డా॥. ఎన్. విద్యాప్రవీణ | 42 |
| 9. | సుమతీ శతకం సామాజికత, నైతికత | - వి. రాజేశ్వరి | 46 |
| 10. | శ్రీ ఆకొండి వారి పరమ ప్రేమైక రసానంద దర్శనం | - హరివరం మహేశ్వరాచారి | 51 |
| 11. | దళితవాదం - బహుజన వాదం మధ్య సంబంధం | - పుల్ల కుమారస్వామి | 55 |
| 12. | పొట్టి శ్రీరాములు జీవితం - హరిజనోద్ధరణకు కృషి | - మంకముతక శ్రీనివాసులు | 63 |
| 13. | ఈ దోపిడీ విసర్జనీయం | - ఎ. మల్లేష్ | 67 |
| 14. | తెలంగాణ సాహిత్య వైతాళికులు | - ప్రసన్న లక్ష్మి మాదిరాజు | 71 |
| 15. | తెలంగాణ ప్రపంచీకరణ నేపథ్య కథలు-కులవృత్తుల విధ్వంసం | - వి.ఎల్.నరసింహారావు | 75 |
| 16. | Lambadi Tribal Language Culture | - Dr. Nagendra Hamsavath | 80 |

# అనువాదాలతో అనుసంధాతం - టోటోచాన్ "కిటికీలో చిన్నారి"

- డా॥. ఎస్. కోమలత, అసిస్టెంట్ ప్రొఫెసర్, ప్రచురణల విభాగం, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం.

## నిర్వచనం :

'True Translation is Metempsychosis' అనేది విలమోవిట్ అభిప్రాయం. మెటిమ్‌సైకొసిస్ అంటే మరణం తరువాత ఆత్మ మరో శరీరంలో ప్రవేశిం చడం. ఇక్కడ నిజమైన అనువాదం అంటే మూలపాఠకునికి లభించే ఆనందమే పాఠకునికి కూడా లభించాలనేది అర్థం. అనువాదం అంటే 'పరకాయ ప్రవేశం' లాంటిది అనే అర్థాన్ని తెలియజేస్తుంది. According to Dr. Johnson, "translation means to change into another language retaining sense". దీని ప్రకారం ఒక భాష నుండి మరొక భాషకు తీసుకుపోయే ప్రక్రియే అనువాదం అవుతుంది. A.L. Smith ప్రకారం "Translation is to change into anohter language retainig as much of the sense as one can, for some of the original effect is almost always lost". ఈ నిర్వచనం, వీలైనంతవరకు అనువాదంలో మూలార్థాన్ని కాపాడుకోవాలి అనే అంశాన్ని సూచిస్తుంది. కొన్ని సందర్భాలలో చాలా వరకు మూలం యొక్క ప్రభావం ఎంతో కొంత నష్టమౌతున్నదనే కారణం. Random House Dictionary ప్రకారం "To turn something written or spoken from one language to anohter" అని 'A translation is a rendering of the some idea in a different language from the original'. Webseter Dictionary ప్రకారం 'Transation is an art that involves the recreation of work in anohter language fro readers with a different background'. సాహిత్యకారుని పనిని మనం 'సృష్టి' అని అనగలిగినప్పుడు, అనువాదకుని కృత్యాన్ని 'పునఃసృష్టి' అని పిలువవచ్చును. సృష్టించబడిన సాహిత్యం మూల పాఠకుల హృదయాలను ఆకర్షించినట్లే, పునఃసృష్టి పొందిన సాహిత్యం మరొక భాషకు చెందిన పాఠకుల హృదయాలను ఆకర్షించగలగాలి. ఈ సాఫల్యాన్ని సాధించకపోతే అది పునఃసృష్టి అనిపించుకోదు. మూల సాహిత్యకారుని లాగే అనువాదకుడు సృజనశీలి అయి వుండాలి. అప్పుడే పునఃసృష్టి అనే మాటకు సార్థక్యం ఏర్పడుతుంది. ఇది రెండంచుల కత్తిమీద సాము వంటిది. సవ్యసాచి అయినవారికే అనువాదం సాధ్యం అవుతుంది. రెండు భాషల మీద సరైన పట్టు వుండటం అన్నిటికంటే ముఖ్యమైన విషయం.

## అనువాద అవసరం :

భాష జ్ఞానానికి వాహకం. భాషను రూపించే శబ్దం అనే జ్యోతి వెలుగకపోతే ఈ లోకమంతా అంధకారంల మునిగిపోతుందనే ఒకానొక సంస్కృత కావ్యమీమాంస కారుని ఉపవాచ. ఈ లోక ప్రదీపన కార్యం నేడు ఏదో ఒక భాష ద్వారా సాధించేందుకు వీలుకాదు. ఈ కార్యం సార్వత్రికంగా సాధికారం కావాలంటే అనేక భాషలలో ఏకకాలంలో ఈ కార్యం నెరవేరాలి. భాష మానవ సమూహాల నడుమ అడ్డుగోడలను నిర్మిస్తే, అనువాదం వాటిని చెరిపివేసింది. అనువాదం ఇంతటి మహత్తర కార్యాన్ని సాధిస్తుందనేది దీనివల్ల స్పష్టమౌతుంది.

ఆధునిక లోకంలో, విశ్వంలో ఎక్కడైనా జీవిస్తున్న మానవుడు, ఏ జ్ఞానాన్నైనా పొందో హకుక తనకుందని దృఢంగా నమ్ముతూ వుంటాడు. జ్ఞానాన్నంతటిని సొంతం చేసుకోవాలనే జిజ్ఞాస కలిగిన వ్యక్తి అన్ని భాషలు నేర్చుకునేందుకు అతని జీవిత కాలం సరిపోదు. మనిషి జీవితానికి కాలపరిమితి, బుద్ధి సామర్థ్యాన్ని పరిమితి ఉంటాయని ఒప్పుకుని తీరాలి. భాషా అధ్యయనంలోనే తన సామర్థ్యాన్నంతా వ్యయం చేయడం వృథా అవుతుంది. ఈ ప్రాపంచిక అపవ్యయాన్ని తప్పించి, మానవ బౌద్ధిక సామర్థ్యాన్నే సద్వినియోగం చేసుకునే అకాశం కల్పించాలంటే అనువాదం అవసరం అవుతుంది.

మన దేశంలో సహితం అనువాదం ప్రక్రియని అనేక సంస్థలు ఆసక్తిని చూపుతున్నాయి. కేంద్ర సాహిత్య

అకాడమి గణనీయమైన కృషి చేస్తుంది. అలాగే నేషనల్ బుక్ ట్రస్ట్ ఈ రంగంలో చేస్తున్న కృషి శ్లాఘనీయమైనది. అనువాద ఒక్క సాహిత్యరంగానికే పరిమితం కాదు. ఇతర రంగాలలో కూడా అనువాద కృషి ఇతోధికంగా సాగుతోంది. న్యాయ, పరిపాలన రంగాలకు సంబంధించిన అనువాదానికి ప్రభుత్వ యంత్రాంగం ఉంది. ప్రభుత్వ అనువాద శాఖ చాలా ప్రాచీనమైంది. ఉమ్మడి మద్రాసు ప్రభుత్వంలో బ్రిటీషువారు ఫోర్ట్ సెయింట్ జార్జ్‌లో ప్రారంభంలో ఏర్పాటు చేసుకున్న శాఖల్లో ఇది ఒకటి. ఛార్లెస్ ఫిలిప్ బ్రౌన్ "తెలుగు ట్రాన్స్‌లేటర్ టు గవర్నమెంట్"గా పనిచేశారు. ఆంధ్రప్రదేశ్ అనువాదశాఖలో భోయి భీమన్న, బొజ్జా తారకం, కొలకలూరి ఇనాక్, మోదుకూరి జాన్సన్, మొదలి నాగభూషణశర్మ, శీల వీర్రాజు వంటి ప్రముఖులు అనువాదకులుగా పనిచేశారు. వైజ్ఞానిక రంగంలో అతివేగంగా పరిశోధనలు జరుగుతూ ఉన్నాయి. ప్రపంచంలో ఏ మూల ఏ విషయంలో పరిశోధన జరిగింది అనే దాన్ని తెలుసుకోవడానికి శాస్త్రజ్ఞులు అనువాదాలనే ఆశ్రయిస్తున్నారు. వైజ్ఞానికాభివృద్ధికి అనువాదం ఎంత అవసరమో ఈ సంగతి స్పష్టం చేస్తుంది.

సాంస్కృతికంగానూ, వైజ్ఞానికంగా ప్రపంచంలోని వివిధ దేశాలు పరస్పరం దగ్గర అవుతూ ఉండటం వల్ల 'విశ్వ చిన్నదవుతుంది' అనే మాటకు ప్రత్యేక అర్థం దొరుకుతుంది. భైవాక్య సాధన క్షేత్రంలో అనువాదాల ద్వారా జరిగేంత కార్యసాధన బహుశా ఇతర పద్ధతులలో కాజాలదు. 'భాషలు వేరైనా భావం ఒక్కటే' అనే భూవం కలిగించటానికి అనువాదాలు సహకరిస్తాయి. పరస్పర స్థానం - విలువలు తెలుసుకునేందుకు అనువాదాలు ఉపయోగపడతాయి. సాహిత్యేతర అనువాదంలో, ప్రత్యేకించి సాంకేతికాంశాల అనువాదంలో చాలా జాగ్రత్తలు అవసరం. అనువాదకుడికి సంబంధిత అంశంలో విస్తృత పరిజ్ఞానం ఉండాలి. ఈ సందర్భంలో రవీంద్రుని 'గీతాంజలి' పద్యం ఒకటి మీముందుంచుతున్నాను.

"Thou hast made me known to friends whom I know not,
Thou has't given me seats in homes not my own,
Thou has't brought the distant near and made me brother of a stranger".

దీనికి తెలుగులో అనువాదం.

"నన్నెరుగని నెచ్చెలులకు నా పరిచయమిచ్చావు నీవు
నావికాని ఇళ్ళలోన నాకెడ కల్పించినావు
ఎక్కడో దూరాన ఉన్న వాణ్ణి దగ్గరగా తెచ్చినావు
ఎక్కడో అపరిచితునిలా ఉన్నవాణ్ణి సోదరునిలా చేశావు"

పై పద్యాన్ని అనువాదానికి ఆపాదిస్తే అపరిచితులు సోదరులుగా చేస్తుంది. మనవి కాని ఇళ్ళల్లోను మనకు స్థానం కల్పిస్తుంది. దేశ కాలాల అంతరాన్ని తొలగిస్తుంది. రవీంద్రులు ఉమర్ ఖయ్యూమ్, ఖలీల్, గిబ్రాన్ మొదలైనవారు లోకప్రియులు కావడానికి అనువాదాలే కారణం అని వేరే చెప్పక్కర్లలేదు. రవీంద్రుల వారికి అంతర్జాతీయ గౌరవాన్ని సంపాదించినది 'గీతాంజలి' ఆంగ్ల అనువాదమే. కేంద్రసాహిత్య అకాడమీ బహుమతి పొందిన గ్రంథాలన్నింటిని, ఇతర శ్రేష్ఠ గ్రంథాలను, ప్రసిద్ధి పొందిన ఇతర భాషలకు అనువదించే బృహత్ - ప్రణాళికను అమలు జరుపుతుంది. కర్నాటక రాజ్య సాహిత్య అకాడమీ అనేక సంవత్సరాలుగా సాహిత్య, సాహిత్యేతర అనువాదాలకు బహుమతులను ఇచ్చి ప్రోత్సహిస్తుంది.

కుప్పంలోని ద్రావిడ విశ్వవిద్యాలం ప్రసారంగ విభాగం వారు కూడా ఈ అనువాద క్రతువుకు ఉడతాభక్తిగా చంద్రునికో నూలుపోగులా, ప్రఖ్యాత వ్యక్తుల సాహిత్యాన్ని, వివిధ భాషల్లోకి అనువాదం చేస్తూ మన ఖ్యాతిని నాలుగు దిక్కులకు, నాలుగు రెక్కలతో వ్యాపింపచేస్తున్నారు. వేగుంట మోహన ప్రసాద్ గారు వంటి అక్షర హాలికుల ఆధ్వర్యంలో ఎన్నో అనువాదాలు ప్రచురించటం జరిగింది. తొలి తమిళ నవల ప్రతాప మొదలియార్ చరిత్రను తెలుగు పాఠకలోకానికి పరిచయం చేశాము. డా॥. శారద గారి 'విరామ' వంటివి కొన్ని మచ్చు తునకలు. రాసాని గారి చీకటి రాజ్యాన్ని

"The Regime of Darkness" అనే పేరుతో మహిళా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ టి. భారతి గారు అనువదించారు. Four Classics అనే పేరుతో చలం గారి మైదానము బుచ్చిబాబు చివరకు మిగిలింది రావిశాస్త్రి గారి అప్పుజీవని పాఠకలోకానికి పరిచయం చేశాము. ఈ విధంగా ప్రసారంగ విభాగం అనువాదాలతో ద్రావిడ భాషల అనుసంధానం చేసే ప్రయత్నం చేస్తుంది.

**ఆదర్శ అనువాదం :**

ఆదర్శ అనువాదకుని గురించి చెప్పేటప్పుడు ఈ విధంగా ఊటంకించటం జరిగింది. The ideal translator must be a master of both the languages wih which he has to deal. His mastery of the foreign tongue must be critical of his own practical. ఎందుచేతనంటే అనువాదం చేసేటప్పుడు మూలంలోని పదాలను ఏ అంతరార్థంలో ఉపయోగించాడనేది గ్రహించటం అవసరం. అనువాదకుడు మూలం పట్ల నిశిత దృష్టికలవాడై వుండాలి. రెండు భాషలతో ఏకకాలంలో వ్యహరించేటప్పుడు ఒక భాషలోని పద సముదాయాలు, జాతీయాలకు మరో భాషలో పర్యాయాలు గుర్తుకు తెచ్చుకోవలసి వుంటుంది. దీని అర్థం అనువాదకుడు రెండు భాష యొక్క స్వభావాలను బాగా తెలిసినవాడై వుండాలి. అలాగే విషయ పరిజ్ఞానం కలవాడై వుండాలి. నేను ఎన్నుకున్న పుస్తకం 'చాటో-చాన్' టెట్సుకో - కొరియానాగి రచించిన జపనీస్ విద్యా వ్యవస్థ గురించి తెలియజేసే పుస్తకం. ఈ పుస్తకాన్ని వాసిరెడ్డి సీతాదేవి గారు తెలుగులోనికి 'కిటికీలో చిన్నారి పేరుతో' అనువదించారు. నేషనల్ బుక్ ట్రస్ట్ ఇండియా వారు ముద్రించారు. ఈ పుస్తకాన్ని చదివిన ప్రతి ఒక్కరు తమ బాల్య స్మృతులలోకి తప్పకుండా వెళతారు.

కొబయాషి స్థాపించిన 'టోమో' అనే బడి గురించి, టోటోచాన్ కళ్ళ ద్వారా తెలుసుకుంటాము. అల్లరి పిల్లగా ముద్రపడి, సాధారణ బడినుండి తొలగించడం వల్ల 'టోమో' అనే బడిలో చేరుతుంది. ఈ పుస్తకంలో కొబయాషి విద్యాబోధనల అమలు పరిచిన పద్ధతులను విపులంగా చర్చించటం జరిగింది. 'కొబయాషి'లో సహజత్వాన్ని విలువనిస్తూ, ప్రకృతిని భాగం చేస్తూ విద్యాబోధన చేస్తారు. టోటోచాన్ మొదటి ప్రాథమిక పాఠశాల నుండి తొలగించబడి వుండకపోతే, కొబయాషిని కలవకపోయి వుంటే, బహుశా అల్లరి పిల్లగానే మిగిలి పోయి వుండేదేమో. కాని 'టోమో'లో చేరి తన వ్యక్తిత్వాన్ని ఎలా తీర్చిదిద్దుకుందో ఈ పుస్తకం ద్వారా మనకు తెలియజేస్తుంది. 1945లో టోక్యోపై జరిగిన బాంబుదాడిలో 'టోమో' పూర్తిగా ధ్వంసం అయిపోయింది. ఆ టోమో ఇప్పుడు లేదు కాని ఈ పుస్తకం చదువుతున్నప్పుడు మీ ఊహల్లో అది రూపుకడితే అంతకంటే నాకు ఆనందం కలిగించేది మరొకటి లేదనే అభిప్రాయాన్ని రచయిత వ్యక్తపరిచారు.

జపాన్‌లో అత్యధికంగా లక్షల సంఖ్యలో అమ్ముడు పోయిన పుస్తకంగా రికార్డు నెలకొల్పింది. యునిసెఫ్ గుడ్‌విల్ మిషన్‌కు అంబాసిడర్‌గా టోటోచాన్‌ను నియమించటం జరిగింది. నాకు ఈ పదవిని తెచ్చి పెట్టింది ఈ పుస్తకమే అని సగర్వంగా ప్రకటించుకుంది రచయిత. సాధారణంగా మారుమూల ప్రాంతంలో పిల్లలకు రైల్వే స్టేషన్ సమయాన్ని గడపటం మహా సరదాగా వుంటుంది. ఇంత పెద్దబండిని ఎవరు లాగుతారని, పెద్దయ్యాక ఏమౌతావని అడిగితే 'స్టేషన్ మాస్టార్'ని అవుతానని సమాధానం ఇచ్చే పిల్లలని మనం చూసివుంటాము. కాని (టోమో) కొత్తబడి - రైలు బండి అని చెబుతుంది. వినడానికి ఆశ్చర్యంగా వున్నా ఇది నిజం. పనికిరాని రైలు బోగీలనే తరగతి గదులుగా మార్చుకున్నారు. టోటోచాన్‌కు ఆ దృశ్యం అద్భుతంగా అనిపించింది ఈ రైలుబండి.

"ఉషోదయ కాంతిలో రైలు పెట్టెల అద్దాలు తళతళ మెరుస్తున్నాయి. పొగల మాటున ఆ దృశ్యం చూస్తున్న ఆ చిన్నారి కళ్ళు మరీ తళతళ మెరుస్తున్నాయి".

మొదటిరోజు, హెడ్ మాస్టారు టోటోచాన్‌నే పూర్తి తన దగ్గరున్న కబుర్లన్ని పూర్తయ్యే వరకు ఆయనపైన మరింత గౌరవం పెరిగింది. రైలుబండిలో చదువుకోవటం అంటే ఎప్పుడు రైల్లో ప్రయాణం చేస్తున్నట్లే పొడుగ్గా వుంటే సీట్లు కూటమి చేశారు. కుర్చీలు, బల్లలు వేశాలు. రోజు రైలు బడికి వస్తాను, అసలు ఒక్కరోజు కూడా ఎగ్గొట్టనని

తీర్మానించుకుంది. రైల్లో బడికి వెళ్ళడమే అసాధారణమైన విషయం, కూర్చోవటం కూడా ఎవరైనా ఎక్కడైనా కూర్చోవచ్చు.

అక్కడ విద్యాబోధన చాలా వరకు స్వతంత్రంగా వుంటుందనే చెప్పాలి. అవసరం అయినపుడు ఏ విద్యార్థి అయినా నిస్సంకోచంగా టీచరు దగ్గరకు వెళ్ళి సందేహాలను తీర్చుకోవచ్చు. టీచరు ఏదో చెప్పుకుంటూ పోతూ వుంటే, పిల్లలు నిరాసక్తంగా వింటూ కూర్చోవలసిన అవసరం వుండేది కాదు. టోమోలో మొదటిరోజు అలా గడిచిపోయింది. పిల్లలందరు షికారుకు వెళ్ళి అక్కడి పరిసరాల నుండి విజ్ఞానాన్ని పొందారు. వారి టీచరు పూలను చూపిస్తూ అవి కాయలుగా మారడానికి సీతాకోక చిలుకలు ఎలా సహాయపడుతాయో పూవులలోని అతిముఖ్య భాగాలేమిటో ప్రత్యక్షంగా చూసి తెలుసుకున్నారు. చాక్ & టాక్ బోధన కాకుండా అన్నీ ప్రత్యక్షంగా చూసి తెలుసుకుంటారు.

టోమోలో విద్యాబోధన ఇతర స్కూళ్ళ కంటే భిన్నంగా ఉంటుంది. సంగీతానికి ఎక్కువ సమయం కేటాయించడం జరుగుతుంది. దీనికి 'యురిథమిక్స్' అని పేరు పెట్టారు. అంటే ఆటపాట కలిసింది అని అర్థం. ఇటువంటి విద్యను పాఠశాల స్థాయిలో ప్రవేశపెట్టిన మొట్టమొదటి వ్యక్తి సొసాకు కొబయాషి. అది శరీరం మీద మనస్సుకు ఎటువంటి అదుపు వుండాలో నేర్పించే ఆట. ఈ విధంగా ఊహాశక్తిని ప్రేరేపించి వారిలోని సృజనాత్మక శక్తిని వెలికి తీయటం. సాధారణంగా విద్యాలయాలలో ఏ విషయం గురించి బోధించాలన్నా ఏదో ఒక క్వాలిఫికేషన్ వుండాలనే నియమం వుంటుంది. కాని టోమోలో అలాంటి నియమం ఏమీ లేదు. ఏ పనైనా చేస్తున్నప్పుడు చూసి నేర్చుకోవాలనేదే ఆ హెడ్‌మాస్టారు గారి సిద్ధాంతం. అందుచేతనే ప్రక్కనే పొలంలో పనిచేసే రైతు కూడా వచ్చి ఆ రోజు పాఠం నేర్పించవచ్చు. ఒకరి సమస్యల్ని ఒకరు, వయసుతో నిమిత్తం లేకుండా అర్థం చేసుకొని ప్రవర్తించటమే టోమోలోని విశేషం. వివిధ సందర్భాలలో వారి ఉపాధ్యాయుడు వారితో ఎవరితో ఎలా ప్రవర్తించాలో, వ్యక్తిత్వాన్ని ఎలా పెంపొందించుకోవాలో ఇతరుల పట్ల ఎలా ప్రవర్తించాలో, పిల్లలలో ప్రతిభను ఆత్మగౌరవాన్ని పెంపొందించేందుకు తగిన స్వేచ్ఛాయుతా వాతావరణం ఎలాంటి ప్రభావం చూపుతుందో ఈ పుస్తకం వివరిస్తుంది.

చివరగా రైలు పెట్టెల తరగతిలో తనతోపాటు చదివిన మిత్రులు వివిధ విభాగాల్లో ఉన్నతస్థాయిలో పని చేస్తున్నారని ముగించింది. కొబయాషి తమలో ఎలా మనోధైర్యాన్ని పెంపొందించారో వివరిస్తూ నవల ముగిస్తుంది. ఇటువంటి పాఠశాలను మనం భవిష్యత్తులో నైనా చూడగలం అనే ఆశాభావంలో నేను ముగిస్తున్నాను.

**ఆధార గ్రంథాలు :**

1. అనువాద కళ, ప్రసారాంగ, ద్రావిడ విశ్వవిద్యాలయం, డా॥. జె. సదానందం.
2. అనువాదం - గోవిందరాజు రామకృష్ణారావు.
3. టోటో-చాన్ (అనువాదం), వాసిరెడ్డి సీతాదేవి.

★★★

# తెలుగు సాహిత్యం - పాల్కురికి సోమనాథుడు

- డా॥. కురపతి కూంతయ్య, అసోసియేట్ ప్రొఫెసర్ (తెలుగు), తారా ప్రభుత్వ కళాశాల (అటానమస్), సంగారెడ్డి

**ఉపోద్ఘాతము :**

తెలుగు సాహిత్యంలో విశిష్ట స్థానం గల మహాకవి పాల్కురికి సోమనాథుడు. ఈతడు అష్ట భాషాప్రవీణుడు. తత్వ విద్యా కలాప విశారదుడు. తెలుగు సాహిత్యంలో అనువాద సాహిత్యానికి ప్రాధాన్యత అధికంగా ఉన్న సమయంలో స్వతంత్ర రచనలు చేసిన కవి పాల్కురికి సోమనాథుడు.

పాల్కురికి సోమనాథుని జన్మస్థలం వరంగల్లుకు ముప్పై కిలోమీటర్ల దూరంలో గల పాల్కురికి అనే గ్రామం. పాల్కురికిలో వెలసిన సోమనాథుని అనుగ్రహంతో జన్మించినందువలన తల్లిదండ్రులు "సోమనాథుడు" అనే పేరు పెట్టారు. సోమనాథుని తల్లి శ్రియాదేవి, తండ్రి "విష్ణురామిదేవుడు".

పలువురు ప్రఖ్యాత పరిశోధకుల అభిప్రాయం ప్రకారం సోమనాథుడు బసవేశ్వరుని సమకాలికుడు. 12వా శతాబ్దానికి చెందినవాడు. సోమనాథుని రచనలన్నీ స్వతంత్రాలే. దేనికీ అనువాదాలు కావు.

**రచనలు :**

కన్నడ ప్రాంతంలో అనేక సంస్కరణలు చేసిన బసవేశ్వరుని చూసి, భక్తి భావాలను పరిశీలించి, పాల్కురికి సోమనాథుడు బసవేశ్వరుని గూర్చి రచించిన "బసవ పురాణము" మొదలైన రచనలుపేర్కొనదగినవి. సోమనాథుడు కావ్య ప్రారంభంలో సంస్కృత శ్లోకంతో ప్రారంభించే పద్ధతిని కూడా వదిలి, తెలుగు పద్యంతోనే తన రచన ప్రారంభించాడు. దేశి రచన చేయడం సోమనాథుని పరమలక్ష్యం.

**సోమనాథుని గురించి తెలుసుకొనుటకు ఆధారాలైన ముఖ్య గ్రంథాలు :**

1. సోమనాథుని బసవ పురాణము 2. పిడుపర్తి సోమన రచించిన పద్య బసవ పురాణము 3. కన్నడ కవితోంటద సిద్ధలింగ కవి రచించిన పాల్కురికి సోమేశ్వర పురాణము 4. ఏకామ్ర నాథుని ప్రతాప చరిత్రము పేర్కొనదగినవి.

పాల్కురికి సోమనాథుని రచనలను గూర్చి పిడపర్తి సోమన తన పద్య బసవ పురాణ పీఠికలోవివరించిన విషయం దిగువ పద్యం ద్వారా విశదమవుతుంది.

సీ॥. బసవ పురాణంబు, పండితారాధ్యుల
చరితంబు, ననుభవ సారమును జ
తుర్వేద సార సూక్తులు, సోమనాథ భా
ష్యంబును, రుద్ర భాష్యంబు, బసవ
రగడ, గంగోత్పత్తి రగడ, శ్రీబసవాద్య
రగడయు, సద్గురు రగడ, చెన్న
మల్లు సీసములు, నమస్కార గద్య, వృ
షాధిప శతకంబు, నక్షరాంక

తే॥.గీ॥. గద్య పద్యముల్, పంచ ప్రకార గద్య
యష్టకము, పంచకమునుదాహరణయుగము
నాదియగు కృతుల్ భక్త హితార్థ బుద్ధి
జెప్పెనని భక్త సభలలో జెల్లుచుండు

**సోమనాథుని పద్య రచనలు :**

అనుభవసారము, వృషాధిప శతకము, చతుర్వేద సారము, చెన్నమల్లు సీసములు, సోమనాథుని పద్య కృతులు.

**ద్విపద రచనలు :**

బసవ పురాణము, పండితారాధ్యచరిత్ర

**లఘు కృతులు :**

రుద్ర భాష్యం, సోమనాథ భాష్యం, బసవ రగడ, సద్గురు రగడ, పంచ ప్రకార గద్య, నమస్కార గద్య, అక్షరాంక గద్య, బసవోదాహరణం, బసవలింగ నామావళి, మొదలైన లఘు కృతులను ఎన్నింటినో రచించాడు సోమనాథుడు. సోమనాథుడు తన గురించి అనుభవ సారమునందు ఈ విధంగా చెప్పుకున్నాడు.

"భృంగిరిటి గోత్రుడను గురు
లింగార్య తనూజుండ శివ కులీనుడ దుర్వ్యా
సంగ వివర్జిత చరితుడ
జంగమ లింగ ప్రసాదసత్ప్రాణుండన్" అని పేర్కొన్నాడు.

**బసవ పురాణమునందు**

"ధర నుమా మాతా పితా రుద్రయనెడు
వర పురాణోక్తి నీశ్వర కులజుండ
భక్తి కారుణ్యాభిషిక్తుండ బాశ
ముక్తుండ గేవల భక్తి గోత్రునడ
భ్రాజిష్ణుడగు విష్ణురామి దేవుండు
దేజిష్ణువగు శ్రియాదేవి యమ్మయును
గారవింపగ నొప్పు గాదిలి సుతుడ
వీర మహేశ్వరాచార వ్రతుడ" నని పేర్కొన్నాడు.

దీనినను సరించి బండారు తమ్మయ్య గారు సోమ నాథుడు జంగమ మహేశ్వరుడని నిరూపించారు. విష్ణు రామిదేవుడు శ్రియాదేవి అసలు తల్లిదండ్రులో, లేక పోషించిన వారో తెలియదని బండారు తమ్మయ్య గారు పేర్కొన్నారు.

పండితారాధ్య చరిత్రలో "మును పురాణమున నెన్నబడిన పెనుపారు జనులకు బెంపుడు కొడుక" అని మాత్రమే తెలిపి,

"బసవని పుత్రుండ, బసవ గోత్రుండ
.. .. .. .. .. .. .. .. .. .. .. .. .. .. .. .. .. .. .. ..
మద్గురు లింగఘన కరుణా హస్త గర్భ
సంభవుడ" నని చెప్పుకొన్నాడు.

సోమనాథుని దీక్షా గురువు గురులింగార్యుడు. విద్యాగురువు కరస్థలి విశ్వనాథయ్య బసవ పురాణంలో "ఖ్యాతిచే సద్భక్తి గల కట్టకూరి పోతి దేవుని పదాంబుజ షట్పదుండనని" పేర్కొనినందు వలన "కట్టకూరి పోతిదేవర" కూడా సోమనాథుని గురువని తెలుస్తుంది.

## సోమనాథుని అద్భుత రచనా శైలి :

బసవ పురాణంలో గొడగూచి కథ, ముగ్ధ సంగయ్య కథ, బెజ్జ మహాదేవి కథ, కన్నప్ప కథ, మాదిరాజయ్య కథ, మడివేలు మాచయ్య కథ, అద్భుతంగా వర్ణించ బడ్డాయి.

**సోమనాథుడు మాతృ హృదయమును వర్ణించిన తీరు ..**

"మరియును విను బెజ్జ మహాదేవి యనగ
గరకంఠ శ్రీ పాదకమలాంతరంగ
ఎల్ల యోగంబు లెల్ల బాంధవులు
నెల్ల వారలుగల్గ నిట్లు భర్గునకు దల్లి లేకుండుట దావి చిత్రంబు.." అని భావించి, "తల్లి ఉన్నట్లయితే ఇటువంటి దురవస్థ సంభవించేది కాదు కదా" అని చింతించి

"ఊరకుపేక్షించి యుండంగ దగునె
యారంగ దల్లినై హరుని నేనైన
నరసపెద గాక యిట్లరలేక పెనుచు
తరుణియకాదెట్లు దల్లి దా ననుచు
ననయంబు బెజ్జ మహాదేవి దాన
జననియై పరమేశు దనయ గావించి" అంటూ శివుని సాకింది. ఆమె నిశ్చల ముగ్ధ భావ భక్తికి మెచ్చి, శివుడు ఆమె చేసే బాల్యోపచారములనన్నింటినీ అంగీకరించాడు.

"ఏకమేవహి రూపేణ" అని, "సాధకస్సంస్మరేత్ సదా" అనే ప్రమాణ వాక్యములననుసరించి

"భక్తుడెబ్భంగిగా భావించు శివుడు
వ్యక్తిగా దద్రూపుడై యుండుటరుదె?"

శివుడు బెజ్జ మహాదేవిని పరీక్షించ దలచి, "దండి రోగంబైన తరుచంటి క్రియను" చనుబాలు త్రాగుట మానినాడు. అప్పుడు తల్లి విలవిలలాడి పోయింది.

"నాయన్న! నాపట్టి! నాచిన్ని వడుగ!
నాకుర్ర! చన్నేలరా కుడ్వవైతి ?
నీ చెమటయు జూచి నెత్తురు నపుడు
నోచెల్ల! యెటు సూడ నోపుదునన్న
తల్లి గదన్న! యింతటి కోర్తునన్న" అని పలవరించి, పలవరించి, చివరకు

"పనియేమి? మాటల బాయునే తెవులు ?
నిను గొంత వీరిడి తన మడ్గనేల?
బాలజూడంగ నీ సంకటంబింక
బాలుండ! నీ మీద ! బ్రాణముల్విడుతు" నని

తలచుచుండగా శివుడు ప్రత్యక్షమై, శివుడామెను అనుగ్రహించాడు.

**ముగ్ధ సంగయ్య కథలో**

"జగములన్నియు దన శక్తి బాలించు
జగదేక సుందరి సంతతి మేము
శివ రహస్యాది ప్రసిద్ధ శాస్త్రములు
శివునిచే బడసిన చెలువ శిష్యులము"

అనే ఈ వర్ణన శృంగారనైషధములోని

"నలిన సంభవుని వాహనపు వారువములు
కులము సాములు మాకు గువలయాక్షి"

అనే వర్ణనకు మాతృక.

"మందార మకరంద మాధుర్యమున దేలు
మధుపంబు వోవునే మదనములకు"

అనే ప్రసిద్ధ భాగవత పద్యమునకు మూలము "బసవపురాణము" లోని

"క్షీరాబ్ధి లోపల గ్రీడించు హంస
గోరునే పడియల నీరు ద్రావంగ
జూత ఫలంబులు సుంబించు చిలుక
బ్రాతి బూరుగు మ్రాని పండ్లు గన్గొనునె?
రాకామల జ్యోత్స్న ద్రావు చకోర
మాకాంక్ష సేయునే చీకటి ద్రావ?
విరిదమ్మి వాసన విహరించు తేటి
పరికొని సుడియునే బబ్బిలి విరుల ?"

అనే ద్విపదలు సోమనాథుని రచనలు తరువాతి కవుల కావ్యాలకు పరిపుష్టిని చేకూర్చాయి.

**ముగింపు :**

పాల్కురికి సోమనాథుడు ఇతివృత్తంలో, ఛందస్సులో వినూత్న ప్రయోగాలు చేసి, రచనలు చేసిన స్వతంత్ర కవి. తెలుగు వారి ఆచార వ్యవహారాలు, నడవడిక, సంస్కృతి, మొదలగు అంశములు సోమనాథుని రచనలలో ప్రస్ఫుటంగా గోచరిస్తాయి.

సోమనాథుడు వ్యక్తిత్వంలో స్వతంత్రతకు ప్రాధాన్యత నిచ్చి, విలక్షణమైన స్వతంత్ర రచనలతో తెలుగు సాహిత్యంలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న మహాకవి, ప్రజాకవి అని చెప్పడంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదు.

**ఆధార గ్రంథాలు :**

1. బసవ పురాణము, తెలుగు విశ్వ విద్యాలయము వారి ప్రచురణ.
2. బండారుతమ్మయ్య పీఠికలు, తెలుగు విశ్వ విద్యాలయము వారి ప్రచురణ.
3. పోతన భాగవతము, తిరుమల తిరుపతి దేవస్థానం వారి ప్రచురణ.
4. శృంగారనైషధము, ఎమెస్కో వారి ప్రచురణ.
5. ఆంధ్ర సాహిత్య చరిత్ర, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ వారి ప్రచురణ.

★★★

BHAVAVEENA
Vol. 22, Issue. 01, January 2025
భావవీణ
ISSN No. : 2456-4702
RNI No. APTEL/2003/12253

# ఆంగ్లేయుడైన ఆంధ్రుడు గిరీశం

– డా॥. పొదిలి నాగరాజు, తెలుగు అధ్యాపకులు, తెలుగుశాఖ, ప్రభుత్వ పురుషుల (స్వ.ప్ర), కళాశాల, కడప.

"మీ నాటకం కన్యాశుల్కమా? గిరిశం నాటకమా?" తండ్రితోపాటు గురజాడ అప్పారావు ఇంటికొచ్చిన గిడుగు సీతాపతి కన్యాశుల్కం నాటకంపైన గురజాడను అడిగిన ప్రశ్న ఇది. "మన భోజనాలయిన తర్వాత కాస్త విశ్రమించి నా సమాధానం తెలియజేస్తాను" అని గురజాడ సీతాపతికి బదులిచ్చాడు. కానీ భోజనాలైన వెంటనే రాజావారి కోట నుండి పిలుపు రావటంతో గురజాడ వెళ్లిపోవటం వల్ల ఈ ప్రశ్నకు సమాధానం ప్రశ్నగానే మిగిలిపోయింది. ఈ విషయాల్ని గిడుగు సీతాపతి 'నాటకాలు - నా అనుభవాలు : కన్యాశుల్కం (1965)' అనే వ్యాసంలో చెప్పారు. నాటకంలో గురజాడ గిరిశానికిచ్చిన ప్రాధాన్యతే గిడుగు శీతాపతి గురజాడను అంత ఘాటుగా ప్రశ్నించడానికి కారణమై వుంటుంది. కన్యాశుల్కం నాటకం ఆనాటికి నూటికి నూరుపాళ్లూ కన్యాశుల్కం నాటకమే. కానీ భవిష్యత్తుకు మాత్రం అది గిరీశం నాటకం. హాస్యరస ప్రధానమైన కన్యాశుల్కం నాటకంలో హాస్యాన్ని పండించటానికి గురజాడ గిరీశాన్ని ఎంచుకొన్నాడు. గిరీశాలనికి ఆంగ్లాన్ని ఎంపిక చేశాడు. ఈ ఆంగ్లంతోపాటు ఆంగ్లేయ హృదయాన్ని గిరీశానికి తొడిగి నాటకమంతా తిప్పించి నవ్వులు పూయించాడు. అయితే ఈ నవ్వుల వెనకాల భారతీయ జీవన విధానం పట్ల ఆంగ్లేయులకున్న చులకన భావజాలాలు కనిపిస్తాయి. నాటకంలో ప్రతి పాత్రా తానే కదిలిస్తూ ఆంగ్లీయ హృదయంతో ప్రకాశించే గిరీశం ఎగుడుదిగుడుగా వున్న సమాజాన్ని ఎగతాళి చేస్తూ, లోపాలను ఎత్తిచూపుతూ వాటి స్థానంలో విదేశీ పద్ధతులను ఎన్నిక చేస్తూ గర్వపడుతూ వుంటారు. ఆయా రంగాలలో నిపుణులైన ఆంగ్లేయులను వారి అభిప్రాయాలను, సూక్తులను తన భావజాలానికి జోడిస్తూ ఈ దేశం ఆంగ్ల దేశంగా మారితే బాగుంటుందని తపనపడతాడు. ఇక్కడి ప్రజలంతా ఆంగ్లేయులకు ప్రతిరూపాలుగా మెలగాలని కోరుకుంటాడు. నాటకంలో గిరీశం మొదటి నుంచి చివరి వరకూ కనిపించినా ఎక్కడ ఆంధ్రత్వాన్ని ప్రదర్శించడు. తానొక ఆంధ్రుడనని చెప్పుకోడు. నాటకంలో తాను ఏ పాత్రను కదిలించినా అది తనను ఆంగ్లేయుడిగా గుర్తించాలనే అనుకుంటాడు. అందుకే కన్యాశుల్కం నాటకంలో కన్యాశుల్కం కన్నా తూకంగా గిరీశమే కనిపిస్తాడు. కాబట్టే గిడుగు సీతాపతి గురజాడను అంత గట్టిగా ఇది కన్యాశుల్కం నాటకమా? గిరీశం నాటకమా? అని ప్రశ్నించాడు.

గురజాడ అప్పారావు ఆధునిక సమాజానికి, సాహిత్యానికి సంస్కారి. నాటి అమాయక స్త్రీల జీవితాలలోని సుఖసంతోషాలను నలిపేస్తున్న కన్యాశుల్కాన్ని రూపుమాపటానికి గురజాడ కన్యాశుల్కం నాటకాన్ని రచించాడు. ఇందులోనే మరోవైపు వేశ్యావృత్తిఈ నిరసించాడు. ఈ దురాచారాల చట్టూనే నాటకంలోని పాత్రలన్నీ తిరుగుతూనే వుంటాయి ఒక్క గిరీశం తప్ప. గిరీశానికి కన్యాశుల్కంపై ఖచ్చితమైన అభిప్రాయం వున్నట్లు ఎక్కడా కనిపించడు. కానీ కన్యాశుల్కం ఇతివృత్తంతో రాసిన కన్యాశుల్కవం నాటకంలో కన్యాశుల్కంతో ఎకీభవించని గిరీశంతోనే గురజాడ కన్యాశుల్కవం నాటకాన్ని మొదలుపెట్టించి పూర్తిచేయించాడు. గురజాడ గిరీశాన్ని ఇంతలా పెంచి పోషించటానికి అంతరార్ధకారణం ఏదో ఒకటుంటుంది. ఈ రెండు దురాచారాల (కన్యాశుల్కం - వేశ్యావృత్తి)తోపాటు ఇంకేదో గిరీశం ద్వారా సంస్కరించాలని గురజాడ ఆశించటమే ఇందులోని ప్రధానాంశం. సమాజాన్నైనా, వ్యక్తినైనా సంస్కరింపజేయాలనుకొన్నప్పుడు సాధారణంగా రెండు విషయాలు దృష్టిలోకొస్తాయి. ఒకటి ఉద్యమం ద్వారా సంస్కరింపజేయుటం. రెండవది ఆచరణవల్ల సంస్కరింపజేయుటం. అయితే గురజాడ ఈ రెండు విధానాలకొ కొంత భిన్నంగా గిరీశాన్ని తీర్చిదిద్దాడు. అప్పటికే ఈ దేశం ఒకవైపు అనాచారాలతో, మూఢనమ్మకాలతో చితికిపోతుంటే మరోవైపు ఆంగ్లేయులకు బానిస జీవితంతో నలిగిపోతున్న సందర్భంలో ఈ దేశ

పౌరులు కార్యోన్ముఖులై ఎవరికి వారుగా దేశాన్ని మాతృభాషను సంస్కరించుకోవటానికి లోతైన సామాజిక విశ్లేషణాత్మక ఆలోచనా పరంపరకు విచిత్ర భావరూపంగా గురజాడ గిరీశాన్ని సృష్టి చేశాడు. ఇందులో భాగంగానే గురజాడకు గిరీశాన్ని ఆంధ్రుడిగా కాకుండా ఆంగ్లేయుడిగా చిత్రించటం తప్పనిసరి అయింది.

విజయనగరంలోని బొంకులదిబ్బ వద్ద సాయంకాలం పూట గిరీశం ప్రవేశిస్తాడు. పూటకూళ్లమ్మతో స్నేహంచేస్తూ పూట గడుపుకుంటుంటాడు. పూటకూళ్లమ్మ కూరలు కొనితెమ్మని ఇచ్చిన ఇరవై రూపాయలు డాన్సింగర్లు కింద ఖర్చు చేయటంతో గిరీశానికి పూటకూళ్లమ్మకు పెద్ద యుద్ధమే అవుతుంది. ఇకపై పూటకూళ్లమ్మ గిరీశానికి అన్నం పెట్టదు. గిరీశానికి అప్పటికే విజయనగరం నిండా అప్పులే. పైగా పెంకుపంతులు కోడలకి లవ్‌లెటర్ రాసినందుకు ఎప్పుడో ఒకసారి తనను పట్టుకొని దేహశుద్ధి చేస్తారు. విజయనగరంలో తన పప్పులుడకవు. బతుకుతెరువు ఎలాగా? అనుకొంటున్న సమయంలో వెంకటేశం పరీక్షలు తప్పి కనిపిస్తాడు. సెలవుల్లో అతగాడికి ఆంగ్లపాఠాలు చెప్పే నెపంతో కృష్ణరాయపురం వెళ్లటానికి అన్నీ సిద్ధపరచుకొని చివరి చూపుగా మధురవాణి ఇంటికెళ్తారు. మధురవాణి ఇంట్లో తనకు సరసానికి బదులు విరసం ఎదురై పూటకూళ్లమ్మ పొరకదెబ్బల నుండి తప్పించుకొని బయటపడి వెంకటేశంతో కలిసి కృష్ణరాయపురం వెళ్తాడు. అక్కడ వెంకటేశానికి పాఠాలు చెప్పటం మాని అతగాడి అక్క బుచ్చమ్మకు ప్రేమ పాఠాలు నేర్పటం మొదలుపెడతాడు. బాల్య వివాహాలు, కన్యాశుల్కం మంచివేనని అగ్నిహోత్రావధాన్లకు చెబుతూ అతని దావాల దస్త్రాలను ఆంగ్లం నుండి తెలుగులోనికి తర్జుమా చేస్తానని అగ్నిహోత్రావధాన్లని లొంగదీసుకుంటాడు. నూతిలోపడిన వెంకమ్మను కాపాడి తానున్న ఇంటికే కాకుండా కృష్ణరాయపురం అగ్రహారానికంతా హరిశ్చంద్రుడైపోతాడు. ఈ పెళ్లి చేసుకుంటే అన్నివిధాలా చెడిపోతానని హాస్యచతురతతో హెచ్చరిస్తాడు. కన్యాశుల్కం, బాల్య వివాహాలు, వేశ్యవృత్తి ఎంతమాత్రం కూడదనీ, విధవలు పెళ్ళాడటం ప్రపంచం మొత్తం మీద వుందనీ, భారతీయ పురాణాలు, శాస్త్రాలు అందుకు అతీతం కావని ఉదాహరణలతో బుచ్చమ్మకు వివరిస్తాడు. ఎన్ని చెప్పినా బుచ్చమ్మ లొంగకపోయేసరికి చివరకి తనతో లేచొస్తే సుబ్బిపెళ్లి తప్పిపోతుందని బుచ్చమ్మను నమ్మించి లేవదీసుకొనిపోతాడు. పూట గడుపుకోవటానికి వేరే గతిలేక తన అన్న లుబ్ధావధాన్ల వద్దకెళ్లి తనను దత్తత తీసుకొమ్మని బతిమలాడతాడు. లుబ్ధావధాన్లు గిరీశం వేసిన బుట్టను బద్దులుకొట్టి ంఉలో పడకుండా జాగ్రత్త పడతాడు. చివరికి గిరీశం సౌజన్యరావు పంతులు వద్ద చేరి తానొక 'నెపోలియన్ ఆఫ్ యాంటినాచ్' అని చెప్పి సౌజన్యరావు పంతులునే భ్రమింపజేస్తాడు. ఊహించని విధంగా మధురవాణి సౌజర్యరావు పంతులని కలిసి గిరీశం వేశ్యాలంపటుడని, మాయలమారని చెపపటంతో సౌజన్యరావు పంతులు డంగయిపోయి గిరీశాన్ని పిలిచి ''ఆషాఢభూతీ నన్నే భ్రమింపజేస్తివే'' ఇకనైనా బుద్ధి తెచ్చుకొని కాలేజీలో చేరి పై పరీక్షలకు చదవమని హెచ్చరిస్తాడు. ఈ మాటలతో గిరీశం 'డామిట్ కథ అడ్డంగా తిరిగింది' అని పనీపాట చేయకుండా తేరగా తిని తిరగటానికి కావలసిన కృష్ణరాయపురం లాంటి మరో చోటను వెతుక్కోవటానికి అక్కడ నుంచి వెళ్లిపోతాడు.

''ఇతడు ఇంగ్లీషులో వేలుపెట్టిన తెలుగు యువకుడు. ఈ సుగుణాల కుప్పకు సంస్కరణాభిలాష కలగటం వింతతూద్ధరణకే నన్నది పాత్రగతధ్వని. ఇదిగాక ఈ పాత్రలో నాటి తెలుగు యువకులు కొందరిలోగల ఇంగ్లీషు వ్యామోహం, దాన్ని అంతో ఇంతో నేర్పిన దాబు, పాపభీతిలేని వర్తనం, తప్పు చేసి దానినే ఒప్పని సమర్థించ గల లోకకంటకమైన నేర్పు, స్వార్థ సాధనకై అలవరచుకునే చాతుర్యం, అవసరం తీర్చుకునేందుకని పొందే నైచ్యం వగైరాలన్నీ పోతపోసి అందించబడ్డాయి''. శ్రీ ముట్నూరి సంగమేశం 'కన్యాశుల్కం : వ్యంగ్యహాస్యం' వ్యాసంలో గిరీశం గురించి చెప్పిన మాటలివి. పాశ్చాత్య భావజాలాన్ని అందిపుచ్చుకొన్న మేలుజాతి ఆంధ్రదేశ ఆంగ్లేయుడు గిరీశమని ఈ మాటలు వల్ల తెలుస్తోంది. మిడిమిడి ఇంగ్లీషు చదువులతో పాశ్చాత్య భావజాలాలకు పట్టుబడి పనీపాటా లేకుండా తిరిగే దేశతిమ్మరులకు గిరీశం

మార్గదర్శి. రాబోయే కాలంలో ఇలాంటి గిరీశాలతో జనం జాగ్రత్తగా వుండాలని ఇందులోని అంతర్యం. ఇలాంటి గిరీశాలు, అతగాడి వారసులు భవిష్యత్తులో ఎక్కువ మంది తయారైతే ఇక్కడి భావి సమాజం ఎటువంటి నష్టాన్ని మూటగట్టుకుంటుందో గురజాడ ముందుగానే ఊహించాడు. అందుకే గురజాడ కన్యాశుల్కాన్ని రూపు మాపటం కోసం రాసిన కన్యాశుల్కం నాటకంలో గిరీశాన్ని కన్యాశుల్కానికి దూరంగానే నిల్పోబెట్టి స్వదేశీరూపమిచ్చి విదేశీ ఆత్మతో తిప్పి చివరికి గిరీశాన్ని అడ్డంగానే తిప్పేశాడు.

"రక్తం మరియు రంగులో భారతీయమైనది. కానీ అభిరుచిలో, అభిప్రాయాలలో నైతికతలో మరియు తెలివిలో ఆంగ్లం (Indian in blood and colour. But English in tests in opinios in moral and in intellect). లార్ట్‌మెకాలే ఫిబ్రవరి 2, 1835న 'Miutes on Indian Eduction' 1835లో లార్డ్ మెకాలె భారతదేశ విద్యా విధానంలో ఆంగ్లవిద్య ప్రవేశపెట్టిన అర్ధశతాబ్ది తర్వాత వచ్చిన నాటకం కన్యాశుల్కం. అప్పటికే ఆంగ్లభాషను నేర్చుకొని పాశ్చాత్య సంస్కృతి వినోద విలాసాల మత్తులో తులతూగుతూ విర్రవీగే యువకులు ఆంధ్రదేశంలో అక్కడక్కడా తయారయ్యారు. వీళ్లంతా మెకాలే అభిప్రాయానికి అక్షరరూపాలే. వీళ్లందరినీ ముద్దగా చేసి గురజాడ అప్పారావు గిరీశాన్ని రూపొందించాడు. గిరీశంలోని ఆంగ్ల భాషాభిమానం, విదేశీభావనలు, వివిద రకాలైన అలవాట్లు, అభిరుచులు, ప్రవర్తన అన్నీ మెకాలే మాటల సారాంశమే. కన్యాశుల్కం రెండవ కూర్పు (1909) నాటికి గురజాడ వయసు 47 సంవత్సరాలు. అప్పటికి వ్యవహార భాషోద్యమంలో ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. రాజకీయంగా కాంగ్రెస్ మహాసభలలో పాల్గొంటున్నాడు. ఆధునికతా అంశాలను తెలిపే ఎన్నో రచనలు చేశాడు. గురజాడకు సమకాలీన సామాజిక నాడి తెలుసనటానికి ఇవన్నీ ఆధార భూతాలు. ఆంధ్రదేశంలో ఆంగ్లభాషా సంస్కృతులకు ఎర్రతివాచీ పరుస్తున్న కాలంలోనే గురజాడ కన్యాశుల్వం రెండవ కూర్పునూ పూర్తిచేశాడు. ఈ నాటక రచనా కాలం నాటి తల్లిదండ్రులు మెకాలే మాటలకు కొనసాగింపుగా కనిపిస్తారు. అందులో భాగమే వెంకమ్మ తన కొడుకు వెంకటేశానికి ఇంగ్లీషు చెప్పించాలని ఆరాటపడిన విధానం. "మనవాడికో మునసబీ ఐనా పోలీసు పనైనా ఐతే రుణాలిచ్చి యీ అగ్గురారం భావులన్నీ కొనేస్తాడు" అనే ఆశతోనే తన కొడుక్కి నాలుగు ఇంగ్లీషు ముక్కలొస్తే చాలని అనుకుంటుంది. ఈ ఆశకు ఆధారం డబ్బు సంపాదన ఒక మార్గమైతే, ఆనాడు ఆంగ్లేయ విద్యనభ్యసించిన వారికి ఆంగ్లేయులిచ్చే ఉద్యోగం గౌరవమార్గం. ఈ మార్గంలో తల్లిదండ్రులతోపాటు యువత కూడా పాశ్చాత్య భాషా సంస్కృతుల పట్ల ఆకర్షితులై మిడిమిడి ఆంగ్ల విద్యతో అమాయకులను తెలివిగా మోసం చేసే విధానాలను అలవాటు చేసుకుంటూ తమ అస్తిత్వాలను చేజార్చుకుంటూ, జులాయిగా తిరుగుతున్నారని చెప్పటానికి గురజాడ గిరీశాన్నొక తార్కాణంగా చూపించాడు. అంతేకాదు మెకాలే ఆశించిన భావితరం వల్ల భారతదేశం సాంఘిక వ్యవస్థ సామాజికంగా ఏమేమి కోల్పోతుందో గురజాడ గిరీశం ద్వారా తెలియపరిచాడు. అప్పటికిది మొదలు. మెకాలే ఆశించిన విధానం, గురజాడ పుట్టించిన గిరీశం ఈనాటికి మహోగ్రరూపాలై సమాజాన్ని భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. నేటికిది వాస్తవం.

హాస్యరస ప్రధానమైన కన్యాశుల్కంలో గిరీశమొక నవ్వులబండి. దీనికి కారణం గిరీశం వాడిన ఆంగ్లం. ఈ ఇంగ్లీషే గిరీశాన్ని మధురవాణికి, వెంకటేశానికి గురువును చేసింది. అగ్నిహోత్రావధాన్లని సమాధాన పరిచింది. రామప్ప పంతుల్ని హేళన చేసింది. బుచ్చమ్మను ప్రేరేపించింది. కరకట శాస్త్రి శిష్యుణ్ణి ఆకర్షితుణ్ణి చేసింది. నాటకంలో అందరినీ మెప్పించింది. ఒక్క రామప్ప పంతుల్ని తప్ప. గిరీశం మాట్లాడే ఇంగ్లీషును తూకమేసిన వాడు రామప్ప పంతులొక్కడే. ఇతగాడు గిరీశం మాట్లాడేది బొట్లేరు ఇంగ్లీషంటాడు. "వాడొట్టి బొట్లేరు ముక్కలు పేల్తాడు. ఆ మాటాలుగానీ కోర్టులో పేలితే చెప్పుచ్చుకుకొడతారు" అని గిరీశం ఆంగ్లభాషా బల హీనతను రామప్ప పంతులు బయటపెడతారు. 'బట్లరు' ఇంగ్లీషనే రామప్ప పంతులు బొట్లేరింగ్లీషన్నాడు. ఇంగ్లాడులో యజమానుల ఇళ్లల్లో వంట యజమానిని

బట్లరు అంటారు. వీళ్లు మాట్లాడే ఇంగ్లీషును బట్లరింగ్లీషు అంటారు. కాబట్టి గిరీశం మాట్లాడే ఇంగ్లీషు ఆంగ్లేయుల సేవకులు, బానిసలు, వంటవాళ్లు మాట్లాడే భాషే తప్ప ఇంగ్లాండులోని విద్యావంతులు మాట్లాడే భాష కాదని రామప్ప పంతులు అభిప్రాయం. అందుకే గిరీశం ఆంగ్లం దొరల కోర్టుల్లో ఆజ్ఞాధికార కార్యాలయాలలో చెల్ల దంటాడు. అగ్నిహోత్రావధాన్లు తన పిటీషన్ ఆర్డర్లు చదివి పెట్టమని గిరీశాన్ని అడిగితే "ఎవడో తెలివి తక్కువ గుమస్తా వ్రాసినట్లుంది. అక్షర పొలితే లేదండి" అంటాడు గిరీశం. "మా వకీలు గడగడా చదివేశాడండి" అని అగ్ని హోత్రావధాన్లు అన్న వెంటనే గిరీశానికి తెలివొచ్చి "నేను మాత్రం చదువలేకనా, అంతకాన్న గళగ్రాహిగా చదువు తాను" అని తనకు ఆంగ్లంపై పూర్తి జ్ఞానం లేని డొల్లతనాన్ని కప్పుపుచ్చుకుంటాడు. దీనిని బట్టి గిరీశానిది శ్రుత పాండిత్యమే కానీ విస్తృత పాండిత్యం కాదని అర్థ మౌతుంది. కోర్టు కాగితాలలోని ఆంగ్లాన్నే చదవులేని గిరీశం ఆంగ్ల అధ్యాపకుడిగా చెలామణి కావడం ఆశ్చర్యకరం. అరాకొరా ఆంగ్లభాషాజ్ఞానంతో ఆనాటి అమాయక జనాన్ని అన్యాయం చేస్తున్న ఇలాంటి గిరీశాలు కొంతమంది సమాజంలోకి దిగుబడై గొప్ప వ్యక్తులుగా చెలామణి అవుతున్నారనటానికి ఈ సన్నివేశం ఋజువు. వాస్తవానికి గిరీశం ఆంగ్ల పండితుడో, కవో అయినట్లయితే వెంకటేశానికి ఆంగ్ల పాఠాలెందుకు చెప్పలేదు? కొన్ని రోజులపాటు ట్యూషన్ చెప్పించుకొన్న మధురవాణికి ఆంగ్లమెందుకు రాలేదు? తన శిష్యపరంపర జాబితా నెందుకు ఎక్కడా ప్రస్తావించలేదు? ఎందుకంటే గరీశ మొక అబద్ధపు ఆంగ్ల భాషా చిత్రిత మాటకారి. గిరీశానికి ఆంగ్లమొచ్చు అది ఇతరులకు జ్ఞానం నేర్పేటంత, కోర్టులో మాట్లాడేటంత, విద్యావంతుల ముందు ప్రదర్శించేటంత ఆంగ్లం రాదు. తన ఆంగ్లభాషా పాండిత్యమంతా చదువు రాని, ఆంగ్లపదాలేవో తెలీని జానపదుల ముందు ప్రదర్శించి తాను ఆంగ్లేయ జాతికి చెందినవానిగా గుర్తించమనటానికే తప్ప సమాజాన్ని ఉద్ధరించ టానిక్కాదు. సమకాలీన ఆంధ్రుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని ఆంగ్లడాబుతో మోసం చేసి బతికే జలతారు తెరల లాంటి వ్యక్తులను గుర్తించటానికి గిరీశమొక తార్కాణం. గిరీశం ఆంగ్లం ద్వారా మనకు తెలిసిందేమిటంటే మనకు ఆంగ్లేయులు ఇచ్చిన ఆంగ్లం బానిస భాషేగానీ సిసలైన ఆంగ్ల కాదు.

"గిరీశం పాశ్చాత్య నాగరికతలోని పైపై మెరుగులను మాత్రమే సమకూర్చుకొని మారుమూల పల్లెల మూర్ఖ జనుల వద్ద ప్రదర్శిస్తూ నిక్కుతూ, వారిని మార్చటానికిగాక ఏ మార్చటానికి మాత్రమే ఈ నాగరకితను వాడుకొన్నాడు. తనది వేషభాషల నవ్యత్వమేగాని సంస్కార భవ్యత్వం కాదు. వాళ్ళు బార్బరస్ పీపుల్ నిజమే. తను సివిలైజ్డ్ ఇది కూడా నిజమే. అయితే తాను రోగ్ కూడా, సవిలైజ్డ్ రోగ్!" అని రమణారెడ్డి గారు 'తెలుగు సూర్యుడు' వ్యాసంలో అంటారు. షేక్స్‌ఫియర్ ఫాల్‌స్టాఫ్‌కు ప్రతి బింబమైన గిరీశం పాశ్చాత్య రాజ్యాంగ వ్యవస్థలోని స్వార్ధపరత్వానికి గుర్తు. అందుకే గురజాడ గిరీశాన్ని 'ఎప్పటికెయ్యది ప్రస్తుతమో' దాని వరకే చిత్రించాడు. అందుకే గురజాడ గిరీశాన్ని కన్యాశుల్కం రూపుమాపే తెరకవతల నుంచే తిప్పాడు. ప్రఖ్యాతనటుడు బళ్ళారి రాఘవ అంటారు. "బాధ్యతారహిత ఆంధ్ర యువజన హృదయానికి ప్రతినిధి గిరీశం" అని, పాశ్చాత్య భాషా సంస్కృతులను ధరించి బలాదూర్‌గా తిరిగే గిరీశం లాంటి వ్యక్తి సమాజానికి పాముకోర లాంటి వాడని బళ్ళారి రాఘవ గారికే కాదు కన్యాశుల్కం రాసిన గురజాడకూ తెలుసు. విచిత్రం ఏమిటంటే కన్యాశుల్కం ప్రస్తావనతో మొదలుకాదు. నాటకమంతా పొట్టకూడి కోసం నిస్సిగ్గుతో బతుకుతూ, నిత్యం బొంకుతూ కనిపించే గిరీశంతో బొంకులు దిబ్బకాడ మొదలవుతుంది. బొంకు అనే పదానికి అబద్ధం పర్యాయపదమైతే తప్పుకోవటం, ముఖం చాటెయ్యటం అనేవి నారార్థాలు. విజయనగరం 'బొంకులదిబ్బ'కొక కథుంది. ఒక ఫ్రెంచి ఇంజనీరు ఆ స్థలంలో బోరేసి నీళ్లు తెప్పిస్తానని కొన్ని గొట్టాలు భూమిలోకి దింపి మధ్యలో వదలి వెళ్లిపోవటంతో ఆ ప్రాంత ప్రజలు దీనిని బొంకుల దిబ్బ అంటారని ఒక వాడుకుంది. అంతేగాదు ఈ స్థలంలో సాయంకాలపూట గురజాడ ఆయన మిత్రులతో కలిసి వేళాకోలాలాడే

వాడట. పాశ్చాత్య గుండెనంటించి నాటకమంతా తిప్పిన గిరీశం పాత్రను కూడా గురజాడ ఈ దిబ్బనుంచే, అదీ సాయంకాలం పూటే పుట్టించి, కదిలించి నాటకమంతా బొంకిస్తూ తిప్పాడు. ఎదుటివారితో గిరీశం బొంకే బొంకులు కప్పిపుచ్చటానికి గురజాడ గిరీశానికి ఆంగ్ల భాషను ఆకర్షిత భాషగా ప్రవేశపెట్టాడు. నాటకమంతా గిరీశం తన ఆంగ్లంతో అటు హాస్యాన్ని ఇటు మోసాన్ని చేస్తూనే వుంటాడు. గిరీశం నాటకంలోని ప్రతి పాత్రకు ముందుగా లోకాన్ని మరమ్మత్తు చేయటానికొచ్చిట్టు కనిపించి కొంతకాలానికి మాయలపకీరుగా తేలిపోయి మాయమౌతుంటాడు. తను చేసే మాయాజాలం ఎవరి వద్దయినా తేలిపోయిందని ముందుగా పసిగట్టాడా అంతే అటుంచి నరుక్కొస్తాడు. మోసగాడైన శ్రీ యన్. గిరీశం నాటకంలో ఒక్కొక్కరికి ఒక్కో విధంగా ఇలా అనిపిస్తాడు. తనకు తాను ఆంగ్లేయుడు, పాఠకులకు నాగరికుడు, మధురవాణికి కిరస్తానీ, పూటకూళ్లమ్మకు కుక్క, అగ్నిహోత్రావధాన్లకి తురకడు, కరకటశాస్త్రికి మోసగాడు, రామప్ప పంతులకి కొంపలు ముంచే కొరివి, వెంకటేశానికి లోకాన్ని మరమ్మత్తు జేసే సంస్కారి, వెంకమ్మకు ప్రాణదాత, సౌజన్యరావు పంతులకి ఆషాఢభూతి, కరకట శాస్త్రి శిష్యుడికి ఆంగ్ల పండితుడు. గిరీశం ఇంతమందికి ఇన్ని రకాలుగా కనిపంచటానికి కారణం అతడు ఆంగ్లేయుడైన ఆంధ్రుడవటం వల్లే. ఇందులోని లోతైన విషయం గిరీశం ద్వారా యువతను సంస్కరించటమే.

ఆంధ్రుడైన గిరీశం తనకు తాను ఆంగ్లేయుడనని ఒప్పుకొన్న సందర్భాలు నాటకంలో చాలా వున్నాయి. "మైలా గియిలీ మా ఇంగ్లీషు వారికి లక్ష్యం లేదు" అని తనను స్వయంగా ఆంగ్లేయుడిగా ప్రకటించుకొంటాడు. "మీరు కిరస్తానం అయితే కావచ్చును. నేను కిరస్తానం ఇంకా కాలేదు. మీరు కిరస్తానం అన్నమాట యిప్పుడే ఒహరు చెప్పగా విన్నాను" అని మధురవాణ అంటుంటే గిరీశం కాదనలేకపోతాడు. మధురవాణి వద్దకొచ్చి తన మతం గురించి చెప్పిన ఆ వ్యక్తి ఎవరని గద్దిస్తాడే కానీ తాను కిరస్తానిని కాదని మధురవాణితో గట్టిగా వాదించ లేకపోతాడు. ఆంగ్ల దొర కావాలంటే తనకు భాషతోపాటు మతం కూడా ప్రధానమే అనుకున్నాడమేమో? ఆంగ్లే యుడిగా మారిన గిరీశం ఈ దేశంలో ఎందుకున్నాడంటే కేవలం బుచ్చమ్మ లాంటి వాళ్లను పెళ్లి చేసుకోవటానికి తప్ప ఇక్కడున్న గతుకుల సమాజాన్ని సంస్కరించటానికి కాదు. ఒకవేళ బుచ్చమ్మలాంటి వాళ్లు తనను పెళ్లి చేసుకోనంటే యవరికీ చెప్పకుండా రాత్రికి రాత్రే లేచి తన దేశానికి వెళ్ళిపోతాడు. అంటే గిరీశం తాను ఈ దేశంవాడిని కాదు విదేశీయుడనని ఒప్పుకుంటాడు. గిరీశం ఆత్మహత్య చేసుకొని చనిపోవాలన్నా, తనకు కోపమొచ్చి ఎవరినైనా చంపేయాలనుకున్నా తనను తాను చంపు కోవాలన్నా తెల్లవాడి ఆయుధమైన పిస్తోలుతో ఒళ్ళు తూట్లు పడేటట్లు ఢాఢామని కొట్టేసుకుంటాడు, కొడతాడు. బైరాగి అంజనం వేసి హంతకుణ్ణి పట్టిస్తాడని హెడ్డు చెప్పినప్పుడు అక్కడేవున్న గిరీశం "డామ్ నాన్సెన్స్ - గ్రాస్ - సూపర్ స్టిషన్ యీ వెఱ్ఱి కబుర్లు యేదొర నమ్ముతాడు" అని తనను దొరగా ఊహించుకొని పరోక్షంగా అంజనాన్ని నేను నమ్మనని కొట్టిపారేస్తాడు. చివరికి న్యాయమూర్తి సౌజన్యరావు పంతులు వద్ద స్నేహితులు తనను 'నెపోలియన్ ఆఫ్ యాంటీనాచ్" అంటారని గొప్పగా చెప్పకుంటూ పొంగిపోతాడు. సబ్బి పెళజ్ల చెడగొట్టటానికి లుబ్ధావధాన్లకు ఉత్తరం రాస్తూ 'శ్రీ యన్. గిరీశం' అని రాసుకుంటాడే గానీ "నేమాని గిరీశము' అని రాయడు. చెప్పకోడు. ఆంధ్ర పాఠక లోకమంతా గిరీశాన్ని ఆంధ్రుడుగా కాకుండా ఆంగ్లేయుడిగా గుర్తించాలన్న అభిప్రాయంతో గురజాడ గిరీశాన్ని దొరలరూపిగా చిత్రించాడు. ఆంగ్లేయ సంస్కృతిని ఒంటికి పట్టించుకొని తిరగాలనుకునే భారతీయులకు గిరీశం ఇలా కనిపించి సంస్కరిస్తాడు.

గిరీశం బ్రాహ్మణుడు. కానీ సమకాలీన రోజువారీ బ్రాహ్మణ జీవన విధానం గిరీశంలో మచ్చుకు కూడా కనిపించదు. తెల్లదొరల పాశ్చాత్య జీవన విధానాన్ని తనివితీరా అనుభవించాలనే కోరికున్న గిరీశం స్వచ్ఛమైన పాశ్చాత్యప్రాణే. గిరీశం అలవాట్లన్నీ ఆనాటికి ఆంగ్లేయు లువే కానీ ఆంధ్రులవి కావు. చుట్ట కాల్చటం వల్లే దొరలు గొప్పవాళ్లయ్యారనుకొని తెల్లోళ్లు కాల్చే ఖరీదైన చుట్ట

కాలుస్తుంటాడు. అది లేకపోతే అతనికి కాలం, జీవితం రెండూ నడవవు. "మీ వల్ల నాకొచ్చిందల్లా చుట్టకాల్చటం వొక్కటే" అని వెంకటేశం గిరీశాన్ని నిష్టూరంగా అన్నప్పుడు గిరీశం "చుట్టకాల్చని ఇంగ్లీషువాణ్ణి చూశావూ" అంటూ చుట్టకాల్చుతూ తనకొక ఆంగ్ల దొరగా గుర్తించమని సూచిస్తాడు. చుట్ట గురించి సూత ఉవాచను ఉటంకిస్తూ 'టొబాకోపనిషత్తు' సారాంశాన్ని వెంకటేశానకి వివరిస్తాడు. ఇదొక్కటే కాదు మధురవాణితో తీయించుకున్న పోటీలకు డబ్బువ్వలేక బ్రాహ్మనులు మూడోకన్నుగా భావించుకునే జంఝప్పోస మీద ప్రమాణం చేస్తాడు. "ఇన్నాళ్ళకి జంఝప్పోస వినియోగంలోకి వచ్చింది" అంటూ జంఝప్పోసను చిన్న అబద్దానికి సునాయాసంగా వాడేసి సంతృప్తి పడతాడు. ఆంగ్లేయుల జీవనశైలికి, ఆచార సాంప్రదాయాలకు ఏ మాత్రం సంబంధంలేని జంజప్పోస గిరీశానికి కరివేపాకుతో సమానం. ఇది బ్రాహ్మణ కుటుంబంలో అరుదు. ఇంతేకాదు సంధ్య వార్చటాన్ని వేళాకోలంగా అనుకోవటం, తిండికోసం చమక పారాయణం చేస్తాననటం ఇవన్నీ ఆంగ్లేయుడైన గిరీశంలో సర్వసాధారణంగా కనిపిస్తాయి. ఈ కోణంలోనూ గిరీశం ఆంగ్లేయుడిగానే కనిపిస్తాడు.

ఆధునికీకరణను అందిపుచ్చుకోకుండా వుంటే ఛాందస్తులకు సంస్కరించటానికి గిరీశం ఇలా కనిపిస్తాడు. ఆంగ్లేయ దొరలంటే గిరీశానికి అమితమైన అభిమానం. "యింగ్లీషువాడు సోమరితనం ఒప్పడండీ..., లాభంలేని పని యేదీ దొరచెయ్యడండి మామగారూ..., యింగ్లీషు వాడు థింక్ అన్నాకోయి.., మన పుస్తకాల్లో మర్మం కనుక్కొని దొర్లు బాగుపడుతున్నారు..." ఇలా మాటిమిటికీ గిరీశం ఆంగ్లేయుల విధానల్ని పొగుడుతూనే వుంటాడు. ఎందుకంటే గిరీశం దృష్టిలో "మనవాళ్లు పుట్టి వెధవాయిలు", పాశ్చాత్యభిమాన దురంధరుడైన గిరీశానికి ఆంగ్లేయ విధానాలే కాదు ఆంగ్ల కవులన్నా, అధికారులు, నాయకులన్నా, తత్వవేత్తలన్నా చాలా ఇష్టం. ఆంగ్ల ప్రఖ్యాత నాటక రచయిత షేక్స్‌ఫియర్‌ను తలచుకున్నప్పుడల్లా పులకించిపోతుంటాడు. అందుకే తన శిష్యుడు వెంకటేశాన్ని 'మై డియర్ షేక్స్‌ఫియర్' అని పిలుచుకుంటూ పొంగిపోతుంటాడు. నాటకం మొదట్లోనే ఇంగ్లాండ్ పంచాంగ రూపకర్త పూర్రిచర్డ్ చెప్పి "పేషన్స్ వుంటే గాని లోకంలో నెగ్గలేం" అన్న మాటను పవిత్రంగా తలచుకుంటాడు. ఇంగ్లాండుకు ముఖ్యమంత్రిగా పనిచేసిన గ్లాడ్సన్‌ను గుర్తుచేసుకుంటూ "మన కంట్రీయే ఇండిపెండెంటు అయితే గ్లాడ్సన్‌లాగా దివాన్గిరీ చెలాయిస్తాను" అని పగటి కలలుకంటాడు. విడో పైన కవిత్వం రాసి ఇంగ్లాండు కవి టెన్నిసన్ గుండె కొట్టుకొనేలా కవిత్వం రాశానని సంబరపడతాడు. గిరీశం ఆంధ్రుడిలా పుట్టినా ఆంగ్లేయ సాహిత్యానికి, చరిత్రకు, సంస్కృతి నాగరికతలకు ఆకర్షితుడై తన జీవన విధానాన్ని కొన సాగిస్తూ, ఆంగ్లేయునిలా చెలామణి అవ్వాలని ఉవ్విల్లూరుతుంటాడు.

దొరల వారసుడిగా కనిపించే గిరీశానికి భారతదేశ విద్యావ్యవస్థ మీద చులకనభావముంది. 1835లో మెకాలే భారతదేశంలో ప్రవేశపెట్టిన విద్యావిధానం వల్ల ప్రాంతీయ భాషలకు ఆదరణ తగ్గి విదేశీ భాషా వ్యవహారాల పట్ల మోజు పెరుగుతోందన్న విషయాన్ని గిరీశం చెబుతూ "తెల్లవాళ్ల స్కూళ్లలో తెలుగు పద్యాల మీద ఖాతరు లేదండి. యంతసేపూ జాగర్ఫీ, గీగర్ఫీ, అర్థమేటిక్, ఆల్జీబ్రా, మాథమ్యాటిక్స్ యివన్నీ హడలేసి చెప్తారండీ" అంటాడు. ఆంగ్లేయుల పాలనతో స్థానిక భాషల పట్ల నిర్లక్ష్య వైఖరుందని చెప్పిన సత్యమిది. ఈ నేపథ్యంలో ఆంగ్లేయులు ఆంగ్లవిద్యను నేర్పే పద్ధతిలో పట్టుబట్టి, భయపెట్టి భట్టీపద్ధతిలో తర్ఫీదు ఇవ్వటం ఆ కాలంలో పెద్ద ఎత్తున కొనసాగుతుందని గురజాడ గిరీశంతో ఇలా చెప్పించాడు. గిరీశానికి ప్రాంతీయ భాష మీదే కాదు ఇక్కడి పురాణ, ఇతిహాసాల మీద కూడా చులకన అభిప్రాయమే.

ప్రాచీన కావ్య పురాణాలలోని మన్మథుని బాణాలను గురించి చెబుతూ "వీడి బాణాలు పువ్వులటోయి?" ఆ మాట యవడు నమ్ముతాడు? వెర్రికుట్టె యెవడైనా నమ్మాలిగాని" అని ఎక్కిరిస్తూ మన్మథుని బాణాలు పువ్వులు కావు. అని లోపల తహతహ పుట్టించే పోలీసువాళ్ల లాఠీ దెబ్బలాంటివని కొత్త వర్ణనకు తెరలేపుతాడు.

మన్మథునివి పూల బాణాలని నమ్మేవాళ్లని వెర్రివాళ్ల కింద జమకడతాడు. విధవా వివాహ చర్చలో భాగంగా నల చరిత్రలోని దమయంతి స్వయంవరం ఘట్టాన్ని తీసుకొని "లోకంలో వుండే రాజులంతా వెధవని పెళ్లాడటానికి వచ్చారట" అని నలమహారాజు బతికుండగనే దమ యంతిని విధవను చేస్తాడు. పరిపక్వతలేని గిరీశం జ్ఞానానికి ఇదొక నిదర్శనం. కరకట శాస్త్రి శిష్యుణ్ణి తన ఆంగ్లభాషా చాతుర్యంతో వశపరచుకొని అతగాడిచేత "పనికొచ్చే ముక్కవొక్కటీ యీ పుస్తకంలో లేదు" అని కాళిదాసు కావ్యాన్నే పనికిరాని కావ్యంగా పలికిస్తాడు. ఈ విధంగా గిరీశం విదేశీ భావజాలం పరంపరతో స్వదేశీ విశేషా లెన్నింటినో అడుగడుక్కీ ఎగతాళి చేస్తూనే వుంటాడు. భవిష్యత్తులో ఇలాంటి గిరీశాలు తయారైతే వర్థమాన భారతీయ సమాజం స్థానికంగా ఏమేమి కోల్పోవలసి వస్తుందో గురజాడ ఊహించే గిరీశంతో ఇంతలా పరికించాడు. గిరీశం ఎత్తిచూపించిన చాలా అంశాలను మనం సంస్కరించుకోవాల్సిన అవసరం వుందని హెచ్చ రించాడు. అంతేనా, నాటి పరిస్థితుల్ని అంచనావేసి తర్వాతికాలం వారు తెలియని ఆంగ్లభాష, సంస్కృతుల బారినపడకుండా భావితరాలను మేల్కొలపాలని కాలం కన్నా ముందే పరిస్థితులను ఊహించాడు గురజాడ అందుకే గురజాడ మహాకవి.

"మనం ఏదైనా వేషం వేశామంటే ఒకడు చూస్తున్నా డని అనుకున్నప్పుడు ఒకడు చూస్తూ వుండలేదను కున్నప్పుడూ కూడా, ఒక్కమోస్తారుగా వేషం నడిపిస్తే సేఫ్‌సైడ్. చూస్తున్నావు కావా రోజా నేను యెంతసేపు ఒకధ్యానం చేస్తానో" వేషాలు వేస్తూ మోసాలు చేయటమే గిరీశలోని వింతతత్వం. నాటకం మొత్తం ఇలా అబద్దమే గిరీశాన్ని బతికిస్తూ వస్తుంది. ఈ అబద్ధపు ఆయుధం ఎక్కువగా స్త్రీల వద్దే ప్రయోగించాడు. గిరీశం ఎన్ని వేషాలు వేసినా, అబద్ధాలు ఆడినా అవి సరాసరాలకోసమేనని పూటకూళ్లమ్మ, వెంకుపంతులు, కోడలు, మధురవాణి, అచ్చమ్మ, బుచ్చమ్మలాంటి వాళ్లను కదిపితే తెలుస్తుంది. బుచ్చమ్మను బుట్టలో వేసుకొంటే వచ్చే లాభాలను నష్టాలను బేరీజు వేస్తాడు. వ్యాపార లావాదేవీలకు చెందిన డెబిట్ క్రెడిట్‌లను తూకమేసుకుంటాడు. చివరికి బుచ్చమ్మను పెళ్లి చేసుకుంటే రెండు మూడు రకాలుగా లాభం వుందని నిర్ణయించుకున్నాకే ఆమెను లేవదీసు కొనిపోతాడు. ఈ పనితనమంతా ఆంగ్లేయుల వ్యాపార లావాదేవీలకు చెందిన బుద్ధికుశలతకు తార్కాణం. గిరీశం అవసరం కన్యాశుల్కానికి లేదు. గిరీశానికి కన్యాశు ల్కం వల్ల అన్యాయమైపోయిన అమాయక కన్యల అవసరం వుంది. దీనికోసం గిరీశం ఏమైనా చేస్తాడు. ఎంతమందినైనా బలి తీసుకుంటాడు. గిరీశానికున్న స్త్రీలోలత్వం అలాంటిది. గిరీశం బుచ్చమ్మను విధవా వివాహం చేసుకునేది స్వర్గసుఖాలను అనుభవించటానికే గాని విధవా సమాజాన్ని ఉద్ధరించటానికి కాదు. 'రెండేసి మూడేసి సంతానాలు కలిగి తురకాడితోనో దూదేకుల వాడితోనో లేచిపోవటానికి సిద్ధంగా వున్న దండు ముండల్ని విడోమారేజెస్ చేసుకుంటే హెల్? పూటకూళ్లమ్మ లాంటి ముండని పెళ్ళాడ్డం విడోమారేజి అనిపించుకోదు. అది దొంగముండా మారియేజి" అనుకునే ఇతగాడి దృష్టిలో విధవా వివాహం సుఖముద్రితమే, సంస్కరణకాదు. ఇలాంటి గిరీశం చేత కన్యాశుల్వం లాంటి దురాచారాన్ని రూపుమాపే ప్రయత్నం చేసుంటే కన్యాశుల్కం నాటకం ఎప్పుడో మూలపడి వుండేదేమో? అందుకే గురజాడ గిరీశాన్ని కన్యాశుల్వం రూపుమాపూ సంస్కరణకు దూరం పెట్టాడు. ఆంగ్లేయుల విధానాల వల్ల భవిష్యత్తులో యువకులు తయారు కావాల్సిన ఎన్నో జాగ్రత్తలను గురజాడ గిరీశం ద్వారా సూచించాడు. పరోక్షంగా భావి ఆంధ్రదేశ తీరుతెన్నులను ఇలా గిరీశంతో దృశ్యరూపంగా చూపించాడు. ఇది నీడను చూపించి అసలు రూపాన్ని చూపించటం లాంటిది. ఇటువంటి సంస్కరణను ఆశించి సమాజాన్ని ఉద్ధరించటానికి సరైన జ్ఞానమున్న యువకులు తయారు కావాలని గురజాడ గిరీశాన్ని ఇలా తీర్చిదిద్దాడు.

భారతీయ సమాజంలో రామాయణ, భారతాలకు ఎంతో ప్రాధాన్యత వుంది. రామాయనంలో రావణా సురుడు, భారతంలో కౌరవులు అపారమైన తీరని కోరికలతో చెలరేగి అవలక్షణాలను అందిపుచ్చుకొని

పతనమైపోయారు. వీళ్ల జీవిత కథల ద్వారా భారతీయ సమాజం ఎలా వుండకూడదో, ఎలాంటి పనులు చూయ కూడదో తెలుసుకునింది. ఈ ధోరణిలోనే గురజాడ కన్యాశుల్కంలో గిరీశాన్ని తీర్చిదిద్దాడు. రావణ కౌరవులకు ప్రతీకగా నిలబెట్టాడు. ఆధునిక సామాజిక నిర్మాణంలో తమ కర్తవ్యాలను మరచి విదేశీ సంస్కృతిలో కులికే యువతను సంస్కరించటానికి గిరీశాన్ని ఒక బెత్తంలా వాడాడు. గిరీశం పాత్ర కాలంతో సంబంధం లేకుండా గురజాడ గిరీశాన్ని చదవాలి, తెలుసుకోవాలి. మనలోని బలహీనతల్ని, లోపాలను గిరీశం ముందు నిలబడి తడిమిచూసుకోవాలి. దీనికోసమే గురజాడ ఆంధ్రుడైన గిరీశాన్ని ప్రతినిధిగా మలచడంలోని ప్రధాన ఉద్దేశ్యం.

**ఆధార గ్రంథాలు :**

1. గిడుగు సీతాపతి - నాటకాలు - నా అనుభవాలు.
2. శ్రీసంగమేశం - కన్యాశుల్కం - వ్యంగ్యం హాస్యం.
3. రమణారెడ్డి - తెలుగు సూర్యుడు.
4. గురజాడ అప్పారావు - కన్యాశుల్కం.
5. Lord Macaulay - Minutes on Indian Education.

★★★

# కొలకలూరి ఇనాక్ ఆకలి కథ – ఒక పరిశీలన

– డా॥. కర్రి శ్యామలా దేవి, తెలుగు అధ్యాపకురాలు, అన్నవరం సత్యవతీదేవి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వ), కాకినాడ.

తెలుగు సాహితీ ప్రక్రియలన్నింటిలోనూ బహుముఖ ప్రజ్ఞా పాటవాలు కలిగిన ప్రముఖ రచయిత కొలకలూరి ఇనాక్.వీరి రచనలు సామాజిక చైతన్య దృక్పథంతో, హేతువాద దృక్పథంతో సృజించబడతాయి. మనుషుల స్వార్థబలంతో సమాజంలో వేళ్ళూనుకున్న కులవ్యవస్థ, ఆర్థిక అసమానతల నడుమ కనుమరుగవుతున్న మానవతా విలువలను మేల్కొలుపుతూ ఆవిష్కరించ బడిన కథ ఆకలి.

ఆకలి ఎంతో గొప్పది. జీవసృష్టి మొత్తం ఆకలనే ఛట్రంలో బిగించబడి తిరుగుతుంది. జీవులలో అత్యంత తెలివైన ప్రాణిగా పరిగణింపబడుతున్న మనిషి ఆకలిపై గెలుపు సాధించాలనే ప్రయత్నమే నాగరికతకు మూల మైనది. ఆ నాగరికతా నిర్మాణక్రమంలో భాగంగా రూపుదిద్దుకున్న వ్యవస్థీరృత విధివిధానాలే కాలక్రమేణా మనుషుల స్వార్థం, ఆధిపత్యపు ధోరణుల ప్రభావంతో తమ స్వస్వరూపాన్ని వీడి వ్యక్తుల మధ్య అంతరాలను సఅష్టించాయి. అలాంటి అంతరాల మాటున మాయమై పోయిన మనిషి తత్వాన్ని అన్వేషిస్తూ వాస్తవాన్ని పాఠకుల ఆలోచనలకు వదిలేస్తూ రచింపబడిన కథ ఆకలి.

**కథ ఇతివృత్తం :**

కథలో ప్రధాన పాత్ర చిన్ని. ఎడం పల్లెకు చెందిన ఏడేళ్ల వయస్సు గల చిన్న పిల్ల. చిన్నికి అమ్మ, నాన్న, అక్క, తమ్ముడు ఉన్నారు. తండ్రి కూలి తెస్తే కూడు, లేదంటే పస్తు కూలీపని కోసం ప్రక్క ఊరికివెళ్ళిన తండ్రి తిరిగిరాక పోవడంవల్ల చిన్ని అన్నం తిని మూడు రోజులైంది. తల్లి నిండు గర్భిణి బలహీనతతో అనారోగ్యంతో మంచాన పడివుంది. ఎడం పల్లెలో అందరి జీవితాలు అంతంత మాత్రంగానే ఉండడం వలన అప్పు కూడా దొరకక మంచినీళ్ళు తాగివున్నారు. చిన్ని అక్కకు పదేళ్ళు. హొటల్ శంకరయ్య దగ్గరకెళ్ళి ఏదోకటి తినడంతో వాడికి ఆకలి లేదు. చిన్ని కూడా వెళ్ళి అడుగుదామంటే తమ్ముడికి కూడా పెట్టడం మానేస్తాడేమోనే భయం, అన్నం వండిన వాసనవచ్చిన ప్రతి ఇంటి చుట్టూ తిరుగుతూ ఎక్కడా ఆకలి తీరక దుఃఖిస్తుంది.

సంవత్సరం క్రితం జరిగిన లారీ ప్రమాదంలో చావు తప్పి బ్రతికిన చిన్నికి లారీ ఓనరు నాలుగునెలలు నెలకు వంద రూపాయిలిచ్చి ఆర్థికంగా, మంచి ఆహారం ఇచ్చి శారీరకంగా తేరుకునేలా చేసాడు.గాయాల నుండి తేరుకున్నాక చిన్నికి లారీ ఓనరు ఆహారం ఇవ్వడం మానేయడంతో అలాంటి ఆహారం తినాలనేకోరిక బలంగా ఉండేది. మూడు రోజులుగా ఏమీ తినకపోవడం వల్ల కలిగిన దుఃఖంతో సరుకులు రవాణా చేస్తున్న లారీని చూసి మళ్ళా ప్రమాదం జరిగితే మంచి ఆహారం దొరుకు తుందని, ఆకలి తీరుతుందనే ఆశతో లారీకి ఎదురుగా వెళ్ళి ప్రాణాలు కోల్పోయి ఆకలిని జయిస్తుంది చిన్ని.

**సామాజికాంశాలు :**

రచయిత ఇనాక్ గారు ఆకలి కథలో సమాజంలో పాతుకుపోయిన కుల, ఆర్థిక అంతరాలనే కాక మనుషులు మర్చిపోతున్న మనిషితత్వాన్ని గుర్తు చేస్తూ, మానవత్వాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరాన్ని సూచించారు.

**ఆకలి :**

ప్రకృతిలో ప్రతి జీవికి సహజమైంది ఆకలి. కాని మనుషులు ఏర్పరిచిన అంతరాల నడుమకొందరి పాలిట శాపంగా పరిణమించడం ఆకలి కథకు మూలం. మూడు రోజులుగా ఏమీ తినక, తినడానికి లేక, పెట్టేవారు అంతకంటే లేక, ఏడ్చి, కుమిలి, దుఃఖించి ఆకలిని దూరం చేసుకుందామనే ఆశతోప్రాణాలు కోల్పోయింది చిన్ని. మూడు రోజులుగా ఏమీ తినకపోవడం వలన అన్నంఉ డికిన వాసన వచ్చిన ప్రతి ఇంటికి వెళ్లడం, అన్నం దొరకదని తెలిసి కుమిలి ఏడవడం, హొటల్

శంకరయ్యని అడిగితే తమ్ముడికి కూడా తినడానికి పెట్టడంమానేస్తాడేమోననిభయం, కుడిపల్లె పిల్లోడి చేతిలో అరటిపండు లాక్కోవడానికి ప్రయత్నించి పడిపోవడం, చివరకు లారీ ప్రమాదం జరిగితే అన్నం దొరుకుతుందేమో నన్న ఆశతో లారీకి ఎదురెళ్ళడం అన్నీ ఆకలి చిన్నితో చేయించిన పనులు.

మనిషి చేత ఏ పనైనా చేయించగల శక్తి ఆకలికి ఉంది. 'బ్రెడ్ తిన్న నోటితో గొడ్డుకారం తినాలన్నా, పళ్ళరసం తాగిన గొంతుతో వచ్చిపులుసు గానీ, పున్నీళ్ళు గాని తాగాలన్నా,స్వీట్స్ తిన్న నాలుకతో పప్పుచారు కూడు తినాలన్నా మొదట్లో వాంతి వచ్చేది. ఆకలి దేవుడిచ్చిన వరం. క్రమంగా ఆకలిముందు వాంతి పరారయింది. చిన్ని మళ్ళీ మునుపటి తిండికి అలవాటు పడింది. కానీ ఎప్పుడైనా ఈమధ్య తిన్న తిండి దొరికితే బాగుండునన్న ఆశపొడసూపుతూ ఉంది'.

అందుకే చిన్నికి జరిగిన ప్రమాదంలో లారీ ఓనరు నష్టపరిహారంగా నాలుగు నెలలునెలకి వంద రూపాయలు, ఆరు నెలలు మంచి ఆహారం ఇవ్వడం చిన్నికి, చిన్ని కుటుంబానికి ప్రమాద తీవ్రతను మరిచేలా చేయడమే కాక అదృష్టంలా, మంచి ఆహారం తినేందుకు జరిగిన మేలుగా భావించేలా చేయడం ఆకలికున్న బలాన్ని నిరూపిస్తుంది.

**కుల వ్యవస్థ :**

ఇనాక్ గారు ఆకలి కథ ద్వారా సమాజంలో పాతుకు పోయిన కుల వ్యవస్థను పరిచయం చేస్తూ సమానత్వ భావన కాంక్షించని వ్యవస్థ తీరును విమర్శించారు.

రోడ్డుకిరువైపులా ఉన్న కుడిపల్లె ఎడంపల్లెకు గాని ఎడమ కుడికి గాని పెరగకుండా "వేదకాలం నాటి శాసనంలా ఆధునిక కాలంలో వంచనలా" అంటూ వేదకాలం నుండి ఆధునిక యుగము వరకు మార్పు చెందని కులవ్యవస్థను "ముసలిది ముతకది కాదు వట్టిది మట్టిది కాదు సిమెంట్ రోడ్డు"తో అని ఉపమానించి మార్పు నోచుకోని కుల వ్యవస్థ యొక్క తీరుని వివరించారు.

కుడిపల్లె పిల్లవాడి చేతిలో ఉన్న అరటిపండు లాక్కోవడానికి ప్రయత్నించిన చిన్నిని పిల్లోడి అన్న మొద్దుముండ అని తిట్టడం, ఎదిరించిన చిన్ని చెంప పగలగొట్టడం కులపరంగా ఎగువ స్థాయిలో ఉన్నవారి అహంకారాన్ని తెలుపగా, పిల్లవాడి అన్న కొట్టిన చెంప దెబ్బకు నేలపై పడిన చిన్ని "అమ్మ అని అంటేవినలేదు, విన్నా రాలేదువచ్చినా ఏమీ అనలేదు, అసలు కొట్టనే లేదు కొడితే ఆమెకే పరాభవం అనడం" సమాజంలోని కులవివక్షకు నిదర్శనం.

**ఆర్థిక సమానతలు :**

సమాజంలో వ్యక్తుల జీవన స్థితిగతులను ఆర్థిక పరిస్థితులు నిర్ణయిస్తాయనడం కాదనలేని సత్యం. కానీ ఆర్థిక అంతరాలకు కారణం ఏమిటి అనేది ప్రశ్నకు జవాబు మాత్రం ఎవరూ చెప్పలేనిది, చెప్పినా అంగీ కరించలేనిది, అంగీకరించినా వ్యవస్థలోకి వాస్తవమై రానిది. ఆ కారణం తెలియకనే చిన్ని నడవటం నేర్చు కొంటున్న కొడుకు చదవటం నేర్చుకోవడం కోసం బడికి పంపాలని వెంట తీసుకుపోతున్న తండ్రి, 'తలలో పూలు సిల్క్ జాకెట్టు! సిల్కులంగా! అవసరం లేకపోయినా పరికిణి" నడక, తల, కళ్ళు, కడుపులో అన్నకోశం నిండా కూడు, ఒళ్లంతా ఉత్సాహపు వెల్లువగా ఉండి స్కూల్ నుంచి వస్తున్న చిన్ని అక్క వయసున్నపదేళ్ల అమ్మాయి, "ఆరోగ్యంగా ఉన్న కొడుక్కి అనారోగ్యం ఎక్కడుందో వెదుకుతూ" బస్తీ హాస్పటల్ నుంచి బస్సు దిగి వస్తున్న రంగసామి కూతురు, చేతిలో రెండు అరటిపండ్లతో వచ్చిన కుడి పల్లె కుర్రాడు, ప్రమాదం జరిగినప్పుడు బిస్కెట్టు, బ్రెడ్, ఫలాహారాలు అందించి ఆరు నెలల తర్వాత ఆహారం అందించడం మానేసిన లారీ ఓనరు అందరూ మూడు రోజులుగా తిండి లేక అలమటిస్తున్న చిన్నికి ప్రశ్నలుగా కనిపించారు.

ప్రశ్నలకు బదులు తెలియక రోధిస్తున్న చిన్నికి రోడ్డుపై వస్తున్న లారీ ఒకప్పుడు ఆహారం తెచ్చిన విషయం గుర్తుకు వచ్చి మళ్లీ ఆహారం దొరికేందుకు ఏం చేయాలనే ఆలోచనను లేవనెత్తింది. మూడు రోజులుగా శరీరాన్ని హింసిస్తున్న ఆకలిని జయించాలనే తలపు ఎదురుగా వస్తున్న లారీలో అమృతాన్ని, అన్నాన్ని చూసేలా చేసి ఎదురెళ్ళేలా చేశాయి.

నిండు గర్భిణీ బలహీనతతో అనారోగ్యం పాలై మంచం నుండి కదలిలేని స్థితిలో ఉన్న చిన్ని అమ్మ, ఒంటిమీద సరైన బట్ట కూడా లేక ఆకలి వేసినప్పుడల్లా హెూటల్ శంకరయ్య చుట్టూ తిరుగుతున్న తమ్ముడు, చిరిగిన బట్టలతో చెదిరిన జుట్టుతో ఉన్న చిన్ని అక్క, మూడు రోజులుగా ఆహారం లేక మంచినీళ్ళతో కాలం గడుపుతున్న చిన్ని కుటుంబం సమాజంలో ఆర్థిక అసమానతలకు నిదర్శనం. తమ ప్రమేయం లేకుండానే ఎదుర్కొంటున్న ఆర్థిక వివక్షను ఎలా ఎదుర్కోవాలో తెలియక ఏం చేస్తే ఆకలి తీరుతుందనే తలపు చిన్నిని మృత్యువులోకి నెట్టేసింది.

రచయిత ఇనాక్ చిన్ని గురించి "ఒంటి మురికి దేముంది నీళ్లు పోస్తే పోతుంది తలదేముంది చిక్కు తీసి నూనె రాస్తే బాగుంటుంది బట్టలేముంది కొత్తవి కుట్టించి వేస్తే సరిపోతుంది" అనడం మార్పు మొద లయితే చిన్నిలాంటి వాళ్ళ జీవితాలు కూడా అందంగా మారుతాయనే ఆశకు నెలవైతే, కుడిపల్లె ఎడమకుగాని, ఎడంపల్లి కుడిగ్గాని పెరగకుండా రోడ్డు అడ్డంగా ఉంద నడం మార్పు రానీయని వ్యక్తుల స్వార్థాన్ని తెలియ జేస్తుంది. సిమెంట్ రోడ్డు అనడంమార్పు చెందని, మార్పుకు లొంగని వ్యవస్థ తీరుకు ప్రతీక.

ఏ కథకైనా చక్కని ప్రారంభం పాఠకుడి ఆలోచనకి చిక్కని ముగింపు వన్నెతెస్తాయి. అలాగే ఈ కథను రచయిత "తెల్లారిగట్ల ఎప్పుడో రాత్రి రోడ్డుమీద గోంద్రు కప్ప చచ్చింది. కారో లారో ఏదో తొక్కిపోయింది చచ్చేముందు చురుగ్గా దూకుతూ చలాకిగా ఎగురుతూ వచ్చి ఉం టుంది. ఏం తిందామని వచ్చిందో ఏం పొంకుందామని చూసిందో చచ్చిపోయింది..." అంటూ ప్రారంభించి "రోడ్డు మధ్యలో లారీ చక్రం కింద పడి నేలకు కరుచుకు పోయి గోంద్రు కప్ప అరిచేది ఎగిరేది దూకేది ఆలోచించేది ఏడ్చేది నవ్వేది కడుపు కాలి అల్లాడేది ప్రేగులు తునికి ఆకలికి దూరంగా పోయింది" అంటూ ముగించారు.

కథలోని గోంద్రు కప్ప చిన్ని పాత్రకు ప్రతీక. ప్రకతిలో ప్రతి జీవికి సహజమైన ఆకలిని తీర్చుకోవాలనే ప్రయత్నంలో మరణించిన గోంద్రు కప్ప, మనుషులు సృష్టించిన ఆ సమ సమాజపు నిర్మాణంలో భాగంగా సృష్టించబడ్డ పేదరికం వల్ల కలిగిన ఆకలిని తీర్చుకోవాలనే ప్రయత్నంలో ప్రమాదానికి ఎదురెళ్లిన చిన్ని ప్రాణాలు కోల్పోయాయి. కథలో చిన్నిపాత్ర సమాజంలో వెనుకబడిన వర్గాల దయనీయమైన జీవనస్థితికి వాస్తవిక దర్పణం. సమాజంలోని కుల వ్యవస్థ తద్వారా ఏర్పడిన ఆర్థిక సమానతలు అర్థం చేసుకుని వర్గరహిత, వర్ణ రహిత సమాజం ఏర్పడిన నాడే నిజమైన మనుషులు కలిగిన సమాజం నిర్మించబడుతుంది.

**ముగింపు :**

ఇనాక్ గారి కలం నుండి జాలువారిన ఆకలి కథానిక సమాజంలో వెనుకబడిన వర్గాల దయనీయమైన స్థితిని, అసహాయతను, జీవన సంఘర్షణను చిత్రిస్తూనే వాటి గల కారణాలు అన్వేషించడం, ఎదిరించడం దిశగా సాగడం విశేషం. మనుషుల్లో ఆధిపత్యపు భావనలు, స్వార్థం కొలువైనపుడు మానవత్వం అంతరించిపోతుందని, మనుషుల ఆలోచనలు సర్వమానవ సౌభ్రాతృత్వంతో విశాలమైనప్పుడే నిజమైన విలువలు గల మనుషులుగా ఎదుగుతారనే వాస్తవాన్ని తెలియజేస్తుంది ఆకలి కథానిక.

**ఆధార గ్రంథాలు :**

1. దళిత కథలు - కొలకలూరి ఇనాక్
2. కొలకలూరి ఇనాక్ దళిత జీవిత చిత్రణ - కాత్యాయనీ విద్మహే
3. వికిపీడియా

★★★

# ప్రజా గాయకుడు గద్దర్ - ఉద్యమ పాటలు

- డా॥. సంగాల కోమల, అసిస్టెంట్ ప్రొఫెసర్ (పార్ట్ టైం), తెలుగు విభాగం, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్.

గద్దర్ గారి అసలు పేరు గుమ్మడి విఠల్‌రావు. ఈయన 1949 జనవరి 31న మెదక్ జిల్లా తూప్రాన్ గ్రామంలో లచ్చుమ్మ, శేషయ్యలకు దళిత కుటుంబంలో జన్మించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ విద్యను అభ్యసించారు. 1969 తెలంగాణ ఉద్యమంలో చాలా చురుకుగా పాల్గొని తన ఉద్యమ భావజాలాన్ని ఊరూరా తిరుగుతూ ప్రచారం చేసి తనకున్న ప్రతిభా పాటవాలతో అనేక ప్రదర్శనలు ఇచ్చి ప్రజలను చైతన్యపరచిన గొప్ప కవి, కళాకారుడు గద్దర్. తన భావజాలాన్ని వ్యాప్తి చేయడం కోసం బుర్రకథను ఎంచుకొని తెలంగాణ నుంచి డా॥. అంబేడ్కర్ మీద బుర్రకథ రాసిన వ్యక్తిగా గద్దర్ చరిత్రను సొంతం చేసుకున్నారు. సమాజాన్ని ప్రభావితం చేయడం కోసం అనేక సామాజిక విషయాలను ఎంచుకొని బుర్రకథను తయారు చేసుకొని ప్రజల్లో అవగాహన కల్పించేవారు. గద్దర్ జీవితంలో అనేక పార్శ్వాలు ఉన్నాయి. వాటిని అర్థం చేసుకోవాలంటే కేవలం పాట ద్వారా మాత్రమే సాధ్యపడుతుంది. సమాజాన్ని అర్థం చేసుకొని పాటలు రాయడం గద్దర్‌కు వెన్నతో పెట్టిన విద్య. అందుకేనేమో ప్రజల జీవితాల్లో వారి గుండె చప్పుడులా గద్దర్ పాటలు మమేకమై పోతూ, ప్రజలకు జీవాన్ని, జీవితాన్ని ప్రసాదించాయి అని చెప్పడానికి ఏమాత్రం ఆలోచించనవసరం లేదు.

## గద్దర్ వ్యక్తిత్వం - కుటుంబ నేపథ్యం :

గద్దర్ వ్యక్తిత్వాన్ని పరిశీలిస్తే గద్దర్ చిన్ననాటి నుండి చదువులోనే కాదు ఆటపాటల్లోను నాటకాలు వేయడం లోనూ ఎంతో చురుగ్గా ఉండేవాడు. కాలక్రమేణ తన జీవితంలో పాటను భాగం చేసుకుని ఎన్నో పాటలు రాశాడు. అంతేకాకుండా సాహిత్యం నాటకాలను కూడా తన జీవితంలో అంతర్భాగం చేసుకున్నారు. గద్దర్ గారు ప్రజల గుండెల్లో పాట కవిగా, కళాకారుడిగా, వక్తగా, నాయకుడిగా అనేక కోణాల్లో దర్శనమిస్తాడు. తన సాహిత్యంతో, తన గాన మాధుర్యంతో, తన ఆచరణలో తెలంగాణ రాష్ట్రాన్ని శాసించారు. ఈ యుగానికి ఆయనే యుగకర్తగా రూపొందారు. గద్దర్ మాదిరిగానే గద్దర్ కుటుంబం కూడా సమాజానికి సామాజిక విప్లవ చైతన్యం కలిగించే కుటుంబం. గద్దర్‌ను తన జీవితంలో కవిగా, కళాకారునిగా నిలబెట్టింది మాత్రం గద్దర్ తల్లి లచ్చుమమ్మ. ఈమె వ్యవసాయ కూలీ, కూలికి వెళ్ళిన సందర్భంలో ఆమె పాటలు అల్లి పాడుతూ ఉండేది. జీవితాన్ని పాటగా అల్లే విధానాన్ని గద్దర్ తల్లి నుంచే నేర్చుకున్నారు. తండ్రి శేషయ్య బతుకుదెరువు కోసం మహారాష్ట్ర ప్రాంతానికి వలస వెళ్లారు. గద్దర్ తల్లి దండ్రులు సామాజిక ఉద్యమాలలో ముందుండి ఎస్సీల పక్షంగా నిలిచి తమ ఊరు గుడి ప్రవేశానికి సంబంధించిన విషయంలో పోరాటం చేశారు. గద్దర్ తల్లి వద్ద ఆట పాటలు, అభినయం నేర్చుకున్నారు. తండ్రి వద్ద పోరాట తత్వాన్ని నేర్చుకున్నారు. సమాజం ద్వారా, అణచి వేయబడిన సమయంలో ఆత్మవిశ్వాసంతో స్వయంగా, ధైర్యంగా ఎలా బ్రతకాలో నేర్చుకున్నాడు. గద్దర్ భార్య విమలక్కది కూడా పూర్తిగా విప్లవ భావజాలమే. గద్దర్ ఒక పోరాట యోధునిలా, అణగారిన ప్రజల పక్షాన నిలిచి అన్యాయాలపై, అఘాయిత్యాలపై, అణచివేతలపై పోరాడే సమయంలో, భార్య విమలక్క కూడా తనతో పాటు అండగా నిలబడింది. గద్దర్ వర్గ పోరాటవాది, దళిత వర్గాల హక్కులకోసం, సమాజంలో ఉన్న పీడిత వర్గాల కోసం, కుల వివక్ష, అంటరానితనం, పక్షాన పోరాడుతూ తన గళమెత్తాడు. చిన్ననాటి నుండి గద్దర్ కళాకారుడు కావడం వలన ప్రతి విషయాన్ని సునిసిత దృష్టితో చూసి పరిశీలన చేసేవాడు.

## గద్దర్ సాహితీ ప్రస్థానం - విప్లవ ప్రస్థానం :

గద్దర్ తెలుగు భాషతోపాటు, ఉర్దూ భాషపై, ఆంగ్ల భాషపై కూడా పట్టు ఉన్నందున "గజల్స్" మీద కూడా ఆయనకు అవగాహన ఉంది. అంతేకాకుండా హిందుస్తానీ సంగీతంతో కూడా ఆయనకు పరిచయం ఉంది. తన

సాహిత్యం ద్వారా సమాజ వ్యవస్థ దుర్మార్గాన్ని ప్రశ్నించడం, అన్యాయాల పట్ల అసమ్మతిని వ్యక్తం చేయడం, అణచివేతలకు గురవుతున్న మహిళలు, గిరిజనులు, ఆదివాసీలు, ముస్లింలు, బీసి వర్గాలు, దళిత వర్గాల ప్రజలపై ప్రత్యేక దృష్టితో పాటలు రాస్తూ పాడేవారు. గద్దర్ గారు స్వయంగా తన చరిత్రను తానే నిర్మించుకొని సాంస్కృతిక ఉద్యమ నాయకుడిగా ఎదిగారు. విప్లవం, విప్లవోద్యమం లేకుండా గద్దర్ కూడా లేడనే వాదన సమాజంలో ఉంది. ఆయన పాటకు వస్తువు విప్లవమే. ఆయన శ్రోతలు కూడా విప్లవ వర్గానికి చెందిన ప్రజలే. ఈ విప్లవం అనేది గద్దర్‌తో పాటు వేలాదిమందికి అండగా నిలిచింది. వేలాదిమందిని కళాకారులను చేసింది. అనేక వేదికలను ఇచ్చింది. కానీ అందరూ గద్దర్ కాలేకపోయారు. గద్దర్ తన వ్యక్తిత్వ ప్రతిభతో పాటు తన కృషి వల్ల మాత్రమే గొప్ప స్థానాన్ని అధిగమించారు. విద్యార్థి జీవితం నుండే సాహిత్యం, రాజకీయాలు, పెనవేసుకొని ప్రయాణం చేస్తూ వచ్చారు. గద్దర్ సాహిత్యంలో శ్రామిక చైతన్యం, వాస్తవిక దృష్టి ఈ రెండు కలగలిపి ఉంటాయి. ఒగ్గు కథలు, బుర్ర కథలు, జానపద కథల ప్రభావం వలననే గద్దర్ సాహిత్యాన్ని సృష్టించారు. సున్నిత మనస్సు కలిగిన గద్దర్ ప్రజల భాష మీద, నుడికారాల మీద పట్టు సాధించారు. ఏ సందేశాన్ని అయినా, శ్రోతల హృదయాల్లో చొప్పించే కళను అభ్యసించారు.

### జననాట్యమండలి స్థాపన :

గ్రామాల్లో, పల్లెల్లో జరుగుతున్న దారుణాలను ఎదురించడానికి దళితులందరిని చైతన్యం చేసి మేలు కొల్పడానికి 1972లో జననాట్యమండలిని ఏర్పాటు చేసి భారతదేశంలో సాంస్కృతిక రంగంలో విప్లవాత్మకమైన మార్పును తీసుకువచ్చాడు గద్దర్. భారతీయ సమాజాన గద్దర్ ప్రయాణం చారిత్రాత్మకం. "చరిత్ర అనేది మనిషిని నిర్మించదు కానీ" "మనిషి మాత్రమే చరిత్రను నిర్మిస్తాడు" అని సత్యం గద్దర్ జీవితంలో ఋజువైంది. దళిత, బహుజన, సాహిత్య, సాంస్కృతిక ఉద్యమాలలో గద్దర్‌ది ఏమాత్రం విస్మరించరాని చరిత్ర. గద్దర్ ఒక కవిగా, గాయకుడిగా, కళాకారుడిగా, తనలో ఉన్న విప్లవ భావజాలంతో కమ్యూనిస్టు విప్లవకారుడిగా మారి మావోయిస్టు తిరుగుబాటుతో పాటుగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన గొప్ప ఉద్యమకారుడిగా గుర్తింపు పొందారు. జననాట్యమండలి ప్రదర్శనలలో కనిపించే గజ్జలు, డప్పు, డోలక్, హార్మోనియం లాంటి వాయిద్యాలు ప్రజా ప్రదర్శనల్లో ఉపయోగించేవి. అలాగే బుర్రకథలు ఉపయోగించే అహా!, ఓహెూ!, భలే!, హా! వంటి పదాలు జననాట్యమండలిలో ప్రదర్శించడం గద్దర్‌తోనే మొదలైంది. గద్దర్ స్వయంగా పాటలు తానే రాస్తాడు. పాడుతాడు. అందుకని అతన్ని "వాగ్గేయ కారుడు" అని కూడా అందరూ అంటుంటారు. పాటలు రాయడం పాడడం మాత్రమే కాదు. దానికి లయాత్మకంగా అభినయం కూడా చేస్తాడు. తెలంగాణ ప్రాంతంలో అట్టడుగు వర్గాల ప్రజలు దళితులు వెనుకబడిన కులాల అభ్యున్నతి కోసం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర వాదానికి తన మద్దతును తెలియజేస్తూ, తెలంగాణ ఉద్యమంలో పాల్గొని పోలీసు కాల్పుల్లో, తన శరీరాన్ని తుపాకీ గుండ్లు చీల్చుతున్నా ఏమాత్రం వెనుతిరుగకుండా ఉద్యమించిన ఉద్యమ నాయకుడు గద్దర్. గద్దర్ స్వతహాగా ప్రతిభ కలిగినవాడు, సృజనశీలి, సమాజాన్ని పట్టిపీడిస్తున్న అనేక అంశాలను తన పాటలలో, కవితలలో, వస్తువులుగా తీసుకొని పాటలు రాశారు. జననాట్యమండలి ఏర్పడిన తర్వాత గద్దర్‌తో పాటు సహ కళాకారులు కూడా అతిశూద్ర కులాల నుంచే వచ్చారు. ఒక్కరిద్దరు మినహాయిస్తే జననాట్యమండలిలో అందరూ దాదాపు దళితులే కనిపిస్తారు.

### గద్దర్ ఉద్యమపాట ప్రస్థానం :

నిజానికి పాటల్లో ప్రజా జీవిత అధ్యయనం కనిపిస్తుంది. పాట అనగానే ఒక లయ, ఒక రాగం, ఒక బాణి కలగల్సి ఉంటాయి. పాట అనేది ప్రతి కళా రూపంలో సజీవమై కనిపిస్తుంది, ఆలోచింపజేస్తుంది. మనిషిని మనిషిగా నిలబడుతుంది. ఒకరి నోటి నుండి మరొకరి నోటిలోకి సులువుగా చేరిపోతుంది. అంతే కాకుండా జనాన్ని ఆకట్టుకునే విధంగా ఉంటుంది. గద్దర్ జననాట్యమండలి స్థాపనతో పాటకు ప్రాణం పోశాడు. పాట సందర్భాన్ని బట్టి కథను చెప్తుంది, త్యాగాన్ని చెప్తుంది, పోరాటాన్ని చెప్తుంది, దోపిడీని నిలదీస్తుంది, ధైర్యాన్ని

నూరిపోస్తుంది. పాట మానవుని జీవిత మనుగడలో ప్రతిచోట అనగా దుఃఖంలో, సుఖంలో, కష్టంలో, పనిలో, పండగలో, విశ్రాంతిలో, ఆఖరికి మరణంలోనూ తోడుగా ఉంటుంది. గద్దర్ ఉద్యమ పాటలు వింటుంటే మాత్రం ఎంతో ఉత్సాహం, ఉద్వేగం కలుగుతాయి. ఈ గద్దర్ పాటల్ని జనం పాటలు జనం మెచ్చిన పాటలు అని కూడా అంటారు. ప్రజా జీవితం అంతా పోరాటమయం, ప్రజా పోరాటాలు జరుగుతున్నప్పుడు గద్దర్ వారిని ప్రోత్సహించటానికి పోరాట గీతాలు, ఉద్యమ గీతాలు, విప్లవ గీతాలు అంటూ పాడుతూ వాళ్ళ పోరాటాలకు ప్రోత్సాహాన్నిచ్చేవాడు. సమాజంలో ఉన్నటువంటి వాస్తవాలను పాటగా మలచినప్పుడు వాళ్లు ఎంతో చైతన్యవంతం అయి ఉద్యమాన్ని మరింత ముందుకు నడిపించేవారు. పోరాటం చేయడం అనేది ప్రజల హక్కు, పోరాటి పొందడం అనేది వారి ప్రథమ కర్తవ్యం. ప్రజల హక్కులకు, కర్తవ్యాలకు "ఉద్యమపాట" ఆయుధంగా నిలిచింది. ఉద్యమ పాటల్లో, ఎన్నో వేదనలు, ఆవేదనలు, ఘర్షణలు, సంఘర్షణలు, అమరవీరుల నెత్తుటి చుక్కలు, త్యాగాలు, ప్రజా పోరాటాలు, తిరుగుబాట్లు ఎన్నో కనిపిస్తాయి. ఈ పాటల్ని పల్లెపల్లెకు చేర్చి ప్రజలకు వినిపించి వారిలో ఉద్యమస్ఫూర్తిని మేల్కొల్పారు గద్దర్. నిజానికి ఉద్యమ పాటలకు ఎంత ఉద్యమ చరిత్ర కూడా ఉంది. ఈ పాటలు ప్రజా జీవితాల నుంచే వచ్చాయి. వాళ్ల బ్రతుకులు అలా ఉండటానికి కారణం ఏంటి? అని తెలియజేస్తూ వాళ్ల శత్రువులను కూడా చూపిస్తూ! సమాజంలో ఉన్న దోపిడీదారులను ఎదురించడానికి తిరగబడతారా! లేక బానిసలుగా బతుకుతారా! అంటూ పాటల్లో ప్రశ్నించాడు గద్దర్. గద్దర్ పాటలు సమాజంలోని సమస్యలు పరిస్థితుల నుంచే పుట్టాయి. సమాజాన్ని ప్రభావితం చేసే ఆయుధం మాత్రం పాట. కాబట్టి గద్దర్ రాసిన ఉద్యమ పాటలు పల్లె పల్లెకు ఒక తుఫాన్ లాగా వ్యాపించి ప్రజల్లో ఉద్యమించే తత్వాన్ని పెంపొందించాయి. ఈ ఉద్యమ పాటు ఓడి పోయిన ప్రజల త్యాగాన్ని గుర్తుచేశాయి. ప్రజల్లో ఆత్మ స్థయిర్యాన్ని నింపాయి. ధైర్యాన్ని నూరిపోశాయి. రేపటి భవిష్యత్తును చూపుతూ ముమ్ముందుకు నడిపించాయి.

## గద్దర్ రాసిన ఉద్యమ పాటలు :

- ♦ "దచ్చన్న దారిలో"... అనే పాటలు దోపిడీ రాజ్యంలో ప్రజలు దోపిడీ గురైన పరిస్థితులను వివరించాడు.
- ♦ దోపిడీ రాజ్యేమ్ములో నీ ఆశ నా ఆశ అడియాశ లాయరో" దచ్చన్న దారిలో...
- ♦ "పుట్టకొద్ది పండించి పూటకు సస్తిమిరో" దచ్చన్న దారిలో...
- ♦ "దోసెడు రక్తం కొలిచి - తింటిమీరో - దచ్చన్న దారిలో... (తరగని గని గద్దర్ - పుట 322)

అంటూ పై పాటలు అందరూ దోపిడీదారుల మూలంగా వారి ఆశలన్నీ అడియాసలు అయ్యాయని, ప్రజల కష్టాలకు ప్రతిఫలాన్ని పొందలేకపోతున్నారని, వారి పండించిన పంటను వారే తినడానికి నోచుకోలేక పూటకు పస్తులు చేస్తున్నారని, ప్రజలంతా తమ వనరుల్ని హక్కుల్ని సాధించుకోవడం కోసం పోరుబాట పడుతున్నారని తెలియ జేశాడు.

"దొంగ ఎదురు కాల్పులల్ల"... అనే పాటలో ఉద్యమ కారులని నక్సలైట్ అని, అన్నలని, విప్లవకారులని, దొంగతనంగా పట్టుకొని పోయి చంపేసే వైనాన్ని తెలియ జేశాడు.

"కడసారి మిమ్ములను జూసి - కండ్లకదద్ద కుందామంటే" - తుపాకులు మాకు సూపిరో మా బిడ్డలారా మా సూపులన్నీ రూపుమాపిరో" (తరగని గని గద్దర్ పుట 390, 391)

దొంగతనంగా పట్టుకుపోయిన పోరన్ని తెల్లారే వరకే కాల్చేసి, సచ్చినోని మీద సవాలక్ష అబండాలు, అబద్ధాలు పుట్టించి చంపేసి, సచ్చినోన్ని చూద్దామని పోతే తుపాకులు అడ్డుపెట్టి బెదిరించిన వైనాన్ని ఈ పాటలో తెలియజేశాడు. పోరుబాట పెట్టి ఇంటి ఇల్లాదులను మరచి పోరు సాగించిన వీరులకు కడసారి నిప్పు పెట్టే తోడులేదని పాటలో విలపించాడు గద్దర్.

వందనాలు వందనాలమ్మో... అనే పాటలో విప్లవ జెండాను పట్టుకొని వీరమరణం పొందిన వీరులను ఉద్దేశిస్తూ ఈ విధంగా రాశాడు. "వొద్దురా వొద్దురా కొడుకా దొరలతోని యుద్ధము వద్దని నెత్తినోరు మొత్తుకున్న ఎంత

చెప్పినా - వినకపోతిరి!..." పట్టిన ఆ ఎర్రజెండాను ప్రాణం ఉండగా వదలలేదు... "మీ నెత్తురు జెండిచ్చిపోతిరా మా బిడ్డలు - మేమెత్తుకుంటే మురిసిపోతిరా మా బిడ్డలు"... ఒక్కొక్కరు ఒరిగిపోయి సుక్కల్లో కలిసినారు.. సుక్కల్లో సూర్యులై మొలసినారు... ఏ దిక్కు లేనోళ్లకు మా బిడ్డలు... దిక్కుసూపే సుక్కలైంద్ర మా కూనలు... అంటూ వీర మరణం పొందిన విప్లవకారులను గుర్తుచేసుకుంటూ, ఉద్యమానికి ఊతమిచ్చే ఉద్యమకారులకు విప్లవ వందనాలు తెలియజేస్తూ... దొరలతోని యుద్ధం వద్దని వారించిన వారికి ఎదురు తిరిగి మొండితనంతో ప్రాణాలే వదులుకున్న విప్లవకారులను స్మరిస్తూ ఈ పాటను రాశాడు గద్దర్. (తరగని గని గద్దర్ - పుట 458, 460)

"వీరులారా మీకు జోహార్లు" అనే పాటలో వీరమరణం పొందిన వీరులకు విప్లవ జోహార్లు తెలియజేశాడు గద్దర్... "నిప్పురవ్వవై నింగి లెగిరిపోయి... అడవంతా రాజుకొని - అగ్ని గుండమయ్యి" నెత్తురుతో స్వాతంత్ర జ్యోతి వెలిగించిన.. తెల్లోని గుండెల్లో మురఫిరంగి అయ్యిన.. తెలుగుజాతి రత్నమా దండాలు... (తరగని గని - పుట 472, 473).. అంటూ పై పాటలో వీరుల నెత్తుటి దొరలతోనే స్వాతంత్ర్య జ్యోతి వెలిగిందని గద్దర్ అభిప్రాయం. అడవి బిడ్డలకు ఆయుధాలందించి, నిప్పురవ్వలా నింగికి ఎగిరిపోయారని వీరులకు విప్లవాభి వందనాలు తెలియజేశాడు.

"మనకొద్దురూ"... అనే పాటలో దోపిడొల్ల రాజ్యంలో ప్రజలు అనుభవిస్తున్న పరిస్థితులను తెలియజేశాడు. "వొద్దురో.. మనకొద్దురో.. దోపిడోల్లా రాజ్యం - రాబందుల రాజ్యం.. ఈ బందూకుల రాజ్యం..." బంజరంత దున్ను కొని.. బతుకులేల్ల దిస్తుంటే... పట్టలేదని చెప్పి పొట్టమీద దున్నుతుండ్రు... "ఆరునెల్ల కష్టానికి - అగ్గిపెట్టి పోతుండ్రు... కంటినిండా కునుకు లేదు - కడుపు కింత గంజి లేదు... గడియ గడియకు గండమయే... గుండగల్ల రాజ్యమాయే... (తరగని గని పుట - 601) అంటూ పై పాటలో, దోపిడీల రాజ్యంలో ప్రజలు ఎదుర్కొంటున్నటు వంటి కన్నుల కట్టినట్లు చూపించాడు గద్దర్, పంట పొలం లేని బీద రైతులు బంజర భూములను దున్నుకొని ఆరు నెలలు కష్టపడి పంటను పండిస్తే.. పట్టా లేదని చెప్పి వారి పొట్ట మీద కొట్టి వారికి ఇంత గంజి కూడా దక్కనీయ కుండా చేస్తున్నటువంటి దొరల పాలనను గద్దర్ పాటలో ఎండగట్టాడు.

"పోరు తెలంగాణమా"... తెలంగాణ ప్రాంతీయ నేపథ్యాన్ని తెలియజేశాడు. "పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా... పోరు తెలంగాణమా.. కోట్లాది ప్రాణమా.." కరీంనగర్ కన్నతల్లి కత్తుల కోలాటమా... కన్నీటి గానమా..." ఓరుగల్లు కోట మీద కత్తి, డాలు, ఖడ్గమా, కదులుతున్న గానమా... నిజాంబాద్ నొసటి మీద మెరిసే నిప్పు కనికమా... కురిసే అగ్ని వర్షమా... (తరగని గని గద్దర్ పుట - 624)

ప్రాంతీయ నేపథ్యాన్ని తెలియజేసేటువంటి ప్రాంతాలైన కరీంనగర్, వరంగల్, నిజాంబాద్, ఖమ్మం మొదలైన ప్రాంతాల్లో తెలంగాణ ఉద్యమ ఉనికిని తెలియజేస్తూ... ఈ పాటను రాశాడు గద్దర్. "ఎవరి వాళ్ళు.. ఎక్కడి వాళ్ళు".. అనే పాటలో... పోరుబాట పట్టిన వీరులను స్మరిస్తూ రాశాడు... "పోరు బాటలేసుకుంట.. పొలిమేర దాటిండ్రు.." ఎత్తిన జెండా దించకుండా వెళ్ళిపోతుండ్రు వాళ్ళు "..." "కన్నీళ్లను రూపువాప కదిలిపోతుండ్రు వాళ్ళు".. ఓరు జెండా చేతిలో బట్టి పాసి పోతుండ్రు వాళ్ళు.. (తరగని గని గద్దర్ పుట - 629)

అంటూ పై పాటలు ఉద్యమానికి ఊతమిస్తూ.. ఉద్యమ జెండా పట్టుకొని కదిలి వెళుతున్న ఉద్యమ కారులను ఉద్దేశిస్తూ ఈ పాఠం రాశాడు గద్దర్.

"లాల్ సలాం" అనే పాటలో అమరవీరులను గుర్తు చేసుకుంటూ ప్రజా యుద్ధంలో ప్రాణాలు పోగొట్టుకున్న వీరులకు లాల్‌సలాం తెలియజేశాడు.. "హింసించే దుష్టులను ధ్వంసించగ పిడికిలెత్తి..." ప్రజాయుద్ధం పంథాకు ప్రాణమై వెలిగినట్టి... "వేయికత్తి వేట్లకైనా.. చలించని వీరుడా..." తుపాకులను గేలిచేసి గర్జించిన వీరుడా... (తరగని పుట - 561, 562, 564) అంటూ విప్లవానికి ఊతమిచ్చి ప్రాణత్యాగం చేసుకున్న అమరులందర్నీ స్మరిస్తూ వారికి నివాళులర్పిస్తూ పై పాటలో వారిని గుర్తు చేసుకున్నాడు గద్దర్.

"తుపాకులకు ఎదురు నడవరా".. అనే పాటలో

ఉద్యమ బాటలో తమ ప్రాణాలు కోల్పోయినటువంటి ఉద్యమకారుల వీరమరణం ఎప్పుడు వృధా కాదని తెలియజేస్తూ ఈ పాట రాశాడు గద్దర్. "వీరుని మరణం వృధా కాదు ఎన్నటికీ.. తప్పని చావు కొరకు భయపడకు ముమ్మాటికీ..." చంపివేసినా.. కాళ్లు వేళ్ళు నరికిన... చలించబోకురా అన్నయ్య నీ రక్తం వృధా కాదురా అన్నయ్య.. నీ త్యాగం వృధా పోదురా అన్నయ్య... "తుపాకుల కదిరి పడకు రా అన్నయ్య... తుపాకినే చేతపట్టరా అన్నయ్య.. (తరగని గద్దర్ పుట )

పై పాటలో వీరుల మరణం ఎప్పుడూ వృధా కాదని వారి చావుకు తప్పకుండా ప్రతిఫలం లభిస్తుందని వారి రక్తం, త్యాగం ఎప్పుడు వృధా కాదని... తాము ఆశించిన ఆశయాలు, సాధించాలంటే తుపాకులను బట్టి పోరు బాట నడవాలని పాట ద్వారా హెచ్చరించాడు గద్దర్.

"పాటమ్మ నా ప్రాణం నీవే".. అనే పాటలో... పాటతో తనకున్న సంబంధాన్ని తెలియజేశాడు... "వెన్నపూసలో గన్నువైనావు".. "నేనెత్తురు మడుగులో దొర్లాడుతుంటే పాటమ్మా"... నన్ను ఎత్తుకొని నీవు ఎగిరి దుంకినవ్ మాయమ్మ".. తరగని గని గద్దర్ పుట - 646)

పై పాటలో గద్దర్‌కు ఉద్యమ పాటతో ఉన్నటువంటి సంబంధాన్ని, సహజీవనాన్ని.. మరణ పడకలో కూడా పటతో తను పెనవేసుకున్న బంధాన్ని... ఉద్యమ ప్రస్థానంలో.. గద్దర్ జీవితంలో పాట ఎంత కీలకమైందో పాట ద్వారానే తెలియజేశాడు.

"మన కద్దురో".. అనే పాటలో ఈ రాజ్యం అంతా దొంగల రాజ్యమని రాబందుల రాజ్యం అని.. సమసమాజ స్థాపన పోరు తప్పదని తెలియజేస్తూ ఈ పాట రాశాడు.. "మనకొద్దురో.. మనకొద్దురో.. దొంగ దొరల రాజ్యం.. బద్మాషుల రాజ్యం... ఈ బంధుకుల రాజ్యం".. (తరగతి పుట 734)

పాలితుల నుండి పాలకుల వరకు అందరూ దొంగలే, ఈ దొరల రాజ్యంలో వెట్టి చాకిరి, శ్రామిక దోపిడీకి, విసిగిపోయిన గద్దర్ ఈ రాజ్యం దొంగదొరల రాజ్యమని... బద్మాషుల.. బంధుకుల రాజ్యమని.. వారిని ఎదురించడానికి మన హక్కుల్ని సాధించుకోవడానికి పోరు తప్పదని హితోపదేశం చేశాడు గద్దర్.

**ముగింపు :**

పై విధంగా గద్దర్ జీవిత ప్రయాణంలో ఉద్యమం అనేది ప్రధాన ఘట్టంగా కనిపిస్తుంది. ఉద్యమ జీవిత నేపథ్యంలో గద్దర్ ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నాడు. గద్దర్ మరణపు అంచుల్ని తాకి తనలో ఉన్న ఉద్యమకాంక్షతో మళ్లీ పునర్జీవవాన్ని పొందుకున్నాడు. తన తుదిశ్వాస వరకు పాటతోనే సహజీవనం చేసి తన పాటతో ఎంతో మంది ఉద్యమకారులను తయారు చేశాడు, ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని నెలకొల్పాడు. తనలో ఉన్న ఉద్యమ కాంక్షతో ఎన్నో పోరాటాలు చేసినా గద్దర్ చివరగా ఉద్యమ ఫలితాన్ని కనులారా చూసి మురిసిపోయాడు. తెలంగాణ ఉద్యమంలో కూడా తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకొని ప్రజల గుండెల్లో, "ప్రజాకవి గద్దర్"గా చెరగని ముద్రని వేసుకున్నాడు. తనలో ఉన్న జ్ఞానసంపత్తితో "తరగని గని"గా గుర్తింపు పొందాడు. గద్దర్ ఉద్యమ పాటలు ప్రజాజీవనంలో ప్రజల గుండె చప్పుడులా ప్రతి మనిషి మదిలో నిలిచిపోయాయి. ప్రజాకవి గద్దర్ గారు చేసిన ప్రజాసేవ కళాసేవ ప్రజలందరి మనసుల్లో ఇరస్మరణీంగా నిలిచిపోయింది. సామాజిక ఉద్యమాల్లో గద్దర్ ఉద్యమ పాట తూటాలాగా అందర్నీ చీల్చివేసింది.

"నేటి దోపిడీ సాంస్కృతిక దండయాత్రను ఎదురించడానికి ప్రజా సాంస్కృతిక సైన్యాన్ని నిర్మించడమే నేటి తక్షణ కర్తవ్యం" అని తెలియజేసిన గద్దర్ గారికి హృదయపూర్వక జోహార్లు...

**ఆధార గ్రంథాలు :**

1. గద్దర్ - పాటకు జీవకణం గద్దర్
2. గద్దర్ -తరగని గని గద్దర్
3. గద్దర్ - అండర్‌గ్రౌండ్
4. గద్దర్ - లష్కర్
5. సామిడి జగన్‌రెడ్డి - భారతదేశ ప్రజాకవి గద్దర్

★

BHAVAVEENA
Vol. 22, Issue. 01, January 2025
భావవీణ
ISSN No. : 2456-4702
RNI No. APTEL/2003/12253

# ఆధునిక కవిత్వం - బాలల సమస్యల చిత్రణ

- జి. మాధవీలత, తెలుగు ఉపన్యాసకురాలు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అనంతపురం.

దేశాభివృద్ధిలో కీలకపాత్రదారులైన బాలల జీవితం తల్లిదండ్రుల లాలనలో స్వేచ్ఛగా, ఆనందంగా గడిస్తే, వారు ప్రగతి పథంలో పయనిస్తారు, సంస్కారవంతు లౌతారు. "నేటి బాలలే రేపటి పౌరులు" అనే ఆర్యోక్తికి చక్కటి నిదర్శనమౌతారు.

సాహిత్యం సమాజదర్పణం. సమాజంలోని సమస్యల్ని కవులు కవిత్వీకరించి మనల్ని చైతన్యోన్ముఖుల్ని చేస్తారు. ఆ కోవలోనే దేశానికి వెన్నెముకలాంటి బాలల సమస్యల్ని అద్భుతంగా చిత్రీకరించి, మన బాధ్యతను విస్మరించ వద్దంటున్నారు. మన మధ్యనే బ్రతుకుపోరాటం చేస్తూ తారసపడుతున్న బాలల్ని మంచి మార్గంలో నడిపిం చాల్సిన బాధ్యత మనందరి భుజస్కంధాలపై ఉంది. కాదంటే పసిపిల్లలు కోల్పోయిన బాల్యం ... దేశం చెల్లించ లేని మూల్యం అవుతుంది అని తెలియజేయటమే ఈ వ్యాస ఉద్దేశ్యం.

**శైశవగీతి కవితలో శ్రీశ్రీ :**

పాపం, పుణ్యం, ప్రపంచమార్గం / కష్టం, సౌఖ్యం, శ్లేషార్థాలు
ఏమీ ఎరుగని పూవుల్లారా / అయిదారేడుల పాపల్లారా
మెరుపు మెరిస్తే / వానకురిస్తే
ఆకసమున హరివిల్లు విరిస్తే / అవి మీకే అని ఆనందించే
కూనల్లారా! / పిట్టల్లారా! / మీదే మీదే సమస్త విశ్వం
మీరే లోకపు భాగ్య విధాతలు! అంటారు.

ప్రతిఒక్కరి బాల్యం సుకుమారంగా, అందంగా, ఆనందంగా నడవాలి. కానీ ఆర్థిక స్థితిగతులు బాగోలేక కుటుంబ సమస్యల వల్ల, పేదరికం, తల్లిదండ్రుల ఆదరణ లేక బాలకార్మికులుగా, భిక్షాటకులుగా, హోటళ్ళలో, ఇండ్లల్లో, ఆఫీసుల్లో, ఇటుక బట్టీల్లో, క్వారీల్లో పనిమనుషులుగా చేస్తున్న బాలలు కొందరైతే, ప్రేమ పేరుతో మోసగింపబడి, విధివంచితులై ఆ పాపాన్ని మోసి ప్రసవం తర్వాత చెత్తకుప్పల్లో, రోడ్ల ప్రక్కన వదిలి వేయబడి అనాథలుగా, వీధి బాలలుగా అవతారమెత్తే వారు మరికొందరు, దిక్కులేక పాచిపనులు చేస్తూ, చెత్తకుప్పల్లో కాగితాలు ఏరుకొనేవారు కొందరైతే, బాల్య వివాహాలు, అసమ వివాహం, పిల్లలను అమ్ముకొనే ఆచారం, పెళ్ళిళ్ళతో బాధ్యతలు మోస్తున్న బాలలు ఇంకొందరు. తండ్రుల వ్యసనాలు నిర్లక్ష్యం వల్ల చిత్ర హింసలు, లైంగిక దాడులకు గురౌతున్న బాలలు మరి కొందరు. భ్రూణహత్యలు, లింగవివక్ష, బాలల అక్రమ రవాణా, బలవంతపు వ్యభిచారం, నీలిచిత్రాలకు ఛిద్ర మౌతున్న జీవితం కొందరిది.

విద్యాబుద్ధులు నేర్పి మార్గదర్శకంగా ఉండాల్సిన గురువుల చేతిలో అత్యాచారాలకు, లైంగికదాడులకు గురౌతున్నవారు ఇంకొందరు. విద్య పేరుతో చిత్రహింస లకు గురై ఒత్తిడిని జయించలేక, ఓదార్పునిచ్చేవారు కరువై నిండుప్రాణాన్ని వదిలేస్తున్నవారు ఇంకొందరు. ఆర్థిక అసమానతలు, మానసిక సమస్యలు - ప్రసార సాధనాల ప్రభావం, కుటుంబ సమస్యలతో ఇంటి నుంచి పారి పోయి పొట్టనింపుకోవడం కోసం చిన్నాచితక పనులు, చిల్లర దొంగతనాలు, వ్యసనాలకు బానిసలై రోగాలతో చిదికిపోతూ, తిండీ గుడ్డకు వెంపర్లాడుతూ బాల్యాన్ని చేత్తో పట్టుకొని బతుకు కష్టంలోకి పయనించేవారు మరికొందరు. తీపి జ్ఞాపకంగా మిగలాల్సిన బాల్యం, ఆనందంగా వికసించాల్సిన బాల్యం ఆటుపోట్లకు, ఒడి దుడుకులకు గురౌతోంది. బాల్యం కొందరికి వరమైతే, మరికొందరికి శాపంగా పరిణమిస్తోంది.

శాపగ్రస్త బాల్యాన్ని హృదయ విదారకంగా, మనసు చలించేలా ఆలోచింపచేసేలా ఆధునిక కవిత్వంలో ఎందరో మహానుభావులు కవిత్వీకరించారు.

సామాజిక అంశాలనే కవితా వస్తువులుగా స్వీకరించి నవ్యతను ప్రదర్శించి బాలలకోసం భాషలో, భావంలో,

శైలిలో క్రొత్తదనం చూపి పిల్లల్ని చైతన్యోన్ముఖుల్ని చేశారు. గురజాడ అప్పారావు గారు జాతికి వెన్నెల వెలుగులు పట్టవలసిన బాలలు నిరంతర సంఘర్షణకు ఎలా లోనౌతున్నారో అక్షరీకరించారు.

తిరుగుబాటుకి సంసిద్ధులవుతున్న బాలల ప్రతీకలుగా కన్యక, పూర్ణమ్మను సృష్టించాడు. ఈ కావ్యాలను గురజాడ ముత్యాలసరాలు అనే ఆధునిక ఛందస్సులో రాశారు. రెండు కావ్యాలలో ఇద్దరు కథానాయికలూ ఒక నిస్సహాయ స్థితిలో ఉన్నారు. ఇద్దరూ ఆత్మాహుతి చేసుకున్నారు. ఇద్దరి మనసులలో దుఃఖం, కోపం, నిరసన, తిరుగుబాటు ఉన్నాయి.

"కన్యక"లో కులం కన్నా గుణం మిన్న అని అధికారం కన్ను కాననివ్వదని రాచరిక వ్యవస్థ లోపాన్ని, నాటి సమాజ దుస్థితిని గురజాడ అద్భుతంగా వర్ణించాడు. తనను బలాత్కరించబోయిన ఒక పట్నపు రాజును అగ్నిసాక్షిగా వివాహం చేసుకోమంటే రాజు గర్వంతో అంగీకరించడు. దానితో కన్యక గుడిలో ఉన్న అగ్నిగుండంలో దూకి ఆత్మాభిమానంతో ఆత్మహత్య చేసుకుంటుంది.

"కాసువీసం కలిగి ఉంటే చాలుననుకొని
వీర్యమెరుగక, విద్య నేర్చక
బుద్ధి మాలినచో కలుగవా ఇక్కట్లు" అంటూ కర్తవ్యాన్ని ప్రబోధిస్తుంది.

ఆలుబిడ్డలను రక్షించుకునే ఆశ, పౌరుషం లేవా అని అడిగింది. చదువు, యుద్ధ విద్యలు నేర్చుకోకుండా ఊరికే డబ్బుందనుకుంటే చాలదు. బుద్ధి బలం, బాహుబలం పెంచుకోమని బోధించింది. ఆ తర్వాత రాజుని చాలా ధైర్యంగా ప్రతిఘటించింది. పట్టుకో చూద్దామని సవాలు విసిరి అగ్నిగుండంలోకి దూకింది. రాజుకి అపజయం, అపకీర్తి మిగిల్చి, తాను గెలిచి కీర్తి సంపాదించింది. అనానుకూల పరిస్థితులు ఎదురైతే పోరాడే పటిమ కూడా బాలలకుందని నిరూపించారు.

కన్యక విషాదాంత కథాకావ్యమే అయినా ఆ విషాదంలో సైతం ఒక సాహసం, ప్రత్యక్ష ప్రతిఘటన, ఆశ, పరోక్ష విజయం - ఇవన్నీ ఉన్నాయి. భావితరాలకు సరైన ఆశామార్గం కనిపిస్తుంది. ఉత్తేజాన్ని కలిగిస్తుంది. ప్రేరణనిస్తుంది. కవుల ప్రేరణ పుస్తకపఠనం వల్లే నోబెల్‌శాంతి బహుమతి గ్రహీత అయిన మలాలా తాలిబాన్ల ఆజ్ఞలను ధిక్కరించి, అమ్మాయిలూ చదువు కోవాలనే ఆకాంక్షను వెల్లడించడం వల్లే తీవ్రవాద దాడిని ఎదుర్కొంది.

"కన్యక"లో గురజాడ రాజ్య అత్యాచారాన్ని గురించి రాస్తే వందేళ్ల తర్వాత బాలికలపై ఏదో ఒక రూపంలో అత్యాచారానికి ఒడిగడుతున్న పురుషుల సంఖ్య అంతకంతకు పెరుగుతోంది. డబ్బుకోసం పసిపిల్లలను ఎత్తుకెళ్లడం, వేధించడం చివరికి చంపేయడం మనం చూస్తూనే ఉన్నాం.

"పూర్ణమ్మ" గేయం దయనీయ బాలిక కరుణ రసాత్మక కథాగేయం. ఆటపాటలతో ఆనంద ప్రపంచంలో విహరించే పుత్తడిబొమ్మ పూర్ణమ్మను తండ్రి ధన వ్యామోహంతో ముదుసలికిచ్చి పెళ్లిచేస్తారు. ఆనాటి నుండి పూర్ణమ్మ ఆటపాటలకు దూరమయ్యింది.

ఆటల పాటల తోటి కన్నియలు
మొగుడు తాతయని కేలించ
ఆటల పాటల కలయక పూర్ణమ్మ
దుర్గను చేరీ దుఃఖించి

అత్తవారింటికి పంపేటప్పుడు అందరు దీవిస్తుంటే దీవెన వింటూ ఫక్కున నవ్వింది. తర్వాత అన్నదమ్ములతో ఇలా అంటుంది.

నలుగురు కూచుని నవ్వే వేళల
నా పేరొక తరి తలవండి
మీ మీ కన్నబిడ్డల నొకతెను
ప్రేమను నా పేరివ్వండి

తనకు జరిగినటువంటి ద్రోహం తర్వాత వారికి జరగకూడదని భావించింది. బాల్య వివాహాలు చేస్తే ఆడ పిల్లలు తనలాగే మానసికంగా కుమిలిపోతారని, చివరికి మరణిస్తారనే విషయాన్ని గురజాడవారు పూర్ణమ్మ పాత్ర ద్వారా హృద్యంగా వివరించారు.

150 సం॥ల తర్వాత, నేటికీ బాల్యవివాహాలు బాలికల్ని వేధిస్తూనే ఉన్నాయి. రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ,

బీహార్, ఒరిస్సా లాంటి రాష్ట్రాలలో పేదరికం, నిరక్ష రాస్యత, తండ్రులు వ్యసనాలకు బానిసలై శారీరకంగా, మానసికంగా ఎదగని పిల్లల్ని డబ్బుకోసం అమ్మేస్తున్నారు. అమాయకత్వం తొణికిసలాడే పసిపిల్లలను పెద్దవాళ్లకిచ్చి వివాహం చేసి, వారి జీవితాలు ఛిద్రమవ్వడానికీ, వారి అనారోగ్యాలకు కారకులవుతున్నాం. బాలల జీవితం ఆనందమయంగా గడిస్తే ఆరోగ్యకరమైన సమాజాన్ని ఆశించవచ్చు.

తరాలు మారినా, అభివృద్ధి శరవేగంగా నడుస్తోన్నా .. శ్రమదోపిడీ, బాల్య వివాహం, పిల్లలను అమ్ముకొనే ఆచారం, చిన్నపిల్లలకు ముసలివాళ్ళతో వివాహం చేయడం, లైంగికంగా బాలలను వేధించడమనే దురా చారాలు ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నాయి.

**దేవరకొండ బాలగంగాధర్ తిలక్ ఆర్తగీతం అనే కవిత ద్వారా..**

నేను చూశాను నిజంగా ...
తల్లి లేక తండ్రి లేక తిండి లేక
ఏడుస్తూ ఏడుస్తూ
ముంజేతుల కన్నులు తుడుచుకుంటూ

మురికి కాలువ ప్రక్కనే నిద్రించిన మూడేళ్ళ పసి బాలున్ని .... అని సమాజ దౌర్భాగ్యాన్ని నిలదీసి, నాగరికత ముసుగులో బాలల జీవితం ఎలా దుర్భరంగా మారు తోందో కళ్ళకు కట్టించాడు.

''మగ్గం బతుకు''లో డా॥ రాధేయ గారు చేనేత వృత్తి వారు వారసత్వవృత్తిని వదలలేక, పేదరికంతో అల మటిస్తూ ఇంటిల్లిపాదీ పనిచేసినా.. సంసారాన్ని ఈదలేక, నిస్సహాయతతో పిల్లల బాల్యాన్ని సైతం పణంగా పెడుతున్నామనే చేనేత కార్మికుల ఆవేదనను వర్ణిస్తూ -

తరతరాల్నుంచీ నమ్ముకున్న వృత్తి / తాతల తండ్రుల వారసత్వ వృత్తి
కాళ్ళొచ్చిన పిల్లాడు మొదలుకొని / పళ్ళూడిన ముసలయ్య దాకా
ఈ బతుకు కష్టంలో / అందరూ సమిష్టి కూలీలే
మా శరీరాలలో భాగమైన మగ్గం / నీళ్ళలో చేప ఈత నేర్చుకున్నట్లు
కళ్ళతో, కాళ్ళతో, మునివేళ్ళతో / నేర్చుకున్న మగ్గం
మా పిల్లల బాల్యానికి సమాధి కట్టింది / మా జీవితమే సమిధయ్యింది
మా పిల్లలకిప్పుడు బాల్యం లేదు / మీరు కూడు బెడితే బడికి పంపుతాం
కూడు లేని రోజు కూలికి పంపుతాం

సమకాలీన మానవ జీవితం ఒత్తిడులతో, సంఘర్షణలతో సాగిపోతుంది. ఈ పోరాటంలో చిన్న, పెద్ద తేడా లేదు. అందరూ పోరాట జీవులే. ఇందుకు అపు రూపమైన బాల్యం కూడా మినహాయింపేం కాదు అని వర్ణించిన తీరు ఆలోచింపచేస్తుంది. తల్లిదండ్రులు పిల్ల లకు మంచి భవిష్యత్‌నివ్వాలని అనుకున్నా, ఆర్థిక స్థితి దిగజారడంతో తమ పిల్లలకు అపురూపమైన బాల్యాన్ని అందివ్వలేకపోయామనే వేదన చేనేతవృత్తి వారిని కృంగదీస్తుందని, ఆర్థిక అసమానతలు బాలల జీవితాల్ని ఛిన్నాభిన్నం చేస్తున్నాయని వివరించారు.

మధురశ్రీ గారు 'మథనం' కవితాసంపుటి 'గాలి బుడగలు' అనే కవితలో ఎండపడగానే సందుల్లో కాళ్ళు మోపుతాడు / నిలువెత్తు కట్టెపై అందాల ఊపిరిబుడ్డలు / తూరుపుగాలి వీచినప్పుడల్లా బతకాలనే ఆశ / గాలి బూరలు ఎన్ని అమ్మినా పేగుకు పదార్థం అందక అల్లాడి పోయే రోడ్ల దిమ్మరివాడు / ఊపిరితిత్తులు పగిలేలా బూరలెన్ని ఊదినా / ప్లేటు అన్నానికి నోచుకోని జన్మ భుక్తికోసం గాలి బుడగలమ్మే వాణ్ణి మన ముందు నిలుపు తాడు. జీవం లేని వాడి జీవితాన్ని, పొలిమేర దాటించలేని వాడి పేదరికాన్ని ఆవిష్కరించిన తీరు కంటతడి పెట్టిస్తుంది.

''కోల్పోతున్న మూల్యం'' కవితలో డా॥ రాధేయగారు బాల్యమంటేనే బతుకు నేపథ్యం / పూటగడవని ఇంట్లోంచి / పనిలోకి తీసేసిన విషాదంలో కారు చౌక కూలీగా మార్పుచెంది / ఇటుకల్ని తలమీద మోస్తుంది / మగ్గం మీద పేగుల్ని ఆరేస్తుంది / మునివేళ్ళతో బీడీలు చుడుతుంది / వసంతం వలసపోయినట్లు / విద్యా, విజ్ఞానం, మార్కెట్ సరుకులై / వారి దరిద్ర్యంతో పరాచికాలాడితే / వారి కలల ప్రపంచం / కుప్పకూలిపోకే

చేస్తుంది. / ఈ బాల్యం ఏ రాజకీయానికి పట్టదు / ఏ అధికారము తొంగిచూడదు ... అని అందమైన బాల్యం ఎందరికి వరం? అని ఆవేదనతో ప్రశ్నించాడు కవి.

మహేజబీన్ గారు ''ఆకురాలు కాలం'' కవితా సంకలనంలో బ్రతుకు భారాన్ని మోస్తున్న బాలల్ని, వారి జీవన విధానాన్ని ఆలోచింపచేసేలా వర్ణించారు. చెత్త కుప్పల మీద పరుచుకున్న / శాపగ్రస్త బాల్యం స్ట్రీట్ చిల్డ్రన్ / జీవితాన్ని వెతుక్కోవడానికి / సూర్యోదయానికి సలాం కొట్టి / వాళ్ళు బయలుదేరుతారు / భుజం మీది సంచితో / బ్రతుకు భారాన్ని మోస్తూ / అక్షరాలను దిద్దాల్సిన బాల్యం / చిత్తుకాగితాల్లో చిక్కుబడిపోయింది / పాలు తాగాల్సిన బాల్యం / పాలకవర్గ వేటలో చేజారి పోయింది.

బాలలు బడిబాట పట్టకుండా పనిబాట పడుతున్నారు. వారి జీవితాన్ని గూర్చి బద్దూరు విజయేశ్వరరావు గారు ''మసిబారిన బాల్యం'' కవితలో ఇలా తెలిపారు. స్కూలుకు వెళ్ళాల్సిన వయసులో / కూలికి వెళుతున్న బాలకార్మికుడు  వాడు / బడిలో బెంచీల మధ్యలో గడపాల్సిన వాడి బాల్యం / పనిలో రెంచీల మధ్య బిగుసుకుపోయింది / బాలశిక్షను చదవాల్సినవాడికి / బాల్యమే శిక్షగా మారిపోయింది / ఆటపాటలతో అలరించాల్సిన ప్రాయం / చిత్తుకాగితమై చితికిపోయింది / కార్ఖానాలో పెట్రోల్ బంకుల్లో / రెస్టారెంట్‌లలో సుకుమార బాల్యం మసిబారుతున్న / అనునిత్యం అలుపెరగని వీరుడై జీవన పోరాటం చేస్తున్న బాలసైనికుడు వాడు అంటూ కవి తీవ్ర ఆవేదన చెందుతున్నాడు.

డాక్టర్ తుర్లపాటి రాజేశ్వరి గాయాల చెట్టు కవితా సంపుటిలోని ''బంగారు కల బాల్యం''లో ఎవరికైనా బాల్యం ..... బంగారు కల / కానీ / ప్రతిబాల్యం/ హోమ్ - మారణ హోమంలో సమాధి అవుతుంది / వళ్ళంతా బాధాకంటకలు .... / జలగలు రక్తాన్ని పీల్చేస్తాయి / అవయవాల్ని దోపిడి చేస్తాయి / అంగాలని విక్రయించే విపణి వీధుల్లో / కారుల బార్ల సుఖాల పరుగుల్లో / ఎడారులైన హృదయాల్లో / కరుణా పుష్పాలు పుష్పించవు / మానవత మచ్చుకైనా కానరాదు.

ప్రయాణించే రైలులో బూట్ పాలిష్ చేసే కుర్రాడి గురించి పి. అన్నపూర్ణ గారు వివరిస్తూ వాడు కదులుతున్న రైలులో/ కదిలి కదిలి పాములా పాకుతూ, కాళ్ళ మధ్య దూరుతూ / చీకొడుతున్నా తుడిచేసుకుంటూ / కసువునంతా ఊడ్చి పారేసి, క్లీన్ అండ్ గ్రీన్ ప్రోగ్రాంకు సాయం చేస్తున్న సమిధలా / చెత్తకుర్రాడిలా / చింపిరి జుట్టు కుర్రాడు / రివటలా సాగి పరుగెత్తుతాడు / రెండు కాళ్ళు పట్టుకొని / బూట్లు పాలిష్ చేసి / అయ్యా మీ ఇష్టం అంటూ చెయ్యి చాపుతాడు / పొద్దున లేచిన కాడి నుంచి పొద్దుపోయె వరకూ / చిమ్మేందుకు వాడికి జాగా కావాలి / జానెడు పొట్ట పోసుకునేందుకు కూసింత చిల్లర కావాలి.

భవిష్యత్తుకు పునాది వేయాల్సిన పాఠశాలలు బాలల్లోని సృజనాత్మకతను, చైతన్యాన్ని, ఆలోచనల్ని మొగ్గలోనే తుంచివేసి బట్టీ పట్టిస్తున్నారు. వీధి బాలలకంటే హీనమైన పరిస్థితి నేటి కార్పొరేట్‌లలో చదువుకుంటున్న విద్యార్థులది. వారు ఎవరూలేని, ఏమీ లేని అనాథలైతే, వీరు అన్నీ ఉన్నా, అన్నీ తెలిసినా అనాథలు. ఒత్తిడి, యాంత్రికతో కూడిన బాలల జీవితాన్ని గుంటూరు శేషేంద్ర శర్మ గారు ... ఎక్కడ తిండిలేని పసివాడు దూడను మేతకు తీసుకుపోతున్నాడో / ఎక్కడ పసితనం కూడా బతకడానికి పనిచేయాలో / అక్కడ నాకాళ్ళు నిజంగా తెగిపోయాయి./ నా నాలిక పడిపోయింది / మీరు పలకా, పుస్తకాలు పట్టుకొని పోతుంటే బాబు / మీరు సిలువలు మోసుకుపోతున్న బాలక్రీస్తుల్లా కనిపిస్తారు. నా కళ్ళకు అంటారు.

**ముగింపు :**

ప్రపంచవ్యాప్తంగా రోజుకు 35వేల మందికి పైగా పిల్లలు అకారణంగా గులాబీరేకుల్లా రాలిపోతున్నారు. ఇలాంటి దుస్తితిని చూస్తూ ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో ఉండిపోతున్నాం. అమాయక పసికందుల బాల్యం మొగ్గలోనే తుంచివేస్తున్నాం. బాలకార్మిక నిషేధిత చట్టం, నిర్బంధ విద్య అమలవుతున్నప్పటికి అత్యధిక బాల కార్మికులు ఉన్న దేశం మనది. దీనికి కారణం నైతిక విలువలు లోపించిన పేదరికమా? సామాజిక వ్యవస్థ

లోపమా? ప్రభుత్వ పథకాల చట్టాల అమలులో చిత్తశుద్ధిరాహిత్యమా? జీవిత గమనాన్ని ఎలా నడిపించుకోవాలో, ఏది మంచో, ఏది చెడో తెలుసుకోలేని పరిపూర్ణ జ్ఞానం లేని అమాయకులు బాలలు. తల్లితండ్రుల సంరక్షణలో చదువు సంధ్యలతో పెరిగిన పిల్లలు సంస్కారవంతులుగా, ఉత్తమ పౌరులుగా రాణిస్తారు. బాల్యం నుండి పిల్లలకు సరైన శాస్త్రీయమైన ఆలోచనాపద్ధతిని అందించాలి. ప్రతిక్షణం మార్పులకు లోనవుతున్న సమాజ పరిస్థితులను, సమస్యల్ని వివిధ కోణాల నుండి అవగాహన చేసుకొని, వాటిని క్రమంగా అర్థం చేసుకొనే అవకాశాన్ని కల్పించాలి. పిల్లలకు వాస్తవ ప్రపంచాన్ని పరిచయం చేయాలి. అప్పుడే ఉత్తమ పౌరులౌతారు.

**ఆధార గ్రంథాలు :**

1. మహాప్రస్థానం - శ్రీశ్రీ
2. ముత్యాల సరాలు - గురజాడ
3. కవిత్వం ఓ సామాజిక సంస్కారం - డా॥ రాధేయ
4. గురజాడ అడుగుజాడ - ఓల్గా
5. సహిత వ్యాసాలు - ఓల్గా
6. అమృతం కురిసిన రాత్రి - తిలక్
7. మగ్గం బ్రతుకు అవిశ్రాంతం - డా॥ రాధేయ
8. మథనం - మధురశ్రీ
9. గాయాల చెట్టు - తుర్లపాటి రాజేశ్వరి
10. ఆకురాలు కాలం - మహేజబీన్

★★★

# తిక్కన భారతం - ఉద్యోగపర్వ ఉపమాలంకార వివేచన

- డా॥. టి. ఎస్. వెంకటేశ్, సీనియర్ ప్రాజెక్టుఫెలో, ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం, నెల్లూరు.

తెలుగులో తిక్కన అనువదించిన మహాభారతంలో ప్రారంభంలోని విరాటోద్యోగ పర్వాలు ఎంతో విశిష్ట మైనవి, ప్రసిద్ధిగాంచినవి. హృదయానికి ఆహ్లాదాన్ని కలిగించేవిరాట పర్వంలో దుర్యోధనుని కుటిల బుద్ధివల్ల జూదంలో ఓడి, రాజ్యభ్రష్టులై పదమూడుసంవత్సరాలు అరణ్యవాసం,ఒకసంవత్సరంపాటు విరాటుని కొలువులో పాండవులు అజ్ఞాతంలో గడపడం, కీచక వధ ఘట్టం, ఉత్తర గోగ్రహణయుద్ధం మొదలైన ఘట్టాలలో సన్నివేశాను గుణంగా, నాటకీయంగా, పాత్ర చిత్రణతోటి చక్కటి ఉపమాలంకార శిల్పం ప్రదర్శింపబడింది. అలాగే ఉద్యోగపర్వంలో పాండవులు తమ రాజ్యభాగం కోసం చేసిన ప్రయత్నమే ఇందులో చర్చించబడింది. ఈ ఉద్యోగ పర్వంలో అనేక రాయబారాల ఘట్టాలు, కృష్ణ రాయబారం, సంజయుని రాయబారం మొదలైన ఘట్టా లలో సంభాషణల్లోనూ, వ్యక్తుల ప్రవృత్తులలోనూ, యుద్ధ సంఘటనల్లోనూ, సన్నివేశాల్లోనూ తిక్కన చక్కటి ఉ పమాలంకార శిల్పాన్నే ఎక్కువగా ప్రయోగించాడనడంలో అతిశయోక్తిలేదు.

## తిక్కన భారతం-ఉద్యోగపర్వ ఉపమాన వైచిత్రి:

అలంకారాలలో అత్యంత ప్రాచీనమైనది ఉపమ. తిక్కన అలంకారాలలో ఎక్కువగా ఉపమనేవాడాడు. దీనికిచ్చిన ప్రాధాన్యత మరిదేనికీ ఇవ్వలేదు. తిక్కన ఈ ఉపమాలంకారాలను శిల్ప సుందరంగా వాడతాడు. వీటిలో కూడా ఎక్కువగా పూర్ణోపమాలంకారాలే ఎక్కువగా కన్పిస్తాయి. తిక్కన సన్నివేశాన్ని బట్టి, సంఘటనను బట్టిమనుషుల రూపాన్ని, మానసిక స్థితినీ, మనుషుల చేష్టల్ని, స్వభావాదుల్ని ప్రకృతితోగానీ, జంతు పశు ప్రవృత్తిలోగానీ చక్కటి సాదృశ్య వర్ణనతోటి పూర్ణోపమ అమరేటట్లు చక్కని శిల్పంతో చెపుతాడు. ఇది తిక్కన ఊహాశక్తికి, సాహిత్య ప్రతిభకు నిదర్శనాలు. ప్రస్తుతం తిక్కనతన భారతంలోని ఉద్యోగపర్వంలో పోషించిన ఉపమాలంకార విన్యాసాన్నిగూర్చి పరిశీలిద్దాం.

## వ్యక్తుల్ని,వ్యక్తుల చిత్తవృత్తుల్ని ప్రకృతిలోని వస్తువులతో పోల్చటం :

విదురుడు ధృతరాష్ట్రునికి హితాన్నుపదేశిస్తూ దాయాదుల పొత్తువలన కలిగే లాభాన్ని వివరిస్తూ పల్కిన పలుకలలో ఉపమ సాదృశ్యాన్ని చూడండి.

ఉ. సూనృతమూఁది బన్నములు సూడకలోన నడించి
నట్టి కో
................................................ - (ఉద్యోగ. 2-137)

సత్యాన్నే పట్టుకొని, కష్టాలను పరిగణించక, లోలోపలే అణుచుకొన్న కోపాగ్నిని ఎండిపోయి ఉన్నదట్టమైన అడవి మీదకు ప్రసరించే దారుణమైన కార్చిచ్చువలె-శత్రు సమూహంపైకి వ్యాపింపజేస్తేనే కాని ధృతరాష్ట్రుడి కొడుకులు యుధిష్ఠిరుడిని లెక్కచేయరు. ఇక్కడ చాలారోజులుగా దుర్యోధనాదుల దుష్టచర్యల్ని సహిస్తూ అనేక కష్టాలుపడి సత్యమార్గంలో నడచుకుంటూ పాండవులు తమకోపాన్నంతా లోలోపల దిగమింగారు. ఇక్కడ చిచ్చు పగను ప్రతీకారాన్ని సూచిస్తుంది. ఒకదశలో పాండవులు ధర్మప్రవర్తనతోశాంతంగా మెలిగారు అయినా దుర్యోధనాదులు దుర్మార్గంగా ప్రవర్తించారు. కావున ఇంకవారి అంతం తప్పదు అన్నట్లుగా కౌరవులమీద పాండవులకున్న కోపతాపాలను ఎండిపోయివున్న దట్టమైన అడవిమీదకు ప్రసరించే కార్చిచ్చువలె పోల్చాడు. ఎండిపోయిన అడవిమీదికి కార్చిచ్చు రేగితే అది మాడి మసైపోయినట్లు, పాండవుల కోపతాపాలకు దుర్యోధ నాదులు మంటగలవాల్సిందే అన్న సాదృశ్యంతో తిక్కన పూర్ణోపమగా నాటకీయ శైలిలో ఈ పోలికను చెప్పాడు.

భీముడు కృష్ణునితో సంధి విషయమై శాంతంగా, ఉదార స్వభావంతో పలికిన పలుకులు విని కృష్ణుడు చిరునవ్వు నవ్విఆ సమయంలో భీముని తలచిన తీరులో ఉపమ.

చ. అనుటయుఁచిన్న నవ్వునగియంబుజనాభుఁడు
................................................ - (ఉద్యోగ3-52)

భీమసేనుడి మాటలకు పద్మనాభుడు చిరునవ్వునవ్వి ఇట్లా అన్నాడు. మునుపెన్నడు విననట్టి మాటలు ఇపుడు భీముడి నోటినుండి విన్నాను. మఱి చెప్పవలసినదే ముంది? ఈ విధంగా వృకోదరుడు ఇప్పుడు మెత్తబడటం చూడగా అగ్ని చల్లదనం పొందినట్లుగా, గొప్ప పర్వతం తేలికైన చందంగా ఉన్నది. ఇక్కడ భీముని చిత్తవృత్తిని ప్రకృతిలోని వస్తువుల ప్రవృత్తితో పోల్చి చెప్పటం జరిగింది. ఎందుకంటే కౌరవుల పేరు చెబితేనే అగ్గిలా మండిపడే భీముడు సంధివిషయమై శాంతస్వభావంతో పలకటం అగ్ని చల్లదనం పొందినట్లుగా, గొప్ప పర్వతం తేలికైన విధంగా ఉందని పోల్చటం జరిగింది. ఈ పోలికలో కౌరవులమీదభీముడు మునుపటి పగనంతా కాస్త తగ్గించుకొని మొత్తబడ్డారా అన్న ధ్వనితో తిక్కన చక్కటి సాదృశ్యాలతో భీముని చిత్తవృత్తిని పోల్చిచెప్పాడు.

కృష్ణుడు రాయబారిగా ధృతరాష్ట్రుడి కొలువులో ప్రవేశించిన సందర్భంలోఆ నిండు సభలో కృష్ణుని రూపవైభవాన్ని వర్ణిస్తూ వాడిన ఉపమాన వైచిత్రిని గమనించండి.

క. అంబుద శుభగాత్రుంబీ
తాంబర ధరుఁగమలదళ
............................. (ఉద్యోగ. 3-254)

మేఘవర్ణంవలె సుందరమైన దేహవర్ణం కలవాడూ, పచ్చని పట్టు పుట్టం ధరించిన వాడూ, తామరరేకులతో సమానమైన నయనాలు కలవాడూ, అయిన శ్రీహరిని చూడనోచి నందులకు సభలోని వారి కన్నులు అమృత రసాన్ని గ్రోలినట్లు ఆనందంలో ఓలలాడాయి. ఇక్కడ కృష్ణుని దేహాన్ని మేఘవర్ణనతో పోల్చటం సహజం. విశాలమైన నయనాల్ని తామరరేకులతో పోల్చటం సహజమే. నీలమేఘవర్ణంతో తామరలలాంటి విశాలమైన కళ్ళుకలిగి అందమైన రూపవర్ణం కలవాడైన శ్రీకృష్ణుణ్ణి చూసినందుకు సభలోనివారందరూ "అమృతరసాన్ని గ్రోలినట్లు" ఆనందంలో మునిగితేలారు. ఈ పోలిక భగవంతుడైన కృష్ణుని వ్యక్తిత్వాన్ని విశేషంగా వర్ణించి చెబుతూ పోలికలు ఒకదానివెంట మరొక్కటి రావటంవల్ల ఇది మాలోపమ అయ్యింది.

## వ్యక్తుల్ని వ్యక్తులతో పోల్చిన తీరు :

పాండవుల తరపున కౌరవుల సభకు రాయబారిగా వెళ్ళిన కృష్ణుడు ధృతరాష్ట్రునితో పలికిన పలుకులలో ఉపమను గమనించండి.

ఉ. కౌరవనాధుఁడా నహుషుడి కైవడి నావముఁబొందుః వాసన
శ్రీరమణీయుఁడై జమయు సేకొని ధర్మజుఁడంబు రాశినే
.................................................... (ఉద్యోగ.1-210)

ఇక్కడ శల్యుడు పాండవుల సభలో ధర్మరాజుతో నహుషుని వృత్తాంతాన్ని ఉపాఖ్యానంగా చెబుతూ దుర్యోధనుణ్ణి తూలనాడిన సందర్భంలోదుర్యోధనుడు ఆనహుషుడివలె నశిస్తాడని, ధర్మరాజు ఇంద్ర వైభవంతో విజయం సాధించి తన తమ్ముళ్లతో సర్వరాజ్యాన్ని ఏలు తాడనటంలో దుర్యోధనుణ్ణి నహుషునితో పోల్చి చెప్పిన తీరు చక్కని ఉపమాన శిల్పంతో అలరారుతోంది. ఇంద్రుడు వృత్రాసురునితో ఓడిపోయి, అజ్ఞాతవాసంలో నివసించాడు. ధర్మరాజు కూడా దుష్ట చతుష్టయ దుర్వి నీతికి గురై, అరణ్య, అజ్ఞాతవాసాలను గడిపాడు. ఇంద్రుని తర్వాత ఇంద్రపదవిని అలంకరించిన నహుషుడు శచీదేవిని కోరి ఆమెను అవమానాలపాలు చేశాడు. దుర్యోధనుడు కూడా మాయాద్యూతంలో పాండవ రాజ్యాన్ని హరించి, ద్రౌపదిని అవమానం చేశాడు. నహుషుడు తను చేసిన దుర్మార్గాల వల్ల అతనిపాపం పిండి పప్తరుషుల శాపానికి గురై, కొండచిలువగా మారి, రాజ్యభ్రష్టుడైనాడు. అలాగే దుర్యోధనుడుకూడ పాండవ రాజ్యభాగమీయక, అతినీతి పాలై, పూజ్యులను ఆప్తులను అవమానించి, రాజ్యభ్రష్టుడౌతాడని శల్యుడు సూచించాడు. ఇది ఒక వ్యక్తి ప్రవృత్తిని మరొక వ్యక్తి ప్రవృత్తితో, సమపాళ్లలో పోల్చిన చక్కటి ఉపమాలంకారం.

తే. అల్పులకు మ్రింగఁజేఁదైన హాలహలము
భంగిఁబొంగెడు కోపంబు మ్రింగికొనఁగ
.......................................... - (ఉద్యోగ.1-133)

ధృతరాష్ట్రుడు కౌరవుల తరపున పాండవులతో సంధి చేసుకొవటానికి సంజయుణ్ణి రాయబారిగా పంపుతాడు. రాయబారిగా పాండవుల సభకు విచ్చేసిన సంజయుడు ధర్మరాజుతో సంభాషిస్తూ, క్షుద్రులకు చేదుగా ఉండే హాలాహలం వలె పొంగే కోపాన్ని దిగమ్రింగటంలో నీలకంఠుడి తరువాత నీవే అని చెప్పవచ్చును. అటువంటి నీవు కోపోపశమనానికి పూనుకోకపోతే నీకు పేరెట్లా వస్తుంది. ఇక్కడ సంజయుడు ధర్మరాజు యొక్క శాంత స్వభావాన్ని, ఉదాత గుణాలను ఆకాశం మీదకు ఎత్తి పొగుడుతున్నాడు. రాజ్యభాగం లేకున్నా ధర్మరాజు యుద్ధంవైపు మొగ్గు చూపకుండా ఉండటానికి సంజయుడు వేస్తున్న ఎలఱు ఈపోలిక. అధికమైన కోపం ద్వేషం, కసూయ అనేవి నీచమానవుల కుండే స్వభావాలు. ఆకోపద్వేషాల్ని హాలహల పుర్తి చరుకంత అటువంటి నీచద్రవాన్ని శివుడు దిగమ్రింగి సమస్త జీవాలను శిక్షిస్తున్నాడు కావునే ఆయనకంత ఉన్నత స్థితి కలిగింది. అదేవిధంగా విషపూరితమైన కోపాన్ని ఈర్ష్యా ద్వేషాల్ని దిగమింగడంలో ఆశివుడి తర్వాత నీవే అంత గొపువాడవు అని మెత్తని పులిలాంటి ధర్మరాజును మొగ్గు చూపకుండా హితుడు కాబట్టి ఆ సంజయుడు ధర్మరాజు యుద్ధంవైపు ఎంతైన మొగ్గుచూపకుండ ఆలోచించుకొనేటట్లు అతడి కోపాన్ని అణిచివేసేటట్లుచేశాడు. ఇక్కడ ధర్మరాజుకి తిక్కన వాడిన సాదృశ్యం విశేషమైన ప్రతిభా వ్యుత్పత్తులతో కూడినది. ఇది మనిషి ఉదార శాంత స్వభావాన్ని తెలియ జేస్తోంది.

పాండవుల వద్దకు రాయబారిగా వెళ్లి వచ్చిన సంజయుడు ధృతరాష్ట్రునితో, భీముడు చెప్పిన మాటలను (సంధి కొరకు) తెలుపు సందర్భంలో, భీముణ్ణి పోల్చిన తీరు.

మ. గదపారించుచు నంత్యకాల విచత్కాలాకృతిన్ భీముఁడు
నృద మాతంగ చయంబు నుగ్గుగ లసన్నారథ వ్రాతముల్
.................................................. - (ఉద్యోగ 2-138)

భీముడు ప్రళయకాలంలో విశేషంగా చలించే యముడివలె గద త్రిప్పుతూ, మదించిన ఏనుగుల సమూహం ముక్కలు ముక్కలు కాగాపెక్కు రథ సమూహాలు నలిగిపోగా, అరికమైన గుర్రాల సమూహం వాడియైపోగా ఉద్రేకంతో పెరిగిన శరీరం కలవాడై సమీపించడం చూసి దుర్యోధనుడు రాజ్యభాగాన్నిస్తాడని పలికిన సంజయుని మాటలలో భీమునికికౌరవుల మీద ఉన్న రౌద్రం, ఆకలి, పగ, మొదలైనవాటిని రంగరించి భీముణ్ణి ప్రళయకాలం నాటి యమునితో పోల్చటం జరిగింది. ప్రళయం సంభవిస్తే. యముడు మిక్కిలి ఆకలితో జీవరాశి మొత్తంపై విరుచుకుపడి, వాటిని హరించుకు పోతాడు. అట్లాగే దుర్యోధనుడు సంధికి అంగీకరించక, యుద్ధమే ప్రకటిస్తే భీముడు సమస్త కౌరవ సేనల్ని యముడి వలె భీకరంగా గద త్రిప్పుతూ, అందరినీ నుగ్గునుగ్గు చేసి సంహరిస్తాడు. ఆ పరిస్థితి చూపైనా దుర్యోధనుడు సంధికి అంగీకరిస్తాడు. అలా పలికిన సంజయుని మాటలలో ఒక హెచ్చరిక కనిపిస్తుంది. మంచి తనంతో దుర్యోధనాదులు సంధికొప్పుకొని మా రాజ్యభాగం మాకిస్తే సరేసరి లేకపోతే కౌరవుల పతనాన్ని వారే చవి చూడాల్సి వస్తుంది. అన్న భీముని హెచ్చరికను, చిత్త ప్రవృత్తిని ప్రళయకాళ యముడితో పోల్చి చెబుతూ తిక్కన నాటకీయంగా సన్నివేశానుగుణంగా చక్కటి సాదృశ్య ధర్మంతో కల్పించిచెప్పాడు.

### వ్యక్తుల్ని, వస్తువుల్ని సర్పోపమానాలతో పోల్చిన తీరు :

సంధి గురించి ధర్మరాజు కృష్ణునితో చెప్పగా, ఆ మాటలు విని అప్పుడు కృష్ణుడు ధర్మరాజుతోకౌరవుల దురాలోచనను, ధూర్తస్వభావం వివరించే సందర్భంలోని ఉపమాలంకారాన్ని గమనిద్దాం.

వ. కపటపు నెత్తంబుఱు-
............................ (ఉద్యోగ. 3-37)

ధర్మజా! కపట ద్యూతంలో మిమ్ము ఓడించి అడవులకు పంపేటప్పుడు దుర్యోధనుడు, దుశ్శాసనుడు, శకుని, కర్ణుడు మొదలైన వాళ్ళు పకపకా నవ్వుతూ, ఆడిన మాటలు నోటిలో చెప్పలేనివి. ఆ మాటలన్నీ విని ప్రజలంతా కౌరవులను దూషిస్తూ, మీరు బలవంతులై

ఉండి కూడా సత్యానికి తల ఒగ్గి, ఊరక అడవులకు వెళ్లటం చూచి చాలా దుఃఖించారు. దుష్టులైన వారు దైవం చేత ముందుగానే చెరపబడి ఉంటారు. కనుక అటువంటి వారిని చంపడం, చెరచటం చాలా తేలిక. కాబట్టి దుష్టచిత్తులైన కౌరవులు అందరికీ చంపదగిన వారైనప్పుడు నీకు మాత్రం చంపదగినవారు కారా? పాప హృదయులైన హింసాస్వభావులను పాములనెట్లా ఆలోచించక వధిస్తారో అట్లా కౌరవులను వధించడం మంచిది. ఇక్కడ కృష్ణుడు లోకరక్షకుడు కాబట్టి, ధర్మాధర్మాలను వివేచించి ధర్మరాజుకు హితాన్ని బోధిస్తూ, కౌరవులు తాము చేసిన దుష్టచర్యల వల్ల ఇది వరకే దైవంచేత నిందింపబడ్డారు. కాబట్టి అటువంటి దుష్ట స్వభావులను పాములతో పోల్చి వాటిని ఏవిధంగానూ ఆలోచించక సంహరిస్తామో అట్లా పగ, ద్వేషాలు కలిగిన కౌరవుల వంటి దుష్టుల్ని సంహరించాలన్న కృష్ణుని మాటలలో తిక్కన మనుషుల్ని హింసాత్మకమైన సర్పాలతో పోల్చి సన్నివేశానుగుణంగా ఉపమాలంకారాన్ని వర్ణించాడు.

### వ్యక్తుల ప్రవృత్తుల్ని, జంతు, పక్షి ప్రవృత్తితో పోల్చటం :

సీ. కోల్పోలి వీఁకమై గొదగొని లేళ్ళకు
నుఱుకు తెఱంగునఁ దఱియఁ జొచ్చి
పెనుగాలి జీమూతబృందంబుపైఁ బెట్టి
దంబుగ వీచు చందంబున నడరి
...................................... ( ఉద్యోగ. 2-139)

పాండవుల వద్దకు రాయబారిగా వెళ్ళివచ్చిన సంజయుడు, ధృతరాష్ట్ర మహారాజుతో సంధికొరకు అర్జునుడు చెప్పిన మాటలను తెలుపు సందర్భంలో వాడిన ఉపమఇది. ''బెబ్బులి ఆకలిగొని పరాక్రమంతో, క్రౌర్యంతో లేళ్ళమీదికి ఉరికేవిధంగా''తాకీనకులుడు, సహదేవుడు, సాత్యకీ, అభిమన్యుడు తమనెదుర్కొన్న శత్రు బలాన్నంతా బెదిరి పారిపోయేటట్లు చేస్తేగానీ కౌరవులు సంధిప్రయత్నం చేయరని అన్న అర్జునుని మాటలలో దుష్టస్వభావం కలిగిన దుర్యోధనాదుల (కౌరవుల) కుటిలబుద్ధిని, స్వభావాన్ని దృష్టిలో పెట్టుకొని, ఆ కౌరవులు మమ్మల్ని మా బలాన్ని చాలా తక్కువగా అంచనావేసినట్లున్నారేమో? అన్నట్లుగా యుద్ధమే (కౌరవులకూ, పాండవులకూ) తప్పనిసరి అయితే, ఆ యుద్ధంలో నకుల, సహదేవాదులు కౌరవ సైన్యాన్నంతా ఆకలిగొన్న బెబ్బులి మిక్కిలి క్రౌర్యంతో లేళ్ళమీదికి ఉరికే విధంగా కౌరవ వీరుల్ని బెదరగొడతారు. అంటే ఆకలిగొన్న బెబ్బులి మిక్కిలి గాండ్రిస్తూ లేళ్ళమీద పడుతుంటే అవి దాని ధాటికి నిలవలేక, బెదిరి చాలా దూరంగా చేరి ప్రాణాలు కాపాడుకోవాలని ప్రయత్నం చేస్తాయి లేకపోతే బెబ్బులి నోటికి బలవుతాయి. అట్లాగే ఈ సన్నివేశంలో నకుల సహదేవాదుల పరాక్రమాన్ని, వీరత్వాన్ని, శౌర్యాన్ని, భుజ బలాన్ని ఆకలి గొన్న బెబ్బులి లేళ్ళమీదికి ఉరికేటట్లు అనే ఉపమానంతో పోల్చి గొప్ప యుద్ధ వీరులైన నకుల సహదేవుల ప్రవృత్తిని జంతుప్రవృత్తితో పోల్చిచెప్పాడు. ఈ పోలికతో అర్జునుడు దుర్యోధనాదులకు హెచ్చరిక గావిస్తు న్నాడు. మీ అంతం తప్పదని, సూచిస్తున్నాడు. ఇకనైనా దారికిరండని తెలియజేస్తున్నాడు. ఇది నాటకీయ శైలిలోచక్కని పూర్ణోపమ.

ఉ. చిత్తము లుల్లపిల్ల, నలసింహకిశోరము లొక్క
మైమదో
న్మత్త గజావళీం బొదువుమాడ్కినరాతి బలంబు
ముట్టి, యు
.................................................. - (ఉద్యోగ2-140)

సాటిలేని పరాక్రమవంతులైన ఉపపాండవులైదుగురూ మనస్సులు సంతోషించగా, సింగపు కొదమలు ఒక్క పెట్టున మదించిన ఏనుగుల గుంపులను ఆక్రమించే విధంగా శత్రుసైన్యాన్ని ఆక్రమించి, నెత్తురనే నీటిలో తేలిస్తే, ఆ యుద్ధాన్ని చూచి మీ రాజు దుర్యోధనుడు శాంతిస్తాడు అని అర్జునుడు చెప్పిన మాటలను సంజయుడు ధృతరాష్ట్రునికి విన్నవిస్తున్నాడు. ఇక్కడ అర్జునుడు దుర్యోధనాదులకు ఒక హెచ్చరిక చేస్తున్నాడు. ఒకవేళ దుర్యోధనుడు సంధికొప్పుకోక యుద్ధానికి తలపడితే, ఉపపాండవులైదుగురూ కొదమసింహాలు మదించిన ఏనుగుల గుంపును ఒక్కసారిగా ఆక్రమించే విధంగా కౌరవ సైన్యాన్నంతా తమ ఆధీనంలోకి తెచ్చుకొని

చీల్చి చెండాడుతారు. కొదమసింహం తన కాహారంగా ఏనుగు కుంభస్థలంలోని నెత్తురినే స్వీకరిస్తుంది. దానికి అదే తృప్తికరమైనది. కావున సంతోషంగా ఏనుగులు కంటపడితే వాటిమీద వీరోచితంగా దాడి చేస్తుంది. వాటి నెత్తురు గ్రోలుతుంది. ఇక్కడ అర్జునుని మాటల్లో ఉప పాండవులైదుగురు కొదమసింహాల్లాగా, కౌరవుల వంటి సమస్త ఏనుగుల గుంపును ఒక్కసారిగా ఆక్రమించి, వారి నెత్తురు చవిచూస్తే అప్పుడు దుర్యోధనుడి సొగరు, మదం అణిగి శాంతిస్తాడు. అని అర్జునుడు ఉపపాండవుల వీరోచిత ప్రవృత్తిని, భుజబలాన్ని, పరాక్రమాన్ని జంతు ప్రవృత్తితో పోల్చి సన్నివేశాశ్రితంగా, చక్కని పూర్ణోపముగా వర్ణించాడు.

### మనుషుల మానసిక స్థితిగతుల్ని పోల్చినతీరు:

క. దుర్భరమగు నినుఁగర్కటి
గర్భము ధరియించునట్లు గైకొనినాకై
.......................................... (ఉద్యోగపర్వం)

సుదేష్ణ సైరంధ్రీ అందచందాలను చూచి, ఇంతటి లావణ్యంగలయువతిని మన కొలువులో ఎటువంటి అడ్డంకులు బాధలు లేకుండా కాపాడటం కష్టమని మనస్సులో తలంచి, సైరంధ్రీతో నీవంటి స్త్రీని నా కొలువులో భరించటం చాలా కష్టం! పీతగర్భంవంటదే నీ రక్షణ. నా సంపూర్ణ వినాశనం నేనే కొనితెచ్చుకొనటం తెలివయిన పనికాదు అని పలికింది.ఇక్కడ పరిచారికగా సుదేష్ణను కొలువడానికొచ్చిన ద్రౌపదిని సుదేష్ణ నా కొలువులో నీ సంరక్షణ పీత గర్భంవంటిదే అని పోల్చడంలో సహజమైన తిక్కన ఉపమాలంకార కౌశలం తెలుస్తుంది. ఇక్కడ సుదేష్ణ కొలువులో సైరంధ్రి రక్షణ పీత గర్భంతో పోల్చడం జరిగింది. పీత తన గర్భంలో జీవాన్ని ధరించి అది బయటకు వచ్చిన వెంటనే చని పోతుంది. ఇక్కడ సైరంధ్రిని చూసి సుదేష్ణ తనకే ప్రాణాపాయం ముంచుకొస్తుందోనని పై పోలికను ఉప మానంగా చెప్పి మున్ముందు జరగబోయే స్థితిని, సైరంధ్రికి సూచనప్రాయంగా చెప్పింది.ఇక్కడ తిక్కన మనుషుల చిత్తవృత్తిని సహజసిద్ధమైన పశుపక్ష్యాదులతో అత్యద్భుత మైన సాదృశ్యవర్ణనగా పోల్చి చెప్పడం కని పిస్తుంది. తిక్కన గారి సూక్ష్మమైన ప్రకృతి,జీవజాల పరిశీలనకు ఇది చక్కటి ఉదాహరణ.

### వ్యక్తుల స్థితిగతుల్ని, ప్రవృత్తిని నైతిక, జీవితోప మానాలతో పోల్చినతీరు :

విదురుడు ధృతరాష్ట్రునికి హితబోధ చేయు సందర్భంలో మనిషి ప్రవర్తనలో ఏది మంచో? ఏదిచెడో? వివరిస్తూ పలికిన పలుకులలో ఉపమ

ఉ. డక్కెను రాజ్యమంచు నకటా! యిటు దమ్ముని భాగమీక నీ
వెక్కటి మ్రింగఁజూచెదీ దదియెట్లఱుగన్? విను, మీను
................................................... (ఉద్యోగ 2-52)

ధృతరాష్ట్రా! రాజ్యంచేతికి చిక్కింది కదా! అనుకొని అయ్యో! తమ్మునివాటా ఇవ్వక నీవు ఒక్కడివే మ్రింగి వేయాలని చూస్తున్నావు. అది ఎట్లా అరుగుతుంది. విను. ఇది చేప పేరాశతో మాంసంతోపాటు శీఘ్రంగా గాలిన్ని కూడ మ్రింగటం వలే ఉంటుంది. కపట స్వభావం కలిగిన నీ కొడుకు మనసులో తలచినట్లంతా మాట్లాడితే అట్లా నెరవేరుతుందా? అని విదురుడు ధృతరాష్ట్రునితో నిజం నిష్ఠూరంగానూ, ముక్కుమీద గ్రుద్దినట్లుగానూ ఉప మాలంకా సుందరంగా, తెలుగుదనం ఒలకపోస్తూ చెప్పాడు. ఇక్కడ ఒక సహజ తెలుగు పలుకుబడి, నైతికసూక్తి కనిపిస్తున్నది. గాలము మ్రింగినచేపవతె అన్నది పలుకుబడి. ఇక్కడ రాజ్యభాగం చిల్లిగవ్వ కూడా ఇవ్వజాలము అంతా మాసొంతం చేసుకోవాలనే ధుర్యోధ నాదుల పేరాశను చేపగాలం మ్రింగటంతో పోల్చి, దుర్యోధనాదులు అమితమైన ఆశ కలిగి, వారికివారే వేటు తెచ్చుకొని పతనమవుతారన్న ధ్వనితో చక్కని సాదృశ్యం తోటి, అచ్చమైన తెలుగు పలుకుబడితోటి తిక్కన పోల్చి చెప్పాడు. ఈ పోలిక మనుషుల ఆశా ప్రవృత్తిని తెలియ జేస్తున్నది.

ఆ తరువాత విదురుని మాటలు విని, ధృతరాష్ట్రుడు మాట్లాడలేక, కొంతసేపు నిశ్చేష్టుడై ఓ విధురా! నీమాటల వలన నామనస్తాపం కొంచెం ఉపశమించింది. కావున నీవే నాకు నామనస్సు కుదుట పడేటట్లు మంచి నీతిని

ప్రబోధించు అని పలికిన సందర్భంలో విదురుడు ధృతరాష్ట్రునికి వినిపించిన నీతిబోధలో వాడిన ఉపమను చూద్దాం.

తే. మాలకరి పుష్పములు గోయుమాడ్కి,
దేఁటి పువ్వుఁ దేనియ గొనియెడు పోల్కినెదురు
గందకుండఁగఁగొనునది కార్యఫలము
బొగ్గులకుఁబోలె మెదలంటఁబొడువఁజనదు
(ఉద్యోగ పర్వం)

దండలు కట్టేవాడు చెట్టునుండి పువ్వులు కోసే విధంగా, తుమ్మెద పువ్వులలోని మకరందం పీల్చుకొనే విధంగా, ఎదుటివాడు బాధపడకుండా ఫలితాన్ని సాధించాలి. అంతేకానీ బొగ్గుల కొరకు మొదలంటూ నరికి వేయకూడదు. ఇక్కడ విదురుడు ధృరాష్ట్రుడికి మనిషి సాధించాల్సిన సున్నిత కార్య ఫలాన్ని చక్కని నైతిక సూత్రంతో పోల్చి చెబుతున్నాడు. ఇక్కడసహజసిద్ధమైన నైతికోపమానాలుమూడు ఉన్నాయి. 1. మాలకరి మాడ్కి 2. తేఁటి పోల్కి 3. బొగ్గులకుఁ బోలె. మొదటి ఉపమానంలో పూలవాడు పూలు కోసినా మూలనాశనం కాకూడదనే నీతి ఉంది. ఇక్కడ ధర్మరాజు ప్రవృత్తి అటువంటిది. రెండవ ఉపమానం మధుకరోపమానం ఇది శత్రువులపట్ల తన ధర్మప్రవర్తనను తెలియజేసే నైతిక ఉపమానం. ఇందులో భీష్మాదులు కౌరవ వంశానికి పూచిన పూలలాంటివారు. వారి సాముఖ్యం పూదేనె. దానిని ధర్మరాజు వారి మనస్సులు ఏమాత్రం కంద కుండా, దౌత్యం ద్వారా దానిని సంపాదిస్తున్నాడు. అంతేకానీ స్వార్థంకోసం కౌరవ వంశవృక్షాన్ని బొగ్గులు చేయదలచ లేదు. ఇది ధర్మరాజు యొక్క నయనీతి. పై పద్యంలో విదురుడు మంచికార్యాన్ని సాధించాలనుకొన్న మనషుల వ్యక్తిత్వాన్ని, స్వభావాన్ని చక్కని నైతికసూత్రంతో పోలుస్తూనాటకీయంగా ఉపమాలంకారాన్ని సహృదయ జనకంగా, సాదృశ ధర్మంతో వర్ణించాడు.

**ఆధార గ్రంథాలు :**

1. ఆంధ్ర మహాభారతం-ఉద్యోగపర్వము (వ్యాఖ్యానం) - తి.తి.దే ప్రచురణలు,తిరుపతి
2. అలంకార చంద్రిక - ఆచార్య బూదాటి వేంకటేశ్వర్లు
3. ఆంధ్ర మహాభారతం - విరాటపర్వము (వ్యాఖ్యానం) - తి.తి.దే ప్రచురణలు,తిరుపతి

★★★

# జానపదంలో పొడుపు కథలు - పరిశీలన

**- డా॥. ఎస్. విద్యాప్రవీణ,** తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎస్.ఆర్.ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాల,
కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ.

## వ్యాస సంగ్రహం

ప్రాచీనమైన జానపద సాహిత్యాన్ని చాలా కాలం పండితులు పట్టించుకోలేదు. అందుకే ఇది 'అనాదృత వాఙ్మయ' మైంది. ఆధునిక కాలంలోనే జానపద సాహిత్య అధ్యయనం మొదలైంది. అనాదిగా జానపద సాహిత్యం ప్రజల నోళ్ళల్లో సజీవంగా వుంటూనే వుంది. అయితే ఆ సాహిత్యం పట్ల శ్రద్ధాసక్తులు కరువయ్యాయి. దాన్ని ప్రామాణిక సాహిత్యంగా కవులు, పండితులు పరిగణించ లేదు. ఈనాడు చవిటి నేలల్లోకి యింకిపోతున్న తెలుగు జీవన స్రవంతిని మాగాణంలోకి మళ్లించదలిచే వారికి ఆకాంక్షకుతోడు ఆగ్రహం, ఆవేశం వున్నా చాలవు. వారికి తెలుగు జీవన సరళి తెలియాలి. దాని సాంప్రదాయం, పునాదులు, ఆ పునాదులకు పడ్డ బీటలు తెలియాలి. తెలుగువాడి జీవితం ఏ ఏ ఘట్టాల్లో ఎట్లా పెంపు వహించిందో. ఏ ఏ మలుపుల్లో ఎట్లా వన్నె తరిగిందో నిర్మొహమాటంగా తెలియచేయాలి . అట్లాంటి నిదానపు వెలుగు చూపుతూ తప్పు దోవనుంచి తప్పించాలి. ఈ ప్రయత్నంలో భాగంగా నేటి తరాన్ని పాత రోజుల్లోకి లక్కెల్లి అప్పటి భాషా మాధుర్యాన్ని, జానపద సాహిత్యాన్ని అందించడం. అందులో భాగంగానే పొడుపు కథలను పరిచయం చేయడమే ఈ వ్యాసం ఉద్దేశం.

**కీలక పదాలు :**

జానపదులు, సామెతలు, పొడుపు కథలు, సాహిత్యం,

## ప్రవేశిక :

జానపదులు అంటే సామాన్యంగా గ్రామీణులు లేదా నిరాక్షరాస్యులు అని అనుకుంటారు. జానపదం అంటే గ్రామం కాబట్టి గ్రామంలో నివసించే వారు జానపదులు అనుకొన్నారు. కాని మారిన కాలాన్ని బట్టి సామాజిక పరిణామాన్ని బట్టి జానపదులంటే ఏదైనా ఒక విషయంలో భావసామ్యం గల జాన సముదాయంగా చెప్పవలసి వుంటుంది. ఒక భాష లేదా ఒక జాతి లేదా ఒక వ్యక్తి లేదా ఒక ప్రాంతానికి సంబంధించిన జన సముదాయం కావచ్చు. ఆంధ్రుల భాష, సంప్రదాయాలు, ఆచారాలు, నమ్మకాలు మొదలైనవి. జానపద విజ్ఞానం ఆధునిక దృక్పథంతో ఆలోచిస్తే గ్రామీణులు, గిరిజనులు, నగర వాసులు అందరూ 'జానపదుల' అనే పరిధిలోకి వస్తారు. ఒక తరం నుండి మరొక తరానికి సంక్రమించే లక్షణం జానపద విజ్ఞానానికి వుంది. జానపద విజ్ఞానం మౌఖికంగా ప్రసారమవుతూ వుంటుంది. జానపద సాహిత్యం జానపద విజ్ఞానంలో ఒక భాగంగా చెప్పుకోవాలి.

"పొడుపు కథలు పిల్లలకు జ్ఞాపకశక్తిని, లోకజ్ఞతను కలిగిస్తాయి. పసివారల మనసులకు ఆలోచనలు కలిగించు, ప్రశ్నలు వేయించు, అబ్బురపాటు కలిగిస్తూ ప్రశ్నలకు జవాబులు చెప్పాలనే ఉత్సాహాన్ని రేకెత్తిస్తూ, పొడుచుట - విప్పుటలలో ఆనందం వెల్లి విరియించు నవి పొడుపు కథలు అంటారు. మొత్తం మీద పొడుపు కథలు చెప్పేవారికీ, వినేవారకీ ఆనంద దాయకంగా వుంటూ, పరిష్కార మార్గాలను చూపుతూ పద గూఢత, భావగూఢత, అర్ధగూడత, వస్తుగూఢతలను విప్పుతూ ఆలోచనాత్మకాలు, ఆనంద సంధాయకాలు అవుతాయి." (పొడుపు కథలు -డా. వెలగా వెంకటప్పయ్య (సంపా ) - పుట 8)

జానపద సాహిత్యం ఎప్పుడు ఎక్కడ ఎలా పుట్టిందో చెప్పడం కష్టం, ప్రాచీన మానవుడు సంఘజీవిగా కని పిస్తాడు. సామూహిక సుప్త చేతన శక్తిని వెలికి తీస్తుంది. జానపద సాహిత్యం చాలా ప్రాచీనమైంది. సమిష్టికర మైంది. జానపద సాహిత్యం దాదాపు అజ్ఞాత కర్తృత్వమే. ఒక్కో గేయం, కథ, సామెత, వెనక ఐతిహ్యం వుంటుంది. తరిచిన కొద్దీ సంస్కృతి లోతులు తెలుస్తాయి. జానపద సాహిత్యం అధ్యయనం చెయ్యడం వల్ల ప్రజల ఆచార

వ్యవహారాలు, సంప్రదాయాలు, సంస్కృతి తెలుసుకోవచ్చు. సామాజిక చరిత్రను అవగాహన చేసుకోవచ్చు. సంస్కృతికి సంబంధించిన అంశాలు కాలగర్భంలో కలిసిపోకుండా జానపద సాహిత్యం కాపాడుతుంది. సమాజాన్ని శిష్ట సాహిత్యం కంటె జానపద సాహిత్యమే ఎక్కువగా ప్రతిబింబిస్తుంది. జనజీవనంలో ప్రధాన భాగమై ప్రజల లోక జ్ఞానానికి, మరో వికాసానికి ఉల్లాసానికి తోడ్పడేది జానపద సాహిత్యం.

"పొడుపు కథ : పొడుపు కథ - (పొడువు+కథ) - పొడుపు+ కథ)

1. పొడ+చూపు పొడచు పొడవు -పొడ్పు-ఉదయము, రూపించుట
2. పొడర్పు - పొడవు- ప్రకాశము, వెలుగు,
3 పొడుచు - పొడుపు- తగులుట, తాకుట, బాధించుట, చీకాకు పరచుట, చిక్కులో వేయుట.

ఇన్ని భిన్నార్థాల్లో గ్రహించదగింది ఈ పదం. సాముదాయకంగా పొడుపు కథలంటే జ్ఞానోదయాన్ని కలిగించేవి. నిగూఢమైన అర్థాన్ని ప్రకాశింపచేసేవి, మనస్సుకు సూటిగా తగిలేవి, ఎదలో నాటేవి, లేదా వెంటనే అర్థం తోచక చిక్కులు పెట్టేవి అని మనం గ్రహించవచ్చు. ఈ పదానికి ఏ అర్థం గ్రహించినప్పటికీ పొడుపు కథకు సరిగా అతికినట్లు వ్యుత్పత్తిని కల్పించి చెప్పవచ్చు." (గోడమీద బొమ్మ - వెలగా వెంకటప్పయ్య (సంపా) - పుట 4)

కథకాని కథ పొడుపు కథ. తెలుగు సాహిత్యంలో పొడుపు కథలకు విశిష్ట స్థానం ఉంది. పొడుపు కథల్లో చమత్కారం ఉంది, స్ఫూర్తి ఉంది. అంతరించిపోతున్న గ్రామీణ సంస్కృతిని గుర్తుకు తెచ్చేవి పొడుపు కథలు.

మానవ సంస్కృతిలోని చివరి దశలోనే పొడుపు కథలు ఆవిర్భవించి ఉండాలి అని తెలుపడం జరిగింది. పొడుపు కథ సాంప్రదాయిక విజ్ఞానమే కాక, అది ఏకమూలం కావచ్చుననీ బహుమూలం కూడా కావచ్చుననీ ఆలోచించటం జరిగింది. పొడుపుకథ ప్రాదుర్భావానికి కారణాలు వివరిస్తూ వివిధ వాదాల్ని సమీక్షించడం జరిగింది." (తెలుగు పొడుపు కథలు - కసిరెడ్డి- పుట -118)

తెలుగు పొడుపుకథలు తెలుగు పొడుపు కథా ప్రస్థానంలో విజ్ఞాన సర్వస్వమని చెప్పక తప్పదు. ఇది సమగ్రం కాదని వారు పేర్కొన్నా అది వారి వినయపూర్వక ఔన్నత్యాన్ని తెలిపే పదమేకాని నిజానికది ఓ సమగ్ర పొడుపుకథ సర్వస్వ విజ్ఞానకోశంగా చెప్పుకోక తప్పదు.

పొడుపు కథలను, ప్రజల జీవనాన్ని బింబ ప్రతిబింబాలుగా వర్ణించారు. బింబ ప్రతిబింబ భావనతోనే పొడుపు కథల్లో ప్రతిఫలించే ప్రజాజీవనం మనకు సాక్షాత్కరిస్తుంది. పొడుపు కథలు ప్రజల ఆచారాలను, అలవాట్లను, అభిరుచులను, సంప్రదాయాలను వ్యక్తీకరిస్తాయి. అంతేకాకుండా భూత, వర్తమానాలకు వారధిగా ఉండడమే కాదు భవిష్యత్తరాలకు చరిత్ర, సంస్కృతుల నందించే తాళపత్ర గ్రంథాలౌతాయి.

జానపదులు మట్టివాసనల సంస్కృతీ పరిమళాలు కలిగిన వారు కాబట్టి ఆ మట్టి నుండి వచ్చిన జీవన ఫలాలనే పొడుపు కథల పరిశోధన గ్రంథాన్ని మనకందించారని చెప్పకతప్పదు. ప్రతి పొడుపు కథ ఒక శ్రుతి తప్పిన జీవితాన్ని సరిచేసే స్వరంగానో, ఓ ధర్మాన్ని నిర్దేశించే ధార్మిక జ్ఞానాన్నో, గతి తప్పిన జీవితాన్ని సద్గతి కల్గించే చైతన్యాన్నో గతకాలపు తప్పిదాల నుండి వర్తమాన కాల సన్మార్గ వేదోక్త నిర్దేశకాలుగానో, జీవిత విలువల నుండి పతనమౌతున్న వ్యక్తికి సమ్యక్ జ్ఞానాన్నందించే ఊత కర్రగానో భాషిస్తాయి. జీవితాన్ని నిలబెడ్తాయి. ఆయా కాలాల ప్రజలను మనకు పరిచయం చేస్తాయి. సేకరించిన ప్రతి పొడుపుకథ మానవ నైజాన్ని 'ఎక్స్‌రే' మాదిరిగా చూపిస్తాయి. తేజోవంతంగా నిలబెడ్తాయి. ఉదాహరణకు "పైన పటారం- లోన లొటారం" (మేడిపండు)

పైకి మనిషి చూస్తే మహా గంభీరంగా కనిపించినప్పటికి లోపల భయపడ్తుంటాడని, వెనుకటికెవరో ఆడంబరాలకు పోయి అష్టకష్టాలు పడ్డారని, ఆడంబరాలకు పోతే అష్ట కష్టాలు తప్పవనే జీవిత నగ్నసత్యం మనకు దర్శనమిస్తుంది. ఆడంబరాలకు పోయేవారిలో మార్పు రావాలనే దీని సృష్టి జరిగిందని చెప్పొచ్చు అంటారు శ్రీ కసిరెడ్డి. వ్యక్తిలో వచ్చే పరిణామమే విశ్వ పరిణామం అంటాడు.

"దూల దూలాలైన - దూలాలు రెండైన
ఏక చక్రంబైన - ఏనిగాలు రెండైన
తినరాని పండైన - తీపిదనం" (సంసారం - పసిపాప)

సంసారిక జీవితంలో పిల్లాపాపలు మధురఫలాలుగా భావించే జానపదుడి హృదయావిష్కరణపై ప్రహేళికలో అగుపిస్తుంది.

పట్టుకొంటే పిడికెడు - ఇడిస్తే, ఇల్లెడు (దీపం)

భారతీయ సంస్కృతీ సంప్రదాయాలకు దీపం ఓ ప్రతీక, అజ్ఞాన తిమిరాలను పారద్రోలి విజ్ఞానకిరణాలు వెదజల్లేవి వేద దీపాలు - అలాంటి దీపాలపై కూడా బోలెడు ప్రహేళికలు చూడవచ్చు.

"వాని పేరే జిల్జిల్‌గాడు
వాని ముడ్డికి మూరెడు తాడు
వాడు లేకుంటే ఊరంత పాడు" (చీపురు)

ప్రజా జీవనంలో చీపురు స్థానం మరువలేనిది. ఉదయ సాయంకాలాలు కూడా చీపురు లేకుండా ఇళ్లు శుభ్రం కావు.

గామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ విద్యుత్తు, కిరస నాయిల్, వెలుగు చూడని గ్రామాల్లో మట్టి ప్రమిదలు వెలుగు రేఖలు నింపుతాయనే జీవన చిత్రాన్ని ఈ క్రింది ప్రహేళికలో మనం చూడవచ్చు.

"కుమ్మర కుల్లయ్య - పత్తి పాపయ్య
ఆముదాల అచ్చయ్య - ముగ్గురొకటేగా"
(ప్రమిద, ప్రత్తి, ఆముదం)

ప్రజా జీవనానుభవంలో నలిగి నలిగి, నాని నాని నానుడులుగా, సామెతలుగా, జాతీయాలుగా, పొడుపు కథలుగా ప్రచారంలో ఉన్న వాటిలో ప్రజల సామాజిక స్థితిగతులను, సంస్కృతీ సంప్రదాయాలను పట్టిచ్చే ప్రహేళికలు అనువణువున మనకు కనిపిస్తాయి. అలాగే గృహజీవనాన్ని ప్రతిబింబించే ప్రహేళికలను కూడా చాలా చూడవచ్చు.

"రెండిండ్లకు ఒక దూలం" (ముక్కు)
రెండబ్బిలకు ఒకటే దూలం (ముక్కు)

పొడుపు కథకున్న ప్రధాన లక్షణాల్లో అలంకారికత ఒకటి. పొడుపు కథ రూపకాలమాల అనే అభిప్రాయం ఎంతో ఆలోచించి చెప్పిందే. శబ్దాన్నాశ్రయించిన శబ్దాలంకారాలు, అర్థాన్నాశ్రయించిన అర్థాలంకారాలు ఆయా లక్షణాల్లో పరిధి మేరకు పొడుపుకథను సమాశ్రయించాయి.

చుట్టూ కంప
కంపల పెంకు
పెంకుల శంఖు
శంఖుల తీర్థం (టెంకాయ)

ఇలాంటి ముక్త పదగ్రస్తాలు తెలుగు పొడుపుకథల్లో అధికంగానే కనిపిస్తున్నాయి. పొడుపు కథలోనే ముక్త పదగ్రస్తం గాక విడుపును ముక్త పదంగా తీసుకొని తయారు చేసిన గొలుసుకట్టు పొడుపుకథలు కూడా ఉన్నాయి. అంత్యప్రాసానుప్రాసలు కూడా బహుళంగానే కనిపిస్తున్నాయి.

చింపిరి చింపిరి గుడ్డలు
ముత్యాలవంటి బిడ్డలు (మొక్కజొన్న కంకి)

సాధారణంగా జీవరహితాలై, ఒకన్పష్టమైన నిర్దిష్టమైన స్వరూపమున్న వాటిని వస్తువులనడం సహజం. స్వరూప మున్న దానికి స్వభావముంటుంది. స్వభావం రంగుకూ రుచికి వాసనకూ రూపానికి సంబంధించిందై ఉంటుంది. ఈ స్వభావమనేది సహజసిద్ధమైందిగావచ్చు, లేదా నడు మంత్రపు మార్పుగావచ్చు. కాకపోతే పరిస్థితుల ప్రభావం వల్ల పరిసరాల సాహచర్యం వల్ల, ప్రకృతి సాన్నిహిత్యం వల్ల ఇటువంటి గుణాత్మక వరిణామాలు కలుగవచ్చు.

గడ్డతిన్నా కంపే పాయతిన్నా కంపే (ఉల్లి గడ్డ)

ఉల్లిగడ్డది అదొకరకమైనవాసన, అటువంటి వాసన మరో దానికి ఉండదు. ఇది సామెతగా ఈనాడు వ్యవహ రింపబడుతోంది. కాని ఇది పొడుపు సామెతగా పిసినారి గుణంగల వారివిషయంలో ప్రయోగింపబడుతోంది,

మూరెడు పుల్ల ముక్కెడు
(వేపపుల్ల - పలుదోముపుల్ల)

గ్రామీణులు పళ్లు తోమడానికెక్కువగా ఉప

యోగిస్తారు. అది కూడా చిన్న పుల్లకాదు, మూరెడుపుల్ల, మూరెడుపుల్ల ముక్కంత అయ్యేంతవరకు తోముతారు. అలాతోమాలట. ఇది పదబంధలక్షణాలున్న సామెత. అర్థవివరాణాన్ని ఆశించేదైనా విడుపు చెప్పినప్పుడవ గతమవుతుంది. వస్తుగుణ సంబంధులైన కథారహిత ప్రహేళికాలోకోక్తులు కొన్ని గమనిద్దాం.

మూడుపావలాల గుడ్డ ముప్పయి రూపాయల కుట్టు (విస్తరి)

చెట్టుమీద వాడు జుట్టుమీది కెక్కె (కల్లు)

వివిధ భాషల్లో సామ్యం ఉన్న పొడుపు కథలను తన పరిశోధనలో ప్రస్తావించారు. ఎందుకంటే పరిశోధనా గ్రాహ్యమైన అంశంపై ఇతర భాషల్లో జరిగిన పరిశోధన, ఆ సాహిత్యానికున్న స్థానం తులనాత్మకంగా పరిశీలించాలి. అప్పుడే మన భాషలోని సాహిత్య ప్రక్రియకు, పరభాషా సాహిత్య ప్రక్రియకు మధ్య గల తారతమ్యం చారిత్రాత్మకంగా నిలుస్తుంది. ఇలాంటి సాహిత్య ప్రక్రియ ఇతర భాషల్లో ఉన్నపుడు వాటి మధ్యగల లక్షణ నిర్మాణం కూడా చర్చకు వచ్చే అవకాశముంటుంది. అదే విధంగా ఒక సాహిత్య ప్రక్రియ ఉత్పత్తికి మూలమైన సాహిత్య వాదాల్ని కూడా ఈ పరిశోధకుడు పొందుపరచడం విశేషం.

## ముగింపు

సమాజంలో జరిగే ఎన్నో సంఘటనలకు ఆయన స్పందిస్తాడు. వచనం, పద్యం, గేయం, వ్యాసం, సంపాదకీయం... ఇలా ఎన్నో రచనాస్త్రాల ద్వారా తమ రచనా యుద్ధం సాగిస్తుంటారు. ఇవన్నీ ఒకవైపు అయితే విశ్వవిద్యాలయ పట్టాకోసం పరిశోధించిన "తెలుగు పొడుపు కథలు" అగ్రస్థానం పొందుతాయి. జానపదాన్ని జ్ఞానపదులకు అందించి ఆ సాహిత్య శాఖను సుసంపన్నం చేసిన డా॥బి.రామరాజు, ఆధునికాంధ్ర కవిత్వాన్ని ఆమూలాగ్రం త్రవ్వి అద్భుత పరిశోధనా గ్రంథం తెలుగు వారికందించిన డా॥సి.నారాయణరెడ్డి వంటి వారి కోవలో ఈయన పరిశోధన సాగింది. ఒక చిన్న విషయాన్ని వస్తువుగా స్వీకరించి ప్రబంధాలు సృష్టించినట్లు, ఉబుసుపోక మాట్లాడుకునే 'పొడుపు కథలు' సేకరించి గాలించి, వడపోసి, వన్నెదెచ్చి వాటిలోని విజ్ఞానాన్ని జాతికి అందించారు.

## ఆధార గ్రంథాలు

1. పొడుపు కథలు- డా॥వెలగా వెంకటప్పయ్య (సంపా)
2. గోడమీద బొమ్మ - డా॥ వెలగా వెంకటప్పయ్య (సంపా)
3. తెలుగు పొడుపు కథలు- కసిరెడ్డి (సంపా)

★★★

# సుమతీ శతకం సామాజికత, నైతికత

– వి. రాజేశ్వరి, టి.జి.టి.డబ్ల్యు, ఆర్.డి.పిజీ కళాశాల (మహిళలు) షాద్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ.

'శతకం' అంటే నూరు, వంద అనే సంఖ్యను సూచిస్తుంది. నోరు, నూటా ఎనిమిది పద్యాలతో నిర్మాణం చేసే పద్య రచనను శతకం అంటారు.

వృత్తాలు, జాతులు, ఉపజాతులు మొదలైన వాటితో నాలుగు పాదాలు గల పద్యాలలో చివరి 'పాదం' మకుటంగా నిర్మాణం చేయడమే శతకం ప్రధాన లక్షణం. అయితే రెండు పాదాలతో మకుటాలు గల శతకాలు ఉన్నాయి. కాసుల పురుషోత్తమ కవి రచించిన 'ఆంధ్ర నాయక శతకం' సీసపద్యంలో రచించబడి రెండు పాదాల మకుటం కలిగి ఉంటుంది. సీసపద్యం, తేటగీతి కలిసి పన్నెండు పాదాలలో శతక పద్యం ఉంటుంది. తెలుగు శతకాలలో చాలావరకు ఏకపాద మకుటాలే!

శతకం ఏపద్యంతో ప్రారంభమవుతుందో పూర్తి అయ్యే వరకు అదేపద్యంలో ఉండాలి. మకుటం అదే ఉండాలి. మకుటం అంటే కిరీటం శతక పద్యానికి మకుటమే ముఖ్యం. అది కిరీటం లాంటిది.

'శతకాలు' సూటిగా సామాజికంగా ఉంటాయి. జీవితానుభవాలే ఎక్కువగా రచించబడినవి. సమాజం మనుషుల చేత నిండి ఉంటుంది. ఆ మనుషులు చాలా రకాలు వారి భాష, వేషం, జీవితం అన్ని ఒకేతీరుగా ఉండవు. కొందరు మంచివారు. మరికొందరు చెడ్డవారు, ఇంకొందరు మొండివారు, మూర్ఖులు, సోమరిపోతులు ఉంటారు. శతకాలు చాలావరకు మూర్ఖులను, అనైతికపరులను, అధర్మపరులను ఎంపిక చేసుకున్నాయి. అలాగే మూఢవిశ్వాసాలను ఎంపికచేసుకుని రచించ బడినవే.

శతకాలు అధిక్షేపం, వ్యాజనింద, కథాత్మక, ప్రతీక లాంటివి కనిపిస్తున్నా అందులో భక్తి, వైరాగ్యం, నీతి, సత్యం, ధర్మం కనిపిస్తుంది. శతకములు భావ ప్రధాన ములు. భక్తి శతకములు కవి ఆత్మానుభూతి ప్రధాన ములు. వీటి సంఖ్య బహుళమగుటచే విమర్శకులు శతకములను భావగీతములుగా పరిగణించినారని జి. నాగయ్య తన తెలుగు సాహిత్య సమీక్ష గ్రంథంలో శతకం గురించి వివరణాత్మకంగా పేర్కొన్నారు.

శతకము సర్వజనాదరణీయమైన శక్తివంతమైన సాహిత్య ప్రక్రియ అని ఆంధ్ర శతక సాహిత్య వికాసమనే తన పరిశోధనా గ్రంథంలో డా.కె. గోపాలకృష్ణారావు పేర్కొన్నారు. సుమతి శతకాన్ని బద్దెనకవి రచించాడు. ఇతను కాకతీయ కాలం నాటివాడు. క్రీ.శ. 1260 ప్రాంతంలో జీవించాడని అంటారు. అంతేకాదు తిక్కన శిష్యుడని ప్రతీతి. కమలాసన, కవిబ్రహ్మ అను బిరుదులు కల్గి ఉన్నాడని చెప్తారు. 'ఆంధ్రరాజకవులు' లలో మానవల్లి రామకృష్ణకవి బద్దెన గురించి చాలా విషయాలను పేర్కొన్నాడు. సుమతి శతకంతో పాటు 'నీతిశాస్త్ర ముక్తావళి' ని రచించాడని చెప్తారు. ఈయన పూర్తిపేరు భద్రభూపాలుడు, తల్లిదండ్రులు లక్ష్మిదేవి, అనంత స్వామి.

క్రీ.శ. 13వ శతాబ్ధియందు బద్దెన సుమతి శతకం రచించెనని ప్రతీతి కలదు (జి. నాగయ్య) సుమతీ ' మంచి బుద్ధిగలవారని అర్థం. సుమతీ అనేది ఈ శతకంలో మకుటం కావ్యాలలో లాగే శతకాన్ని శ్రీతో ప్రారంభించాడు బద్దెన. మొదటి పద్యంలో శ్రీరామునిని ఆరాధిస్తూ శతకాన్ని మొదలు పెడతాడు.

శ్రీరాముని దయచేతను
నారూఢిగ సకల జనులు నౌరా యనగా
ధారాళమైన నీతులు
నోరూరగం జవులు పుట్ట నుడివెద సుమతీ

ఈ పద్యం కంద పద్యం అంటే శతకం మొత్తం కంద పద్యంతోనే ఉంటుంది. ఇదికవి ఇష్టదేవతాస్తుతి.

మంచి బుద్ధిగలవాడా! భగవంతుడైన శ్రీరామ చంద్రుడి దయతో సమస్త ప్రజలు సంతోషంగా ఉం

డాలని నోటియందు నీరు ఊరునట్లు రుచులు పుట్టగా విస్తరించి నీతులు చెప్పుచున్నానని బద్దెనకవి చెప్పినాడు.

ఈ శతకంలో రెండవ పద్యం నుంచి సామాజిక నైతికతతో పద్యాలు ప్రారంభమవుతాయి.

అక్కరకు రాని చుట్టము
మ్రొక్కిన వరమీని వేల్పు, మోహరముఁదా
నెక్కినఁ బాఱని గుఱ్ఱము
గ్రక్కున విడవంగ వలయుఁ గదరాసుమతీ!

మనకు అత్యవసర సమయంలో లేదా ఆపద సమయంలో సహాయం చేయని బంధువు, కష్టాలలో బాధలలో ఉన్నప్పుడు కోరిక తీర్చని దేవుడు, శత్రువును సంహరించే సమయము అంటే యుద్ధసమయంలో పౌరుషం చూపని గుర్రం, అందరినీ వెంటనే విడిచిపెట్టాలి. అంటే సహాయం చేయని బంధువును, వరమివ్వని దేవున్ని యుద్ధ సమయంలో తన సత్తును చూపని గుర్రాన్ని వెంటనే వదులుకోవాలి అని సుమతి శతకకర్త తెలిపాడు.

ఇప్పటి సమాజంలో బంధువులు ఎలా ఉన్నారో మనకు తెలుసు. 29 రోజులు మర్యాదలు చేసి ఒక్క రోజు చేయకపోతే ఉన్న పరువు మర్యాదను తీస్తారు. ముందు 29 రోజులు పొందిన సకల మర్యాదలు గాలిలో కలిసిపోతాయి. కనుక అలాంటి బంధువులను ఎంత దూరం పెడితే అంతమంచిది.

'అడిగిన జీతం బియ్యనని
మిడిమేలపు దొరను గొల్చి మిడుటకంటెన్
వడిగల యెద్దుల గట్టుకు
మడి దున్నకు బ్రతక వచ్చు మహిలో సుమతీ.

చేస్తున్న కష్టానికి సరిపోని ఫలితాన్ని పొందనపుడు అంటే తగిన జీతం పొందలేనపుడు ఆ యజమానిని సేవించడం, అతడి నుంచి అధిక ఫలితాన్ని ఆశించడం తప్పే. దానికన్న తన సొంత భూమిలో మంచి బలమైన ఎడ్లను కట్టుకుని వ్యవసాయం చేసుకోవడం ఉత్తమం. పాతకాలంలో దొరలు, భూస్వాములు ఉండే, వ్యవసాయం తప్ప మరేపని లేకుండే. ఈ పద్యం ఇప్పటి కాలానికి వర్తిస్తుంది. వివిధ కంపనీలలో, కాలేజీలలో, పరిశ్రమలల్లో పనిచేస్తున్న ఉద్యోగులు బోనస్లలకోసం, మంచి వేతనం కోసం, ఏళ్ల తరబడి ఎదురు చూస్తుంటారు.

కొందరేమో ఓపిక నశించి స్వంతంగా వ్యాపారాలు చేస్తుంటారు. స్వంతంగా కంపనీలు పెడతారు. భూమికొని వ్యవసాయం చేస్తుంటారు. లక్షల జీతాలను వదిలిపెట్టి సాఫ్ట్వేర్ ఉద్యోగులు తమ భూములలో వ్యవసాయం ఇప్పటికీ చేస్తున్నారు. ఒకరిని ఎక్కువకాలం నమ్మకుండా, స్వతంత్రంగా బ్రతకమనే సామాజికత నైతికతను బద్దెన తెలిపాడు.

ఆకొన్న కూడె యమృతము
తా పొందక నిచ్చువాడె దాత ధరిత్రన్
సో కోర్చువాడె వంశ తిలకుడు సుమీ

మంచి బుద్ధి గలవాడా! ఆకలి అయినప్పుడు తిన్న భోజనమే శ్రేష్ఠము. అది అమృతం లాగా ఉంటుంది. అలాగే ఎలాంటి కష్టము చేయకుండా ఇక్కంట్ల పెట్టకుండా సహాయం చేసేవాడే దాత, అతనే దానంలో కర్ణుడి వంటివాడు. ఎలాంటి కష్టమైనా భరించేవాడు ధైర్యవంతుడు. అతడే పురుషుడు. అంటే అలాంటివాడే మనిషి. ధైర్యం కల్గి తనను కన కుటుంబాన్ని, వంశాన్ని నిలబెట్టేవాడే కుల శ్రేష్ఠుడు.

ప్రస్తుత కాలంలో మనిషి సమయపాలన లేకుండా భోజనం చేయడం, అజీర్తితో అనేక రోగాలు కొనిచు కుంటున్నాడు. మనిషి ఆరోగ్యంగా ఉంటే అతడే అధిక ధనవంతుడు. వెనకటి మనుషులు సమయపాలనను పాటిస్తూ ఆహారం భుజించేవారు. దానికి తగిన కష్టం చేసేవారు, సమయానికి నిద్రపోయేవారు. వారు దృఢంగా, ఆరోగ్యంగా ఉంచేవారు. ఇపుడు అందరివీ సమయ పాలనలేని అలవాట్లు. ఫలితంగా అనారోగ్య సమస్యలు. తినే ఆహారం అమృతం వలేకాకుండా విషంగా పని చేస్తుంది.

ఇచ్చునదె విద్య రణమునఁ
జొచ్చునదె మగతనంబు సుకవీశ్వరదులున్
మెచ్చునదె నేర్చువాదుకు
వచ్చునదే కీడు సుమ్ము వసుధను సుమతీ

విద్య అంటే చదువు. అది ధనమిచ్చేది. యుద్ధ సమయంలో పౌరుశం ప్రదర్శించడమే వీరుడి లక్షణం. దాన్నే మగతనం అనింటారు. గొప్ప కవులను పూజించడం మంచిపద్ధతి. తగువు అంటే వివాదం ఎప్పటికీ మంచిది కాదు. ప్రస్తుతం చదవు అనేకరకాలు. ఇంజనీరింగ్, డాక్టర్, లాయర్, అధ్యాపకుడు, సాఫ్ట్‌వేరు ఉద్యోగాలు ఇలా చాలా రకాలు. ఆ చదవులన్ని ధనాన్ని సంపాదించడానికే కానీ కేవలం డిగ్రీలకోసం కాదు. ఇప్పుడు డిగ్రీ చదువు కున్నవారే సంపాదించడం నేర్చుకుంటున్నారు. ఇంకా డిగ్రీ తర్వాత ఉన్నత చదువులు చదివేవారు లక్షల జీవాలకు పనిచేస్తున్నారు. నేటికాలంలో చదువు అనేది కేవలం సంపాదన కోసమే. ఈ పద్యం 13 వ శతాబ్ధకాలం నాటి దైనా నేటి సమాజానికి సరిగ్గా ఉపయోగపడుతుంది.

ఉపకారికి నుపకారము
విపరీతము గాదు సేయ వివరింపంగా
నపకారికి నుపకారము
నెపమెన్నక సేయువాడు నేర్పరి సుమతీ!

మంచి బుద్ధిగలవాడా! సహాయం చేసినవారికి మరల సహాయం చేయడం గొప్పకాదు. ఎవరైతే మనకు ఆపదను కలిగిస్తారో, మనకు ద్రోహం తలపెడతారో అంటే మనకు శత్రువులుగా ఉన్నవారికి సహాయం చేయడం గొప్పతనం. వారు గతంలో చేసిన తప్పులను క్షమించి, ఇష్టమనస్సుతో సహాయం చేయడం, ఆపదలో వారిని ఆదుకోవడం గొప్పపని. అతనే గొప్పవాడు.

ఎప్పుడుఁ దప్పులు వెదకెడు
నప్పురుషుని, గొల్వగూడ దదియెట్లన్నన్
సర్వంబు పడగనీడను
గప్ప వసించినవిధంబు గదరా సుమతీ

మంచి బుద్ధిగలవాడా!. ఒక కప్ప ప్రమాదమని తెలిసికూడా పాము పడగలో ఆశ్రయించుకొని ఉంటుంది కానీ అది ఎప్పటికీ ప్రమాదమే. అలాగే ఒక వ్యక్తి తనలోని తప్పులు వెతికి మరొకన్ని నమ్మి ఉంటాడు. అది సరి యైందికాదు. అతడు ఎప్పటికీ ప్రమాదకారిగానే ఉం టాడు. మంచి జరగకపోగా కీడే జరుగుతుంది.

సమాజంలో ఇలాంటి సంఘటనలు చాలా ఉం టాయి, మనకు తరుచుగా తారస పడుతాయి. ఒక వ్యక్తి చేసిన పనులు తెలిసి అతడిని భయపెట్టి బ్రతుకేవారు ఉంటారు. అనగా బ్లాకుమెయిల్ చేస్తుంటారు.

బంధువులు ఏ సమయంలో వస్తారు ఎలా నడుచు కుంటారు అనే అవకాశవాదాన్ని బద్దెన చక్కగా చెప్పాడు.

ఎప్పుడు సంపదగలుగును
నప్పుడు బంధువులు వత్తురదియెట్లన్నం
దెప్పలుగఁ జెఱువు నిండినం
గప్పలు పదివేలు చేరుఁ గదరా సుమతీ.

మనందరికీ తెలుసు వర్షాల కోసం కప్పలను పట్టుకుని యాచన చేస్తారు కొందరు. వర్షాలు బాగాపడి, చెరువులు, బావులు నిండితే కప్పలు గుంపులు గుంపులుగా వచ్చి చేరుతాయి.

సంపదలు బాగా ఉన్న ధనవంతుల ఇండ్లలలోకి బంధువులు పిలవకుండానే వస్తుంటారు. వారికి ఎడతెరపి లేకుండా గౌరవ, మర్యాదలను ఇస్తుంటారు. బాగా పలుకుబడి కలిగిన వ్యక్తులు, ధనవంతులు, సినిమా హీరోలు మొదలైనవారి ఇండ్లల్లోకి బంధువులు తెలిసిన వారు వెళ్లి హల్‌చల్ చేస్తుంటారు. అదే ఎలాంటి పదవీ, సంపద లేని వారి ఇండ్లలోకి బంధువులు వెళ్లరు. పైగా వారిని చిన్న చూపు చూస్తుంటారు. అమర్యాదగా ప్రవర్తిస్తుంటారు.

ఇప్పటికే పలుకుబడి కలిగిన వ్యక్తుల చుట్టు మనుషులు, ధనవంతుల చుట్టూ గుంపులు గుంపులుగా ఉంటారు. ధనవంతులు పెంచుకునే కుక్కలకు కూడా బంధువులు మర్యాదనిస్తారు. అదే ధనం లేని, పలుకు బడిలేని బీదవారికి మాత్రం కనీసం మర్యాద కూడా ఇవ్వరు పలుకరించరు.

ప్రస్తుతం సమాజంలో మనుషులు మహావిచిత్రంగా ప్రవర్తిస్తుంటారు. 'బండ్లు ఓడలయితై ఓడలు బండ్లయితై' సామెత తీరుగానే, అతి సామాన్యులు ఒక్కోసారి ఉన్నత మైన పదవులను అనుభవిస్తుంటారు. కాని వారి ప్రవర్తన మారదు. వారి గురించి చెప్పిన పద్యం

కనకపు సింహాసమున
శునకము గూర్చుండఁ బెట్టి శుభలగ్నమునం

దొనరంగఁ బట్టి గట్టిన
వెనుకడు గుణమేల మాను వినరా సుమతి

మంచి సమయంలో కుక్కను సింహాసనములో పట్టాభిషేకము చేసి కూర్చోబెట్టిన, దాని పుట్టుకతో వచ్చిన గుణాలను బట్టి అది పూర్వం లాగే ప్రవర్తిస్తుంది. అలాగే నీచుడైన వ్యక్తిని ఉన్నత పదవుల్లో కూర్చో బెట్టిన తమ పూర్వ గుణాలను ప్రదర్శించి హీనులుగా ఉంటారు. ఇలాంటి గుణహీనులు సమాజంలో కనిపిస్తుంటారు. ఏ ప్రాబల్యం వల్లనో ఉన్నత పదవి వస్తేనో అకారణ ధనం లభిస్తేనో! వారితో ఉన్నతమైన భావన కలుగదు సరికదా! వారిహీన గణంచే అసహ్యంగా ఉంటారు.

సుమతి కర్త స్నేహితుల మధ్య ప్రేమ ఎలాంటి సందర్భాలలో, ఎలా ఉంటుందో అత్యద్భుతంగా చెప్పాడు.

కూరిమిగల దినములలో
నేరము లెన్నడును గలుగ నేరవు మఱి యా
కూరిమి విరసంబైనను
నేరములే తోచుచుండు నిక్కము సమతీ

ఇద్దరి వ్యక్తుల మధ్య స్నేహం ఉన్నంతకాలం వారి మధ్యప్రేమ, అభిమానం వెల్లివిరుస్తుంది. ఏకారణం చేతనైనా వారి మధ్య తగాదా వస్తే అప్పుడు అన్ని దోషాలే కనిపిస్తాయి. అది శుత్రుత్వానికి దారితీస్తాయి. ఈ సందర్భం మనకు వ్యాపారాలు చేసుకునేవారిలో, రాజకీయనాయకులలో ఎక్కువగా కనిపిస్తుంది. అన్న దమ్ములు, బంధువులలో కూడా ఈ సందర్భం కని పిస్తుంది. కళ్లకు కట్టినట్టుగా ఈ ఉదాహరణను బద్దెన చెప్పాడు.

తల నుండు విషము ఫణికిని
వెలయంగాఁ దోక నుండు వృశ్చికముకుం
దలతోక యనక నుండును
ఖలునకు నిలువెల్ల విషము గదరా సుమతీ.

సమాజంలో విషం నిండిన క్షీరదాలుంటాయి. క్రిములు ఉంటాయి. పాములు, తేళ్లు, విషసర్పాలు. ఇది సహజం, ఇవి పుట్టుకతోనే విష సర్పాలు. పాముల యందు, తేలుకు కొండెములో విషం ఉంటుంది. మనిషికి మాత్రం తల, తోక లేకుండా దేహమంతా విషం ఉంటుంది.

చాలా సందర్భాలలో 'నిన్ను గిచ్చితే విషం పుడు తుందని' మనుషులు కొందరి గురించి మాట్లాడుతారు. మామూలుగా మనిషికి నోటిపళ్ళలో, చేతిగోళ్లల్లో విషం ఉంటుంది. విషం మనిషిలోని గుణం, చేష్టల ద్వారా బహిర్గతమవుతుంది.

నేటికాలంలో సంపదలు కొందరికి వ్యాపారంతో మరికొందరికి వేతనంతో వస్తాయి. ఇంకొందరికి కాలాంతరంలో వర్షాలవలె వస్తాయి. అవి మళ్లీ మాయ మవుతాయి. వాటి గురించి బద్దెన చెప్పిన పద్యం చక్కని ఉదాహరణ.

సిరిదా వచ్చిన వచ్చును
సలితముగ నారికేళ సలిలము భంగిన్
సిరిదా పోయిన ప్రోవును
గరిమ్రింగిన వెలగపండు కరణిని సుమతి

సంపదలంటూ టెంకాయలో నీళ్ళువచ్చినట్టు ఎవరికీ తెలియకుండా వస్తాయి. అవె సంపదలు ఏనుగు మింగిన సంపదలలాగా మాయమై పోతాయి అని బద్దెన పైపద్యంలో చెప్పాడు. లోకంలో కలిసొచ్చే కాలానికి సంపదలు నడిచొస్తాయి. ఇవి కొందరిస అదృష్టవంతులకు మాత్రమే. ఆ సంపదలను జాగ్రత్తంగా కాపాడుకుంటూ ఉంటే అవివృద్ధి అయితాయి. కూర్చుని తింటే గుట్టలవలె కరిగిపోతాయి. ప్రస్తుతం రియలెస్టేట్ వ్యాపారం వల్ల భూముల ధరలు విపరీతంగా పెరిగిపోయి భూములు ఉన్నవారు, ఇండ్లస్థలాలు ఉన్నవారు ధనవంతులైనారు. కొందరు, ఆ సంపదలను నిలుపుకోక పూర్తిగా పోగొట్టు కున్నారు. నడి సంద్రములో వచ్చిన ధనం కనుకు విలువ నియ్యక అది మాయమటుంది.

ఎన్నో నైతిక సామాజికత ఉన్నపద్యాలు సుమతీ శతకంలో ఉన్నాయి. ప్రతి నిత్యం మనిషి వీటిని స్మరిస్తున్నా ఆచరణలో మాత్రం పెట్టడం లేదు. సాహిత్యం సామాజిక ప్రయోజనాన్ని ఆశిస్తుంది. కనుక ఇలాంటి శతక పద్యాలు ఇప్పటి సమాజానికి యువతకు అవసరం.

పాఠశాలలో విద్యార్థులకు నేర్పించి విలువలతో కూడిన పౌరులుగా తీర్చిదిద్దాలి. ఇప్పుడు ఇంగ్లీష్ మీడియం విద్య అయినా తెలుగు పద్యాలు ముఖ్యంగా శతకపద్యాలు నేర్పించాలి. అవి చక్కగా అర్థమవుతాయి. ఒక్కసారి నేర్చుకుంటే జీవితాంతం జ్ఞాపకం ఉంటాయి. వాటిని నెమరు వేసుకుంటూ పిల్లలు మంచి పౌరులుగా ఎదుగుతారు. శతకాలు సూటిగా భావనను వ్యక్తపరుస్తాయి కనుక అవి ఎప్పటికీ చెక్కు చెదరని వజ్రాల్లా ఉంటాయి. మనిషి ఎంతజ్ఞాన వంతుడైనా అంధకారంలో ప్రయాణిస్తూ తప్పులు చేస్తుంటాడు. తన తప్పు తాను తెలుసుకొని మంచి వాడుగా బ్రతకడానికి ఈ శతకపద్యాలు ఉప కరిస్తాయి. సుమతీ శతకం లాగే, భాస్కర, వేమన, దాశరథి, కుమార శకాలు సమాజంలో వాడిపోని కుసుమాలవలే వికసిస్తున్నాయి.

**ఉపయుక్త గ్రంథాలు :**

1. తెలుగు సాహిత్య సమీక్ష -జి.నాగయ్య, నవ్యపరిశోధక ప్రచురణలు, తిరుపతి 2003
2. సుమతీ శతకము - మాదేటి సన్యాసయ్య, ఆంధ్రా బుక్ డిపో, రాజమండ్రి 1921
3. తెలుగు సాహిత్య చరిత్ర - ద్వానాశాస్త్రి, ప్రతిభ పబ్లికేషన్స్, హైదరాబాద్ 2004
4. వివిధ తెలుగు శతకాలు
5. ఆంధ్ర శతక సాహిత్య వికాసం - డా.కె. గోపాలకృష్ణారావు.

★★★

ISSN No. : 2456-4702
RNI No. APTEL/2003/12253

# శ్రీ ఆకొండి వారి పరమ ప్రేమైక రసానంద దర్శనం

- **తిరివరం మహేశ్వరాచారి**, పరిశోధకుడు (పార్ట్‌టైమ్), తెలుగు అధ్యాపకులు, ఒంగోలు.

## కవి పరిచయం :

వీరు ఆకొండి వంశంలోని వారు. వీరిది ఆత్రేయ గోత్రం. వీరు శ్రీ సర్వజిత్ నామ సంవత్సర ఆషాడ బహుళ విదియ శనివారం 05-07-1947వ సంవత్సరంలో తూర్పుగోదావరి జిల్లాలోని అమలాపురం దగ్గర గల కాట్రేనికోనలో శ్రీమతి సావిత్రమ్మ, శ్రీ సూర్యనారాయణ మూర్తి పుణ్యదంపతులకు ద్వితీయ పుత్రునిగా జన్మించారు.

పువ్వుపుట్టగానే పరిమళించినట్లు చిన్ననాడే విశ్వనాథం విద్యా సుమం గుబాళించింది. ప్రతి శిశువుకు ప్రథమ గురువు తల్లియే కదా! తల్లి ఒడిలోనే విశ్వనాథం గారు శ్లోకాలు పద్యాలు నేర్చుకొన్నారు. ఆ తల్లి భారతీయ సంస్కృతిని ఉగ్గుపాలతో రంగరించి పోశారు. ఆమె పెంపకంలో వారు చిన్న నాడే ప్రేమ, సత్యం, శాంతి, అహింస మున్నగు సుగుణాలను నేర్చుకున్నారు.

## విద్యాభ్యాసం :

ఆకొండి విశ్వనాథం ప్రాథమిక విద్యాభ్యాసం కొంత కాట్రేనికోనలోనే జరిగింది. కొంతకాలం తరువాత తల్లి దండ్రులు అంబాజీపేట వెళ్ళారు. అక్కడ విశ్వనాథంగారు ప్రాథమిక విద్యను పూర్తి చేసారు. ఉన్నత విద్యను కూడ ఆ ఊరిలోనే జిల్లా పరిషత్తు పాఠశాలలో చేరారు.

ధర్మ ప్రచారం కోసం చిన్ననాడే మావుళ్ళమ్మ తల్లి ముంగిట కొన్ని నాటకాలు, నాటికలు ప్రదర్శించారు. "పరశురామ గర్వభంగం" నాటకంలో శ్రీరాముని గాను, "అంతా ఇంతే" నాటికలో డొక్కాలంబోదరం పాత్ర పోషించి వీరరసాన్ని, హాస్యాన్నిపండించారు. "కీర్తిశేషులు" నాటకంలో "గంప శంకరయ్యగా" నటించి ప్రథమ బహుమతి పొందారు. బాల నట కిరీటిగా బహుముఖ కీర్తిని సంపాదించారు.

## ఉద్యోగ నిర్వహణలు :

ఆంగ్ల విద్యాభ్యాసానికి కోనసీమలోని శ్రీ భానోజీ కామర్సు కాలేజీలో పి.యుసి, మరియు బి.ఏ. చదివారు. డిగ్రీ చదివే రోజుల్లో వారికి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఉద్యోగం వచ్చింది. అందువలన రాత్రి కళాశాలకు మారి పగలు ఉన్నత పాఠశాలలో బోధన చేసేవారు.

1973వ సంవత్సరంలో ఆంధ్ర విశ్వకళాపరిషత్తు, వాల్తేరులో ఎం.ఏలో చేరారు. అక్కడ ఎక్కిరాల కృష్ణమాచార్యుల గారి చెంత కొంత హోమియో వైద్యం నేర్చుకొన్నారు. ఆయుర్వేద గ్రంథాలు చదివారు. ప్రొఫెసర్స్ కాకర్లగారు, దొణప్పగారు, చిలుకూరి వారి సాన్నిహిత్యంలో ఆకొండి వారి విద్యా వైభవము మరింత మెరుగు దిద్దుకొంది. ఆ తరువాత విశ్వవిద్యాలయంలోనే ఎం.ఏ సంస్కృతంలోచేరి ప్రథమ శ్రేణిలో కృతార్థులయ్యారు. మైసూరు విశ్వవిద్యాలయంలో పిహెచ్.డి పట్టా పొందారు. ఆంధ్రవిశ్వ విద్యాలయంలో దర్శనాలలో, హిందీలో ఎం.ఏ పట్టాలు పొందారు. అక్కడే అలంకార శాస్త్రంలో పి.ఓ.ఎల్ డిగ్రీ మరికొన్ని డిప్లమోలను స్వీకరించారు. 08-11-1977న ఒంగోలు శర్మ కళాశాల పాలకవర్గం వారు వీరి విద్వత్తు గుర్తించింది. కళాశాల అభివృద్ధి కొరకై కొన్ని బాధ్యతలను అప్పగించింది. తమ బాధ్యతలను యథాశక్తి నిర్వహించి కళాశాల అభ్యున్నతికి ఎనలేని సేవలందించారు.

## సాహిత్య సేవ :

శ్రీ ఆకొండి వారు 1978లో ఎఱ్ఱన పీఠానికి శ్రీకారం చుట్టి 1982లో రిజిస్ట్రేషన్ చేయించి వ్యవస్థాపక కార్యదర్శిగా కొంతకాలం సేవలందించారు. 1982లో విశ్వభారతిని స్థాపించారు.

## ఆకొండి వారి రచనలు పరిచయం :

ఆకొండి విశ్వనాథంగారు ఆంధ్ర, సంస్కృత, కన్నడ, హిందీ భాషలలో ప్రతిష్ఠాత్మకమైన రచనలు చేసిన బహుభాషా కోవిదులు. శతక సాహిత్య వాణీశతకం, మావుళ్ళమ్మ శతకం, జ్యోతిశతకం, భోలింగేశ్వరశతకం,

మహేశ శతకం మొ॥ కావ్యసాహిత్యం శ్రీబృందావన మహాత్మ్యం, అమృతవర్షిణీ మహాకావ్యం, అభిషిక్త మహాకావ్యం మొ॥ ఖండకావ్య సాహిత్యం వెంపరాల యశశ్చంద్రిక, ఇందిరాలోకం, శ్రీసాయిబాబు మొ॥ రూపక సాహిత్యం శ్రీనాథ విజయం మొ॥ నవ్యాంధ్ర సాహిత్యం చిట్టి కవితలు, మినీ కవితలు, గేయాలు కృతులు మొ॥ దండక సాహిత్యం శ్రీగాయత్రీ దండకం, శ్రీవిద్యాదండకం మొ॥

తే॥గీ॥ ప్రేమ రససార పూర్ణమౌ ప్రీతి వీవు!
శింజ రంజిత కుంజనికుంజమీవు!
సచ్చిదానంద చిద్రాస సారమీవు
కృష్ణరాసికే! రాధికే కేలుమోడ్తు!

పద్యం - 756

"ప్రేమరస రూపం" "సాప్రేమ రూపా" - రస స్వరూపమే ప్రేమ. అది ఒక్కటే! బ్రహ్మానందమే సద్రసంగా మారింది. అటువంటి పూర్ణరూపు రాధకృష్ణుల యుగళ స్వరూపం. "ఏకంసత్" అంటే ఉన్నదొక్కటే అదే సత్, అదే చిత్, అదే ఆనందం. అది రసరూపులను చేరుట వలన కలుగుతుంది. అదే సచ్చిదానంద రూప శ్శివో-హమ్ తానూ రసంగామారితే "అహం బ్రహ్మాస్మి" అపుడే సో-హం, దాసో-హం అన్నపుడే కదా!

పార్వతీ పరమేశ్వరులు కైలాస శిఖరంపై నిండు కొలువున నుండి, పరప్రేమైక రసానుభూతిని పొందు తున్నారు. వారి ఆజ్ఞానుసారం చెంతనున్న వ్యాస మహర్షి శ్రీమద్భాగవతంలో తాను రచించిన భ్రమరగీతాల నాలకించారు. అక్కడ ఆనంద గీతిక లానందిస్తోంటే, అచటకు బృందావనీ పుష్పాన్ని కవి స్త్రీ రూపమున ఊహించారు. ఆమె ముఖ పద్మాన్ని వర్ణించారు. అందవతరించిన నల్ల కలువల జంటను దర్శించి నమస్కరించి, ఆమందానంద భరితాంతరంగుండై బృందావన సుమంతో బ్రహ్మర్షి నారదుడిట్లన్నారని సంభావించారు సత్కవి విశ్వనాథుడు.

తే॥గీ॥ పూవునందున పూవులే పూయునంచు
వింటి, కాని చూడగలేదు కంటితోడ!
నీదు ముఖ పద్మమందున నేడు పూయ
ద్వయము లిందివర ద్వయ ద్వయముగంటి!

పద్యం - 769

బృందా అను కాంత కైలాసమునకు రాగా, ఆమె కనుల యందు ఆ యుగళ మూర్తులు అందముగా దర్శనమిచ్చుట ఊహాతీతంగా వర్ణించారు. కవి బృందా వన కాంత కన్నులు రెండింటిలో, పూసిన నల్ల కలువల జంట యుగళమూర్తియే. అందు ఒక్క కన్నులో ఇరువురి లోని రెండు కనులందే నాలుగుగా దర్శిన మిచ్చాయి. ఎందుకంటే యుగళరూపు. రెండు రూపులు చేరి నాలుగు. అవి ఉన్న రెండు కనులు కలిసి ఎనిమిది పూవులు. అలా రెండుసార్లు 'ద్వయ ద్వయము' కదా! ఎనిమిది రెండ్లు పదహారు కళల చంద్రబింబమే ఆమె ముఖబింబము. అదే ప్రకృతి స్వరూపమైన యుగళరూపు అయిన దేవి ముఖబింబం! అదే షోడశసందర్శనం! అటువంటిదే తన 'రాసలీల' కావ్యము. ఆ రసవత్తర కావ్యం ఆచంద్ర తారార్కాము నిలుచుననుట అక్షర సత్యము. ఆంధ్ర సాహిత్య గగనాన ఈ కావ్యము ధృవతారగ నిలుచును.

శ్రీకృష్ణుని వ్రజ బృందకు వెడలి గోపికల ముఖ పద్మాల మధువును భ్రమరమై గ్రోలుమని, వారి మధుర భక్తి నందుకుని, ముక్తి నొసగుమని నారదుడు కోరెను. విశ్వనాథుడు రాస నాయికను ధ్యానించి, రాధను సేవించువారికి, పరమప్రేమైక రసానంద లబ్ధియే తురీయ ఫలమని పల్కినాడు. అంతటి మహోన్నత విశు ద్ధ ప్రేమైక రససిద్ధిని పొందిన భక్త శిఖామణి శ్యామా నందుడని పల్కి, ఆ భక్తుడు శ్రీ రాధాకృష్ణుల యుగళ దర్శనం కోరి, 'శ్యామ' నామాన్నే ధ్యానించాడు. రస బృందను కొలిచి, రాధాకృష్ణులను పిలిచి, మనమున యుగళోపాసన గావించి తరించాడు. ప్రేమాబ్ధిని మథించి, రాస నవనీతాన్ని గ్రహించి సేవించి, రసబిందువై ప్రేమైక రస సింధువులో ఐక్యంబై సఖీత్వాన్ని పొంది. గోలోకధామాన్ని చేరిన వాని విచిత్ర చరిత్రను పుత్రుల కోరికపై విశ్వనాథుడు వివరింపసాగాడు. ముందుగా రాసనాయికా ధ్యానం చేసినాడా విశ్వనాథుడు.

పూర్వకాలంలో నైమిశారణ్యమందు మునులంతా చేరి

కథలడిగినట్లు (కథలు చెప్పినట్లు) కలదు. ఆ విధంగానే ఈ కవి, తన పూర్వకవుల పద్ధతిననుసరించి, వారి మార్గాన్నే అనుసరించి రచించి, తన కోరిక తీర్చుకొనినారు. అదీ సరస్వతీదేవి మెడలో చేరిన పూలమాలనై గొలుతునని వాక్కు నిలుపుకొనినారు.

ఓ ప్రేమ స్వరుపూలైన భక్త బృందములారా! రసిక శిరోమణులరా! చిన్నారి రాధ చిద్విలాసము వినుడు. ''రాధా'' నామామృత రసపాన మత్తచిత్తులకు మోక్షం కరతలామలకం కొందరు భక్తులై శ్రీరాధాకృష్ణ పరమప్రేమైక రాసలీలా సఖులై నిత్యసేవలో ప్రవేసించారు. ఈ పరమ ప్రేమైక రసానంద లబ్ధియే తురయ పురుషార్థము నొందిన పరమ, హంస ''శ్యామానందుడు'' - ఆ భక్త చింతామణి. రాధకృష్ణుల దివ్య దర్శనార్ధనం శ్యామ నామమును నిరంతరం తలచి బృందావనిని గొలిచి, శ్యామా శ్యాముల బిలచి, పరమ ప్రేమనెంచి, వలచి మాధవునిపైకి మనసుని మలచి యుగళోపాసన గావించి, రాసోపాసనలో ఉన్మత్త చిత్తుడై వారల దర్శించి. రాసబిందువుగ రస సింధువు నందైక్యము చెంది, సఖీత్వము పొంది గోలోక ధామము చేరిన, పరమప్రేమైక రాసలీలా పర్వాన్ని నేత్ర పర్వముగా, శ్రవణానందముగా ఆవృత్తంతం వినుమని విశ్వనాథుడు వివరించె!

## భక్త శ్యామానందుని కథ - రసపోషణ :

శ్రీరాధకృష్ణుల భక్తుడే శ్యామానందుడు. శ్రీరాధాకృష్ణ యుగళిని దర్శించాలనే మధురబృంద చేరాడు. శ్రీరాధా కృష్ణుల పాదస్పర్శచే పునీతమైన రసబృందలో ప్రవేశించి నంతనే తన్మయుడైన శ్యామానందుడు, ''రాధేశ్యామ్ - రాధేశ్యామ్'' అంటూనే బృందాధామంలో తిరుగుతూంటే వానికొక గురువు లభించాడు. వారి పాదాలా శ్రయించి, శిష్యుడయ్యాడు. ఆ గురువువానికొక రసనికుంజమును చూపి దానిని ప్రతినిత్యమూ శుభ్రంచేయుమని ఆదేశం చారు. ఆ శ్యామానందుడు విద్యార్థిగా వారు చెప్పినట్లే దానిని సమీపించి, అది చూడముచ్చటగ ఉందని ఆనందించాడు. ఆ పరమప్రేమైక నికుంజం (పూలచెట్ల పొద). చక్కని లతలతో విరాజిల్లుతోంది. జాజి, విరాజాజి, సన్నజాజి, మల్లె, మరుమల్లె, మొల్లలతో తీగెలన్ని విరబూచి ప్రేమరస సౌరభాన్ని విరజిమ్ము తున్నాయి. భక్త భ్రమరాలు, రాధా నామ ఝంకారాలు చేస్తూ రస బిందువుల నా స్వాదిస్తున్నాయి. ఆ భక్తుడు ఫల పుష్పాదు లచే శోభించు ఆ రస నికుంజ సేవలో నిమగ్నమయ్యాడు! అతని నికుంజ సేవే రాధాకృష్ణుల సేవగా భావించాడు. ప్రేమతో దానిని ఊడ్చి, నీరుజల్లి, కలుపు మొక్కలు ఏరి, చక్కని ఎరువులు వేసి నీరు పోసి లతలను పెంచసాగాడు. ఆ రసిక శిరోమణుల స్మరణతో తన్నుతానే మరచి, సమాధి స్థితి పొందుతుండేవాడు. ప్రేమతో రస ప్రవాహంలో ఈదులాడుతుండేవాడు. ఇది విశుద్ధప్రేమ. ఈ దివ్య ప్రేమలో మురియుచు. హరిని, సిరిని, తలచి, నతులతో నుతులతో కాలం గడుపుతున్నాడు. యుగళ దర్శనం కోసం తపిస్తున్నాడు. అప్పుడా తల్లికి దాసానుదాసుడైన అతడు, మంత్రశాస్త్ర స్వరూపిణిగా రాధను స్మరించాడు.

ఒకనాటి రేయి, రాసేశ్వరి తన అష్టవిధ సఖులైన లలిత, విశాఖ, చిత్రలేఖా, ఇందుముఖి, చంపకలతా రంగదేవి, తుంగవిద్యా, సుదేవిలతో బృందావన విహారిణియై విచ్చేసింది. ప్రేమరస సుమసౌరభాలను విరజిమ్ము రస నికుంజాలన్ని తిరుగుతూ ఒక రస నికుంజం చెంతనాగింది. అంతే రాధ పాదరేణువులు సోకిన ఆపూపొదరిల్లు హర్షంతో రస బిందువులను వర్షించింది హృదయం పలకించింది.

పవిత్ర ప్రేమగాలులు వీస్తున్నాయి. శ్రీరాధ నికుంజంలో అడుగిడిందేమో. అందలి శ్యామానందుడు. పరమ ప్రేమైక రసానంద లహరితో తేలుతూ, మధుర తర రసానంద సంగీతం పాడుచూ తన్మయత్వంతో నాట్యం చేస్తున్నాడు. ఆ రస వేదిపై తాను కూడ తన్మయత్వంతో నాట్యం చేసింది రాధ! పరమప్రేమైక రస మురళీరావం పరవసించింది. అంత శ్యాముని దీవించి, రాధాదేవి గోలోకం చేరింది అష్టసఖులు దరిచేరి రాధపాద పద్మాలకు మ్రొక్కారు. మరునాడు వారికి ఒక వింత కనబడింది.

అంతే రాధతో అమ్మా! ఒక కాలికే అందె ఉన్నది. మరొక కాలికి కూడ ఉండవలసిన అందె ఏమైందని ప్రశ్నించారు? శ్రీరాధాదేవి చిరునవ్వులు చిందిస్తూ

శ్యామనందుడు, రాధేరాధే అని స్మరిస్తూ నాట్యం చేస్తూ పరవశించిన సమయాన. సంతోషంతో తాను నాట్యం చేసినట్లు, ఆ సమయంలో ఆ రస నికుంజంలో నా అందె జారిందేమో వెళ్ళి తెండని చెప్పింది. వారందరిలోను లలిత మాత్రం ముందుకు వచ్చి, నేవెళ్ళి అందెతెస్తే, రాధ నన్నెంతో మెచ్చుకొనునోయని, మనసులో మురిసింది. శ్యాముని నికుంజం సమీపించింది. ఇంతలో భళ్ళున తెల్లవారింది. ఆ కుంజాన్ని ఊడ్చు శ్యామానందునికి "రాధ" అందె చేతికందింది. ఆ చేయి ఆనంద పరవశ మైంది. దాంతో శ్యాముడే రసానంద లహరిలో ఓలలాడారు. ఆ అందె నవరత్న ఖచితమైంది. దాని దర్శనంలో రాధనే దర్శించానా? అని దాని స్పర్శతో పరవశించి, అందెనంది. స్పర్శలో నుప్పొంగి పోయాడు. మాతృవాత్సల్యాన్ని చవిచూచాడు. అందెకు నమస్క రించాడు. తీసికొన్న తరువాత అందెనందిన ఆనందంలో చిందులేశాడు. రాధమ్మ పాదాలు తాకినంతగా సంతసించాడు. అది ప్రేమంపుటందె, దాని సొగసు వర్ణింప బ్రహ్మాదులకైనా అలవి కాదునుకొన్నాడు. ఆనంద సరస్సులోని పరమ హంసలా తన్మయత్వంతో నృత్యం చేశాడు. వాక్కుల కలవి కానట్టి బుక్కులందు గల వేదాంత మర్మాల అర్థమే అది అని తలచాడు. ఇది కనులారాగాంచిన లలిత వాని పరమ ప్రేమోన్మత్త చిత్తవృత్తికి పరవశించి, కొంతసేపు చూచి అటుపై యోగ మాయా ప్రభావంబున తన్నుతానే మరచింది. అంతా చూచిన లలిత ఆమెకు గల తిరస్కరణీ విద్యను తొలగించుకొని అతనిని చేరింది.

అతడు ఆమెకు నమస్కరించాడు. కుర్చోమనగానే ఆమె అతని చెంతకూర్చున్నది. తాను రాధా మహారాజ్ఞి అత్తగారినని పరిచయం చేసికొంది. తన కోడలు నిన్నటి రేయి రస బృందకు వచ్చి, అతని నికుంజం జొచ్చి తన్మయంచెంది. నాట్యం చేసిందని, ఆ సమయంలో ఆమె అందె జారినదని తెలిపింది. ఆ అందె నీకు దొరికినదా? అని పలికింది. వెంటనే శ్యామానందుడు ఆ దొరికింది. కాని అదే నీ కోడలి అందె అనుకొనుటయెట్లు? ఇంతకీ నీ కోడలు ఎవరు? వివరాలు చెప్పుమని కోరాడు.

ఇదంత ఒక అందమైన సంభాషణగా జరిగింది. ఇది నాటకీయతకు పరాకాష్ఠ. శ్రీరాధ పాదమిడగానే బృంద అందమే చిందులేసి విందులు చేసింది. సుమబృంద హర్షంతో విరిసింది. పుష్ప వర్షం రాధపై కురిపించి, మురిపించి, మురిసింది. చిలుకల కిలకిలా రావాలు, కోకిలలు కుహు కహు ధ్వనులు, భ్రమరాల ఝుంకారాలు స్వాగతం పలుక బృందయందలి శ్యామానందుని రసమయ మంజు నికుంజం చేరింది. అంతేకాకుండా ఇక్కడ కవి వ్రాసిన రాధనవ్వును గురించి కవి రసానంద చంద్రికలు, అందంగా పదముల రూపుదిద్దుకొన్నాయి.

తే॥గీ॥ "పారిజాతాల కాంతుల పరిహసించు,
మెఱుపు నగవుల దొరసాని దరహసించె,
రాధికానన స్మిత కాంతి రమ్యమనుచు.
విభుడు బృందావనానంద వివశుడయ్యె"
పద్యం - 836

ఇక్కడ కవి - రాధ నవ్వులను చూచి చంద్రికలు చిన్న బోయాయి అని వర్ణించారు. నవ్వు చంద్రికలతో పోల్చుట కవి సమయము. మరల వెనువెంటనే సుమబృంద నవ్వుకు పారిజాతాల కాంతులు చిన్న వోయాయి! స్త్రీల నవ్వును పూలతో కూడ పోల్చుట కవి అద్భుతరచనగా మలచిన సమయస్ఫూర్తికి ప్రణవ ప్రణతులు.

బృందావనం వికసిత కుసుమమై, సౌరభాలు విర జిమ్మింది. భక్తుడగు శ్యామానందుడు, తన స్నేహ పూరితుడైన తనయుడంటూ పలికిన రాధ, అతని పాదల లోకి చేరింది. ప్రేమతో కూడి కన్నులతో తన చెంతకే వచ్చు కృష్ణానంద స్వరూపిణియగు శ్రీరాధాదేవిని చూచి శ్యాముడు ఎంతో తన్మయాం చెందాడు.

తాను కోరుకొన్న తల్లి దర్శనం దొరకడం చేత ఆమెకు నమస్కరించి ఎంతో విధేయుడయ్యాడు. మరల సామాన్య భక్తుడులా మారిపోయాడు. వీరి ఇద్దరి పరమ ప్రేమైక ఆనందం తలచుకోగానే రసజ్ఞలకు ఒళ్ళు పులకరిస్తుంది. ఇది ఒక నాటకంలా ఉంటుంది. కవి ఈ ఇద్దరి సంభాషణను నాటకంలా వర్ణించారు. రాధశ్యామా!

నాన్న అందెనాదిరా! ఈయరా తండ్రీ! అని రాధాదేవి పలుకగా, శ్యాముడు అమ్మానీవెవరు? నీవు ఎక్కడ ఉంటావు? తెలుపమని ప్రశ్నించాడు. నేను రాధను బృందావనంలో ఉంటాను అని మాతృప్రేమ చూపిస్తుంది. శ్యాముడు అమ్మా నేను నమ్మను అని శ్యాముడు పలికాడు. అమ్మా కృష్ణుడు లేకుండా రాధ ఉండదు. రాధ లేకుండా కృష్ణుడు ఉండడు. వారి ఇద్దరిని దర్శించితేగాని నేను నమ్మను అని పలికాడు. అపుడు రాధ కృష్ణునితో కలిసి రాధాకృష్ణగా దర్శనమిచ్చింది.

శ్యామానందుడు వారి పాద పద్మములకు ప్రణమిల్లి శరణాగతుడైనాడు. అపుడు శ్యామానందుడు శ్యామ దండకం చదివాడు. ఆ రాధకృష్ణులు బ్రహ్మాండమంతయు ఆక్రామించుచు శ్యామునికి దివ్య దృష్టి ప్రసాదించి తమ విశ్వరూపాన్ని చూపారు. ఆ దృశ్యాన్ని చూసి ఆ ప్రేమైక రస స్వరూపాన్ని దర్శించాడు. ఇది సామాన్యులకు అందనిది. సర్వాలంకార శోభితుడైన ఆ రస స్వరూపున్ని చూచి ఇలా ప్రార్థించాడు.

తే॥గీ॥ సర్వకారణ, కారణ! సర్వపోష!
సచ్చిదానంద చిద్రూప శాంతి దాత!
భుక్తి సద్భక్తి యుక్తిని ముక్తినొసగి
కరుణ జూపుము పరమాత్మ! పరమపురుష!

పద్యం - 854

అని పరమపురుషుని భక్తితో ప్రార్థించాడు. శ్యాముడు, రాధకృష్ణులను, అర్ధనారీశ్వరులుగా, లక్ష్మీనారాయణులుగా భావించి వారిని స్తుతించినాడు.

తే॥గీ॥ రెండు నేత్రాల యుగళమే నిండియుండ,
పండు వాయెను శ్యాముని గుండెనిండ!
కంటి నీరభిషేకింప, ఘనజటలుగ!
ఔప్పలాడె మహాన్యాస మప్పగింప!

పద్యం - 865

విశ్వనాథులు యుగళార్చన కళాశీలురు. రుద్రం భద్రం అన్నఘనపాఠి. రెండు కనులలోను శ్రీ రాధాకృష్ణుల రూపము నిండియుండగా, శ్యాముని గుండె నిండ పండగలా మారెనట. గోలోకమే బృందావనం అయింది. సుందర ఉద్యానవనాలే బృందావనం అందు కన్నుల విందుగా ఉన్నాయి. వైకుంఠవాసియే గోపాలుడుగా, నారద తుంబురులే - నట, గాయకులుగా మారారు.

అందె నాదిరా! ఇవ్వరానాన్నా అని రాధ మధురముగా పలికినపుడు. అవునోకాదో తెలుసుకోవాలని పాదమును చూపుమని పలికాడు శ్యాముడు. రాధ వెంటనే అతని తొడపై పాదమును మోపింది. అతని తొడపై అది ఎట్లా ఉన్నదో కవి సంభావించిన తీరు మనోహరంగా ఉంది.

తే॥గీ॥ నీలి కడలిపై సూర్యుడు వ్రాలినట్లు
నీలిగగనాన జాబిల్లి తేలినట్లు
మేఘముల మధ్య మెఱుపులు మించునట్లు
నడుగునిడె రాధ శ్యాముని తొడలపైన!

పద్యం - 873

ఆ విష్ణుమూర్తి వక్షమున కూర్చుండి భక్తులనను గ్రహించు లక్ష్మీదేవి పదము శ్యామానందుని తొడపై పెట్టగానే అతడు భక్తితో పరవశించి రసానందంలో తేలినాడు. అపుడు ఎలా వుందో కవి ఇలా వర్ణించారు. నీలి సముద్రముపై వాలిన సూర్యబింబంలా ఉందట, నీలి ఆకాశంలో పున్నమి చంద్రుడు తేలినట్లున్నదట, నీలి మేఘాల మధ్య మెఱుపు తీగల కాంతి దర్శన మిచ్చిందట. ఇలా రాధ పాదాన్ని వర్ణించుట మనోజ్ఞం. రాధ బంగారు మయమని కవి అభిప్రాయం.

రాధ పాదంపై శిరస్సు ఉంచి మైమరచి సమాధిస్థితిని పొందాడు. అది గమనించిన రాధ, తన కాలి అందెను కదిలించింది. శ్రుతి స్వరాలు, భక్తులకు వరాలుగా వినిపించయాట. రాధకృష్ణులు ఏకమైనట్టి ఆ యుగళ పాదమందలి అందె రవలి, త్రివేణీ సంగమ తీర్థంలా, పరమ పవిత్రమైందిగా దర్శంచాడు శ్యాముడు. ఆత్మ, పరమాత్మ అను ద్వైత సిద్ధాంత రహస్యాన్ని దర్శింప జేశారు. రాధదేవి అవయవాలను మహా వాక్యాలుగా భావించి వర్ణించుట కవి మనకు అందించిన ప్రసాదంగా చెప్పవచ్చు.

కవి అయిన ఆకొండి విశ్వనాథంగారు రాధాదేవిని చాలా అద్భుతంగా వర్ణన ఇలా చేశారు. కొన్ని పద్యలలో తెలుసుకుందాం.

తే॥గీ॥ కన్ను కాదది కృష్ణుని కాంతిగాని,
బుగ్గ కాదది నను వెన్ననిగ్గుకాని,
అధర మదికాదు బింబాన సుధయెకాని
చుబుకమది కాదు మోక్ష దిక్సూచికాని
పద్యం - 889

పై పద్యంలో కన్నుకాదు అది కాంతి పుంజం. బుగ్గకాదు నను వెన్నముద్ద! అధరమది కాదు బింబాన సుధయే! చుబుకం (గడ్డం) కాదు అది మోక్షదిక్సూచి అని తలచి భక్తి పారవశ్యంలో మునిగి పోయాడు శ్యాముడు. శ్యాముని శరీరమంతా శ్రీరాధ మయమైపోయింది. తానే దేవిలో ఏకమైన తత్వంగా భావించాడు.

రాస స్వరూపము స్త్రీ పురుషునికి భేదము లేదు. అది అమలిన విరహభక్తి. శృంగార రసోద్దీపక ముక్తి మార్గము అంటూ దేవ రహస్యాన్ని విశ్వనాథుడు వివరించాడు. అది 'రసము' అప్రేమైక రససార రహస్యాన్ని విశ్వనాథుని వలన తెలిసికొని నారదుడు మొదలైన వారు. శివునికి రసాభిషేకం చేశారు. విశ్వనాథుని అంతర్యాన్ని గ్రహించిన వ్యాస భగవానుడు సామాన్యులకు తెలుపుటకై శ్లోక రూపంలో స్పష్టంగా తెలిపాడు.

శ్లో॥ స్వశరీరే పరిష్వంగ భేదోనాస్తి శుభాననే
సర్వంజగచ్చుతస్వాంగం పృధగత్రన విద్యతే!
శ్లోకం - 895

**భావం :**

సృష్టి, పరమాత్మయే! చరాచర ప్రకృతి అంతా ఆయన శరీరమే. ఆయన, ఆయన శరీరాన్నే కౌగిలించుకొంటే రతిపుట్టదు "స్వాంగాలింగే రతిర్నస్యాత్" అందుకే శ్రీకృష్ణుడు - అస్ఖలిత బ్రహ్మచారి, రాధకృష్ణుల విషయంలో అప్రాకృతులు కనుకనే వీరిది అమలిన శృంగారమే. ఇదే రసానంద దర్శన రహస్యం.

శ్యాముడు ఆత్మానంద స్థితిలో పొందిన దివ్యాను భూతిని దేశికోత్తములకు తెలిపాడు. శ్యాముడు గురు సన్నిధికి వెళ్ళాడు. వారి ఇద్దరి మధ్య సంభాషణ ఇలా జరిగింది.

**గురుశిష్యుల సంభాషణ!**

గురువు శిష్యుని ముఖం చూచి. ఏమి శిష్యా ఇది మన సంప్రదాయమా? లేక మార్చివేశావా? నేడు నీ ముఖమున ఒక నామమునకు బదులు మూడు నామము లున్నవి ఎందుకని అడిగాడు. ఆ క్షణంలో శ్యామునకు తాను పరవశం పొందిన క్షణం గుర్తుకోస్తోంది. రాధమ్మ పాదాల యందు దివ్యమైన పారాణి ఉన్నది. అది కృష్ణయ్య దిద్దినది. రాధమ్మకు అన్ని అలంకారాలు కృష్ణుడే చేస్తాడు. రాధకు కృష్ణుడు ప్రేమ పారాణి పూసినాడు. (శ్రీహరి) (కృష్ణుడు) అద్దిన పాదమునకు తాకి వ్రెుంక్కిన తన నుదిటికి రాధమ్మ పారాణి అంటినదన్నమాట. అదియే మూడు నామములైనవి. అని గురువుకు విన్నవించాడు శ్యాముడు. గురువుగారు నమ్మకుండా ఇవి కట్టు కథలని పలికాడు. అంతేకాకుండా రాధమ్మను ఏళ్ళ తరబడి తాను రాధాను సేవిస్తున్న భక్తుడను. నాకు కనపడని రాధ, నీకు స్వల్పకాలంలో ఎలా కనపడింది అని, నటిస్తున్నావు అని పల్కి శిష్యుని చూచి, తన చేయిచాచి తుడువ బోవ, శ్యామ హస్తంబు వారించే! అపుడు ప్రేమ పారాణి చేరిగిపోతుందేమో అని రాధ తన చేతిని అడ్డు వుంచింది. గురువు యొక్క చేతికి రాధచేయి తగిలి గురువు యొక్క పాపాలు నశించాయి. రాధ అభయహస్తం గురువుకి తగలడం శిష్యుని కృపచే అని భావించారు. ఆ రాధ రాసలీలా హస్తము నందు విశ్వ రూపం కనపడగా గురుశిష్యులు ధన్యులయ్యారు.

వారిద్దరు శ్రీరాధదేవిని మనసా, వాచా, కర్మణా ప్రార్థించారు. శ్రీకర దర్శనం చేయించిన శిష్యుడెంత ధన్యుడని గురువు శిరస్సు వంచి నమస్కరించినాడు. ఇది చూచిన నారదుడు ఈ మనోహర దృశ్యాన్ని కీర్తించాడు. శ్రీరాధనే స్మరిస్తూ తుది శ్వాస వదలుచూ "హే రాధే శ్యామ్" అని పలికి గురుశిష్యులు దేహం వదలి గోలోకం చెరారు.

**: ఇది శ్యామానందుని కథ సమాప్తం :**

ఈ విధంగా విశ్వకళ్యాణం కోరిన విశ్వనాథుడు శ్యామానందుని కథ చెప్పి కైలాస వాసులందరకు "శ్రీబృందావన మాహాత్మ్యం"బను రాసలీలా మహాకావ్య వైభావన్ని తెలపగా శ్రీరాధాకృష్ణులు సాక్షాత్కరించారు. అది

దంపతులైన పార్వతి పరమే శ్వరులకు, రాధాకృష్ణులు నమస్కరించినంత, వారికి పట్టాభిషేకం చేసి సంతసించారు. వారు అందరికి రసాశీస్సులందించారు.

**: ఇదే పరమ ప్రేమైక రాసానందలీల :**

**ఆధార గ్రంథలు :**

1. ఆకొండివారి రాసలీల మహాకావ్యం - డా॥ ఆకొండి విశ్వనాథం
2. తెలుగు సాహిత్య చరిత్ర పుట సంఖ్య - 753 - డా॥ ద్వానా శాస్త్రి సాహిత్య విమర్శ
3. భరతునినాట్య శాస్త్రం అధ్యాయం - 6 - భరతుడు
4. కావ్యలంకారము - ఉద్భటుడు

★★★

# దళితవాదం - బహుజన వాదం మధ్య సంబంధం

- ఫ్రుల్ల కుమారస్వామి, పరిశోధక విద్యార్థి, తెలుగు విభాగం, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్, తెలంగాణ.

**ఉపోద్ఘాతం :**

'దళిత' అనే పదానికి నలిగిపోయిన, అణగారిపోయిన, పగిలిపోయిన వంటి పలు అర్థాలున్నాయి. ఈ పదం పూలే, అంబేడ్కర్‌లు వాడలేదు. కాని, మహారాష్ట్రలో 1970లలో వచ్చిన "దళిత పాంథర్స్" ఉద్యమం దళిత అనే పదాన్ని ఎక్కువగా ప్రాచుర్యంలోకి తీసుకొచ్చింది. తెలుగు నేల మీద కూడా దళిత పదాన్ని, దళిత సాహిత్యమే విస్తృతంగా అన్ని రంగాలకు చేరవేసింది. దళితవాదం అనే మాట కూడా ఈ రకంగానే వెలుగులోనికి వచ్చింది. దళితవాదం అన్న మాటకు దళిత కవులు, రచయితలు, విమర్శకులు తొలుత ఇచ్చిన నిర్వచనం అంబేడ్కర్ ఐడియాలజీతో కూడుకున్నది. "కులం చేత అణచివేతకు, వివక్షతకు గురైన ప్రతీవాడు అంటరానివాడే" అన్నాడు బాబా సాహెబ్ డా॥. అంబేడ్కర్ (హూ ఆర్ అన్‌టచ్‌బుల్స్ పుస్తకంలో). ఈ నిర్వచనం ప్రకారం దళిత సాహిత్య తొలిరోజుల్లో దళితులు, బీసీలు, గిరిజనులు, మైనారిటీలు తాము కూడా కులం చేత అవమానించబడ్డాం. అందువల్ల ఈ సమాజానికి మేమంతా దళితులమే అనే విశాల అవగాహనతో కవిత్వం రాశారు. ముఖ్యంగా పెద్దమొత్తంలో బీసీ కులాలకు చెందిన కవులు దళిత కవులతో గొంతు కలిపారు. కాని, ఆ తరువాత దళితులతో గొంతు కలిపి తామెందుకు తమ గుర్తింపును కోల్పోవాలన్న సంశయంలో పడ్డారు. అందుకే వెనుకబడిన కవులు, బీసీ కవులు, శూద్రకవులు వంటి పేర్లతో దళిత కవిత్వం నుండి బయటికొచ్చారు. అలా చివరకు దళిత కవులుగా మిగిలింది మాలమాదిగ కులాలకు చెందినవారే. అందువల్ల కాలక్రమేణా దళితవాదం అన్న మాటకు కేవలం షెడ్యూల్డ్ కులాలకు సంబంధించిన వాదం మాత్రమే అనేది బలపడింది. ఈ దళితవాదానికి దళిత విముక్తి ప్రధాన లక్ష్యం. దళిత జాతుల అభ్యున్నతిని మాత్రమే ఇది ఆకాంక్షిస్తుంది. ఇందుకోసం దళితుల్లోని పెద్ద కులాలైన మాల, మాదిగ కులాలు మాత్రమే గొంతెత్తాయి. దళిత సాహిత్యమంటే ఈ రెండు కులాల సాహిత్యమే అన్న ముద్ర కూడా పడింది.

**దళితవాదం - సమానత్వం :**

దళిత బహుజనులు స్త్రీలు, పురుషులు అనే తేడా లేకుండా అందరు సమానంగా పనిచేస్తారు. కొట్టుకోవడంలోనూ, తిట్టుకోవడంలోనూ స్త్రీలు, పురుషులు సమానంగా పోటీ పడతారు. "రాజకీయంగా దళిత బహుజన ప్రజాస్వామ్యం పలు విధాలుగా మన నిత్య జీవితంలో వ్యక్తమవుతుంది. ఇక్కడ భార్యాభర్తల సంబంధం పితృస్వామికమైనదే అయినా అది ప్రజాస్వామికమైనది కూడా. ప్రజాస్వామిక సంబంధంలో భార్య భర్త పేరును తన పేరు పక్కన పెట్టుకోనవసరం లేదు. అదే దళిత బహుజన స్త్రీలు చేస్తున్నారు. ఒక దళిత బహుజన స్త్రీ ఏ పనైనా నేర్చుకోవచ్చు. ఏ పనైనా చేయవచ్చు. మనిషి బలాలు, బలహీనతలను దళిత బహుజన జీవితం తనలో ఇముడ్చుకుంటుంది. భార్యాభర్తలు ఒకరినొకరు తిట్టుకోవడం, అప్పుడప్పుడూ కొట్టుకోవడం వారిలో సర్వసాధారణం. తిట్టు, తన్నులతో పాటు తరచుగా భార్యలే కలిసి పనులు చేసుకోవడం వలన ఏర్పడే సమానత్వం మూలంగా వారి మధ్య ప్రేమానురాగాలు సహజంగా చోటుచేసుకుంటాయి. నాగలి దున్నే భర్తకు వెనుక విత్తనాలు వేసే భార్య పట్ల భర్తకు సామ్యభావన ఉంటుంది. తనకున్న విత్తనమేసే నైపుణ్యం పట్ల భార్యకు ఆత్మవిశ్వాసం, గౌరవం ఉంటాయి.

వారి పెళ్ళిళ్ళు సాధారణంగా పెద్దలే కుదిర్చినా, బాల్య వివాహాలు ఇంకా జరుగుతున్న విడాకులకు, మారు మనువుకు సామాజిక ఆమోదం వుండటం వలన బలవంతపు కాపురాలకు ఆస్కారం లేదనే చెప్పాలి. దళితవాడల్లోని బహిరంగ వేదికలపై అన్ని విషయాలు కూలంకషంగా చర్చించిన తరువాతే భార్యా భర్తకు మధ్య విడాకుల కాగితం రాయిస్తారు. కుల పంచాయితీలో,

గ్రామ పంచాయితీలో, అమ్మలక్కల ముచ్చట్లలో అన్నిచోట్ల ఆ దంపతుల మంచి చెడులను చర్చించి, అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటారు. ఇద్దరూ సంసారం చేసే పరిస్థితులు లేకపోతే, సహజీవనానికి అవకాశాలు మృగ్యమైతే మరోమార్గం లేదు కనుక విడాకులకు అంగీకరిస్తారు. వాళ్ళలో మారు మనువు ఆచారం వుంది కాబట్టి వితంతు పునర్వివాహం అసలెన్నడూ వారికి సమస్య కాలేదు. దళితవాడలోని ప్రజాస్వామ్యం పనిచేసే ప్రజాస్వామ్యమని దీనిని బట్టి చెప్పవచ్చు. విడిపోయి బతికే ఆత్మస్థయిర్యం స్త్రీకి తన పనితనం నుండి వచ్చింది. తన ఉత్పత్తి శ్రమ నుండి వచ్చింది. దీని ప్రకారం భార్యాభర్తలు ఇద్దరూ కలసి సహజీవనం చేస్తారు.

ఇక బహుజన అన్న పదం బీసి కులాలను సూచించే సంకేతంగా ప్రచారంలో ఉంది. మాల మాదిగ కులాలను దళిత అనే పదం ద్వారా సంకేతిస్తున్నప్పుడు, బీసీ కులాలకు కూడా ఒక పదం అనివార్యంగా అవసరమైంది. బీసీల జనాభా అధికమే, బీసీ కులాలు అధికమే. సమాజంలో వీరు బహుగా ఉండడం వల్ల వీరికి బహుజన కులాలు అనే మాట వాడడం 90ల తర్వాత విరివిగా ప్రచారంలోకి వచ్చింది. ముఖ్యంగా కంచె ఐలయ్య వంటి మేధావులు ఎస్సీ, బీసీల ఐక్యతను ఆకాంక్షిస్తూ ''దళిత - బహుజన'' అనే పదాన్ని వాడారు. అలా బీసీలంటే బహుజనులనే ఎరుక తెలుగు సమాజంలో అవగాహనలోకి వచ్చింది. కానీ, బహుజన అంటే బీసీలనే అవగాహన తప్పు. ఇందుకోసం చరిత్రను అర్థం చేసుకోవాలి. గౌతమ బుద్ధుడు ''బహుజన హితాయ, బహుజన సుఖాయ'' అని తాత్విక పిలుపునిచ్చాడు. అంటే వర్తమాన అర్థం ప్రకారం బీసీ హితాయ, బీసీ సుఖాయ కాదు. కాబట్టి బహుజన అంటే బీసీలనే అర్థం సంకుచితమైంది. ఈ సంకుచిత అవగాహనను బద్దలు కొడుతూ దేశవ్యాప్తంగా మరిన్ని పరిణామాలు సంభవించాయి. దేశరాజకీయాల్లో బిఎస్పీ కీలకమైన రాజకీయ పార్టీగా అవతరించింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలంతా బహుజనులే అంటూ మూలవాసి సిద్ధాంతాన్ని వెలుగులోకి తెచ్చింది. అలా దేశవ్యాప్తంగా బహుజన్ అనే పదం సామాజికంగా, రాజకీయంగా మరింత ప్రాచుర్యాన్ని సంతరించుకుంది. దీనికి ఆద్యుడు కాన్షీరాం. కాన్షీరాం చెప్పనదాని ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలంతా ఈ దేశ మూలవాసులు. వీళ్లే బహుజనులు. ఈ బహుజన సిద్ధాంతానికి బుద్ధుడు, సంత్ రవిదాస్, కబీర్, మహాత్మ జ్యోతిరావు పూలే, అంబేద్కర్‌ల తాత్విక చింతన ఇందుకు ఆధారం. వీరందరినే బహుజన మహనీయులని పిలుస్తున్నారు. ఈ దేశ జనాభాలో నూటికి 85 శాతంగా ఉన్న జనాభా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలదే. వీరే బహుజనులు. వీరి సంక్షేమాన్ని కోరేదే బహుజన వాదం. ప్రస్తుతం తెలుగు సమాజంలో కొద్దిమంది కవులు, ముఖ్యంగా అంబేడ్కరిస్టులు ఈ వాదాన్ని బలంగా వినిపిస్తున్నారు. ఈ బహుజన వాదానికి బలమైన రాజకీయ దృక్పథం ఉంది.

భారతదేశం మీదికి దండెత్తి వచ్చిన ఆర్యులు, దొంగదెబ్బలు తీసి అధికారాన్ని హస్తగతం చేసుకున్నారు. ఆ ఆర్యులే ఈ దేశంలో ప్రస్తుతం ఉన్న బ్రాహ్మణ, బనీయ వర్గాలు. వీరి నుండి రాజకీయాన్ని బహుజనులు హస్తగతం చేసుకున్ననాడే ఈ దేశం నుండి కులం పోతుందని విశ్వసిస్తున్నారు. ఇందుకు అంబేడ్కర్ ఇచ్చిన ''పొలిటికల్ పవర్ ఈజ్ ది మాస్టర్ కీ'' అన్న నినాదాన్ని బహుజన సాహిత్యకారులంతా విశ్వసిస్తున్నారు. దళితవాదం కేవలం ఎస్సీ కులాలకు మాత్రమే పరిమితమైంది. కాని, బహుజన వాదం విశాలమైంది. ఇందులో మెజారిటీ ప్రజల విముక్తి ప్రధానాంశం. ఎస్సీ, ఎస్టీ, బీసి మైనారిటీ సమూహాలను ఉద్దేశించిందే బహుజనవాదం. ఒకనాడు దళితోద్యమంలో కవులు, రచయితలుగా, సామాజికవేత్తలుగా ఉన్నవాళ్లు, ఇవాళ అనివార్యంగా బహుజనవాదులుగా పరిణామం చెందుతున్నారు. ఇది సాహిత్యంలో కూడా ప్రతిఫలిస్తున్నది.

దళిత బహుజనులలో సొంతాస్తి అనేది ఉండదు. దళిత బహుజనులు తమకు ఉన్న సంపదను అందరూ సమానంగా పంచుకుంటారు. సొంతాస్తి వ్యవస్థకు లోబడి మాట మాదిగ సమాజం ఏర్పడలేదు. ''సొంతాస్తి భావన

వారి జీవన వారి జీవనతత్వాన్ని, ఆలోచనా ధోరణిని పెద్దగా ప్రభావితం చేయలేదు. వ్యక్తిత్వ ప్రకర్ష సొంతాస్తి కలిగి వుండటం హిందువులకు గర్వకారణం అయినట్టు దళిత బహుజనులకు కాలేదు. హిందూ చైతన్యంలో సొంతాస్తి తిష్ట వేసినట్లు దళిత బహుజన చైతన్యంలో వేయలేకపోయింది. దళిత బహుజనులలో ఎవరికైనా ఒక మేక, గొర్రె లేదా ఒక ఎద్దు, ఆవు మాంసం దొరికితే ఆ మాంసాన్ని తూకం వేసే అలవాటు వారికి ఈనాటికీ అలవడలేదు. మాంసాన్ని కుప్పలుగా వేసి తలా ఒక కుప్ప తీసుకునే అలవాటు అన్ని కుటుంబాల వారికి ఉంది. దేనినైనా తమలో తాము సమానంగా పంచుకునే సదాచారం దళిత బహుజన చైతన్యంలో కేంద్ర స్థానమని దీనిని బట్టి తెలుసుకోవచ్చు. చివరికి ప్రభుత్వం అందచేసే సంక్షేమ కార్యక్రమాల ఫలాలను కూడా ఈ వాడ ఇదే విధంగా పంచుకుంటుంది. సంక్షేమ పథకాల ద్వారా ధనరూపంలో లేదా వస్తురూపంలో యిచ్చే సహాకం ఆనతికాలంలోనే అదృశ్యమయిపోవడానికి, వారిలో చిరకాలంగా నెలకొని వున్న ఈ సంస్కృతి ఒక ముఖ్య కారణమని చెప్పక తప్పదు''. ఈ విధంగా దళిత బహుజనులలో అందరు సమానంగా పంచుకునే అలవాటు, పూర్వకాలం నుండి నేటివరకు కూడా వుంది.

## దళితవాదం - సాహిత్యోద్యమం :

1990 దశకంలో పుట్టుకొచ్చిన దళిత సాహిత్యోద్యమం తెలుగు సాహిత్యాన్ని కుదిపేసింది. దళిత ఆత్మగౌరవాన్ని పాదుకొల్పడమే కాకుండా, కొనసాగుతున్న కుల ఆధిపత్యాలను తీవ్రంగా నిరసించింది. ఈ సందర్భంలో దళిత భావజాల తీవ్రతను గాటుగా తెలిపేందుకు పరుష పదజాలాన్ని కూడా ప్రయోగించింది. ఈ రకమైన ఒరబడి కాలక్రమేణా మూసధోరణికి దారితీసింది. దళిత సాహిత్యమంటే ఇతే అనే కుదింపుకు గురిచేసింది. మరోవైపు అంతర్జాతీయంగా వచ్చిన పెనుమార్పులు నూతన ఆర్థిక విధానాల రూపంలో, గ్లోబలైజేషన్ రూపంలో తెలుగు సమాజాన్ని తాకిడికి గురిచేశాయి. గ్రామీణ విధ్వంసం, చేతివృత్తుల పతనం, వస్తు వ్యామోహం వంటి భావనపై తెలుగు కవుల దృష్టి పడ్డది. ఇది వెల్లువలా కొనసాగింది. సాహిత్యంలో ప్రపంచీకరణ వ్యతిరేక గాలులు బలంగా వీచాయి. దీంతో దళిత సాహిత్య ప్రవాహానికి గండి పడ్డట్టయింది. మరోవైపు తెలంగాణ ప్రాంతంలో 2000ల తర్వాత రాష్ట్ర డిమాండ్ ఉద్యమం ఊపందుకుంది. ఈ రెండు పరిణామాల నడుమ దళిత సాహిత్యం ప్రాభవం కొంత కనుమరుగైంది. దళిత కవులు గ్లోబలైజేషన్ వ్యతిరేక సాహిత్యమో, తెలంగాణ విముక్తి సాహిత్యమో రాసే పనిలో పడ్డారు. ఈ సందర్భంలో దళిత చైతన్యం దేశవ్యాప్తంగా పెరిగిన బహుజన చైతన్యంగా రూపాంతరం చెందింది. ఇదే బహుజన సాహిత్యంగా వెలువడుతున్నది. బి.ఎస్. రాములు, జి.లక్ష్మీనర్సయ్య, కాలువ మల్లయ్య, కంచె ఐలయ్య, సంగిశెట్టి శ్రీనివాస్, డా॥. దార్ల వెంకటేశ్వరరావు, డా॥. కోయి కోటేశ్వరరావు, డా॥. జిలుకర శ్రీనివాస్, డా॥. కదిరే కృష్ణ, స్కైబాబ, డా॥. పసునూరి రవీందర్, డప్పోళ్ల రమేష్ తదితరులు బహుజన సాహిత్యానికి సిద్ధాంత భూమికను తమ రచనల ద్వారా అందిస్తున్నారు. తెలుగు సాహిత్యంలో బహుజనవాదం అత్యాధునికమైంది. ఇప్పటి వరకు ఉన్న స్త్రీవాద, దళిత, గిరిజన, మైనారిటీ, ప్రాంతీయ అస్తిత్వాల పరిధిని బహుజన సాహిత్య దృక్పథం మరింత విశాలం చేస్తున్నది. పైగా బహుజన సాహిత్య దృక్పథానికి రాజ్యాధికార కాంక్ష అనే అదనపు లక్ష్యం కూడా ఇందులో మిళితమై ఉన్నది.

మన సమాజంలో దళిత బహుజనులు అందరూ ఒక సమూహంగా వుంటారు. ఏ పని చేసిన అందరు కలసికట్టుగా చేస్తారు. ''మాదిగలు, మాలలు ఉండే వాడలు అన్నియు ఆ గ్రామానికి పట్టు కొమ్మలుగా చెప్పవచ్చు. మాదిగలు, మాలలు నివసించే అంటరాని వాడ దళిత బహుజనులు సమాజానికి ఆయువుపట్టు అనేది అందరూ ఎరిగిందే. సమిష్టి చేతన ఈ సమాజానికి పునాదిగా ఉన్నది. దళితవాడల్లో నివసించే మనిషి సమూహానికి ప్రతినిధి మాత్రమే కాదు. లౌకిక సామాజిక వాదికూడా. మనిషి భౌతిక, ఆధ్యాత్మిక అవసరాలను తీర్చేవిధంగా మానవ సంబంధాలను తీర్చుదిద్దుతున్న సమాజమది. ఈ సమాజంలో వైరుధ్యాలు లేవని కాదు,

వున్నాయి, వుంటాయి. కాని అవి శత్రువైరుధ్యాలు కావు. పరిష్కారానికి అవకాశమిచ్చే వైరుధ్యాలు. వాటి సామాజిక నేపథ్యం ఉత్పత్తి పంపిణీలతో ముడిపడి వుంది. సమానత్వం దాని అంతర్గత బలం. అణచివేత పునాదిగా ప్రస్తుతం గ్రామాలలో నెలకొని వున్న సామాజిక వ్యవస్థలో దళిత బహుజనులు ఒక సమూహంగా ఇంకా అంతరించి పోకుండా నెగ్గుకొస్తున్నారంటే దానికి కారణం వారికి ఉత్పత్తిలో ప్రత్యక్ష సంబంధం వుండటమేనని చెప్పాలి. దళితుల చైతన్యం వ్యక్తిగతమైనదికాదు. అది సమిష్టి స్వభావం గలదని ఇప్పటికే చెప్పుకున్నాం. మనుషులు మౌళికంగా అక్కడ పరస్పరం మానవీయ కాలమానాలకు అనుగుణంగా సంబంధ బాంధవ్యాలు పెట్టుకుంటారు. ఆ సమాజపు భౌతిక పునాది దాని వస్తు సంపదలో కాకుండా శ్రమశక్తిలో వుంది. దళిత బహుజనులు తమ శ్రమశక్తితో అత్యల్ప ఆదాయం పొందుతున్నారనే విషయం మనకు తెలుసు. శ్రమకు తగిన ఫలితం పొందకపోవడం వలన వారు పూర్తిగా పరాయీకరణ చెందుతున్నారు. తమకు తాము పరాయిలవుతున్నరు. దళితవాడలలో పరాయీకరణ మూడు విధాలుగా జరుగుతుంది. ఒకటి, గ్రామీణ ఉత్పత్తి, సరుకుల అమ్మకాల నుంచి పరాయీకరణ, రెండు, వాడల్లో నివసిస్తారు. కనుక ఊరి సామాజిక నేపథ్యం నుంచి పరాయీకరణ, మూడు తమ నుంచి తాము పరాయీ కరణ. అందుకే పశ్చిమదేశాల కార్మికవర్గం కన్నా మన దేశపు శ్రామిక (దళిత బహుజన) వర్గం ప్రతికూల పరిస్థితు లలో జీవిస్తున్నారన్న వాస్తవాన్ని గమనించాల్సి వుంటుంది. జీవన స్థితిగతులు అంత ఘోరంగా వున్నా జీవితం పట్ల ఆశ వారిలో ఎక్కువగా వుంటుంది. ఈ ఆశకు మూలం ఎక్కడుంది? సంస్కృతిపరంగా పలు చేతనా రూపాలలో అభివ్యక్తిని వెతుక్కునే వారి ఆత్మబలమే ఈ ఆశకు వూపిరి పోస్తున్నది. దళిత బహుజన సంస్కృతి ఆత్మ దాని సమిష్టి చైతన్యంలో నిక్షిప్తమైవుంది". దళిత బహుజనులలో అందరు కలిసికట్టుగా పనిచేసి అందరు సమానమైన జీవనం సాగిస్తారు.

**ముగింపు :**

సమాజం అనేక సమస్యల మయం. సమాజంలో అనేక రకాల ప్రజలు నివసిస్తుంటారు. దాంట్లో కులం, వర్గం, మతం, ప్రాంతం, అస్తిత్వం మొదలగునవి స్పష్టంగా కన్పిస్తాయి. అయితే నిచ్చెనమెట్ల భారత సమాజంలో కులం అత్యంత ప్రధాన పాత్ర వహిస్తుంది. ప్రపంచంలోని ఇతర దేశాలకంటే భిన్నంగా భారతదేశంలో కులవ్యవస్థ ఏర్పడి, కొనసాగుతూ వుంది. భారతదేశంలోని హిందూ సమాజ నిర్మాణం వర్ణం, కులం ప్రాతిపదికలుగా జరిగింది. కులం అంటే భారతదేశానికే పరిమితమైన ఒకానొక సాంఘిక వ్యవస్థ. కులం అనగా ప్రాచీన కాలం నుండి సమాజంలో వారు చేసిన వృత్తులను బట్టి కులాలు అనేవి ఏర్పడ్డవి అని అనేకమంది తెలిపారు. సమాజంలో వర్ణవ్యవస్థ నాలుగు వర్ణాలుగా గుర్తించబడింది. అవి బ్రాహ్మణ, వైశ్యులు, క్షత్రియులు, శూద్రులు. కాని దళితులుగా గుర్తించబడని వారు పంచములుగా పంచమవర్ణంగా పేర్కొన్నారు. సమాజంలో కుల సమస్య మనుష్యుల మధ్య బీద సాద అంశాల వల్ల ఏర్పడింది. ముఖ్యంగా పంచములుగా గుర్తించబడిన దళితులు అస్పృశ్యులు కావడం, పేదరికం ఉండటం, వివక్షత, దళితుల్లో వర్గీకరణ, దళిత స్త్రీలపై అత్యాచారాలు, సక్రమంగా అమలుకాని రిజర్వేషన్ల వల్ల కుల సమస్య ఏర్పడింది. తెలుగు సాహిత్యం గత 19వ శతాబ్దం వరకు ఇంచుమించు పద్యం, గేయాత్మకంగానే కొనసాగింది. దీన్ని ప్రాచీన సాహిత్యం అని ఆ తర్వాత వచ్చిన సాహిత్యాన్ని ఆధునిక సాహిత్యం అని అంటున్నాం. దళిత సాహిత్యం మొదలైన కొత్తలో దళిత కవిత్వం చాలా విస్తృత స్థాయిలో వచ్చింది. ఎందుకంటే వచనానికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్న సమయంలో అప్పుడే దళితులపై దాడి చేసిన సంఘటనలు అనేకంగా వున్నాయి. ఆ సంఘటనలు చూసి ఎవరు తట్టుకోలేకపోయారు. దాంతో దళిత కవులతో పాటు, దళితేతర రచయితలు కూడా స్పందించాల్సిన సమయం వచ్చింది. దీంతో సంఘటనాత్మకత కవిత్వం ఎక్కువగా వచ్చింది. కవిత్వమే దళిత సాహిత్యం అనే స్థాయిలో కవిత్వం వచ్చింది. దాంతో కవిత్వం ముందంజలో నిలిచింది. తెలంగాణ అంటేనే వెంటనే గుర్తుకు వచ్చే మొదటి అంశం వెట్టిచాకిరి.

వెట్టిని అనుభవించే వాళ్ళు ముఖ్యంగా దళితులు. తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో వచ్చిన రచనల్లో ముఖ్యంగా దళితుల ప్రస్తావన అనేక సందర్భాల్లో కన్పిస్తుంటాయి. దళిత సాహిత్యం ఉద్రిక్త స్థాయిలో ఉన్నప్పుడు తెలంగాణ కవులు, రచయితలు అనేకమంది స్పందించారు. దళిత సాహిత్యానికి ముఖ్యంగా తెలంగాణ ప్రాంత దళిత ప్రజల కష్టాలను వారు అనుభవించే యదార్థ జీవితాన్ని కళ్ళకు కట్టే ప్రయత్నం చేశారు.

**ఉపయుక్త గ్రంథాలు :**

1. పుల్లా కుమారస్వామి (2017) - అవుటాప్ కవరేజ్ ఏరియా కథల సంపుటి - ఒక పరిశీలన, ఎం.ఫిల్ సిద్ధాంత వ్యాసం, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్.
2. సర్సయ్య బూర : కుల రహిత భావజాలం, (పత్రిక) నమస్తే తెలంగాణ, 14 ఫిబ్రవరి, 2015.
3. పద్మారావు కత్తి : దళిత ఉద్యమ చరిత్ర, లోకాయుత ప్రచురణలు, అక్టోబర్, 2015, మొదటి ముద్రణ.
4. యాదయ్య గ్యార : రంపెకోత (దళిత పాటలు) దళిత సాహిత్య సాంస్కృతిక వేదిక, హైదరాబాద్, 2008, మొదటి ముద్రణ.
5. రంగనాథా చార్యులు కె.కె : ఆధునిక సాహిత్యం, దళిత స్పృహ, 1994, మొదటి ముద్రణ.
6. రాములు బి.ఎస్. : బహుజన తత్వం, విశాల సాహిత్య అకాడమీ, హైదరాబాద్, 2003, మొదటి ముద్రణ.
7. వెంకటేశ్వరరావు దార్ల : బహుజన సాహిత్య దృక్పథం, సొసైటీ & ఎడ్యుకేషన్ ట్రస్టు, హైదరాబాద్, 2012 మొదటి ముద్రణ.
8. సత్యనారాయణ ఎస్వీ : దళిత సాహిత్య నేపథ్యం, నవచేతన పబ్లిషింగ్ హౌస్, జనవరి 2015, మొదటి ముద్రణ.

★★★

# పొట్టి శ్రీరాములు జీవితం - హరిజనోద్ధరణకు కృషి

- మంకమ్మతోట శ్రీనివాసులు

తెలుగు ప్రజలహితం కోసం తపించి నిరంతరం శ్రమించిన ఎందరో మహనుభావులల్లో అమరజీవి పొట్టి శ్రీరాములు ఒకరు. తెలుగు ప్రజల జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు. తన జీవితాన్ని ఆంధ్రరాష్ట్ర సాధన కోసం దారపోసిన ధీరశాలి. ప్రాణత్యాగానికైన వెనుదీయక తెలుగుజాతి ఆత్మాభిమానాన్ని నిలబెట్టిన మహనీయుడు మన శ్రీరాములు. ఈ మహనీయుని జీవితం భావితరాలకు స్ఫూర్తిదాయకం వీరి త్యాగం అమూల్యం, వీరి కృషి తెలుగుజాతికి పథనిర్దేశం, వీరి ప్రతిభ తెలుగుజాతి గౌరవ పరిమళం. వీరిని స్మరించుకోవడం మన నైతిక భాద్యత. పొట్టి శ్రీరాములు భాషాప్రయుక్త రాష్ట్ర ఆలోచన యావత్ దేశ ప్రజలకు గొప్ప ఆదర్శం.

అమరజీవి పొట్టి శ్రీరాములు 1952 డిసెంబర్ 16 మంగళవారం తూర్పున సూర్యుడు ఉదయించే సరికి ఆకాశవాణి వార్త అశనిపాతంలా నలుదిశలా ధ్వనించింది. ఆ వార్తకు తెలుగునేల ద్రవించింది. తెలుగు ప్రజలు గుండె కోతను తట్టుకోలేక విలవిలలాడిపోయారు.'గత రాత్రి గం 11:30 ని॥లకు పొట్టి శ్రీరాములు ప్రాణ వాయువులు అనంతకాశంలో కలసిపోయాయి' అన్నది ఆ వార్త. ఎవరు ఈ పొట్టి శ్రీరాములు? ఎందుకు ఆంధ్రుల ఆర్తనాదాలు? ఏమిటి ఈ పొట్టి శ్రీరాములు కథ? అన్న విషయాన్ని పరిశీలిస్తే పొట్టి శ్రీరాములు పూర్వికులది ఒకప్పటి నెల్లూరు జిల్లా, కనిగిరి ( ప్రస్తుతం ప్రకాశం జిల్లా) తాలుకాలోని పడమటి పల్లె అనే కుగ్రామం. 1876 ధాత కరువు కారణంగా మద్రాసుకు పదిమైళ్ళ దూరంలో ఉండే న్యాయపాలెం గ్రామంలోకి వలస వచ్చి స్థిరపడింది శ్రీరాములు కుటుంబం. గురవయ్య, మహ లక్ష్మమ్మ దంపతులకు శ్రీరాములు 16-03-1901న జన్మించాడు. శ్రీరాములు శ్రీరామనవమి దరిదాపుల్లో జన్మించాడు కనుక పొట్టి శ్రీరాములు అని పేరు పెట్టడం జరిగింది. ఆయనకు ఏడవ ఏట తండ్రి మరణించాడు. 1917లో అన్న నారాయణ గతించడం, మరుసటి సంవత్సరం అక్క గురవమ్మ మరణించడం వంటి ఘోర విషాదాలు శ్రీరాములు కుటుంబాన్ని కృంగదీశాయి. తల్లి కుటుంబాన్ని నడపలేని పరిస్థితి ఏర్పడింది. తర్వాత పప్పులు తయారి, తిరుగలి మొదలు పెట్టి కుటుంబ జీవనాన్ని కొనసాగించింది. శ్రీరాములు చదువు గోవిందప్ప నాయక వీధిలోని 'ప్రొగ్రెసివ్ యూనియన్ సెకండరీ పాఠశాలలో,' మింట్‌స్ట్రీట్‌లోని హిందూథియోలాజికల్ పాఠశాలల్లో సాగింది. ఫిఫ్త్‌ఫార్మ్‌తో ఆగిపోయిన శ్రీరాములు చదువు. అక్కడితో ముగిసిపోయిఉండాలి. కానీ ఫిఫ్త్‌ఫార్మ్ పూర్తి చేయనివారు కూడా బొంబాయిలోని విక్టోరియా జూబ్లి టెక్నికల్ ఇన్‌స్ట్యూట్ వారు చేర్చు కుంటారని తెలిసి అక్కడ చేరాడు శ్రీరాములు. ఆ చదువు శ్రీరాములు జీవితాన్ని మలుపు తిప్పింది. విద్యార్థిగా పి.ఎస్. గుప్త అని పిలువబడిన శ్రీరాములు 1924 లో శానిటరీ ఇంజనీరింగ్, ప్లంబింగ్‌లో డిప్లోమా సాధించాడు. చదువుతున్న సమయంలోనే తన మేనమామ కుమార్తె సీతమ్మను వివాహం చేసుకున్నాడు. బొంబాయిలో అసిస్టెంట్ ప్లంబర్‌గా ఉద్యోగంలో చేరి అక్కడే నివాసం ఉన్నారు. విశాంత్రి వేళల్లో అక్కడ పని చేస్తున్న కార్మికుల యోగక్షేమాలు విచారించేవాడు. పేదవారి కష్టాల్లో పాలుపంచుకొనేవారు. ప్రజలకోసం ఏదో ఒకటి చేయాలని తపించేవారు. ఆ కాలంలోనే వర్తమాన పరిణామాలు గమనిస్తూ గాంధీజీ సిద్ధాంతాలపట్ల శ్రీరాములుకు ఆకర్షణ కలిగింది. ఆబోధనలే వీరిని భారత స్వాతంత్ర్యోద్యమం వైపు నడిపించాయి. 'యంగ్ ఇండియా', 'నవజీవన్' పత్రికలలో గాంధీజీ రాసిన వ్యాసాలు శ్రీరాములుగారి వ్యక్తిత్వాన్ని సమూలంగా మార్చి వేశాయి. ఒక వైపు దేశం కోసం కృషి చేయాలని మనసు, మరోవైపు కుటుంబ సమస్యలు ఇది శ్రీరాములు పరిస్థితి

1928 లో బిడ్డతో పాటు భార్య కూడా కనుమూయడంతో శ్రీరాములు దాదాపు ఒంటరి వాడయ్యాడు.

30 సంవత్సరాలు నిండక ముందే తండ్రి, అన్న, అక్క, తల్లి, భార్యబిడ్డలను కోల్పోయిన శ్రీరాములు దేశ సేవకు తపించారు. గాంధీజీ ప్రేరణతో ఉప్పుసత్యాగ్రహంలో పాల్గొనాలని నిర్ణయించుకుని. 1930 ఏప్రిల్ 1 వ తేదీన గాంధీజీని కలిసి సూచనలు, సలహా మేరకు తన ఉద్యోగానికి రాజీనామ చేసి దేశ స్వాతంత్రోద్యమంలో తనదైన పాత్ర పోషించారు. రాజ్‌కోట సత్యాగ్రహాశ్రమంలో, గుజరాత్‌లోని తల్వాడలో 'వల్లభాయ్ పటేల్ శ్రమజీవి సంఘం'లో కొంత కాలం పనిచేశాడు. 1942 'క్విట్ ఇండియా' ఉద్యమంలో చురుకుగా పాల్గొని 1943 జనవరి 26న జైలుపాలయ్యాడు.

**పొట్టి శ్రీరాములు - హరిజనోద్ధరణకు కృషి :**

పొట్టి శ్రీరాములు అభ్యుదయ భావాలు కలిగిన వ్యక్తి. హరిజనోద్ధరణకు సాగించిన మహోజ్జ్వల పోరాటంలో ఆయనకు ఎన్నో అవమానాలు ఎదురయ్యాయి. ఆ అవమానాలకు, ఆ ప్రతిఘటనలకు శ్రీరాములు భయపడలేదు సరికదా మరింత ఉత్సాహంతో ముందుకు సాగిన ధీరశాలి. ఈ ఉద్యమంలో ఆచార్య పి.సి రెడ్డి శ్రీరాములుకు తోడుగా నీడగా నిలిచి శ్రీరాములతో కలసి పనిచేశారు. పి.సి రెడ్డి గారు నెల్లూరులో శ్రీరాములు గారి ఉద్యమ ప్రారంభ స్వరూపాన్ని క్రింది విధంగా వర్ణించారు '1945 - 1952 మధ్య కాలం నెల్లూరు జిల్లా సంఘ సేవా చరిత్రలో మరుపురాని ఒక మహూజ్జ్వలమైన సువర్ణాధ్యాయం'. ఈ సంఘ శ్రేయో మహాయజ్ఞంలో అమరజీవి స్నేహ సాహచర్యములు నాకు లభించడం నా అదృష్టం. పై సప్తవర్ష కాలంలో తొలిదశ కొంత చిత్రంగా ప్రారంభమైంది. ఇంటిపేరు సార్థకపరచే ఆకారము, చాలా పొట్టి మనిషి, పొట్టిగా కత్తిరించిన క్రాపు, మోటు ఖద్దరు అడ్డకట్టు, భుజం మీద చిన్న తుండ గుడ్డ, చేతిలో కాంగ్రెస్ జెండా, మెడకు రెండు వైపులా అట్ట బోర్డులు, ప్రతి అట్టపైనా సిరాతో రాసిన నినాదాలు -''హరిజనులను దేవాలయాలలోనికి రానీయండి'', ''హరిజనులతో సహపంక్తి భోజనాలు చేయండి'' అని. ఆయన వేషము, ఆయన చర్యలు నాకేకాదు. ఆయన చూచిన ప్రతిఒక్కరికి వింతగానే ఉండేది. అప్పటికీ శ్రీరాములు వారు నెల్లూరుకి కొత్తవారే!

ఈ అభివర్ణనను బట్టి శ్రీరాములు తన గురువుగా గాంధీజీ వలె విచిత్రమైన పద్ధతులను అవలంబిస్తే ప్రజల దృష్టిని ఎక్కువగా ఆకర్షించవచ్చునని, తన ప్రజాసేవా లక్ష్యాలను తేలికగా సాధించవచ్చునని భావించినట్లు తోస్తుంది. కానీ గురువుకు ఉన్న ఆకర్షకమైన రూపం గాని, వక్తృత్వచాతురి గానీ, లౌక్యంగాని, అన్నింటినీ మించి తన అభిప్రాయాలను ప్రచారం చేసుకోగల శక్తిగాని శ్రీరాములులో లోపించడం వలన ఆయనకు ప్రజలు పెద్దగా పట్టించుకున్నట్లు కనిపించదు. ఆత్మాహుతి చేసే వరకు శ్రీరాములు ఆదర్శవాదాన్ని కాంగ్రెస్ సంస్థగానీ, ప్రజలు గానీ, సరిగ్గా అర్థం చేసుకోలేదు. ఆయనను ఒక చాదస్తుడు గానూ, పిచ్చివాడుగాను, ఒక వింత మనిషిగాను మాత్రమే ప్రజలు భావించారు.

1943 అక్టోబరు, 3 వతేదీ నుండి 1945 సెప్టెంబర్, 2వ తేదీ మధ్యకాలంలో శ్రీరాములుకు, గాంధీజీకి మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలను పరిశీలిస్తే , శ్రీరాములు గాంధీజీకి 8 సుదీర్ఘమైన లేఖలు రాశాడు. గాంధీజీ ఆ లేఖలకు 4 లేఖలకు మాత్రమే ప్రత్యుత్తరమిచ్చాడు. ఈ లేఖల్లో శ్రీరాములు గారు ప్రధానంగా హరిజనోద్ధరణ ఉద్యమ కార్యక్రమాలను గూర్చి, ఆ సమస్య పట్ల తన మనస్సులో చెలరేగుతున్న ఆలోచనలను గురించి ఎప్పటికప్పుడు గాంధీజీకి తన ఉత్తరాల ద్వారా తెలియజేస్తూ ఉండేవాడు. 1944 -1945 సంవత్సరాలలో గాంధీ హిందూ - ముస్లిం సమస్య పరిష్కారంకోసమే తన సర్వశక్తి యుక్తులను, కాలాన్ని వినియోగింపసాగారు. హరిజనులు గురించి లేఖల్లో శ్రీరాములు ప్రస్తావించిన వాటిని గాంధీ ఆలకించాడు తప్ప, ఆచారణలో పెట్టలేదు. గాంధీ దృష్టిని హిందూ - ముస్లిం సమస్య నుంచి మళ్లించి, హరిజన సమస్యల వైపు తిప్పాలని శ్రీరాములు పడిన తపన ఆరాటం శ్రీరాములు లేఖల ద్వారా స్పష్టంగా తెలుస్తుంది. నేను 15 ఏళ్ళ పాటు దేశంలో పర్యటించిన తరువాత ప్రస్తుత రాజకీయ పరిస్థితులలో నేను

ఎన్నుకోదగిన కార్యరంగం హరిజనసేవ తప్ప వేరొకటి కాదనే దృఢ నిశ్చయానికి నేను వచ్చాను. ప్రాణాలు అర్పించి అయినా పరిష్కరించవలసిన సమస్య ఇది. అని శ్రీరాములు దృఢ నిశ్చయానికి వచ్చాడు. అంటే హరిజనోద్ధరణలో అయన దృఢ సంకల్పాన్ని మనం అర్థం చేసుకోవచ్చు.

మరో లేఖలో దేశం దాస్యంలో మ్రగ్గుతున్న ప్రస్తుత పరిస్థితిలో దేశ జనాభాలో దాదాపు నాలుగవ వంతు ఉన్న హరిజనుల ఆర్థిక పరిస్థితులను మెరుగు పరచడం సాధ్యం కాదు. కాయకష్టం చేయగల శక్తి ఎంత ఉన్నా ప్రస్తుతం హరిజనులు వారికి హీన సాంఘిక పరిస్థితి వలన ఇతర వర్ణాలలోని కార్మిక వర్గాల కంటె ఆర్థికంగాను, సామాజికంగాను ఎక్కువ కష్టాలకు గురి అవుతున్నారు. ప్రస్తుతం దేవాలయ ప్రవేశం ఒక్కటే వారికి ఏకైక తరుణోపాయం అని నొక్కి చెప్పాడు.

ఈ లేఖలోనే శ్రీరాములు హరిజన సమస్య పరిష్కారం కానిదే హిందూ సమాజంలో సమైక్యం సాధించడంగాని, హిందూ ముస్లింల సామరస్యం సాధించడం గాని సాధ్యం కాదు అని విస్పష్టంగా ప్రకటించాడు. హరిజనులందరికీ విద్యా బోధన, వారి జీవన పరిస్థితులను మెరుగు పరచడం వంటి పరిచర్యలు అందజేసి, సవర్ణ హిందువులు, ఇతర అగ్రవర్ణాలువారు తరతరాలుగా హరిజనుల పట్ల జరిపిన అత్యాచారాలకు ప్రాయశ్చిత్తం చేసుకోవడం అవసరం అని కూడా శ్రీరాములు సూచించారు.

మరొక చోట హరిజనులను దేవాలయ ప్రవేశం వలనే హిందూమతంలోని కఠోరమైన కట్టుబాట్లు తొలగి పోగలవనీ, స్వరాజ్యం సాధించడానికి తోడ్పడగల అస్త్రం అది ఒక్కటే అని, గాంధీజీ నాయకత్వం ప్రపంచాన్నే సత్యపథం వైపు నడిపించగలదని శ్రీరాములు పేర్కొన్నాడు.

తన ఆశయాలను ఆమోదిస్తూ గాంధీజీ వెంటనే ఒక పత్రికా ప్రకటన చేయాలని శ్రీరాములు కోరాడు. అస్పృశ్యత నిర్మూలించకపోతే గాంధీజీ ప్రవచించిన నిర్మాణ కార్యక్రమం విఫలం కాక తప్పదని ఆయన ముందుగానే హెచ్చరించాడు. పొట్టి శ్రీరాములు ఆలోచన విధానం నాడు యావత్ దేశం మొత్తానికి ఎంతో మేలు చేసింది.

సంఘసంస్కరణవాదుల కృషి వల్ల, పొట్టి శ్రీరాములు సాగించిననిరంతర ప్రయత్నం వల్ల హరిజనులను దేవాలయ ప్రవేశం అనే ఉద్యమం క్రమక్రమంగా దేశమంతా వ్యాపించటం ప్రారంభించింది. నెల్లూరు పట్టణంలోని అన్ని దేవాలయాలలోనూ, జిల్లాల్లోని ఇతర దేవాలయాలతోనూ హరిజనులకు ఆలయ ప్రవేశం కల్పించడం ప్రారంభమయ్యింది. హరిజనులకు అగ్ని హోత్రం పెట్టుకొని వివాహం చేసుకునే హక్కు వుందని ఆర్య సమాజం ప్రచారం చేసింది. శ్రీరాములు దీక్షతో ప్రేరణ పొందిన శ్రీకాళహస్తీశ్వర దేవాలయం వారు హరిజనుల దేవాలయ ప్రవేశానికి అనుమతి ఇచ్చారు. 16 - 6 -1947 న మద్రాసు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఓమాండూరు రామస్వామిరెడ్డి గారి నేతృత్వంలో తిరుమల తిరుపతిలోని శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయం లోకి భారీ ఎత్తున హరిజన దేవాలయ ప్రవేశ ఉత్సవం నిర్వహించబడింది. ఆ చారిత్రాత్మక సన్నివేశంలో మద్రాసు రాష్ట్ర అసెంబ్లీ స్పీకరు శ్రీ శివషణ్ముగం పిళ్లై, హరిజన సంక్షేమశాఖ మంత్రి శ్రీవేములకూర్మయ్య, భారత పార్లమెంటు మాజీ కార్యదర్శి శ్రీ బి.ఎస్. మూర్తి వంటి ప్రముఖులుపాల్గొన్నారు. శ్రీరాములు సాగించిన పోరాటం ఇతర ప్రాంతాలలో కూడా ఎందరో సంఘసంస్కరణాభి లాషులకు ప్రేరణ కల్గించింది. సింహాచల దేవాలయంలో హరిజనులకు ప్రవేశంకల్పించాలని ప్రేమ సమాజం గొప్ప కృషి చేసింది.''ఆలయ ప్రవేశమా'' లేక ''ప్రేమ సమాజికుల ఉపవాస మరణమా'' అనే నివాదాలతో ప్రేమ సమాజం ఉద్యమించింది. దానివల్ల ధర్మకర్తల మండలి తరపున వంశ పారంపర్య ధర్మకర్తలైన శ్రీ పి.వి.జి. రాజు, హరిజనులకు సింహాచల దేవాలయ ప్రవేశానికి అంగీకరించి, పార్లమెంట్ సభ్యులు ప్రముఖ నాయకులైన శ్రీ బి. ఎస్. మూర్తి గారిచే దేవాలయ ప్రవేశ కార్యక్రమాన్ని జరపించారు. ఇలా శ్రీరాములు కృషి వలన నాడు ఇతర ప్రాంతాల్లోని వివిధ స్వచ్ఛంధ సంస్థలు, కొందరు ఉన్నత వర్గాల్లో చదువుకున్న వ్యక్తులు హరిజనోద్ధరణకు

తమ వంతు సహాయ సహకారాలు అందించారు. 7-10-1947 న నెల్లూరు జిల్లా వెంకటాచలం తాలుకా సర్వేపల్లి గ్రామానికి పొట్టి శ్రీరాములు, ఆచార్యపి.సి.రెడ్డి, రనపుత్ర జగన్‌సింగ్ గార్లు వెళ్లి ఆ గ్రామంలో ఉన్నహరిజనులందర్నీ పరామర్శించారు. ఆరోజుల్లో ఆ గ్రామంలో అగ్రవర్ణాలు వారు పబ్లిక్ బావిలో నీళ్ళు తోడు కోవడానికి హరిజనుల్ని అంగీకరించేవారు కాదు. ఆ దురాచారం రూపుమాపాలనే ఉద్దేశ్యంతో ఆ బావిలో ఒక హరిజన విద్యార్థి చేత చేదవేయించి నీళ్ళు తోడించి, ఆ నీళ్ళుతో ఆ ముగ్గురు ముఖం కడుక్కున్నారు. వారి చర్యలకు కోపం తెచ్చుకొని, ఆ గ్రామంలో కొందరు అగ్రవర్ణాలు చెందిన కొందరు దుడ్డుకర్రలతో కొట్టాడానికి ప్రయత్నించారు. అప్పుడు ఒక అధికారి వారిని నిలువరించి, బెదిరించి ఆ ప్రమాదం నుండి శ్రీరాముల్ని, ఆయన మిత్రుల్ని రక్షించాడు.

శ్రీరాములు సాగించిన హరిజనోద్ధరణకృషిలో పతాక సన్నివేశంగా చెప్పుకోదగిన సంఘటన పెదచెరుకూరు గ్రామంలో జరిగింది. 17 -04 -1948వ తేదీన నెల్లూరు తాలూకా పెదచెరుకూరు గ్రామంలో రామమందిరం తెరచి ఉండగా శ్రీరాములు ఆ గ్రామంలో హరిజనులను కొంతమందితో మందిరంలోకి ప్రవేశించడానికి ప్రయత్నిస్తుండగా ఆ గ్రామ రైతు ఒకడు పరిగెత్తుకు వచ్చి పొట్టి శ్రీరాములను కొట్టి నేలమీదకు పడదోశాడు. నేలపై పడిన శ్రీరాముల్ని కాలితో తన్నాడు. అయిన శ్రీరాములు కోపగించుకోకుండా ప్రశాంతంగా లేచి "నన్ను కొడితే కొట్టారు కానీ హరిజనులను మందిరంలోకి పోనివ్వండి" అని ఆ రైతును ఆర్థించటం చూసి అక్కడవున్న అందరి హృదయాలు కరిగిపోయాయి. శ్రీరాములు ఓపిక, సహనానికి ఈ సంఘటన గొప్ప నిదర్శనం.

నెల్లూరులోని కటారుపాళెం, మూల పేటల్లో హరజనులకోసం మూడు రాత్రి పాఠశాలల్ని ప్రారంభించాడు శ్రీరాములు. హరిజనులలో రెండు వర్గాలుగావున్నా ఆది ఆంధ్రులు, అరుంధతీయుల మధ్య సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశాడు. సంఘసంస్కరణ సమితి ఆధ్వర్యంలో "కుక్కలగుంట" గ్రామంలో హరిజనుల కోసం మూడు బావులు త్రవ్వించారు. దానితో వారికి నీటి సమస్య పరిష్కరించబడింది. అంతే కాకుండా ఆ ప్రజలకు ఒక కృష్ణమందిరం కట్టించారు. పురపాలక సంఘం వారి అనుమతితో ఒక నీటి కుళాయి ఏర్పాటు చేశారు.

## ముగింపు :

ఈ విధంగా హరిజనోద్ధరణ కార్యక్రమాలలో పొట్టి శ్రీరాములు, ఆచార్య పి.సి.రెడ్డి కలసి సంఘసంస్కరణ సమితి ఆధర్యంలో నెల్లూరులో చేసిన కృషి చిరస్మరణీయమైనది. పొట్టి శ్రీరాములు నాడు దేశంలో ప్రధాన సమస్యలైన అస్పృశ్యత, అంటరానితనం, హరిజనుల దేవాలయ ప్రవేశం, వంటి వాటిపై పోరాటం చేసి వాటిని రూపుమాపిన కార్యసాధకుడు మన శ్రీరాములు.

అంతే కాదు దేశంలో ఒకే భాషను మాట్లాడేవారి కోసం ప్రతేక్య రాష్ట్రం ఏర్పాటు చేయాలని విశేషంగా కృషి చివరికి ప్రాణాత్యాగం చేసి అమరజీవిగా మన తెలుగు నేలలో, తెలుగు ప్రజల హృదయాలల్లో శాశ్వతంగా నిలిచిపోయన గొప్ప మానవత మూర్తి మన అమరజీవి పొట్టి శ్రీరాములు. ఆయనకు గుర్తుగా మనం శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరుజిల్లా. అనీ, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం స్థాపించడం జరిగింది. పొట్టి శ్రీరాములు జీవితం నేటి తరానికి, భావితారాలవారికి ఏంతో స్ఫూర్తి దాయకం.

## ఆధార గ్రంథాలు :

1. అమర జీవి పొట్టి శ్రీరాములు జీవిత చరిత్ర - వాడ్రేవు సుందరేశ్వరావు
2. అమరజీవి బలిదానం పొట్టి శ్రీరాములు పోరాట గాథ - డా॥ నాగసూరి వేణుగోపాల్
3. వివిధ వార్తా పత్రికలలో వెలువడిన లఘువ్యాసాలు

★★★

# ఈ దోపిడీ విశ్వజననీయం

– ఎ. మల్లేష్, పరిశోధక విద్యార్థి, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

వొయినం నవల రచయిత జాజుల గౌరి. జాజుల గౌరి తెలంగాణలోని దళిత కుటుంబాల్లో స్త్రీల మీద జరిగే దోపిడీని, అణివేతను కేంద్రంగా చేసుకొని ఈ నవల రచించింది. కాని ఏ ప్రాంత సామాజిక వర్గానికి చెందిన కుటుంబ స్త్రీ జీవితానికి అన్వయించిన ఈ నవల వర్తిస్తుంది. వొయినం అంటే తెలంగాణ ప్రాంతంలో పెళ్లికూతురికి నలుగుపెట్టిన రోజు ఇచ్చే తాంబూలం. ఈ నవల సికింద్రాబాద్ చుట్టు ప్రక్కల 1970-1980 మధ్యన ఉన్న గ్రామీణ దళిత సామాజిక జీవితాన్ని చిత్రీకరించింది. ఈ కథా స్థలం జాజుల బాయి గడ్డ. ఇది సికింద్రాబాద్ పరిసర ప్రాంతంలో ఉంటుంది. ఈ జాజుల బాయిలో ఒకే మాదిగ కుటుంబానికి చెందిన దాదాపు ఇరవై కుటుంబాలు ఉంటాయి. ఆ ఇరవై కుటుంబాలకు పెద్ద మనిషి సత్తయ్య. ఈ నవల మాదిగ సామాజిక వర్గ జీవిత నవలైన యావత్ ప్రపంచ స్త్రీ సామాజిక వర్గ జీవితాన్ని ప్రతి ఫలనం చేస్తుంది. అంటే యావత్ ప్రపంచ వ్యవసాయ కుటుంబాల జీవితాన్ని అర్థం చేసుకోవడానికి, అనువర్తనం చేసుకోవడానికి సరిపోతుంది. ఈ నవల ద్వారా రచయిత తెలంగాణ సామాజిక వ్యవస్థనూ, నిర్మాణాన్నీ, సంస్కృతినీ, ఆచారాలనూ తెలియజేశారు. ఒకే కులంలో ఉండే అణచివేతనూ, దోపిడీనీ రచయిత చాలా చక్కగా నిజాయితీగా వర్ణిస్తది. ముఖ్యంగా ఒకే కులానికి, కుటుంబానికి చెందిన స్త్రీ మీద మగవారి పెత్తనం ఎలా ఉంటుందో కూడా లోతైన సంభాషణలతో వివరిస్తుంది. ఒక కుటుంబ దోపిడీ అయిన ఈ దోపిడీ విశ్వజననీయం. ఇది యావత్ ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్నదని చెప్పవచ్చు.

ఈ నవలలో ప్రధాన పాత్రలు నీలమ్మ, మొగులయ్య, సత్తయ్య. ఇంకా ఎల్లయ్య, రాజు. ఈ నవలను రచయిత మూడు సంఘటనలుగా విభజించి, నడిపిస్తారు. మొదటిది నీలమ్మ, మొగులయ్య పెళ్లి. రెండోది నీలమ్మ, మొగులయ్య సంసారాల జీవితం. మూడోపాయ అనారోగ్యంతో (మొగులయ్య అనారోగ్యానికి కారణం అతని పెద్దనాన్న) చనిపోవడంతో నీలమ్మ ఒంటరి జీవితం. మొగులయ్య భూమికోసం సత్తయ్యతో చేయని పోరాటం నీలమ్మ చేసి విజయం సాధిస్తుంది. ఈ నవల ఒకే కుటుంబంలో ఆస్థి పంపకంలో జరిగే అన్యాయాన్ని, దోపిడీని, అణచివేతని, అవమానాల్ని తెలియజేస్తుంది.

మొగులయ్య చిన్నతనంలోనే తండ్రిని కోల్పోతాడు. తండ్రి చనిపోవడంతో తన తల్లి మొగులయ్య వదలిపెట్టి వేరొక పెళ్లి చేసుకుంటుంది. మొగులయ్యను తన నానమ్మ తాతయ్య బతికున్నంతకాలం పెంచుతారు. వాళ్లు చనిపోయిన తర్వాత మొగులయ్య పెంపకం బాధ్యత వారి పెదనాన్న, పెద్దమ్మ మీద పడుతుంది. మొగులయ్యకు తల్లిదండ్రులు లేకపోవడంతో చదువుకునే అవకాశం లేకుండాపోయింది. తన పెదనాన్న కూడా మొగులయ్యను బడికి పంపించలేదు. చిన్నప్పటి నుంచి వ్యవసాయ పనులు చేస్తూ పెరుగుతాడు. మొగులయ్యకు వ్యవసాయం తప్ప మరో పని తెలియదు. మరొక పనికి ఎప్పుడూ వెళ్లలేదు. మొగులయ్య పెదనాన్న మొగులయ్య మీద వ్యవసాయ పనులు వదిలేసి ఊరు మీద పెద్దరికం చేసేవాడు. పంచాయితీలకు వెళ్లేవాడు. పంచాయితీలు తెంపేవాడు. అలా సత్తయ్య మొగులయ్య మీద వ్యవసాయ భారం వేసి ఊర్లు తిరిగేవాడు. చిన్నప్పటి నుంచి మొగులయ్యను తన పెదనాన్న తన ఆధీనంలో ఉంచుకొని భయపెడుతూ పని చేయించేవాడు. ఇక్కడ వాస్తవంగా మొగులయ్య పని చేస్తున్నాడు. కాని ఆ పనికి విలువ లేదు. కాని మొగులయ్యను సత్తయ్య పెంచి పోషించాలననడం చాలా విడ్డూరమైన విషయం.

మొగులయ్యకు పెళ్లీడు రాగానే పక్కూరికి చెందిన నీలమ్మతో పెళ్లి సంబంధం కుదురుతుంది. నీలమ్మ తల్లిదండ్రులిద్దరు ఎల్లమ్మ, సాలయయలు ప్రభుత్వ

ఉద్యోగులు. మిలటరీ క్యాంపులో చీపురు కొలువులు చేసేవారు. అలాగే నీలమ్మ అన్న కూడా మిలటరీ ఉద్యోగే. నీలమ్మకు ఒక చెల్లి బుజ్జి, అక్క చంద్రమ్మ ఉన్నారు. ఎట్టకేలకు మొగులయ్యకు నీలమ్మతో పెళ్లి అవుతుంది. మొగులయ్యకు పెళ్లయిన సంతోషం తీరకుండానే కష్టాలు మొదలవుతాయి. మొగులయ్యకు నీలమ్మతో పెళ్లి సంబంధం కుదరినప్పుడూ పెండ్లి పిల్లగానికి ఎంతాస్థి ఉన్నదని నీలమ్మ ఊరి పెద్దలడిగినప్పుడు మొగులయ్య పెదనాన్న "మాకు ఎనిమిది ఎకరాల పొలం ఉంది. అది కూడా ఒకటే పట్టకాయితంల ఉంది. గింఢ్ల నాలుగు పాళ్ళు. నాలుగు పాళ్లల్లో రెండు పాళ్ళ నాది నా తమ్ముని. మిగతా రెండు కాళ్ళు ఇంగో కాకయ్యల కొడుకులు చంద్రిగానిది, ఎలిగానిది, రంగనిది. గట్లనే యింకో తమ్ముడి కొడుకు రాజుగాడిది" అంటూ నిల్చొన్న అందర్ని చూపించాడు. "యింగ గిప్పటి దాకా నా పొలం నా తమ్ముని పొలం అంతా నేనే జేస్తుంటి, ఈని పెండ్లయితే ఈని తండ్రి పాలు ఈనికే ఇస్త ఇంకేంది" అన్నాడు. (పుట 2) మొగులయ్య పెండ్లయిన తరువాత త పెదనాన్న తన తండ్రి భాగం మొగులయ్యకు ఇవ్వడు. కానీ మొగులయ్య వ్యవసాయం చేసుకొని బతకడానికి రాళ్ల భూమి ఇస్తాడు. అయినా మొగులయ్య ఏమాత్రం భయపడకుండా చింతించకుండా రాళ్ల భూమిని చదును చేసి వ్యవసాయ భూమిగా మారుస్తాడు. కానీ ఆ భూమికి కరెంటు ఇవ్వకుండా మొగులయ్య పెదనాన్న అడ్డుకాలు వేస్తాడు. కరెంటు కోసం మొగులయ్య అనేక ఇబ్బందులు పడతాడు. చివరికి కరెంటు బిల్లు కూడా చెల్లిస్తారు. వ్యవసాయం చేయడానికి తన దగ్గర పశువులు ఉండవు. వ్యవసాయం చేయడానికి సిద్ధపడితే అడుగడుగునా అనేక ఇబ్బందులు కష్టాలు ఎదురవుతాయి. దానికి ప్రధాన కారణం మొగులయ్య పెద్దనానన సత్తయ్య. ఎందుకంటే మొగులయ్యను వదిలించుకుంటే సత్తయ్యకు మొత్తం భూమి తనకే దక్కుతుందని ఆశ పడతాడు.

ఇక మొగులయ్య పెదనాన్న పెద్దమ్మలైన సత్తయ్య, పోచమ్మల విషయానికొస్తే వీరిద్దరికీ మొగులయ్యకు భూమిభాగం ఇవ్వడానికి ఇష్టముండదు. మనుషుల ముందు ఒకలాగా మనుషులేనపుడు ఒకలాగా వీరి వ్యవహారం ఉంటుంది. వాళ్ల మీద నింద, అనుమానం కలుగకుండా చాలా జాగ్రత్తపడతాడు. ఈ నవల మొత్తం భాగమంతా భూమి చుట్టూనే తిరుగుతుంది. భూమి కోసం సత్తయ్య మొగులయ్యను అనేక కష్టాలకు, నష్టాలకు గురిచేసి ఆగమాగం చేస్తాడు. మొగులయ్యను మానసికంగా దెబ్బతిస్తాడు. మొగులయ్యను దొంగను చేస్తాడు. మొగులయ్య దొంగతనం చేసే స్థితిలోకి నెట్టేస్తాడు. మొగులయ్య జీవితంతో సత్తయ్య ఆడని ఆటలేదు, పెట్టని బాధ లేదు. సత్తయ్య చేసే అన్యాయాన్ని, దౌర్జన్యాన్ని ఎవరు ఎదిరించలేదు. ఎందుకంటే కుట కట్టుబాట్లు, కుటుంబ కట్టుబాట్లు అడ్డు వస్తాయి. ఈ సమస్య నేటికి మన సమాజంలో కొనసాగుతుంది. కానీ సత్తయ్య తీసుకుంటాడు. అంటే రెండెకరాలు ఇవ్వాల్సిన దగ్గర ఒక ఎకర మాత్రమే పట్టా చేస్తాడు. మూడెకరాలు సత్తయ్యనే తన పేర పట్టా చేసుకుంటారు. కాని మొగులయ్యకు సాగు చేసుకోవడానికి రెండెకరాల భూమిని మాత్రం చూపిస్తాడు. మొగులయ్య తన పెదనాన్ని మోసాన్ని మొదట గుర్తించలేకపోతాడు. చివరికి తనకు జరిగిన మోసం గురించి తెలుసుకుంటారు. కాని మొగులయ్యకు తన జరిగిన అన్యాయం గురించి తన పెదనాన్నను అడిగే ధైర్యం లేదు. ఈ అన్యాయం గురించి తమ పాళోళ్లకు కూడా తెలియదు. కాని ఈ విషయం ఒక ఎల్లయ్యకు మాత్రమే తెలుస్తుంది. కానీ ఎల్లయ్య సత్తయ్య మనిషి, మొగులయ్య తన పెదనాన్న చేసిన అన్యాయం గురించి తన భార్య నీలమ్మ గాని తమ పాళోళ్లకు గాని ఎప్పుడు చెప్పడు. చివరికి మొగులయ్య తనకు జరిగిన అన్యాయం నిత్యం తలచుకొని ఏమి చేయలేక అనారోగ్యానికి గురై చనిపోతాడు. నీలమ్మ ఒంటరిది అవుతుంది. తన ఇద్దరు కొడుకులు తండ్రిలేని పిల్లలు అవుతారు. ఇక్కడ రచయిత ఆస్థి, రక్త సంబంధాలను ఏ విధంగా విచ్ఛిన్నం చేస్తాయో తెలియజేస్తుంది. మొగులయ్య చనిపోయిన తరువాత కూడా నీలమ్మ తన తల్లిగారింటికి వెళ్లకుండా అత్తగారి

ఇంటి దగ్గరనే ఉంటూ తన ఇద్దరు కొడుకులను చూసుకుంటూ వ్యవసాయం చేసి తన జీవితాన్ని గడుపు తుంది. కానీ సత్తయ్య ఎలాగైనా నీలమ్మను తన ఊరు నుంచి పంపించాలని ఎత్తుగడలు వేస్తుంటాడు. కాని నీలమ్మ ఎవరి మాటలు పట్టించుకోకుండా తన పని తాను చేసుకుంటుంది. తన భర్త మొగులయ్య సాగుచేసిన భూమిని నీలమ్మ మళ్లీ సాగు చేస్తది. పంట పండిస్తుంది. ఒక్కతే పండిన పంటను ఇంటికి మోసుకుంటది. రాజు గాడిని సత్తయ్య ముందుగానే మాట్లాడించి కుప్ప వద్ద రాజు ఉంటాడని నీలమ్మకు చెపుతాడు. కానీ నీలమ్మ ముందుగాల కుప్ప వద్ద ఉండమని సత్తయ్యను అడుగుతుంది. కానీ సత్తయ్య పథకం ప్రకారం రాజు గాడిని ఉంచుతాడు. రాజుగాడు నీలమ్మకు వరసకు మరిది అవుతాడు. సత్తయ్య, రాజుగాడికి లేనిపోని మాటలు చెప్పి వాని మనసు మార్చి నీలమ్మ మీదికి ఉ సిగొలుపుతాడు. చివరికి వీరిద్దరికి అక్రమ సంబంధాన్ని అంటగడుతాడు. కానీ ఈ వ్యవహారం తనకు ఏమి తెలియనట్లే తన ప్రవర్తనను ప్రదర్శిస్తాడు. చివరికి పంచాయితీ పెట్టిస్తాడు. నీలమ్మకు మరో పెళ్లి చేస్తే నా ఇజ్జత్ దక్కుతుందని కొత్త ఎత్తుగడ వేస్తాడు. అప్పుడు నీలమ్మకు సత్తయ్య అసలు రూపం అర్థమవుతుంది. సత్తయ్య మాటలకు నీలమ్మ, తన తల్లిదండ్రులు కోపానికి లోనవుతారు. సత్తయ్య ఎందుకు ఇలా మాట్లాడు తున్నాడో నీలమ్మ పసిగట్టి అతనికి ఎలాగైనా బుద్ధి చెప్పాలని నిశ్చయించుకుంటుంది. తన తల్లిదండ్రులు కూడా నీలమ్మకు అన్ని విధాలుగా అండగా నిలబడతారు. తల తల్లిదండ్రులు కూడా నీలమ్మ ఇంటి నుంచే ఉద్యోగానికి వెళ్తారు. నీలమ్మ తల్లిదండ్రులిద్దరికి ప్రభుత్వ కొలువులు వుండటం వల్ల నీలమ్మకు అండగా ఆర్థిక నీడ దొరుకుతుంది. మొదట నీలమ్మకు ఎదురైన కష్టాలను తన తల్లిదండ్రులకు పెద్దగా ఎప్పుడూ చెప్ప కోదు. కాని సత్తయ్య మోసాలు, ఆగడాలు రోజురోజుకూ పెరగడంతో చెపుతుంది. ఇక్కడ స్త్రీలకు కష్టాలను ఒంటరిగా ఎదురుకునే ధైర్యం కూడా ఉంటుందని నీలమ్మ పాత్ర ద్వారా తెలియజేస్తుంది. వాస్తవానికి ఏ స్త్రీనైనా మగవాళ్లు న్యాయంగా ఎదురుకోలేనప్పుడు వారి మీద లేనిపోని నిందలు, అనుమానాలను సృష్టించి వారి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తారు.

కాలంతోపాటు వచ్చిన సామాజిక, ఆర్థిక, రాజకీయ మార్పుల వలన సత్తయ్య ఊరు చుట్టూ రియల్ ఎస్టేట్ జోరుగా సాగుతుంది. ఎందుకంటే సత్తయ్య ఊరు కూడా సికిందరాబాద్ పరిసర ప్రాంతాలకు దగ్గరలోనే ఉంది కాబట్టి. సత్తయ్య ఎట్లకేలకు తన భూమిని అమ్ము కోవాలనుకుంటాడు. కాని భూమిని కొనుగోలు చేయ డానికి వచ్చిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఒక లింకు పెడతారు. ఈ భూమిలో ఉన్న భాగస్తులంతా సంతకం పెడితేనే కొంటామని కండీషన్ పెడుతారు. ఎందుకంటే సత్తయ్యది, నీలమ్మది, వారి పాలోళ్లయిన చంద్రయ్య, ఎల్లయ్య, రంగయ్యలది, అలాగే రాజు గాడిది ఒక సర్వే నెంబర్ గల భూమి కాబట్టి. ఈ విషయంతో సత్తయ్య, మొగులయ్యకు చేసిన అన్యాయం, మోసం బయట పడుతుంది. అప్పుడు నీలమ్మ తనభర్త భాగం తనకు ఇస్తేనే సంతకం పెడుతానని ధైర్యంగా సత్తయ్యకు చెపుతుంది. ఇంతకాలం సత్తయ్యకు ఎవరు ఎదురు చెప్పని పని నీలమ్మ చేస్తుంది. ఈ సంఘటన అందర్నీ ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఎందుకంటే ఒకరు చేయని పని మరొకరు చేస్తే ఎవరికైనా ఆశ్చర్యం కలుగుతుంది. నిజం తెలిసిన తరువాత అన్యాయాన్ని ఎదిరించక తప్పదు. నీలమ్మ అదే చేసింది. సత్తయ్య చివరకి ఏమి చేయలేక మొగులయ్య భాగం నీలమ్మ పేర పట్టా చేయక తప్ప లేదు. ఇక్కడ ఒకవేళ సత్తయ్య భూమిని అమ్మడం మానుకున్న తన మోసపు స్వభావం అందరికీ తెలిసేది. మొగులయ్య ఎలా చనిపోయాడో అందరికీ అర్థమయ్యేది. కాబట్టి న్యాయం ముందు అన్యాయం ఎంతకాలం నిలబడదు అనేది మాకు అవగతమవుతుంది. మొగులయ్యకు రావాల్సిన భాగం నీలమ్మ పేరా పట్టా చేయక తప్పలేదు. మొదట సత్తయ్య, నీలమ్మను కూడా భూమి అమ్మమని చెప్తాడు. కానీ నీలమ్మ భూమిని అమ్మేది లేదని సత్తయ్యతో ధైర్యంగా చెప్తుంది. నీలమ్మ మాటలు సత్తయ్యకు ఎంతో కోపాన్ని తెచ్చిపెడతాయి.

అయినా నీలమ్మ భయపడకుండా ఎదురు మాట్లాడటం మొదలుపెడుతుంది. చివరికి తన భర్త భాగం తనకి ఇస్తేనే సంతకం పెడతానని చెప్తది. చివరికి సత్తయ్య ఒప్పుకోక తప్పలేదు. కాబట్టి దళితుల్ని, దళితులు, అలాగే ఒక దళిత స్త్రీని ఎలా దోపిడీ చేస్తారో ఈ నవల ద్వారా మనకు అర్థమవుతుంది. ఇలాంటి దోపిడీ వల్ల ఎంతో మంది అమాయక దళిత కుటుంబాలు చాలా ఉన్నాయి. రచయిత ఒకే సామాజిక వర్గంలోని దోపిడీని వస్తువుగా తీసుకొని చక్కని నవల రాశారు. ఇప్పటి వరకు సత్తయ్య చేసిన తతంగమంతా భూమి కోసమేనని మనకు అర్థమవుతుంది. తన కులంలోని తన కులానికి చెందిన స్త్రీలను మగవారు ఎలా చూస్తారో ఈ నవల ద్వారా తెలుస్తుంది. సామాజిక దోపిడీకి మాత్రమే కాదు స్త్రీలు కుల దోపిడీకి ఎలా గురవుతున్నారో ఈ నవల నీలమ్మ పాత్ర ద్వారా మనం తెలుసుకోవచ్చు. ఈ నవలను రచయిత అసంపూర్తిగానే ముగించిందని చెప్పవచ్చు. నవల ఇంకా కొనసాగేది ఉండేది. నీలమ్మ భవిష్యత్తు ఎలా ఉన్నదో చెబితే బాగుండేది.

**అధార గ్రంథాలు :**

1. వొయినం - నవల జాజుల గౌరి, 1995.
2. భూమి చరిత్ర సంస్కృతి, విప్లవ రచయిత సంఘం, 2008.
3. ఆంధ్రప్రదేశ్ దళితులు - కలేకూరి ప్రసాద్, 2011.
4. మన నవలలు మన కథానికలు - కాచపాళెం చంద్రశేఖరరెడ్డి, 2015.

★★★

BHAVAVEENA
Vol. 22, Issue. 01, January 2025

భావవీణ

ISSN No. : 2456-4702
RNI No. APTEL/2003/12253

# తెలంగాణ సాహిత్య వైతాళికులు

- ప్రసన్న లక్ష్మి మాదిరాజు, పరిశోధక విద్యార్థిని.

**దాశరథి :**

"నా తెలంగాణ కోటి రత్నాల వీణ" "ముసలి నక్కకు రాచరికంబు దక్కునే" అని ఆనాటి పాశవిక ప్రభుత్వం దమన నీతి మీద అగ్ని ధారలు కురిపించి, అనాధుని చైతన్యం కోసం రుద్రవీణ మీటి తిమిరంతో సమరం సాగించిన కవి యోధుడు దాశరథిగారు. ప్రాచీనార్వాచీన రీతుల్లో కవిత్వాన్ని రచించి అంగారాన్ని శృంగారాన్ని మేళవించి తెలుగు సాహిత్యంలో అద్భుత పరిణామాలను సాధించిన దాశరథిగారు మనోజ్ఞ కవితా శరధీ. ఆంధ్రప్రదేశ్ ఆస్థానకవి. తిమిరంతో సమరం సాగించి, ధ్వజమెత్తిన ప్రజా లక్ష్యాన్ని గళమెత్తి జగత్తుకు మినిపించారు దాశరథి గారు.

"మూగవోయిన కోటి తమ్ముల గళాల/ పాట పలికింది కవితా జవమ్ము కూర్చి నా కలానికి బలమునిచ్చి నట్టి/ నా తెలంగాణ కోటి రత్నాల వీణ అంటూ తెలంగాణ యొక్క గొప్పతనాన్ని వెలుగెత్తి చాటిన మహాకవి దాశరథి కృష్ణమా చార్యులు. ఉద్యమ కవిగా, ప్రణయ కవిగా, గేయ కవిగా, సినీ కవిగా కవితా ధారలు కురిపించిన దాశరథి ఆధునిక తెలుగు సాహిత్యంలో మొదటగా పేర్కొనదగినవారు. దాశరథి ఒక్క తెలంగాణ ఉద్యమ మనే కాదు ప్రపంచంలో ఎక్కడ న్యాయమైన పోరాటం జరిగినా దాన్ని పూర్తిగా సమర్థించారు. ఆయన్ను విశ్వకవి గానే భావించాలి. దాశరథి అగ్నిధార, రుద్రవీణ, మహేంద్రోదయం, పునర్నవం, అమృతాభిషేకం, కవితా పుష్పకం, తిమిరంలో సమరం, ఆలోచనాలోచనాలు, గాలీబ్ గీతాలు, దాశరథి శతకం వంటి గొప్ప రచనలు చేశారు. సినీరంగంలో ప్రవేశించి దాదాపు రెండువేలకు పైగా పాటలు రాశారు. ఆయన రాసిన పాటల్లోని సాహిత్యం కూడా గొప్పగా ఉంటుంది. ఒక్కోపాట ఒక్కో ఆణిముత్యం. 1962లో వాగ్దానం సినిమాలో రాసిన పాటతో ఆయన సినీ గీతాల ప్రస్థానం మొదలైయింది. రుద్రవీణ, అగ్నిధార ఈ రెండు దాశరథిగారి తొలి రచనలు. తెలంగాణ పోరాట కాలంలో ఉద్యమ స్ఫూర్తితో ఆయన గుండె నుంచి దూసుకొచ్చిన అనలాస్త్రాలు. అయితే ప్రకృతి వర్ణన కూడా లేకపోలేదు. తెలంగాణా విమోచనోద్యమ కాలంలో ఈ కావ్య సంపుటిల నుంచి పద్యాలను పాడుతూ సమరయోధులు వీరోచిత కార్యక్రమాలను ప్రజ్వలింపజేసారు. ఇంకా అనేక సందర్భాలలో రాసిన కవితలు ఎన్నో ఉన్నాయి.

కాళోజి: "అన్యాయాన్నెదిరిస్తే నా గొడవకు సంతృప్తి/ అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తి ప్రాప్తి/ అన్యాయాన్నెదిరించేవాడే నాకారాధ్యుడు" అంటూ అన్యాయానికి గురవుతున్న ప్రజల పక్షాన నిలిచి ఉద్యమ కేతనమై నిలిచిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు. ఆయన తెలంగాణ ప్రజల ప్రతీ ఉద్యమంలోను మమేకమై నడిచారు. ఆయన రాజకీయ సాంఘిక చైతన్యాల సమాహారం. ప్రజల గొడవే కాళోజీ గొడవ. నిజాం దమననీతికి, నిరంకుశత్వానికి, అరాచక పాలనకు వ్యతిరేకంగా అలుపెరగని పోరాటం చేశారాయన. ప్రతి గ్రామంలోను గ్రంథాలయం ఉండాలనే తలంపుతో 1930 నుంచి గ్రంథాలయోద్యమంలో చురుకుగా పాల్గొన్నా రాయన. సత్యాగ్రహోద్యమంలో పాల్గొని 25 సంవత్స రాల వయసులో జైలు శిక్ష అనుభవించారాయన. నిజామాంధ్ర మహాసభ, హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ తో కాళోజీ అనుబంధం విడదీయరానిది.

జనగాం దగ్గరి బైరాన్‌పల్లిలో 90మందిని రజాకార్లు కాల్చిచంపారు. ఈ సంఘటనకి కాళోజీ తీవ్రంగా కలత చెందారు. "మనకొంపలార్పిన మన స్త్రీలు చెరిచిన/మన పిల్లలను చంపి మనలను బంధించిన మానవాధములను మండలాధీశులను/మరిచిపోకుండా గుర్తుంచుకోవాలి/ కసిఆరిపోకుండా బుసకొట్టుచుండాలి/కాలంబు రాగానే కాటేసి తీరాలని పిలుపునిచ్చారాయన. కాళోజీ నారాయణ

రావు అణాకథలు, నా భారతదేశయాత్ర, పార్థివవ్యయము, కాళోజీ కథలు, నా గొడవ, ఇదీ నా గొడవ, జీవనగీతి, తుది విజయం తెలంగాణ ఉద్యమ కవితలు, బాపు ! బాపు ! బాపు ! వంటి పుస్తకాలను వెలువరించారు. కాళోజీ నాగొడవ పుస్తకాన్ని శ్రీశ్రీ ఆవిష్కరించారు. " చెమ్మగిలని కనులు-బ్రతుకు/కమ్మదనము చూడలేవు/ చెమ్మగిలని కనులు-బ్రతుకు/కమ్మదనము చాటలేవు అంటూ తెలిపిన పద్మభూషణ్ కాళోజీ నారాయణరావు 2002, నవంబరు 13న కన్నుమూశారు. కాళోజీ అనే మూడక్షరాల్లో సమాజ సృష్టి స్థితి లయకారాలు ఒదిగి ఉన్నాయి. ఆయన రచనలన్నీ సమాజాన్ని ఉద్దేశించినవే. రకరకాల ఉద్యమాలతో మమేకమై నిజాం నిరంకుశ విధానం మీద దాడిచేసి ప్రజలకవిగా, స్వాతంత్ర్య సమరయోధుడుగా కాళోజీ కీర్తిమూర్తి అయ్యాడు. ఎక్కడ నిరుపేద ఆకలితో అలమటిస్తారో, ఎక్కువ అనాథలు దిక్కుతోచక విలపిస్తారో, ఎక్కడ అరాచకం విలయతాండవం చేస్తుందో, ఎక్కడ అంతరాలు, ఆర్భాటాలు, అహంకారాలు విజృంభిస్తాయో, ఎక్కడ మానవత అణచబడుతుందో అక్కడ కాళోజీ ప్రత్యక్షమవుతారు. ఆయన రాసిన 'నా గొడవ' సంపుటాలు చాలు. ఆయన కవితకు వస్తువు లేవో తెలుస్తాయి.

ఈయనను బహుముఖ ప్రజ్ఞాశాలిగా తెలంగాణ వైతాళికుడిగా నియోగి కీర్తించారు. వివక్ష ఎక్కుడున్నా వ్యతిరేకించాడు. మంచి ఎక్కడున్నా స్వాగతించాడు. సామాజిక, రాజకీయ, పౌర హక్కుల ఉద్యమాలతో చురుకుగా పాల్గొన్నారు .

## సురవరం :

నిజాం నిరంకుశత్వాన్ని తుడిచి తెలంగాణ ప్రజల అభ్యున్నతికి తన జీవితాన్ని కొవ్వొత్తిలా వెలిగించుకున్న వైతాళికుడు శ్రీ సురవరం ప్రతాపరెడ్డిగారు. గోలకొండ పత్రిక నెలకొల్పి పాలకుల ఆగడాలకు అడ్డుకట్ట వేశాడు. తెలంగాణ ప్రగతిని కాంక్షించాడు. సాహిత్యములో ఎన్నో ప్రక్రియలు వెలువరించి అశేష జనసౌందర్యాన్ని ఆకాంక్షించారు."ధనమా వ్యయమై పోవును/ మనమా చురుకుందనమును మానును/ యశమా దినదినమును క్షీణించును/ తనువా చెడిపోవు కల్లు ద్రావుట చేతన్ అంటూ మద్యపానం వల్ల కలిగే చెడును మనకు వివరిస్తారు సురవరం ప్రతాపరెడ్డి. మద్యపానం వ్యతిరేకంగా ఒక ఉద్యమమే చేశారాయన. కవిగా, చరిత్ర నిర్మాతగా, కథకుడిగా, వ్యాసకర్తగా, పత్రికా సంపాదకుడి నిజాం వ్యతిరేకోద్యమ యోధుడిగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా కీర్తి పొందారాయన. ప్రథమాంధ్ర సాంఘిక చరిత్రను తెలుగుజాతికి అందించి మహోపకారం చేశారాయన.

బహుముఖీనమైన ప్రతిభను చాటిన సురవరం ప్రతాపరెడ్డి 28-5-1896న మహబూబ్ నగర్ జిల్లా అలంపూర్ తాలుకాలోని ఇటికాలపాడు గ్రామంలో రంగమ్మ, నారాయణరెడ్డి దంపతులకు జన్మించారు. కర్నూలులో హైస్కూల్ విద్యను, హైదరాబాద్ నిజాం కళాశాలలో ఇంటర్ పూర్తి చేశారు. అటుపిమ్మట మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీలో బి.ఏ.చదివారు. తిరువనంతపురంలో లా డిగ్రీ పూర్తి చేశారు. హైదరాబాద్‌లో కొంత కాలం న్యాయవాద వృత్తిని నెరిపారు. ఆయనకు పత్రికా రచనల పట్ల, సాహిత్యం పట్ల, పరిశోధనల పట్ల మక్కువ. నెలకు ఆ రోజుల్లోనే న్యాయవాదిగా దాదాపు 800 రూపాయలు సంపాదించేవారు. అయినా ఆ ఆదాయాన్ని వదులుకొని పత్రికా సంపాదకుడిగా స్థిరపడ్డారు. 1926 నుండి 1947 వరకు దాదాపు 22 సంవత్సరాలు గోలకొండ పత్రికకు సంపాదకుడిగా ఉన్నారు. గోలకొండ పత్రిక పేరు చెపితే సురవరం వారి పేరే గుర్తుకువస్తుంది. ఇక ఆయన వెలువరించిన గోలకొండ కవుల సంచిక గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఇది ఆయనకు అపారకీర్తిని సాధించి పెట్టింది. గోలకొండ కవుల సంచిక 1934లో ప్రచురించారు. ఆయన రాసిన కథలు 'మొగలాయీ కథలు' పేరుతో రెండు భాగాలుగా వెలువడ్డాయి.

ఆయన కొందరి ప్రోత్సాహంతో 1952లో జరిగిన ఎన్నికల్లో మహబూబ్ నగర్ జిల్లాలోని వనపర్తి నుండి కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేసి శాసనసభ్యులుగా ఎన్నికయ్యారు. అయితే ఆయన రాజకీయాల్లో ఇమడలేకపోయారు. "ఈ రాజకీయ చీకటి బజారులో నేను, నా వంటి వారు ఏమియును పనికి రారు" అని

చెప్పుకున్నారు. "భాషా సేవయే రాష్ట్ర సేవ, భాషా విజృంభణమే ప్రజాభ్యుదయ హితవు, సారస్వతాభి వృద్ధియే సంస్కృతి అంటూ తనకు భాషా, సంస్కృతి, సాహిత్యాల పట్ల గల అపార అభిమానాన్ని చాటుకున్నారు. "హలికుడగాని పట్టలేదు హలమునెపుడు/సీత తల్లికి సేవలు చేయ లేదు/కలము గిరగిర త్రిప్పితి తెలివి కొలది/ వాణి కొలువుననే గడచె ప్రాయ మెల్ల ! అంటూ నిరంతరం సాహిత్య సహవాసం చేసిన తీరును వివరించిన మహావ్యక్తి సురవరం ప్రతాపరెడ్డి 1953 ఆగస్టు 25న కన్నుమూశారు. ఆయన రచనల్లో తెలంగాణా పలుకుబడి ప్రత్యేక రూపంలో అభివ్యక్తమయింది. రెడ్డిగారు రాసిన "ఆంధ్రుల సాంఘిక చరిత్ర" పరిశోధకులకు మార్గాన్ని సుగమం చేసిన గ్రంథం. ఈ గ్రంథానికి కేంద్రసాహిత్య అకాడమీ తొలి బహుమతి లభించింది. రామాయణ విశేషాములు, హిందువుల పండుగలు, కథలు, నవలలో, వ్యాసాలు జీవిత చరిత్రలను రచించారు. ఆయన "గోలకొండ కవుల సంచిక" ఆనాటి తెలంగాణాలో కవులు లేరన్న దుష్టబుద్ధుల కళ్లు తెరిపించింది. తెలంగాణ ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి తెలియజేశారు.

**వట్టికోట :**

వట్టికోట ఆళ్వారుస్వామి నిజమైన 'ప్రజలమనిషి' జీవితమంతా తెలంగాణ ప్రజల కోసం పోరాడిన యోధు డాయన. ఆయన ప్రజలమనిషి నవలలో నిజాం రాజ్యం లోని నిర్బంధకాండను నిర్భయంగా ఎత్తి చూపారు. ఈ నవలలో తను చూసిన అరాచకాలను వర్ణించారు. ఇందులోని కఠీరవం పాత్ర ఆయన జీవితానికి చెంది నదిగా భావిస్తారు. ఇదే తొలి తెలంగాణ నవల. "ఒకరకంగా చెప్పాలంటే తెలంగాణ ప్రజా సాహిత్యానికి పునాదులు వేసినవారు వట్టికోట ఆళ్వారుస్వామి. గ్రంథాలయోద్యమంతో మొదలైన ప్రేరణ ఆళ్వారు స్వామిని నిజాం వ్యతిరేకోద్యమం దాకా నడిపించింది. ప్రజలతో కలిసి పనిచేస్తూ వారిలో చైతన్యానికి పాటు పడుతున్న తీరును చూసి నిజాం ఆయన్ను జైలుకు పంపాడు. మొదట్లో జీవనం కోసం ఆయన అనేక పనులు చేశారు. వంటపని చేయడం, హొటల్లో సర్వరుగా చేయడం, ప్రింటింగ్ ప్రెస్‌లో ప్రూఫ్ రీడర్‌గా ఇలా దొరికిన పనులేవో చేసేవారు. ఎలాంటి భేషజాలకు పోయేవారు కాదు. ఇలా ఆయన పొందిన అనుభవాలే ఆయన్ను ప్రజలమనిషిగా నిలబెట్టాయి.

వట్టికోట ఆళ్వారుస్వామి జైలు జీవిత అనుభవాలు 'జైలులోపల' పేరుతో కథల సంపుటిగా వెలువడింది. తెలంగాణ ప్రజా జీవితంపై 1952లో ప్రజలమనిషి నవలను వెలువరించారు వట్టికోట. కనువిప్పు వంటి నాటికతో పాటు 14 ఏకాంకికలు రచించారు. హొటల్ కార్మికుడిగా జీవితం ప్రారంభించి స్వయంగా ఎదుగుతూ ఉద్యమ యోధుడిగా మారిన వట్టికోట ఆళ్వారుస్వామి 1961 ఫిబ్రవరి 5న తన 47వ యేట కన్నుమూశారు.

**సినారె :**

విత్తనాన్ని మట్టిలోకి విసిరికొడితే/వృక్షమై పేలుతుంది/ ఒక్క నీటిని నొక్కాలని చూస్తే/లక్ష కంఠాలై మోగుతుంది" అంటారు అభ్యుదయ భావజాలంలో డా॥సింగిరెడ్డి నారాయణరెడ్డి. వివిధ ప్రక్రియలో దాదాపు దశాబ్దాల పాటు సాహిత్య సృజన గావించిన విశ్వంభరుడు సి.నారాయణరెడ్డి. ఆరంభంలో సికింద్రాబాద్‌లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో కొంతకాలం అధ్యాపకుడిగా పనిచేశారు. అటు తర్వాత నిజాం కళాశాలలో అధ్యా పకుడిగా కొంతకాలం పనిచేశారు. తదుపరి కాలంలో ఉ స్మానియా విశ్వవిద్యాలయంలో ఆచార్యునిగా పనిచేస్తూ అనేక ఉన్నత పదవులు చేపట్టారు. 6ఏళ్ల పాటు సినారె రాజ్యసభ సభ్యులుగా సేవలందించారు. 1953 నవ్వని పువ్వు సంగీత నృత్యనాటిక ప్రచురితమైంది. అదే సినారె తొలి ప్రచురణ. తదుపరి జలపాతం, విశ్వగీతి, అజంతా సుందరి వంటివి వెలువడ్డాయి. ఆయన రాసిన రామప్ప సంగీత నృత్య రూపకం అన్ని భారతీయ భాషల్లోకి అనువాదమైంది. ఆయన పరిశోధన గ్రంథం ఆధునికాంధ్ర కవిత్వము సంప్రదాయములు, ప్రయోగములు అత్యంత ప్రామాణిక గ్రంథంగా పేరుపొందింది.

సినారె 1962లో వచ్చిన "గులేబకావలి" కథ చిత్రం ద్వారా సినిమా రంగంలోకి అడుగుపెట్టారు. "నన్ను దోచుకుందువటే వెన్నెల దొరసాని అనే పాటతో ఆయన

సినీకవిగా పేరు పొందారు. అది మొదలు దాదాపు మూడువేల సినీగీతాలు రాశారు. సినారె ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షులుగా, అంబేద్కర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులుగా, పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులుగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంస్కృతిక సలహా దారుగా, రాష్ట్ర సాంస్కృతిక మండలి అధ్యక్షులుగా, ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షులుగా ఎనలేని సేవలందించారు. ఇక రాష్ట్రస్థాయి, దేశస్థాయిలో ఆయన పొందినన్ని పురస్కారాలు మరెవరూ పొంది ఉండరు. 1966వ సంవత్సరానికి గాను ప్రతిష్టాత్మకమైన జ్ఞానపీఠ పురస్కారాన్ని సినారె అందు కున్నారు. ఇది అందుకున్న రెండవ తెలుగు కవి సినారె. సినారె రాసిన విశ్వంభర కావ్యానికి గాను ఈ పురస్కారం ఆయన అందుకున్నారు. సాహిత్యంలో ఎవరెస్టు శిఖర మంత ఎదిగిన డా॥సింగిరెడ్డి నారాయణరెడ్డి 12, జూన్ 2017న కన్నుమూశారు.

ఆధునిక తెలుగు సాహిత్యంలో సరికొత్త ప్రక్రియలను సృష్టించిన మహాకవి. నవ్వని పువ్వు నుంచి 80 గ్రంథాలను ముద్రించారు. "ఆధునికాంధ్ర కవిత్వం సంప్రదాయం ప్రయోగం వంటి నవ్య పరిశోధనా గ్రంథాల్ని ముద్రిం చారు. పాఠాలతో విద్యార్థి మనసులను ఊగించారు. సినీ గీతాలతో రసికజనుల గుండెల్ని పొంగించారు. ఆచార్యుడుగా బి.ఆర్.అంబేద్కర్, తెలుగు విశ్వవిద్యా లయాలకు వైస్ ఛాన్సులర్ గా విప్లవాత్మక విధానాలను ప్రవేశపెట్టి ఆ సంస్థలు విద్యార్థుల జీవితాల్లో నందన వనాలుగా పరిమళించేట్టు కృషి చేశారు. అధికార భాషా సంఘం అధ్యక్షుడుగా, రాష్ట్ర సాంస్కృతిక శాఖ కార్యదర్శిగా విశేష కృషి చేసారు. 'విశ్వంభర' అనే సుదీర్ఘ కావ్యాన్ని రచించి జ్ఞానపీఠ పురస్కారం పొందారు. తెలుగునాట విస్తృతంగా పర్యటించి తన మధుర వాక్కులతో పులక రింపజేశారు. డా॥సి.నారాయణ రెడ్డి "సమగ్ర సాహిత్యం" పేరుతో తన సాహిత్యాన్ని 18 సంపుటాలుగా ముద్రిం చారని సి.నా.రె. సాహితీ యాత్రను వివరించారు.

చరిత్రలో జాతిని జాతిని నడిపిస్తూన్న ఆయన త్యాగశీలాన్ని మార్గదర్శకత్వాన్ని స్తుతించారు. ఈనాడు ఒక్క తెలంగాణనే కాదు యావదాంధ్ర రెడ్డిగారి సాహిత్యంతో పరవశిస్తుందని నియోగి సురవరం ప్రతాప రెడ్డి గురించి ఇందులో హృద్యంగా వివరించారు.

నిజాం నిరంకుశ పాలనను ప్రతిఘటించడానికి కలం ద్వారా ప్రయత్నించిన పండితుడు, సాహిత్య పరిశోధకుడు సురవరం ప్రతాపరెడ్డి. ఆయన 'గోలకొండ'కవుల సంచిక సాహిత్యలోకంలో ప్రాంతీయ చిహ్నాన్ని నిలిపిన సంకలనం. సాహిత్యానికి ప్రాంతీయ స్పృహ కలిగించిన సంకలనం. ఒక రకంగా మనకు తెలియని మన చరిత్రను కావ్యాల ద్వారా నిర్మించే పనికి బాటలు వేసిన వ్యక్తి సురవరం ప్రతాపరెడ్డి. ప్రాచీనాధునిక సాహిత్యాలను సాంఘిక దృష్టితో అధ్యయనం చేసేవారికి ప్రతాపరెడ్డిగారి 'ఆంధ్రుల సాంఘిక చరిత్ర' ఒక నమూనాగా నిలుస్తుంది. అందు లోని వివిధాంశాలు తర్వాతి రోజుల్లో పిహెచ్.డి సిద్ధాంత గ్రంథాలుగా వెలువడ్డాయి. ఆంధ్రుల సాంఘిక చరిత్ర ప్రభావం తర్వాతి పరిశోధనపై ఏ విధమైన ప్రభావం చూపిందన్నది ఒక పరిశోధనాంశమే అవుతుంది. ఈ దృష్టితో ఆంధ్రుల సాంఘిక చరిత్ర ప్రభావాన్ని అంచనా వేయవలసే ఉంది. 'రామాయణ విశేషాలు'లో రామా యణ కాలం నాటి సామాజిక జీవితాన్ని చెప్పడంతో బాటు బౌద్ధ, జైన రామాయణాలను జాతక కథలను తమ పరిశీలన కొరకు తీసుకున్నారు. ఆరుద్ర వంటి పరిశోధ కులు దేన్ననుసరించారు.

**ఆధార గ్రంథాలు :**

1. తెలంగాణ చరిత్ర, సంస్కృతి, సాహిత్యం డా॥ పడాల జగన్నాథరావు, నవతెలంగాణ ప్రచురణలు, హైదరాబాద్, 2015
2. తెలంగాణ ఆధునిక కవులు, దేవి పబ్లిషర్స్, సికింద్రాబాద్, 2002
3. ద్వానాశాస్త్రి, విశాలాంధ్ర పబ్లిషర్స్, హైదరాబాద్, 1998
4. సాహితీ స్రవంతి, మాసపత్రిక, జనవరి, 2012.
5. ఆర్వీయార్, సాహిత్య తత్త్వం, విశాలాంధ్ర పబ్లికేషన్ హైదరాబాదు, 1988.

★★★

# తెలంగాణ ప్రపంచీకరణ నేపథ్య కథలు - కులవృత్తుల విధ్వంసం

- బి. ఎల్. నరసింహారావు, పరిశోధక విద్యార్థి

తెలుగు సాహిత్యంలో అనేక ధోరణులు, ప్రక్రియలు, వాదాలు ప్రవేశించాయి. ఏది ఏమైనా కవులు, కళాకారులు సహజంలోని అనేక కోణాలను పరిశీలించారు. తమదైన శైలిలో వ్యక్తీకరించారు. భావ కవిత్వం, అభ్యుదయ, దిగంబర, విప్లవ, స్త్రీ, దళిత వాద కవిత్వాలతో పాటు బహుజన ప్రాంతీయ, ముస్లింవాద, ప్రపంచీకరణ సాహిత్యం వెలువడింది. వీటిలో ప్రపంచీకరణ సాహిత్యం ఒక ప్రత్యేకమైంది. బిసివాద, మైనార్టీ, దళిత ప్రాంతీయ కవిత్వంలో వారి వారి సమస్యలను వ్యక్తం చేశారు. అయితే ప్రపంచీకరణపై అందరూ స్పందించారు. ఎందుకంటే ఈ ప్రపంచీకరణ ప్రభావం అన్ని రంగాలపై, అన్ని వర్గాలపై పడింది. ఈ ప్రపంచీకరణను ఎల్.పి.జి అని ఆంగ్లంలో వ్యవహరిస్తారు. ఈ ఎల్.పి.జి ప్రభావం పై అన్ని వర్గాల ప్రజలు, కవలు, రచయితలు తమ గళాన్ని విప్పారు. ప్రపంచీకరణ ప్రభావం వల్ల అనేక దుష్పరిణామాలు కలిగాయి. ముఖ్యంగా కులవృత్తులు విచ్ఛిన్న మయ్యాయి. దీనిని అనేకమంది రచయితలు, రచయిత్రులు కులవృత్తుల విధ్వాంసాన్ని ఎలుగెత్తి చాటారు.ఒకప్పుడు కాలక్షేపానికి పరిమితమైన కథానిక నేడు సామాన్య మానవ జీవిత పరిధిలోనికి చొచ్చుకొని పోయి వర్గవైషమ్యాలను సమగ్రంగా చిత్రీకరిస్తుంది. ఆధునిక సాహిత్యంలో తెలుగు కథకు విశిష్టమైన స్థానం ఉంది. కథానికలోని భాష వెనుకటి కంటే మరింత సరళమైంది. కథానికలు పూర్తిగా ప్రాంతీయ, సామాజిక, వర్గమాండలికాలలో వస్తున్నాయి. మాండలికంలో కథలు వెలువరించిన వారిని పేర్కొంటున్న సందర్భంలో ప్రత్యేకంగా పేర్కొనదగ్గ రచయిత నామిని సుబ్రహ్మణ్యం నాయయుడు. కేతు విశ్వనాథరెడ్డి కథలలోని పాత్రలు వ్యవహరించే భాష సజీవమైనది. ఇది సామాన్య ప్రజల మనస్సుకు హత్తుకుపోతుంది. ఇలా కథానిక ఈనాడు అనేక రూపురేఖలతో వర్ధిల్లి తెలుగు జీవితానికి అద్దం పడుతుంది. వస్తుశైలి వంటి విషయాలలో వైవిధ్యం స్పష్టంగా కనిపిస్తుంది.

శూద్ర కులాల జీవితం కులవృత్తులతో, కుల వ్యవస్థతో ముడిపడి వుండేది. బహుజనులను రాజకీయ, సామాజిక పరిభాషలో బీసీలని కూడా వ్యవహరిస్తున్నారు. శూద్రుల్లోని అగ్రకులాలు పోగా మిగతా వారంతా బీసీలు. అంటరాని కులాల నుండి ఇతర మతాల్లో చేరిన వారిని బీసీ-సి గ్రూపుగా వర్గీకరించారు. గిరిజనుల కన్నా కాస్త మెరుగుగా వుంటూ మైదాన ప్రాంతాల ప్రజలతో కలిసి జీవిస్తున్న గిరిజనులను, సంచార తెగలను కూడా బీసీ-ఎ గ్రూపుగా చేర్చడం జరిగింది. బీసీల్లోని సేవా కులాలు, బాగా వెనుకబడిన కులాలను, వడ్డెర, రజక, మంగలి, దొమ్మరి, దొంగతనాలు వృత్తిగా గల ఎల్లాపి, తదితర కులాలను కూడా బీసీ-ఎ గ్రూపులో చేర్చారు. బీసీ-బి గ్రూపులో చేతివృత్తి కులాలు చేర్చబడ్డాయి. వీరందరికి సంబంధించివే బహుజన కథలు, జీవితాలు. సమాజం, సాహిత్యం రెండూ హక్కులను పరిరక్షిస్తాయి. మార్పును సూచిస్తాయి. ఈ రెండూ మనిషిని గుర్తిస్తాయి. 'స్థూలంగా సాహిత్యంలో ప్రవేశించే సమాజం ఒకవైపు, ఆ సాహిత్యం నుంచి ప్రభవించే సమాజం మరోవైపు ఉంటాయి. ఈ రెండు సమాజాలు మానవ ప్రాధమ్యం కలిగి ఉంటాయి'. ఈ ప్రాధమ్యం హక్కుల నైతికతల దశను, దిశను సూచిస్తుంది.

తెలుగునేలలోని రచయితలు, ప్రవాస తెలుగు రచయితల కృషితో బహుజన కథ తనదైన అంబేద్కరిస్టు, బుద్ధిస్టు, శూద్ర, బీసీ దృక్పథంతో అగ్రకులాల ద్వారా జరిగే సాంఘిక, రాజకీయ ఆర్థిక దోపిడీని అణచివేతను, వారి సాంస్కృతిక ఆధిపత్యం వల్ల కోల్పోతున్న ఆత్మ గౌరవాన్ని, ఆత్మవిశ్వాసాన్ని, కులవృత్తులపై ఆధారపడిన గ్రామీణ స్వయంపోషక, ఆర్థిక, రాజకీయ కుల వ్యవస్థలో ఆధునిక అభివృద్ధి రాకముందు, వచ్చినతర్వాత, గ్లోబలైజేషన్, ప్రైవేటైజేషన్ విస్తరిస్తూ మొత్తం వృత్తులు, జీవితాలు అతలాకుతలం అయ్యాక అనే మూడు దశలను బహుజన కథ అవకాశం ఉన్నంతలో చిత్రించింది.

అగ్రకుల రచయితలు తాము పుట్టి పెరిగిన కులాల గురించి, సంస్కృతి గురించి, పరిణామాల గురించి సమస్త కోణాలు చిత్రించారు. కానీ దళిత బహుజన రచయితలు తమ కులాల, వర్గాల జీవితాలను సమస్త కోణాల్లో చిత్రించలేకపోయారు. వారు రాసిన అనేక కథల్లో కొన్ని మాత్రమే తమ కులాల గురించి రాశారు.

కొలకలూరి ఇనాక్, బోయ జంగయ్య, వి.ఆర్.రాసాని, కె.వరలక్ష్మి, బి.యస్.రాములు, కె.వి.నరేందర్, రావూరి భరద్వాజ, శీలా వీర్రాజు, శీలా సుభద్రా దేవి మొదలైన దళిత బహుజన కులాల్లో పుట్టిన రచయితల రచనల్లో కొన్ని మాత్రమే వారు పుట్టి పెరిగిన కులాల గురించినవి. ఇది వారు మొత్తం సమాజాన్ని చిత్రించడానికి ప్రయత్నించారు అని చెప్పడానికి పనికి వస్తుంది. కానీ అదే సమయంలో వారు బ్రాహ్మణ, అగ్రకుల సాహిత్యం, వారి ఆధిపత్యం ప్రభావం వల్ల తమ కులం గురించి రాస్తే కుల తత్వవాది, కులగజ్జి అని అంటారేమోనని సంకోచిస్తూ తమకు తెలిసిన కులాల గురించి రాయడానికి వెనుకంజ వేశారు అనేది వాస్తవం. చాలామంది బహుజన రచయితల ఇప్పటికీ తాము పుట్టి పెరిగిన, తమ చుట్టూ గల దళిత బహుజన జీవితాలను, సంస్కృతిని కథలు, నవలల్లో చిత్రించడం లేదు. ఇలా వారు వర్గ దృక్పథం పేరిట, కులాతీత దృక్పథం పేరిట, అందరి గురించి రాయడం పేరిట పరాయీకరణకు గురవుతున్నారు. తమ కులాల గురించి రాయలేకపోతున్నారు. బహుజన కులాల్లో పుట్టినప్పటికీ తమ కులాల గురించి రాయలేకపోవడం కన్నా ఘోరం, పరాజయం, పరాయీకరణ ఏముంటుంది?

ఇలా బీసీల జీవితాలలోని పలు కోణాలను, కులాలను, సంస్కృతిని, కుల వృత్తులను, విషాదాలను, సమస్యలను, ఆధునిక అభివృద్ధిని అందుకున్న తీరును, అందుకోలేకపోతున్న తీరును చిత్రించారు. తెలుగులో చిత్రించిన బహుజన కథలోని విశ్లేషణకు, శైలి, శిల్పానికి అది మహోన్నతంగా వికసించిందని చెప్పక తప్పదు. ఆ పరిమితుల్లోనే అది 2000-2010 దశాబ్దంలో మహోన్నత శిఖరాలను అందుకున్నది. ఇలా గత రెండు దశాబ్దాల్లో తెలుగు కథ అందుకోని ఎత్తులు లేవు. వస్తువైవిధ్యం, శిల్ప వైవిధ్యంతో పాటు రచయితల సామాజిక వర్గాల మధ్య వైవిధ్యం కూడా ఎంతగానో పెరిగింది. సాహిత్యంతో సంబంధం లేని ఎన్నో బీసీ, ఎస్సీ, ఎస్టీ కులాల నుండి, ముస్లిం, మైనార్టీల నుండి రచయితలు ఎదగడం ఇందుకు ప్రధాన కారణం.

సమాజంలో మార్పులు త్వరితగతిన సాగిపోతున్నాయి. వాతావరణ పరిస్థితులు నానాటికీ దిగజారిపోతున్నాయి. మానవ సంబంధాలు సంక్లిష్టమవుతున్నాయి. పదాలకు అర్థాలు మారిపోతున్నాయి. రాగాలు మారిపోతున్నాయి. సంగీత బాణీలు మారిపోతున్నాయి. మనిషి యంత్రానికి బానిస అయ్యాడు. డబ్బుకు బానిస అయ్యాడు. మారణాయుధాలకు మత్తు మందులకు బానిస అయ్యాడు. ఒకవైపు ఎయిడ్స్ లాంటి వ్యాధులు కొండ విరిగి మీద పడ్డట్టు పడుతున్నాయి. సామాజిక జీవనం బాధామయమై పోతోంది. ఫ్యాక్స్‌లు, పేజర్లు, సెల్యులర్ ఫోన్‌లు వాడుకలోకి వచ్చినా, అంతరిక్ష పరిశోధనలు అద్వితీయంగా కొనసాగుతున్నా, మనిషికి మనిషికీ మధ్య పెరుగుతున్న దూరాన్ని ఎవరూ తగ్గించలేక పోతున్నారు.

పాతతరం రచయితలకన్నా ఇప్పటి కొత్తతరం రచయితలు ఎదుర్కొంటున్న సవాళ్ళు ఎక్కువ. అన్ని రంగాలలో దోపిడీ తన రంగు మార్చుకుంది. ఆ రంగు పోల్చుకోవడం రచయితలకు సమస్య కాకూడదు. ఉమ్మడి కుటుంబాలు విచ్చినమైపోతున్నాయి. పల్లెల్ని పట్టణాలు కబళిస్తున్నాయి. బాల్యం నిర్దాక్షిణ్యంగా కుంచించుకుపోతోంది. వృద్ధాప్యాన్ని పట్టించుకునే నాథుడు లేడు. బాల కార్మికుల సమస్యలు రాబోయే యువతరాన్ని పొట్టన పెట్టుకుంటున్నాయి. మహిళల శారీరక దోపిళ్ళు, వరకట్నపు హత్యలు పురుష సభ్యతకు తలవంపులు తెస్తున్నాయి, ప్రశ్నార్థకాలవుతున్నాయి. మనుషులు యంత్రాలైపోయి, మానవీయ సంబంధాలు కథా కావ్యాల్లో మాత్రమే అక్కడక్కడా అపురూపంగా కనబడుతున్నాయి. సంస్కృతి- సంప్రదాయాలు ఒకవైపు, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం మరోవైపు రచయితల్ని నిలదీస్తున్నాయి. మూఢనమ్మకాల ముందు తలదించే

వారి గూర్చి, నలుగురితో నారాయణ అని వ్యాపార ధోరణిలో పడికొట్టుకు పోయే వారి గూర్చి మనం మాట్లాడ నవసరం లేదు. నిజాయితీగా, ధైర్యంగా ఒక నిబద్ధతో జీవితాన్ని ప్రేమిస్తూ గౌరవిస్తూ నిర్వచించదలుచుకున్న రచయితలకు మాత్రమే సవాళ్ళు ఎక్కువ. మానసిక వేదనలు, సంఘర్షణలు ఎక్కువ. ఎక్కువగా రాయలేక పోవడానికి ఎక్కువగా ఆలోచించడమే ఒక ప్రధాన కారణం కావొచ్చు.

వరల్డ్ బ్యాంకు సంస్కరణల ఫలితంగా 91 నుంచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న విధానాలు రైతాంగ ప్రయోజనాలకు ప్రాణసంకటంగా పరిణమించాయి. అనేక కారణాల వలన రైతుకి కనుచూపు మేర పని లేకుండా చేసినపుడు ఇక ఆనందం ఎక్కడది ఆత్మ విశ్వాస మెక్కడిది. ఇదంతా ఆలోచించినప్పుడు 'వలసెలిల పోతాండా'లో గంగప్పకు 'ఇది కథ కాదు'లో ముత్యాలమ్మ భర్తకు 'కాటేసిన కరువు'లో నాగప్ప తండ్రికి పురుగులు మందు తాగించిందెవరో 'వ్యసనం'లో బక్క రైతుకు దాన్ని కొనిపెట్టిందెవరో 'అలజడి'లో పుల్లన్నకు ఉరితాడు పేనిందెవరో అర్థమవుతుంది.

సామాన్యంగా ఒకస్త్రీ వేశ్యగా మారడానికి దారితీసే పరిస్థితులు రెండు (1) మోసం, (2) దారిద్ర్యం. మోసం వలన నిస్సహాయురాలైన స్త్రీ వేశ్యగా మారుతుంది. దారిద్ర్యం వలన వేశ్యగా లేదా దొంగగా మారుతుంది. స్త్రీని మనిషిగా కాక అనుభవయోగ్యమైన ఒక వస్తువుగా మార్చిన పితృస్వామిక వ్యవస్థలో ఆమె దొంగకన్నా వేశ్యగా మారే అవకాశాలెక్కువ. 'మహమ్మారి' కథలో ఈశ్వరమ్మ ఏజెంటు చేతిలో మోసపోతుంది. కువైట్ తీసుకెళతానన్న వాడు బొంబాయిలో వదిలేస్తాడు. తార్పుడుగాళ్ళు రాబందుల్లా తయారయి పోతారు. దిక్కులేని స్థితిలో ఆమె ఈ ఊబిలో దిగవలసి వస్తుంది. 'కాటేసిన కరువు' కథలో నాగప్ప చిన్నప్పుడు బతుకు తెరువు కోసం పట్నం పోయి పని దొరకక దొంగగా మారతాడు. పదేళ్ళ తరువాత దొంగ బతుకు వద్దు అనుకొని ఇంటికి తిరిగి వచ్చేసరికి పరిస్థితంతా మారిపోతుంది. అప్పటికే తండ్రి ఆత్మహత్య చేసుకుంటాడు. చెల్లి పడుపు వృత్తిలో ఉంటుంది. నగరం నాగప్పను దొంగగా మారిస్తే తల్లిలాంటి పల్లె సైతం చెల్లిని వేశ్యగా మారుస్తుంది. చివరకు తనకు నచ్చిన వాడితో లేచిపోతే ఆమె ద్వారా ఐదు వేలు పుచ్చుకున్నందుకు తల్లి తప్పనిసరై కూతురుకు బదులు బొంబాయి వేశ్యాగృహాలకి బయలుదేరబోతుంది. ఇంతకన్నా దారుణ మేముంటుంది.

పురుషుడు స్త్రీని మానసికంగా కుంగదదీసి శారీరకంగా లొంగదీసుకొనే ఆయుధం అత్యాచారం. సంఘంలో శీలం పోయిన దానిగా ముద్రవేసి ఏకాకిని చేసి అశక్తురాలిని చేసి చివరకు తాననుకొన్న ప్రయోజనాన్ని పొందడం ఒక పాశవిక పద్ధతి 'ఇది కథ కాదు'లో భర్త ఆత్మహత్య చేసుకుంటే భార్య కూరగాయలు అమ్ముకుని బతుకు తుంది. అప్పిచ్చినవాడు ఆమెపై కన్నేస్తాడు. కాని లొంగదు లొంగదీసుకోవడానికి తన చీనీ తోటలోకి పనిలోకొచ్చిన ఆమె కూతురిపై అత్యాచారం జరుపుతాడు. డాక్టర్లు, పోలీసులు పైసలున్నోడికి తొత్తులనే సంగతి వేరే చెప్పేదేముంది. చిట్ట చివరకి ఆమె వాడికి ఉంపుడుగత్తెగా మిగిలిపోతుంది. అప్పిచిన్న వాడికి తీసుకున్న వాడు మాత్రమే కాదు వాడి కుటుంబమూ ప్రచ్ఛన్నంగా దాసోహమై ఉంటుంది. కుటుంబంలోని అందరి జీవనాడుల్ని చేత బట్టుకొని వాళ్ళని కీలుబొమ్మల్ని చేసి ఆడించగలడు. ఈ సాలెగూడు వ్యూహంలో ఇంట్లోని స్త్రీలు సైతం శలభాలే. ఈ రెండు కథల్లోనూ భర్తల ఆత్మహత్యల కారణంగా దిక్కూమొక్కూ లేక తల్లులకు ఆడపిల్లలకు వొళ్ళమ్ముకునే దౌర్భాగ్యం దాపురించింది. మగవాళ్ళయితే పురుగు మందు తాగో, ఉరేసుకొనో, గిలగిలా తన్నుకొని ఒకేసారి చనిపోతారు. కాని ఆడ వాళ్ళు మాత్రం నిరంతరం చస్తూ బతుకును లాక్కొస్తారు. 'కరువు' పీల్చిన మనుషుల' కథలో అయితే రామప్ప మనిషిగా చచ్చిపోయి పడుపు వృత్తిలోనున్న కూతురి సంపాదనతో పురుగులా బతికేస్తుంటాడు.

కరవు కొలిమిలో మనుషుల మధ్య ఆత్మీయతలు ఆవిరైపోతుంటే మరోపక్క మనుషులతో మూగజీవాలు కున్న బంధాలు బలీయంగా ఆవిష్కరించడం ఈ కథల ప్రత్యేకత. 'నెర్లు' కథలో కరువు బాధకి అవ్వ ఎద్దుని

అమ్మేస్తే అది రెండు రోజులు తరువాత తిరిగి వచ్చేస్తుంది. 'నా కష్టాలు నూరున్నా పడతాను మీదుడ్లు మీరు తీసుకుపోండి' అని డబ్బులు తిరిగి ఇచ్చేస్తుంది. 'కొండ చిలువ' కథలో పెన్నయ్య భార్య మెడలో తాళిబొట్టు కుదువపెట్టినా కరువు కాలంలో పశువులను సాకడం శక్తికి మించిన పనికావడంతో వాటిని అమ్మేస్తాడు. అతను ఇంటికొచ్చేసరికి అవి కట్లు తెంచుకొని వచ్చేస్తాయి. పేగు బంధానికి మించిన జీవబంధాన్ని తెంపుకోలేక వాళ్ళకి డబ్బులిచ్చి పంపేస్తాడు. 'వలసెల్లి పోతాండా' కథలో అప్పులు తీర్చలేక ఆత్మహత్యకు ప్రయత్నం చేసి బయట పడిన రైతు, కొంత బరువైనా తగ్గుతుందని పశువులను అమ్ముకొస్తాడు. పాడి పశువులతో కళకళలాడిన కొట్టం శూన్యమయిపోవడం. వాటివల్ల పొందిన మేలు మరవలేక పోవడంతో ఆ డబ్బును విసిరేసి పశువులను తిరిగి తీసుకురమ్మంటుంది. కాని ఆమె కోరిక బతుకు బండ కింద పడి నలిగిపోతుంది.

మానవ సంబంధాల విషయానికొస్తే 'సొంటేర్లు' కథలో విధవరాలైన కూతురికి మనవడికి ఆశ్రయమిచ్చినందుకు జల్లప్ప కొడుకు కోడలు వేరైపోతారు 'ఏం నీకి నేను పుట్టలేదా! అముండొకటేనా పుట్టిండేది ఉన్నదంతా దాని రొమ్మున పెడతండావు నీ రోగాలకు పెట్టుకుట్టాండావు' అని కొడుకు పెట్టిన పేగు మెలికి తట్టుకోలేక మానసికంగా కుంగి చావు బారిన పడతాడు. 'మహమ్మారి' కథలో ఈశ్వరమ్మ ఏ కుటుంబ సభ్యుల కోసం తన జీవితాన్ని కొవ్వొత్తిలా కాల్చుకుందో చివరకు వాళ్ళే దూరమవుతారు. ఎయిడ్స్ రోగాన పడి ఆసుపత్రిలో ఒక ఆత్మీయమైన పలకరింపు కోసం ఒంటరిగా ఆశగా ఎదురు చూస్తుంది.

నరనరానా విస్తరించిన వినిమయ ప్రపంచంలో రాగద్వేషాల ఉనికి వ్యక్తుల స్వభావాల మీద కాక సామాజిక సంక్షోభాల మీద ఆధారపడి ఉంటుంది. 'మానాన్న ఆత్మహత్య చేసుకున్నా బాగున్ను' అని ఒక కూతురు అనుకుందంటే సామాజిక చలన సూత్రాన్ని అర్థం చేసుకున్నప్పుడు ఆ తండ్రి మీద మనకు జాలి కలుగు తుంది. కారణం కథకుడు చెప్పినట్లు కరువులో ఏ విలువలూ బతకవు. అన్ని పాపాలకు ఆకలే తల్లి అయితే మరి ఆకలి తల్లికి జన్మనిచ్చిన ఆ ఇనుపగజ్జెల తల్లిని సృష్టించిందెవరు? వర్షాలు కురువకపోవడం. భూగర్భ జలాలు అడుగంటి పోవడం వెరసీ పంటలు పండక పోవడం దాన్నే పాలక పక్షాలు, మీడియా, కూడబలుక్కొని పదేపదే ప్రసారం చేస్తున్నాయి. కాని ఇది సహజమైన కరువు కాదని, కృత్రిమ కరువని ఆలోచిస్తే ఇట్టే అర్థమవుతుంది.

ప్రపంచీకరణ బహుళజాతి కంపెనీల రంగ ప్రవేశంతో కుల వృత్తులు ఎలా నాశనమయ్యాయో, వ్యవసాయం ఎంత ప్రమాదకర వృత్తిగా మారిందో వర్తమానం గ్రామీణ ఆత్మహత్యల రుతువుగా ఎలా మారిపోయిందో తెలిపే కథలు జాతశ్రీ 'అంతర్ముఖం', మంచికంటి వెంకటేశ్వరరెడ్డి 'మిత్తవ'. గీత కార్మికుల యదార్థ జీవిత వ్యధల గాధ అంతర్ముఖం. అక్రమ బెల్ట్ షాపుల ధర్మమా అని వాడవాడలా చీప్ లిక్కర్ ఏరులై పారుతున్నది. ఫలితంగా కల్లుగిరాకీ తగ్గి కులవృత్తులు కూలి పోయి ఆత్మహత్యలు అనివార్యమవుతున్నాయి. ఈ కథలో మల్లేశం, అతని భార్య భూదేవమ్మ రెక్కల కష్టాన్నే నమ్ముకున్న వాళ్ళు. కొద్దిపాటి వ్యవసాయ భూమి ఉంది. మల్లేశు కొడుకు ఈ సంక్షోభ సమయంలో మధ్యతరగతి మనఃప్రవృత్తితో ఉన్నవాడు. 10వ తరగతి వరకు చదివాడు. ఐ.టి.ఐ. అయ్యాడు. అడ్డదారిలో ఉద్యోగం కోసం కొంత డబ్బు తగలేసాడు. ఆడపిల్లల వివాహాలు, కొడుకు వస్తు వ్యామోహాలతో మల్లేశం ఆర్థిక పరిస్థితి దిగజారింది. కులవృత్తి ఆదాయం తగ్గింది. వ్యవసాయం కలిసిరాలేదు. విదేశాలు పోయి డబ్బులు గడించే కోరిక పట్టుకున్న మల్లేశం కొడుకు డబ్బుకోసం నానా హైరానా పెడు తుంటాడు. చావు కుటుంబాన్ని బతికిస్తుందని ఏతపేట లోని గత అనుభవం దృశ్య చెట్టు మీద నుంచి పడి చచ్చిపోతాడు మల్లేశం. కొద్దోగొప్పో కులవృత్తితోపాటు భూమి పుట్రవున్న మల్లేశందే. పరిస్థితే ఆత్మహత్యల పరిస్థితి అయితే ఒట్టి కులవృత్తినే నమ్ముకున్న గీత కార్మికుల పరిస్థితి ఇంకెంత దయనీయంగా ఉంటుందో ఊహించొచ్చు.

**ఆధార గ్రంథాలు :**

1. నారాయణ సం.సింగమనేని, 'తెలుగు కథకులు కథనరీతులు'విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌజ్, 2001, వస్తు శిల్ప.
2. పి.యశోదారెడ్డి, కథాచరిత్ర, సుధర్మ పబ్లికేషన్స్, హైదరాబాదు, 1989.
3. అయిలయ్య బన్న, కాలువ మల్లయ్య కథలు-తెలంగాణ జన జీవితం, నానీ ప్రచురణలు, 2010.
4. నవతరం తెలుగు కథ-1998-2008, వారధి రచయితల సహకార వేదిక, 2009.
5. శ్రీనివాస్ సంగిశెట్టి, తొలి నాటి కథలు- ముదిగంటి సుజాతారెడ్డి, - రోహణమ్ పబ్లిషర్స్ హైదరాబాదు - 2005.
6. సత్యనారాయణమూర్తి శ్రీ పోలాప్రగడ, తెలుగు కథానిక తెలుగు అకాడమి, హైదారబాదు, 1999.

★★★

ISSN No. : 2456-4702
RNI No. APTEL/2003/12253

# Lambadi Tribal Language Culture

- ***Dr. Nagendra Hamsavath,*** ICSSR-PDF Scholar, Potti Sreeramulu Telugu University, Hyderabad.

**Introduction :**

Lambadis (Banjaras) are the largest community next to the Brahmins spread all over the India. Many authorities on medieval history and ethnographers of deccan mention that the Lambadis migrated to Deccan along with the Mohammedan armies, especially Moghul armies.The lambadi culture and language indicate that they hail from Northern India Their folklore depicts them to be the descendents from the Rajput stoke. Their lucrative business transactions has carries of merchandise on pack bullocks to the invading Mohammedan and British armies brought them to South and helped their. Scattering throughout the length and breadth of Deccan Plateau. The turbulent medieval period provided them ample opportunities to utilise their ingrained business talent to profit by working as a sort of unofficial commissariat to the armies of warring Moghuls, marathas and even the British.

**History & Migration :**

The period of migration from Rajputana to Deccan has been shrouded in controversy as there is difference of opinion between various historians. But the recorded evidence pertaining to lambadas can be traced to the regime of Feroz Shah bahmani. According to general Briggs, Mohammad kasim ferista made a reference to the activities of lambadis. As nomadic grain dealers they had traversed the Deccan from one end to the other in the 15th century. William Irvine in his book “the army of Indian Moghuls” give a graphic account of the banjaras as supplier of rations to the warring Indian armies. He States that ‘it is by these people that Indian armies. In the field are fed and they are never injured by either army. The grain is taken from them but invariably paid for. They encamp for safety every evening in a regular square formed of the bags of grain, of which the construct breast work. They and their families are in a centre and the oxen are made fast outside. Guards with match locks and spears are placed at the corners and their dogs do duty as advanced posts. bullocks do not move above two miles an hour as their cattle are allowed to graze as they proceed on the March” the vivid description of William Irvine shows the important role played by Banjaras in the wars of medieval period.

Their flourishing trading operations mainly thrived on their pack-bullocks which provided them a dependable means of transport at a time when roads were not developed and other modern means of transport were quite unknown. But as normalcy was restored with the firm establishment of British Empire in India the banjaras who were moving from place to place had to slowly give up their nomadic habits. Further the introduction of quick moving modern means of transport facilities hastened the decline of their business operation as their slow moving pack-bullocks could not complete with fast moving buses, trains etc. They are expert cattle-breeders. In amarabad area of Mahaboobnagar district, a special variety of bulls which are popularly known as ‘Amarabad bulls’ are reared by them. Erstwhile Hyderabad Government assisted these Lambadis by es-

ISSN No. : 2456-4702
RNI No. APTEL/2003/12253

tablishing a cattle breeding farm at Amarabad in 1946 with a view to improve the quality of their cattle. They were even notified under the Criminal Tribes Act, 1871 and a keen watch was kept over their movements. However, after independence the Criminal Tribes Act was repealed in 1952 and the Banjaras were denotified.

**Socio Cultural Aspects :**

The present day lambadis live in detached settlements of huts called 'Thandas' usually at some distance from the main villages of other communities. Their house types vary from square to rectangular with thatched roofs and sides protected with bamboo wattles. They generally live in single roomed tenements. The cattle are tied outside.

The Lambadis are a strong and virile race, with tall stature and fair complexion. Men are muscular and dress of the men comprises of dhoti, short-trousers and gaudy turbans. The women folk wear 'lainga' of coarse cotton prints, richly embroidered with may folds at the waists. The 'phadki' is worn over the shoulders and on the head where it rests on a horn or a wooden comb. The bodice , with long sleeves embroidered at the front side covers their breast and it is tied at the back with straps whose ends are decorated with coweries, beads, glass pieces and tassels.

Generally a festival involves either a single ritual or conglomeration of rituals intended to propitiate either a single deity or a number of deities. The festivals are both social and religious in nature, symbolizing the feeling of a whole community. They are very durable and are marked for their holiday character. There are festivals to mark the emergence of a season or the end of the one. Festivals are also celebrated for the successful completion of an economic activity or for affording protection to cattle and people. As the society developed, festivals became more elaborate, numerous and stylized.

The festivals of Lambadis have three types of implications i.e., productive (fertility), protective and seasonal. The Lambadis rituals are obviously intended for the propitiation of appeasement of the various supernatural powers which are believed to mould the material, social and physical welfare of the community and individual as well. The rituals connected with the agricultural cult of Teej provide for pomp and decoration blended to perpetuate the fertility of women and fruitfulness of the soil on which they depend for their livelihood. Certain rituals of Teej symbolically express the function of a man and woman in the procreation of the race and in making out a livelihood. The virgins put earth and manure in small baskets in which the youth unmarried man sows seeds. This act of virgins and unmarried men symbolically expresses how they have to cooperated in the field of agriculture and also in the reproduction of the offspring in future life. The holi festival is probably a hold over of vernal exquinox ceremonies which symbolize the feeling of a whole community, providing an occasion to completely forget all their past petty wrangles, problems and hardships of life and nurture group life and 'we' feeling. They only live in the pleasures of the present reflecting their communal harmony on this merry occasion of the Holi. This happy atmosphere enhances communal solidarity. With the rapid growth of their population, shift in their occupation and change of habitation, the Banjara belief and ritual have

also undergone considerable changes. The regional variation in the observance of Holi and other festivals by the lambadis can be safely attributed to the impact of the surrounding culture on the plastic culture of lambadis which amply illustrates their great receptivity to change.

In Teej festival the Naik of Thanda utters these words to shavabhaya (god)

"Ya shavabhaya baacha maaraj:
Saivejaes, maaraj: ayo: jnakad jola,
Kaaton, doorkadesh."

***Translation :***

"O! God: Shavabhaya: thou art great God,
bless us and protect us from all evils
and dangers – Don't forsake us."

**The Following are the Local Names of Lambadis (Banjaras) in India :**

| | | |
|---|---|---|
| 1. | Telangana | Lambadi / Banjara |
| 2. | Andhra Pradesh | Lambadi / sugali |
| 3. | Uttarapradesh | Banjara |
| 4. | Haryana | Banjara, Sirikiwala |
| 5. | Bihar | Vanajara |
| 6. | Madhya Pradesh | Banjara |
| 7. | Karnataka | Lamana, Lamani, Lambadini, Lambada |
| 8. | Madras | Sugali |
| 9. | Kerala | Gavar, Gowriya |
| 10. | Rajasthan | Gavariya, Gamaliya |
| 11. | Punjab | Sirikivala |
| 12. | Maharastra | Gavara, Kangsima, Singadi Vanajari |
| 13. | Delhi | Sirikibond |
| 14. | Orissa | Lambadi |

**Lambadis 'Goar Boli' Language Culture :**

Lambadis, although they spread all over the Country they speak the same language. Lambadis call themselves as "Goar" by this their Language is called as "Goar Boli". Boli means words / Language. Goar boli language has many ancient features. According to the Sir John Griyarson it is partially depending on marvadi and North Gujarati language.

Linguistics confirms that "Goar boli" Language belongs to the Indo Aryan language family and as a combination of four languages i.e. Gujarati + Marati + Rajasthani + Hindi = Goar boli. It has no script.

The lambadi people themselves have spread all over the country from North India for their livelihood. Banjaras of North India speak a mixture of Rajasthani language. There for in some scholars opinion that the Banjara language Goar boli is a dialect of the Rajasthani language belongs to indo Aryan family community. The Goarboli language is closely related to the North Indian languages. In North India every language has script like interrelationship with other languages. 'Deva nagar Script' is the source of all the North Indian languages.Punjabi, Assame, Bengali, Gujarati, Rajasthani, Marathi and Hindi languages were developed through this script with some changes and additions. Banjara language 'Goar boli' also belongs Aryan language family and the phonetic pronunciation of Goarboli language is also same that of North Indian languages. So Goar boli script also developed through devanagari script only. These words are quoted by P.K.Khandoba in the essay of "Banjara Script Possible".

Goarboli clearly belongs to the Hindi – Rajasthani languages as a historic dialect it has some Gujarati and Punjabi language features the average form of these languages looks like in 10$^{th}$& 11$^{th}$ centuries AD remains in 'Goar boli'.

**Goarboli Dialect in India**

Goarboli language speakers are spread all over the India and these dialects can be divided in to five areas.

1. Northern Region: Himachal Pradesh, Punjab, Haryana, Delhi
2. Southern Region: Mysore, Telangana, Andhra Pradesh, Kerala, Tamilnadu, Karnataka
3. Western Region: Rajasthan, Gujarat, Maharastra, Goa
4. Central Region: Madhya Pradesh
5. Northeast Region: Orissa, West Bengal, Bihar

Greirson found following some distinctive words uniquely find in Marvadi, Gujarati & Banjara language.

| Words | English Meaning |
|---|---|
| Aji (waji) | Some / yet |
| Aat | Eight |
| Bati | Roti |
| Kamedy | Bird |
| Kelda | Calf |
| Kotra | Dog |
| Mati | Man |
| Yadi | Mother |
| Majama | Safe / fine |

**Goar boli Vowels :**

Vowels are 16 in telugu but 10 in goarboli. They are respectively. a, A, e, E, u, U, a, A, o, O

**Goarboli Consonants :**

Consonants are 38 in Telugu but for Banjara Goar boli it is 19. They are respectively…

1. Bilabials : pa , ba , ta , dha , ta , dha , cha , ja , ka
2. Fricatives : Sa , ha
3. Nasals : ma , na
4. Lateral : la , la
5. Interdentals : Va , ya

**Monosyllabic words in Goarboli :**

| Goarboli | English |
|---|---|
| Chaa | Present |
| a | Come / came |
| ma | I |
| ka | tell |
| Ya | Mother |
| ba | father |
| la | bring |
| o | they |
| uv | he |
| e | this |

***Two – letter linear words***

| Goarboli | Telugu | English |
|---|---|---|
| Para | Avathala | Beyond |
| Vara | Evathala | Here |
| Kara | Cheyadam | Doing |
| Chana | Shanagalu | Peas |
| Mala | Dhoruku | Found |

***Three – letter linear words***

| Goarboli | Telugu | English |
|---|---|---|
| Kapada | Battalu | Clothes |
| Bakara | Meka | Goat |
| Dapada | Dappu | Drum |
| Kavada | Yantha pedda | How big |
| Madatha | Madatha | Fold |
| Kalatha £ | Telivi gala vadu | Clever |

***Negative slang words (Nakara pollu padalu)***

| Goarboli | Telugu | English |
|---|---|---|
| Kar | Cheyu | Do |
| khad | Gaddi | Grass |
| Ghar | Illu | Home |
| Jhad | Veru | Root |

| | | |
|---|---|---|
| Dhar | Bhayam | Fear |
| Dhal | Hrudayam | Heart |

**Inactive sentences (kriya rahita vakyalu):**

In the present day Dravidian language of Telugu, many sentences are without verbs are multiple. These sentences compare, occupation, position, relationship, (or) identify are informatives.

**Example :** Consider the following sentences

| Telugu | English | Goarboli |
|---|---|---|
| Athadu puli | He is a tiger | Vu monagad |
| Athadu karmikudu | He is a labour | Vu kulikam karevalo |
| Amey mantra | She is minister | Vu mantra |
| Athadu ma thammudu | He is my younger brother | Vu mar bhai |
| Adi mamidi chettu | That is a mango tree | Vu ambar jhad |

The above sentences are not explicitly verbatim. When synonyms are translated into English (or) hindi the verb must be in those languages. 'Goar boli' language belongs to the indo-aryan language family, in this language family the verb is usually not explicitly clear in the sentences discussed above. As the Goar boli imitate the telugu sentence structure, the verb sentences in telugu palene in their language does not appear. The absence of synonymous verbs in ordinary sentences is due to influence of the Dravidian languages, which is also found in some indo- Aryan languages.

**Conclusion :**

Language is one of the most important parts of any culture.Through language we create and share with others our ways of doing things and ways of being in the world, our culture. Language is a tremendous tool for the organization of particular realities, including a wide variety of social relationships and social systems. Language is culture and culture is language. Language and culture have a complex, homologous relationship. Language is complexly intertwined with culture. Language and Culture have evolved together, influencing one another in the process, ultimately shaping what it means to be human.

**Bibliography :**

1. G.P.Reddy – 1965 Census of India – 1961, Monograph Scries – Lambadi,office of the Registrar General India, MOHA, New Delhi.
2. Dr. Mohan Rao – 1993 Socio – Cultural Profile of Tribals of AP, TCR&TI, Tribal Welfare, Hyderabad.
3. D.R.Pratap – 1968 The Banjaras of Bapunagar, TCR&TI, Tribal Welfare, Hyderabad
4. Syed Siraj Ul Hassan - 1989 The Castes and Tribes of H.E.H. The Nizam's Dominions, Asian Educational Services, New Delhi
5. D.R. Pratap – 1972 Festivals of Banjara, TCR&TI, Tribal Welfare, Hyderabad
6. V. Raghavaiah – 1969 Tribes of India, Volume – I, Bharatiya Adimjati Sevak Sangh, New Delhi.
7. Hamsavath Nagendra – 2017 The Banjara Festivals & Literature, TCR&TI, Tribal Welfare, Hyderabad.
8. Director TCR&TI – 2019 Banjara Vachakam, TCR&TI, Tribal Welfare, Hyderabad. ★

భావవీణ
January 2025

BHAVA VEENA
Journal of Arts, Literary, Culture & Language Study

ISSN No. 2456-4702
RNI No. APTEL/2003/12253

स्वच्छ भारत
एक कदम स्वच्छता की ओर

# Swachh Bharat Mission (Grameen)








Edited, Printed and Published by Dr. P. Nagaiah, # 135-14-716, Dwaraka Nagar, 12th Lane, Nagaralu, Guntur - 522034. Cell : 9949929674, 7989088274.
E-mail : bhavaveena2024@gmail.com, Printed at : GLS Graphics, Guntur - 2. Ph. 9494660509.